

ద్రుత స్వరూపాన్వేషణం


– డా॥ అంబడిపూడి నాగభూషణం

mohan
PUBLICATIONS
Mohanpublication.com
Granthanidhi.blogspot.in

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, ఆరోగ్యాది అనేక
విషయాలు తెలుసుకోండి... ఫేస్‌బుక్
మోహన్ పబ్లికేషన్స్
కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదుట,
రాజమహేంద్రవరం – 533 101.

శ్రుతస్వరూపాన్వేషణము

శ్రుతవిషయసామగ్రి – ప్రథమభాగం




అంబడిపూడి నాగభూషణం

డిసెంబరు - 1985
ప్రతులు : 500
రూ. 30 లు

ప్ర కా శ కు లు :
అంబడిపూడి ప్రసాద్

అంబడిపూడి నాగభూషణం
డా. కె. వి. కె. సంస్కృతకళాశాల,
3/3. అరండల్‌పేట,
గుంటూరు - 2.

స్వరాజ్యలక్ష్మీ ప్రెస్,
లాలాపేట, గుంటూరు - 3.



క్షేమంబు సంతతైశ్వర్యం బనుచు నెల్ల
వారలు చేసిన పేరుకొంద్రు
ఎందు లేని విపన్నదృష్టిఁ బా పెంచిన
వానిని చేసిఁగఁ దలఁచుచుందుఁ
మది నెకానెక్క సమ్మోహనముతో నమ్మియుం
చుచు నెల్ల చేసిఁగఁ జూచుచుండ్రు
పరులపలుల్ల సన్న నెక్కుంతయుము గాని
వెంటనుమెయి చేసి నెప్పు కొందుఁ

అక్షైవస్తూరాన ప్రై యమిరుసత్య
మరయుఁ బుత్ర్వసైవ సౌనశ్రుతిన
చేకొని నను మీనఁ గృతార్థుఁ జేయుమయ్య
విపులసత్ప్రాహాస! శ్రీవేంకటేశ!

వ. ఖామంఖి

వ్యాకరణాన్ని అధ్యయనం చెయ్యడానికి అధ్యాపనం చెయ్యడానికి ఒక ప్రత్యేకమైన మనస్తత్వమూ బుద్ధిపాటవమూ కావాలి. వీటితో పాటు ఒక క్రమశిక్షణ కూడా అవసరం. ఇవి ఆవ్యక్తి జీవితంలోని ఇతరరంగాలలో కూడా ప్రతిఫలిస్తూ ఉంటాయి. వీటిని చాలా తేలికగా గుర్తించవచ్చు.

కేవల సాహిత్యగాళ్ళ జీవితంలో ఒక బంధకం ఒక ఉదాసీనతా ఒక నిర్లక్ష్యవైఖరీ కొండొకచో మోతాదు మించిన లౌక్యం - ఇలా చాలా ఉంటాయి. వీటికి పూర్తిగా వ్యతిరేకం వ్యాకరణవేత్త. కుండబద్దలు కొట్టినట్లో పుల్ల విరిచినట్లో మాట్లాడటం వగయిరా ఈ జీవ లక్షణం. లౌక్యం బొత్తిగా తెలియనితనమూ, దానికి తోడు చాదస్తమూ. అసలు అప్పుడు గానీ పదహారణాల వైయాకరణుడు కాలేడేమో కూడాను. అయినా ఇప్పుడెందుకు ఈసోదంతా అంటే వ్యాకరణ సంబంధిపుస్తకం చూసేసరికి మాకు వ్యాకరణం చెప్పిన గురువులూ వారి స్వభావాలూ గుర్తువచ్చి ఎటో పోయింది బుర్ర. తావన్మాత్రమేసుమా!

వ్యాకరణం తప్ప వేరొకటి కనను వినను అనే కోవలో నా మిత్రుడు నాగభూషణం. విద్యార్థి దశనుంచీ ఇతని కున్న ఈ అభిరుచిని మేమంతా గుర్తించాం. సంబరపడ్డాం. అహంకారం విడిచిపెట్టి చెప్పాలంటే నామటుకు నేను ఇతనికి పాఠం చెప్పటం ద్వారా జ్ఞానలబ్ధి పొందాను.

విద్యార్థిదశలో వ్యాకరణాభిమానులై వివాహానంతరం మరో రుచి ఏదో దొరికి కావ్యశాఖమీదకి దూకిన ఉదంతాలు పలువురి విషయంలో విన్నాం. కాని ఇతడు అలా దూకలేదు. ఇక దూకడు. పార్టీ ఫిరాయింపులకు ఇతడు పూర్తిగా వ్యతిరేకి.

చాలామంది వ్యాకరణోపాధ్యాయుల్లాగా పాఠప్రవచనంతో తృప్తిపడి ఊరుకోకుండా గ్రంథరచనకి ఇతడు పూనుకోవడం మరింత

ఆనందదాయక మయినవిషయం. నానాటికీ తీసికట్టు నాగంభట్టూ అన్నట్టున్న విద్యార్థిలోకమూ, సరే వ్యాకరణాలపట్ల వారికి సహజంగా ఉండే వైముఖ్యమూ — ఇత్యాదులన్నీ కలసి ఇతనికి శాస్త్రప్రవచనంలో తృప్తి చనని ఒక పరిస్థితి ఏమన్నా గ్రంథరచనకి అది కూడా ఒక హేతు వయ్యుం దేమో అని నాఅనుమానం. అదే నిజ మయితే తప్పకుండా విద్యార్థులు వర్ధిల్లాలి !

ఎప్పుడయినా ఎవరికయినా ఉపాధ్యాయుడు చెయ్యగలిగింది దిక్ప్రదర్శనం మాత్రమే. దారి తప్పకుండా ఆమార్గాన పయనించి స్వయంకృషితో గమ్యం చేరుకోవడం విద్యార్థికర్తవ్యం. దీనిని మా నాగభూషణం ఆచరించిచూపి మాగురువులకన్నా నన్ను గొప్పవాణ్ణి చేశాడు. ఇంతకన్న నాకు ఏంకావాలి.

ఏనేళ్ళఅధ్యయనమూ ఏడేళ్ళఅధ్యాపనమూ వెరసి ఒక పుష్కరానికి పైగా తదేకదీక్షగా సాగించిన కృషితో ఇతడు రచించిన గ్రంథాల్లో ఈ ద్రుతస్వరూపాన్వేషణం అచ్చు కెక్కిన తొలి గ్రంథం. పైగా కష్టార్జితంలో కష్టపడి కూడబెట్టుకున్న దానితో ప్రచురిస్తున్నసన్నివేశం. ఈరకంగాను మెచ్చుకోవాలో ధనవ్యయానికి నొచ్చుకోవాలో నాకు తెలియడం లేదు. ఇవి అమ్ముడుపోతాయనీ, ఇతని పెట్టుబడయినా కనీసం తిరిగి వస్తుం దనీ ఆకాంక్షిస్తున్నాను. కాని ఇది నిజంగా వెర్రిప్రేమే. ఎందుకంటే మహామహా వ్యక్తులవారి పుస్తకాలే ఆంధ్రకళాపరిషత్తువారి ప్రచురణాలయంలో నిన్న మొన్నటి దాకా మిగిలి మూలుగుతున్న సంగతి మనకు తెలియనిదికాదు.

ఈ ప్రణాళికలో ఇతడు ఇంత లేసి మరో రెండు గ్రంథాలను, ద్రుతప్రకృతికాలకు సంబంధించి ఒకటీ, ద్రుతకార్యాలకు సంబంధించి ఒకటీ రచించాడు. వీటినికూడా ప్రచురించడానికి ప్రయత్నిస్తున్నాడు. అదే జరిగిననాడు తెలుగు వ్యాకరణపరిశోధనలో ద్రుతానికి సంబంధించి ఒకసమగ్రత ఆవిష్కృత మవుతుంది.

III

తెలుగు వ్యాకరణాల పరిణామంలో ద్రుతం ఒక వ్యాసఘట్టం. అటు వ్యాకర్తలకూ ఇటు వ్యాఖ్యాతలకూ కూడా ఇది ఒకపట్టాన లొంగని అంశం అయిపోయింది. భాషలో దీని ప్రాచుర్యం అంతటిది కాకపోవటమే దీనికి ప్రధాన కారణం. విస్తృతివల్లనే కదా పక్షాపక్షాలు. అందుచేత ప్రతిపదనిర్వచనానికీ ఆ వ్యాకర్తల వ్యాఖ్యాతల వ్యాఖ్యలలో ఏదో ఒకటి అనివార్యంగా సంక్రమిస్తూ వచ్చింది. ఇక వాదోపవాదాలకు కొదవ ఏమిటి? దీనికై జరిగినన్ని మరి దేనికీ ఏ అంశం మీదా జరగలేదు.

ఉదాహరణకి — చింతామణిమీద ఈగ వాల నివ్వననో, చిన్నయమీద దెబ్బ పడ నివ్వననో, ప్రౌఢలో అక్షరం మిగల నివ్వననో — ఇలా పంతంగా చేసుకున్న నిర్ణయాలతో వాదానికి దిగడమూ జరిగింది. ఇందులో వాళ్లెన్న వాదిప్రతివాదులు అందరి దగ్గర ఈ దోషం కొద్దో గొప్పో ఉంది. దీనివల్ల పరిశోధనకు ముఖ్య లక్షణమయిన సత్యాగ్రహం దెబ్బతినడమే కాదు విషయం మరింత జటిలమై కూర్చుంది.

చింతామణినుంచి ప్రౌఢవరకూ ఉన్న ప్రధానవ్యాకరణాలను అన్నింటినీ తుల్యప్రతిపత్తితో ఒకే కక్ష్యగా స్వీకరించి, వ్యాఖ్యలనూ వాదోపవాదాలనూ ఆదే పద్ధతిలో ఒకే కక్ష్యగా స్వీకరించి, నిష్పాక్షికంగా పరిశీలించి నిగ్గుతేల్చడం ద్రుతమూ, ద్రుతప్రకృతికమూ, ద్రుతకార్యాలకు సంబంధించి ఇంతవరకూ జరగలేదు. కవిప్రయోగాలు అందరికీ ఉమ్మడి ఆస్తి గదా.

ఈమార్గాన సమగ్ర మయిన దర్యాప్తును తొలిసారిగా ఇతడు (ఏకసభ్యసంఘంగా) నిర్వహించి తయారుచేసిననివేదికలో మొదటి భాగం ఇది. ద్రుతశబ్దార్థ మేమిటి, ద్రుతస్వరూప మేమిటి, శబ్దగత నకారం ద్రుత మవుతుందా అనేఅంశాలు విస్తృతంగా సాంగోపాంగంగా ఇందులో చర్చింపబడ్డాయి.

IV

ఈ దర్యాప్తు మొత్తం నిజాయితీతో కూడిన పోలీసుపద్ధతిలో సాగింది. అప్పకవి అయ్యేదీ వజ్ఝలవారయ్యేదీ అక్షరాక్షరమూ అనుమానించాడు, ప్రశ్నించాడు. అన్వయముఖంగానూ వ్యతిరేక ముఖంగానూ పరీక్షించాడు. ఈతడు చేసినచర్చలలో నిర్ణయాలలో ఔగాములకు భవన్త్వేవ ప్రమాణమ్. న నయమ్.

అథర్వణాకృత మయిన త్రిలింగశబ్దానుశాసన లిఖితప్రతిని మద్రాసు ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ లైబ్రరీనుంచి ఇతడు సముపార్జించాడు. స్వయంగా వెళ్ళి కూర్చుని స్వదస్తూరితో తెచ్చుకున్నాడు. దీనితోడ్పాటు ఇతనినిర్ణయాలకు ఇంతింతనరాని వన్నె తెచ్చింది. ప్రామాణికతను పెంచింది. ఇటుపైని జరిగే వ్యాకరణపరిశోధనలో ఇతనిగ్రంథం సగౌరవంగా ప్రస్తావింపబడకపోవడం అసంభవం. రాగద్వేషాలకు దూరంగా ఉంచి ఒక్కమాటలో చెప్పాలంటే ఏఉన్న ప్రమాణాలతో చూసినా ఈగ్రంథానికి డాక్టరేట్ బహూకరించవచ్చు. కాగా అర్థసూచికలూ, ఆధారగ్రంథపట్టికలూ, అకారాదిక్రమాలూ పర్యవేక్షకులూ వగయిరాలు లేకపోవడం అభ్యంతరమైతే కావచ్చు.

విషయప్రతిపాదనకు ఇతడు వాదనాపద్ధతిని ఎన్నుకున్నాడు. ఇటువంటివిషయాలకు ఈశైలి బాగా ఉపకరిస్తుంది. వాడీ వేడీ తగ్గిపోకుండా గోరువెచ్చగా నడిచింది. కానీ ఈవిషయంమీద ఇంత వరకూ సాగిచన్న వాదోపవాదాలతో సన్నిహితత్వం లేనివారికి ఈతని ప్రతిపాదనల్లో అక్కడక్కడా రవ్వంత అస్పష్టత గోచరించి ఆగి తల తడుముకునేట్టు చేస్తుంది. దీన్నికూడా వారించాలంటే మరో ఇంత గ్రంథం పెరుగుతుంది. అది అనవసరం.

వర్ణనాత్మకవ్యాకరణాలకూ, సంప్రదాయపద్ధతిలో వాటికి వెలువడినప్రామాణికవ్యాఖ్యాలకూ, అవి ఆధారంగా సాగిన వాదోపవాదాలకూ మాత్రమే ఈపరిశోధనను ఇతడు పరిమితం చేసుకున్నాడు.

తెలుగునాట ఇప్పుడిప్పుడే స్వతంత్ర ప్రతిపత్తిని సంతరించుకొంటున్న భాషాశాస్త్రానికింతో ఇతడు ప్రమేయం పెట్టుకోలేదు.

మరొకమాట — తెలుగువ్యాకరణాలకు శాస్త్రగౌరవం కల్పించిన మహానుభావుడు శ్రీవజ్ఝలవారు. ప్రాతఃస్మరణీయులు. తెలుగు వ్యాకరణప్రపంచంలో కవిరాక్షసు డాయన. వీరి ప్రస్తావన లేకుండా తెలుగువ్యాకరణాంశం ఏదీ కూడా పరిపూర్ణవ్యాసంగా పరిణమిల్లదు. వీరి ఈ గురుపీఠానికి ఎవరు ఎంత గుంజుకున్నా చలనం లేదు.

మరయితే వీరిమీద ఈ గ్రంథంలో ఈ విసురు లేమిటి, ఈ దూకు డేమిటి అని ఎవరయినా అడగవచ్చు. వజ్ఝలవారు చేసినసిద్ధాంతాలలో చేర్పులూ మార్పులూ కూర్పులలో ఉన్ననిరంకుశత్వాన్ని అసామంజస్యాన్ని ఎవరో ఒకరు ఎత్తిచూపడమూ వారిని కొంచెపరచడంగా ఎవరూ భావించకూడదు. సత్యశోధనలో అది అంతర్భాగం. పరిశోధనలో నైయుక్తికవిచారణ ఎంతగా పరిహార్యమో విషయ పరిమర్శన అంతగా అనివార్యం. దీనికి ప్రేమాభిమానాలూ గౌరవాదరాలూ అడ్డురాకూడదు.

కాగా ఇతడు మేరమీరినచోట్లు ఇందులోనే కాదు, ఇతని ఇతర గ్రంథాలలో కూడా నాకు కనబడలేదు. వీరిపట్లనే కాదు ఇతరులపట్ల కూడా ఇంతసంయమనమూ చూపుతూనే వచ్చాడు.

వజ్ఝలవారి బాలవ్యాకరణోద్యోతంలోని అనౌచిత్యాలను సహేతుకంగా విమర్శిస్తూ వెయ్యిపుటల గ్రంథాన్ని ఆం. ప్ర. సాహిత్య అకాడమీకి ఇతడు ప్రచురణనిమిత్తం సమర్పించాడు. ఆ వేళావిశేషం ఏమిటో గానీ అకాడమీ ఇంచుమించు రద్దయినట్లే - ఉన్నది.

ఈమధ్యనే మా మిత్రులొకరు పంపక పంపక భారతికి ఒకవ్యాసం పంపితే ఆమరుసటి నెలనుంచీ - తాత్కాలికంగానే అనుకోండి - అది ఆగిపోయింది.

అల్లాగే ప్రౌఢవ్యాకరణ వ్యాఖ్యానవిషయానుశీలనం చేసి క్షోదక్షమమయిన సిద్ధాంతగ్రంథాన్ని డాక్టరేట్ కోసం నాగార్జున విశ్వవిద్యాలయానికి ఇతడు సమర్పిస్తే అది మూడు సంవత్సరాలు బెట్టు తొలగడంకోసం నిరీక్షిస్తోంది.

ఇక ఇది కాదు పని అనుకొని తానే ఈ గ్రంథాలను స్వయంగ ప్రచురించడానికి ధైర్యం చేసి పూనుకున్నాడు. ఫలాభిప్రాయాలను దేశంమీదికి వదిలిపెట్టాలి అనుకున్నాడు. ఇది సాహసం కాదు. ఆత్మవిశ్వాసం.

కానీ వెయ్యేసి పుటల బృహద్గ్రంథాలను స్వయంగా ప్రచురించుకోవడం ఏ రచయితకయినా సాధ్యమయ్యే పని కాదు. అందునా గీతం లేని జీతంరాళ్ళమీద కాలక్షేపం చేస్తున్న తెలుగు పంతుళ్ళకు అసలే అలవి గానిపని. ఈ భారాన్ని విశ్వవిద్యాలయాలో ప్రభుత్వమో నిర్వహించాలి. తద్జ్ఞ పరీక్షకు పెట్టి ఎన్నిక చేసి ప్రచురించమనండి - కాదన్నదెవరు ? ఆంధ్రవిశ్వకళాపరిషత్తు పూనుకోకపోతే సంహితాసర్వస్వాన్ని వజ్ఝలవారు ప్రచురించుకోగలిగి ఉండేవారా ?

సరే ఇక గ్రంథంలోకి ప్రవేశించండి. అసలే వ్యాకరణం. అందునా రచన గ్రాంథికం. వ్యాకరణంలో అభిరుచీ అభినివేశమూ ఉన్నవారికి గ్రాంథికం ఒక అడ్డు కాబోదు. పైగా ఇతని గ్రాంథికశైలిలో వ్యావహారికం ఒడుపు బాగా ఉంది. అది చదివిస్తుంది.

టీకావాటాలను పూర్తిగా తెరచిపట్టుకుని గ్రంథం ఆచూడ **మూలమూ** చదివి, అక్షరశః పరిశీలించి అర్థమనిపిస్తే, అప్పటికి అప్రయత్నంగా సాగే శ్లాఘాశిరఃకంపంతో ఈ చిరంజీవిని మనసారా ఆశీర్వదించండి. లోటుపాటు లేమయినా ఉంటే దాపరికం లేకుండా తెలియజెయ్యండి. అది వ్యాకరణ భారతీ వరివస్యలో ఇతడిని మునుముందుకు నడిపిస్తుంది. సెలవు.

గుంటూరు,
14-7-84.

మీ
బేతవోలు రామబ్రహ్మం.

ఒకరెండుమాటలు :

జననీజనకులు ఆదిశక్తి ప్రసాదమునకు గురువర్యులు శ్రీ జేత వోలు రామబ్రహ్మంగారికి నా దివ్యమస్కృతులు చేసి వారి యాశీస్సులతో గ్రంథప్రవేశమునకు పూర్వ మొకరెండుమాటలు విన్న వింతును.

ప్రస్తుతవిషయసామగ్రిలో సిద్ధాంతస్వరూపాన్వేషణము ప్రథమ భాగము. ద్వితీయతృతీయభాగములు ఇరువదిగురుప్రశ్నోత్తరికాలలోనివి, ప్రస్తుతకాలాధ్యాస శీర్షములు భగవత్కృపావలంబనముతో నిట్లు వెలువడ గలవు.

ఈయన్వేషణమునకు ప్రసిద్ధములైన ప్రచారములోనున్న చింతా మణ్యాదులయభిప్రాయములు గ్రంథపుటలలో యథోచితముగా ఎత్తి వారియభిప్రాయములకు ప్రాధాన్యము గాక నైనను ఇతరాభిప్రాయ పరిశీలనమునకును యథాశక్తిప్రయత్నము జరిగినది. ప్రత్యేకతనుబట్టి వేరైనను సంబంధమునుబట్టి యుల్లేఖాను లనుబంధములుగా గ్రంథ మునకు కలుపబడినవి. గ్రంథమునందున్న పద్యములు వెలిబుచ్చిన తత్త్వ ల్లాక్షణికులయభిప్రాయము నిట్లుంచుట జేదోషముగా వచ్చితి. సత్యావిష్కా రణములో నీయన్వేషణయత్న మొకసోపాన మైన దోషాకర్షణము నిది సఫలమే.

అధ్యాత్మజ్ఞానము గల్గించినగురువులకు గురుతుల్యులైన తత్త్వవేత్తలకు సంవిధయములు వారించి సహాయించిన గురువులు గురుతుల్యులు నగుడా. కే. వి. కే. సంస్కృతకళాశాలాధ్యాపకులకు కృతజ్ఞుడను.

సర్వతోముఖసహాకారముతో ముద్రణాదియత్నము సహకరించిన మిత్రులను మనసునకే నొస్సి కృతజ్ఞతాంజలు లర్పించువాడను.

లోపై శాస్త్రకళ్లగను కొంత తగ్గించిన మిత్రులు కే. సుబ్బ రామయ్యకు బూర్ణప్రస్తుతపిదాన్వితిబ్బందమునకు కృతజ్ఞుడను.

సాధ్యమైనంతవరకు తప్పులతో నందముగనే ముద్రించిన స్వరాజ్యలక్ష్మీప్రెస్సువారికి ప్రత్యేకముగా నభినందనములు.

— అంబడిపూడి నాగభూషణం

విషయసూచిక

అనుబంధములు

—***—

ద్రుత స్వరూపాన్వేషణము.

ఆంధ్రశబ్దశాస్త్రమున ద్రుతమునకు విశిష్టమైన స్థానమున్నది. తెనుఁగునఁ బదము లెల్ల ద్రుతప్రకృతికములు కళలు ననురీతిగా విభజింపఁబడుటకుఁ బ్రధానమైనయాధార మిదియే. ద్రుత మంతమందుఁ గలవి ద్రుతప్రకృతికములు గాఁగా నట్టి నకార మంతమందు లేనివి కళలవుచున్నవి. ఇట్టి ప్రాధాన్యముచేతనే కాక ద్రుత మన నేది యను సంశయమందలి వివాద బాహుళ్యముచేతను దీనికిఁ బ్రసిద్ధి యెక్కువ యైనది. ద్రుతమున కగుబింద్వాదికార్యములును దాని వైశిష్ట్యమును సమాపింపఁ జాలియున్నవి.

'నో ద్రుతాభిధః' అని త్రిలింగశబ్దానుశాసనమున నథర్వణాచార్యుఁడు పేర్కొనెను. అయినను ద్రుత మనుసంజ్ఞ 'ద్రుతాఖ్యో నః' అను నాంధ్రశబ్ద చింతామణిసూత్రముచేతనే లాక్షణికలోకమునఁ బ్రసిద్ధమైన దనవచ్చును. అట్టి చింతామణియందు ద్రుతవిషయమున భిన్నాభిప్రాయము లేర్పడుట విశేషము.

ద్రుతసంజ్ఞార్థము?

ఈ ద్రుత మను శబ్దమున కర్థ మేమి? వజ్ఝల చినసీతారామస్వామిశాస్త్రిగారు 'ద్రుతాఖ్యో నః' యను సూత్రమును వివరించుచు నిట్లు పేర్కొనిరి. "ద్రుతి యనఁగా ద్రవీభావము. సందర్భవశమున నిట వర్ణలోపమని యర్థము గ్రహింప నగును. ప్రకృతి నిష్ఠమైనను ప్రత్యయనిష్ఠమైనను స్వరవిశిష్ట మగు నకారమునందలి స్వరము ద్రుతి యనఁగా లోపమును బొందినచో నట్టి స్వరద్రుతి నందిన పరిశిష్ట నకారము ద్రుత మను నన్వర్థసంజ్ఞను బొందుచున్న దని తాత్పర్యము. (చిం. వి. వ. 198) ఈ రీతిగా సూత్రమునర్థము నెన్నుట యపూర్వమే యనవచ్చును.

నకారవ్యంజనము నెల్లయెడల ద్రుతముగా సమన్వయించుటకే నజ్ఝలవారు పైరీతిగా నర్థము చేసిరని యూహించుట యుక్తమే. పై వివరణము వలన శబ్దగత మగు నకారము ద్రుతమే యగునను వారి యభిప్రాయము సార్థకముగా సిద్ధించుట జరుగును. కాని యీ వివరణము వలన నసలైన ద్రుతప్రకృతికముల నకారము ద్రుత మగుట కవకాశము లేదని గుర్తింప వలసి యున్నది. కను, ఏని అనుచో స్వరము ద్రుతి నందఁగా కన్ ఏన్ అనుచోట్ల మిగిలియున్న నకారము ద్రుత మనునన్వర్థ సంజ్ఞను బొందును. స్వరము ద్రుతి నందక కను ఏని అనురీతి చోట్ల నున్న నువర్ణాదులు ద్రుతములు గావు. తదంతములు ద్రుతప్రకృతికములును గావు. ఇట్లు స్వరద్రుతిచేఁ గాక సహజముగనే నకారమున్న నయ్యది ద్రుత మనుసంజ్ఞను బొందుటకీ వివరణముచే వీలు లేదు.

ద్రుతప్రకృతికము లగు న పదముల చివరి ద్రుతమును 'అన్త్య ద్రుత ప్రకృతయః' యను సూత్రముచే సాధించుకొనవలయు నని నజ్ఝలవారు పేర్కొన్నారు. ఇట్లవునది వ్యంజనమాత్రమే కాని స్వర విశిష్టము గాదని వారి వివరణము ననుసరించియే (చిం. వి. ప. 196) స్పష్టము. ఇటుఁజేయునది వ్యంజనమాత్రమే యవుటచే నిందు స్వరము ద్రుతి నందుట యన్నది లేనే లేదు. కావున దీనికి ద్రుత మనుసంజ్ఞ చెల్లునా? కాఁగా నసలైన ద్రుతప్రకృతికముల నకారము ద్రుతమే కాకుండఁ బోవుట వీరివివరణమువలనియనర్థమే కదా. ఇట్లు దానికి ద్రుత మను సంజ్ఞ లేనపుడు తదంతములు ద్రుతప్రకృతికము లగుట యెట్లు? అసలు 'అన్త్య ద్రుతప్రకృతయః' యను సూత్రముచేఁ గావలసినది ద్రుతమా లేక నకారమాత్రమా? ద్రుతము కావలసియుండఁగా నకారము ద్రుతము కానప్పు డది యెట్లయినది?

నకారపుఁబొల్లే ద్రుత మన్న నట స్వరద్రుతి యేది? అట్టి యెడల నీయుదియు ద్రుతమే కాని కన్, పన్, ప్రభృతిస్థలములందలి నకారము వలె నీ నకారమునకు ద్రుతసంజ్ఞ యన్వర్థము కా దనవలయునా? ఇఁక స్వర ద్రుతికై యిచ్చోటి ద్రుతమును ముందుగా ను, ని అను నాకారముతో నూహించి దానికి స్వరలోపము చేసి ద్రుత మనవలయునా? అట్టిచో ద్రుతము న (ని) వర్ణమే యన్న సరిపోవును. ఇచ్చటి ద్రుతసంజ్ఞ యన్వర్థము కాకపోవుఁ గాక. కాని యిట్టి యెడల గూడ స్వరద్రుతిప్రసక్తి సంగతము గాదు. వజ్ఝలవారి పై వివరణమున ద్రుతశబ్దార్థము సర్వత్ర సమన్వయించునదిగా లేదని యంగీకరింపఁ దగి యున్నది.

ఈయిబ్బంది తొలఁగుటకే వారు ద్రుతశబ్దార్థము నింకొకరీతినిఁ గూడఁ జేర్కొనిరి. 'పై రీతిని స్వరలోప మందిన నకారములే గాక పదముల తుదిని సహజముగ నిల్చియుండెడి నకారపుఁబొల్లులును ముం దువాహరించురీతిని ద్రుతి యనఁగా లోపము నందఁ దగిన వగుటచే ద్రుతము లనిపించుకొనును' (చిం. వి. ప. 196) పైని అవసానమందును సరళస్థిరపరకత్వమునను లోపమును వివరించి యట్లు' ద్రుతిని అనఁగా లోపమును బొందెడిది కావున నీపొల్లు నకారపు ద్రుతత్వము సైత మన్వర్థమే' (196) యని స్పష్టపఱచిరి.

ఈ వివరణమువలనఁ గొంత వైరుధ్య మేర్పడుచున్నది. ద్రుత మనుదాని కర్థమేమి? (స్వర) ద్రుతి నందినది ద్రుతమా? లేక ద్రుతి నందఁ దగినది (అనఁగా లోపించునది) ద్రుతమా? ద్రుతి నందినదే ద్రుతమన్నచో రామునిన్ వచ్చెన్ మొదలైనచోటులందలి (ఇవి ద్రుతప్రకృతికములే) నకారము ద్రుతము కానేరదు. అట్లు గాక ద్రుతి నందఁదగినది ద్రుత మనుచో వీరు పై చూపిన రెండు

స్థలములును సంగ్రహింపఁబడ నవకాశము గలదు. కాని యట్టి యెడల స్వరద్రుతి ముందుగాఁ జేయవలసిన యవసరమే లేదు, తాను - విన. అనుచో 'ను' అనునదే లోపించు నన్న - ద్రుతి నందఁ దగినది నువర్ణమే యగుటచే నువర్ణమే ద్రుత మనఁ దగి యుండును. స్వరలోపానంతరము పొల్లుగా నున్న నకారమే ద్రుత మని నిర్ణయింప నేల? పొల్లు నకారము మాత్రమే ద్రుతి నందఁ దగిన దన్న నది మాత్రము లోపించి దానిపై స్వరము నిల్చుచున్నదా? అసలు పొల్లు నకారము ద్రుత మనుటవలననే యిట - ను నివర్ణములలో స్వరలోపము చేయ వలసి వచ్చినది కాని యిందు స్వరలోపమునకుఁ బ్రత్యేకమయిన యాధారము లే దని వారిమాటల ననుసరించియే గ్రహింపవచ్చును. ద్రుతము లోపించుటకు ముందే ద్రుతస్వరము లోపించుటచే ద్రుతము లోపించిన స్థలములం దెల్ల ద్రుతము మీఁదిస్వరము నులోపించుచునే యున్నది. అట్టి యెడ ద్రుతి నందుట యున్న నకారమునందే గాక దానిపయి నున్న యుకారమునందును నికారమునందును గలదు. ముందు స్వరద్రుతిని జేసి యట్లు ద్రుతత్వము సిద్ధించినదని నకారమునను లోపము చేయ నేల? నకారము దానిపైనున్న యుకారేకారములతో లోపించుచున్నది కావున ను, ని (న్) అనునవే ద్రుతములని చెప్పఁదగు. అప్పుడు ద్రుతమను సంజ్ఞ యన్వర్థముగా సరిపడదా?

ఇంకను ద్రుతము లోపించునో లోపింపదో పరమైన వర్ణము మొదలగు వానినిబట్టి యుండును. అట నకారము లోపింపకుండు నవకాశము పెక్కుచోట్ల నున్నది. కాని స్వరలోపము లేనిదే నకారము ద్రుతము కానేరదు కావున తాన్ నేన్ ఇత్యాది స్థలములయందు ద్రుతత్వమునకై స్వరలోపమాత్రము నియతముగాఁ జేయవలసి యున్నది. అట్టి యెడల నియతముగా లోపించు (లోపించు

తప్పుడే నకారమును ద్రుత మందురుగదా) నీ స్వరమునే ద్రుత మన వలయును గదా యనియు ననుమానము కల్గును.

స్వరము ద్రుతి నందఁగా మిగిలిన నకారము ద్రుత మనుట చింతామణి సూత్రతాత్పర్యముగా వీరు చెప్పిరి. ద్రుతి నందఁ దగిన దని యూహింపఁ (జింతామణి ప్రసక్తి లేకుండఁగనే) జెప్పిరి. ఈ రెండవయంశము చింతామణి తాత్పర్య మవునా? రెండర్థములును జింతామణియే యుద్దేశించిన దన వలయునా? వజ్ఝలవారు చెప్పిన పై రెండర్థములలోను రెండవదియే సముచిత మనఁ దగి యున్నది. ద్రుతి నందఁ దగినది ద్రుత మనుకొనిన (ద్రు)తకర్తృత్వమును జెప్పఁగనేఁ చుకొన్న నోకకీరుగాఁ జెప్పుట యుచితము కదా.

స్వరద్రుతి నందినదే ద్రుత మని చెప్పఁగా రామునిన్, కృష్ణున్ మొదలగు చోట్ల నున్న నకారము ద్రుతము కాకుండఁ బోవును. ద్రుతి నందఁదగినది ద్రుత మని చెప్పినచో రామునిన్ మున్నగువాని. యందువలనె స్వరద్రుతినంది ద్రుతములైన స్థలములందలి నకారము నైత మీయర్థమున కనుకూలముగా ద్రుతమే యనఁ దగి యున్నది. స్వరలోపము యిన నగుఁ గాక (కాకున్నఁ గాకుండుఁగాక) అయ్యది ద్రుతముగాఁ జెప్పినపుడు ద్రుతమున కగు లోపాదికార్యములు ప్రసక్తి వానికిఁ దప్పదు గదా. కాఁగా రెండవ సారి చెప్పిన యర్థము ననుసరించి మొదటి స్థలములందలి లక్ష్యములను సంగ్రహింపఁ జాలుటచే నాయర్థము గ్రహింపఁదగు. ఇంక మొదటిసారి చెప్పిన యర్థమును స్వీకరించుచో నద్దాని వలన రెండవ చోటి లక్ష్యములు సంగ్రహింపఁ బడ నేరవు కావున నా యర్థ మసమగ్రమై గ్రహింప రాకున్నది అనఁగా వజ్ఝలవారు చింతామణి సూత్రతాత్పర్యముగాఁ జెప్పిన యర్థమే రామునిన్ అనుకొని స్థలములందలి నకారమును ద్రుతముగా

సంగ్రహింప నసమర్థమగుటచే గ్రాహ్యము గాదనియుఁ బిదపఁ (చింతామణి పరిష్కారక లేకయే) జెప్పిన దుత్తి నందఁదగిన దనుటర్థమే యుచితమై యున్న దనియు స్పష్టము. ప్రౌఢవ్యాకర్త చెప్పిన 'దుత్తిమనఁగా నొల్లనియెడ మఱిగి పోవునది' యను వివరణమునకు నీ యర్థ మనుగుణమై యున్నది. వజ్ఝలవారును బిదప వ్యా. సం. స. లో (91) నీయర్థమునె యంగీకరించిరి.

చేసెదన్ కొలిచితిన్ అనురీతిగా స్వరద్రుతి గల్గినదానికి ద్రుతత్వ మున్నమాట నిజ మయ్యెను స్వరద్రుతి లేక చేసెదను అనురీతిగా నుంచిన నాయది కళయే యనుటకు వీలు లేదు. వీరు స్వరద్రుతిని జేయుటకు ముఖ్యకారణము పొల్లునకారము మాత్రమే ద్రుత మని యెంచుట యని విస్పష్టముగాఁ జెప్పవచ్చును. అందు వలననే ప్రయోగానుగుణ్యమునుగూర్చి స్పష్టము చేయకయే 'కవిని కళ, కవిన్ ద్రుతప్రకృతికము' అను రీతిగావారి వివరణము సాగినది. చేసెదను అనురీతి నిట్టి నొండు రెండింటిని వేఱు చేసి చూచిన దీనివలన శబ్దగతనకారమును ద్రుతమే యని చెప్పుట యింకొకటి వారుద్దేశించిన ప్రయోజనము గావచ్చును.

స్వరద్రుతిచేత శబ్దగతనకారము ద్రుత మన్నను నానకారము లోపించుతావు లేవియుఁ గానరావు. జడిగొనన్ కోర్కులు కన్దోయి మొదలగు స్థలములం దెందు నకారము లోపించినది ? ఇట్లు ఆవయవికమైన నకార మెచ్చటను లోపము నందకుండుటం జేసి 'దుత్తి నందఁ దగినది ద్రుతము' అని మాత్రమే నిర్ణయించిన నావయవిక నకారమునకు ద్రుత మనుసంజ్ఞ లేకుండుట (ఉన్న నన్వర్థము గాకుంట) యేర్పడుచున్నది. స్వరద్రుతి నందు స్థలములఁ జూపిన నకారము ద్రుతి నందుట లేమి నట ద్రుతసంజ్ఞ యన్వర్థముగా

సిద్ధించుటకయి వీరు 'ద్రుతి నందఁ దగినది' అని మాత్రమే చింతామణి సూత్ర తాత్పర్యముగా నర్థము చేయక స్వరద్రుతి నందినదని చింతామణీ యభిప్రాయముగాఁ జెప్పియుందు రని యూహింప వచ్చును. స్వరద్రుతిచే ద్రుతము లవును వనుచో ద్రుతి నందఁ దగిన నకారములు కొలిచితిని, కనిని, చేసెదను, భక్తుఁడను, సేను, తాను అను రీతిగా మిక్కిలి యల్పస్థలములే. అట్లనైనను నజ్జలవారి సమన్వయము సరి గాదు. పోనీ వారి చోట్లను గూడ స్వరద్రుతిచే ద్రుత మైనస్థలములుగాఁ జూపి యున్నారు గావునఁబై యభిప్రాయము వారికి లేదందము. అనగా "స్వరద్రుతిచే నకారము ద్రుతమగుట ప్రాంవయి వికమైనప్పుడే యనియు నట్లు ద్రుత మున్న నకారము లోపించునది కాదు గావున ద్రుతిసంఖ్యఁ దగినది ద్రుత మని చింతామణీయభిప్రాయముగాఁ జెప్పిన నానయువిక నకారము ద్రుతముగాదు గావున దానికి ద్రుతత్వమును సాధించుటకై యే స్వరద్రుతి నందినది ద్రుత మని వారింకొకయర్థము చేసి యది చింతామణీమత మన్నా" రన రాదన వచ్చును. కొలిచితిని, కొలిచితిన్ అనుచో నకారము ద్రుతమై లోపాదుల నందును గావున నిదియు వీ రచ్చట స్వరద్రుతి స్థలములోఁ జూపిరి కావునను. అది యట్లే యైనను నీ మొదటియర్థము కేవల మసంగత మనఁ దగి యున్నది. అవకాశముండుఁ గాక యుయ్య నిట్లు చెప్ప నక్కఱలేదు. అని పైని స్పష్టము. అట్లు గాక శబ్దగత నకారము ద్రుతి నందఁ దగినది కావున నాపక్షమున శబ్దగతనకారమునకు ద్రుతత్వము సాధించుటకయి యో నజ్జలవారు పై మొదటియర్థమును జేసి రన్న నది యసంగతమే. చిం, వి.వి. ల మతమున శబ్దగతనకారము ద్రుత మనుట కాధారము లేకపోఁగా ద్రుతము గాదనుటకే యాధారము లధికము లై యున్నవి. అది పైని స్పష్ట మవును. కాఁగాఁ జింతామణి

తాత్పర్యముగా వీరు ద్రుతశబ్దమునకుఁ జేసిన యర్థము గ్రాహ్యము గాదనియు నిట ద్రుత మనఁగా ద్రుతి నందఁదగిన నకారమే (రెండవసారి చెప్పినదే) యుచిత మనియు స్పష్టము.

సంజ్ఞ యగుటంబట్టి గావచ్చు నహోబలపతి ప్రభృతులు ద్రుత శబ్దార్థమును జెప్పలేదు. శబ్దకల్పద్రుమమున "ద్రుతం-త్రి-ద్రవతి స్మేతి-ద్రు-గత్యర్థేతికర్తరి క్తః జాతద్రవీభావ ఘృతే సువర్ణాదిః" అని చెప్పుచున్నది. గత్యర్థేత్యాది లక్షణము ననుసరించి కర్త్రర్థమునఁ క్త ప్రత్యయముతో నేర్పడిన ద్రుతశబ్దమునకు ద్రవించిన దని కరఁగిన భూతార్థమునం దవలయు. అట్టి భూతార్థము ననుసరించి చూడఁగా ద్రుత మనునది కన్పించుచున్నదనుట సరిపడదు. ఇంకను స్వరద్రుతికలిగి ద్రుత మనుచొప్పున వజ్ఝలవారు న, ని మొదలగు వానియందలి నకారమును ద్రుతముగాఁ జెప్పిరి. అట్టియెడల లోపించిన స్వరమునే ద్రుత మనవలసియుండుఁ గాని మిగిలిన నకారమును బొల్లను గాదు. నకారమును లోపించునదే యైనను 'లోపించినది' కామింజేసి యట నైనను బై యర్థము కుదురుపడుట కవకాశము చాలకున్నది.

కాఁగా ద్రుతి శబ్దముపై మత్వర్థీయమును జేర్పఁగా నేర్పడిన ద్రుత శబ్దముగా దీనిని బరిగణింపఁ దగును. ద్రుతి (ద్రవించుట) కలది అని యర్థము. ఇట గత్యర్థకమైన ద్రుధాతువునకుఁ గదలుట పోవుట యనఁగా వజ్ఝలవారు చెప్పినట్లుగా లోపించుట యని యర్థము గ్రహింపఁదగును. 'లోపించుట గలది లోపించునది' అని ద్రుత శబ్దార్థము,

స్వరములలో నుకారము నట నట నకారాదులు లోపించుట గలదు. కాని వ్యంజనములయం దట్టి ధర్మము సాధారణముగ నకారము నందు మాత్రమే కలదు. హకారాదు లట నట లోపించుట కలదు.

కాని యుత్పత్తిస్థితి విశేషముగా నకారము నంపొందుట ననుసరించి యిదియే ద్రుత మని చెప్పినట్లు గుర్తింపవచ్చును. ఈనకారము మాత్రము పదాంతమునం దున్నది (జ్ఞానమునుబట్టి మొ॥ ఒకటి రెండు స్థలములు విశేషములు గాన నెట్లుంచిన) తఱచుగా లోపించుచున్నది. స్వరసంధి యవునపుడును, హల్లులలో సరళస్థిరములు పరము లవునపుడును అవసానపరకత్వమునందును నియమేన లోపించుట కలదు. స్వరవ్యంజనావసాన స్థితులందు ద్రుతలోపస్థితి కొన్నియెడల గలదు. స్వరపరకతలో సంధి లేనపుడును, హల్లులలో బరుషపరకతలోను అవసానమునందు గణానుసారముగను లోపము లేకుండుట గలదు. ఆయాయి విశేష స్థలములయందు ద్రుతి లేకున్నను సామాన్యముగా ద్రుతి యుండుట యను లక్షణము ననుసరించి యది ద్రుతము వగి యున్నదన వచ్చును.

బిందాద్యాది వికారములతో నీ ద్రుతమునకు సామ్యముండుటం గలి యీ ప్రతిపత్తిచేత నిట్టి సంజ్ఞ చెప్పబడి యుండును. నిజమునకు నాయయి కార్యములు సిద్ధా సంపన్నములు లాఘవాదిప్రయోజనములకయి ద్రుత మనిపేరు పెట్టబడిన దనియు దీని స్థానమును జెప్ప వలసిన యవసరమే లేదనియుం జెప్పవచ్చును. అట్లయినను కొన్ని ప్రత్యేకలక్షణములు (ప్రత్యయాగమాద్యవయవాత్మక మగుట) గల నకారమునం దీ 'ద్రుతి' సాధారణముగ నుండుటచే (స్త్రీవివక్షయందు ద్రుతిశబ్దముపై ('నచ్' చేర్చి) ద్రుతశబ్దమును దీనికిం జేయగా నుండుటలో లాక్షణికుల యుద్దేశ్య మిది యై యుండునని యూహించుట మాత్రము పొసంగును గానేరదు. కాని యీ సంజ్ఞకు స్థానము చెప్పి లక్ష్యముల నా యర్థమును సమన్వయింప వలసిన యవసరము లేదనుట యుచిత మనిపించు.

ఆథర్వణుఁడు త్రిలింగ శబ్దానుశాసనములో 'సంబోధనైకాజ్ఝల సంతతీక్ష్ణే చాం ద్రుతినాం చ న' అని ద్రుతప్రకృతిక మనునర్థమున ద్రుతి అని ప్రయోగించియున్నాఁడు 'ద్రుత మస్యాస్తీతి ద్రుతీ' అని ద్రుతము గలది (ద్రుతాంత మయినపదము) ద్రుతియని యిట్లు గ్రహింపవలయును. ద్రుతి కలది ద్రుతము, ద్రుతము కలది ద్రుతి అని చెప్పవలసి యుండును.

ఇట్టి లాక్షణికోక్తుల నారసి చూడఁగా 'ద్రుతము' అను సంజ్ఞకు నర్థము చెప్పఁ బూనుట తన్మతముగా దని నిర్ణయింపఁ దగి యున్నది. ప్రౌఢవ్యాకర్తయును ద్రుత మనఁగా నొల్లని యెడ మఱఁగి పోవునని యనుటీకుగా ద్రుతశబ్దార్థమును వివరింపఁ బూనుటయుఁ దగ దనదే నిర్ణయింపవచ్చును. నకారమునకు ద్రుత మని పేరంటే కాని నొల్లని యెడ మఱఁగి పోవునది గావున నకారము ద్రుత మని చెప్పఁ దగ దని యభిప్రాయము. సంజ్ఞాపదమునకు వ్యుత్పత్త్యర్థము చెప్పి తీరవలసిన యవసరము లేమి యీవ్యాకరణములనుండి ప్రసిద్ధమే.

ఏది ద్రుతము?

ఇయ్యది మిక్కిలి వివాదాస్పదమైన యంశము. దీనింగూర్చి పెక్కురంతయో యింతయో విచారము చేసియే యున్నారు. చిం. వి. వి. లమతేమున నియ్యది యింకను గిట్టమయి యున్నది. విస్తృతపరిశీలనముతో గ్రంథములకుఁ గర్తలైన వ్యాఖ్యలవారు చేసిన సిద్ధాంతము దాదాపుగాఁ ప్రామాణిక స్థితి నందియున్న దన వచ్చును. చింతామణి కంతకు ముంగటి వ్యాఖ్యాతలు ఈవిషయమునఁ గ్రంథములందలి నిదర్శనముల ననుసరించి స్పష్టమైన నిర్ణయము చేసినట్లు గానరా కుంట దీని కొక కారణము గావచ్చును.

చింతామణి 'ద్రుతాఖ్యోనః' అని చెప్పియున్నదని కాం బోలును వి. వి, ద్రుత మిది యని ప్రత్యేకముగాఁ జెప్పలేదు. వి. వి. అభిప్రాయమును తద్విధానముల ననుసరించియే యూహింప వలసి యున్నది. 'ద్రుతాఖ్యోనః' అను చింతామణి లక్షణములో 'న' వర్ణములోని యుకార ముచ్చారణ సౌకర్యమునకై చేర్పఁబడినది. కావున దానిం దొలఁగింపఁగా 'నకారము ద్రుతము' అని స్పష్టము. 'లుగ్వా ద్రుత ప్రకృతికాత్పరతస్సవర్ణే స్థిరేచ నస్య' అని చిం, 'నో వా ద్విత్వమ్' అను రీతిగా వి. వి. నకారమని వ్యవహరించుట గమనింప వచ్చును.

చిం.వి. వి.లు లక్ష్యములు చూపవి కారణముననే తద్వివరణము నం దహోబలుఁడు భిన్నమార్గము నవలంబించెను. అయిన నాతఁడు ద్రుతమును నకారపుఁ బొల్లుగనే భావించి యున్నట్లు స్పష్టము. స్థలాంతరమున వి. వి. వచనమును వ్యాఖ్యానించుచు "ద్రుతాద్దురితి ఇత్యత్ర ద్రుతశబ్దః కేవల నకారానువర్ణకః ద్వేయః సాధారణ ఇతి ద్రష్టవ్యమ్ తేన అన్నను నభుంటి" అని యున్నాఁ బేర్కొనెను. 'నో వా ద్విత్వ' మ్మను వింతకు ముందటి కారికాభాగము ద్రుతద్విత్వమును సాధించుచున్నది. ద్రుతాద్దురితిః అనుసీకారికయందు నైతము ద్రుతముఁగా నకారపుఁ బొల్లే యున్న ద్రుతము మీఁది ద్రుతము (నకారము మీఁది నకారమై) ద్రుతద్విత్వమే యవును. కావున నట్టి వానిగ క్తిని వారించుటకే యహోబలుఁ డిట్లు వ్యాఖ్యానించి యుండవచ్చును. ఇక్కడఁ గూడ నకారపుఁ బొల్లుగనే వ్యాఖ్యానించిన వజ్ఝలవారి మతమునందలియనౌచిత్యములు స్థలాంతరమున స్పష్టమగు. కాఁగా నీచోటి ద్రుతశబ్దము మహోబలుఁడు పేర్కొన్నట్లుగా నువర్ణకమును బోధించు నని యే చెప్పవలసి యున్నది. ఆ పక్షమున నీకారిక స్వాస్థ్యము గావలె నన్న వి. వి. కర్తయు నిట ద్రుతశబ్దముచే నువర్ణము

బోధింప నుద్దేశించె ననవలెను. నన్నము ద్రుత మనుట కౌచిత్య ముగ నేని వి. వి. సమ్మత మని యంగీకరింపక తప్పదు. వి. వి. వివయు మట్లుండఁగా నహోబలపతియేని నన్నమును ద్రుతముగా నంగీకరించ నక తప్పదు గదా. ఎట్లయిన నన్నకము ద్రుత మని యంగీకరింప వలయుచో 'ద్రుతాద్యుత ఇత్యత్ర' మాత్రమే యేల? నన్నకమును సాధారణముగనే ద్రుత మనవచ్చునే. కాని యప్యాది యహోబలున కిష్ట మునుపట్లు లేదు. 'ద్రుతాన్ద్రుతః' అనుచోట ద్రుతశబ్దము నన్నకమును బోధించునది యనుచో 'ద్రుతాఖ్యోనః' అనుచోట ద్రుతశబ్దము నకారమును మాత్రమే బోధించున దని యతనియభి ప్రాయము నెన్నవలసి యున్నది. నిజమునకు నన్నకము ద్రుతమని యంగీకరించుచో నహోబలపతికే కొంత శ్రమ తప్పియుండెడిది.

'నాత్మాస్మదోర్ద్రుతస్య స్వరే' అను సూత్రమువద్ద తాను నేనయుం నత్వలోపమునకై యహోబలుఁడు మిగుల శ్రమించినమాట వాస్తవము. 'నిజసోన్నమా' అని సూత్రముగా నైన నీ నన్నము వర్ణకమే కదా. అయ్యది స్వాంతమువుటచేఁ గల కావలసి యున్నమాట నిజమే. కాని సాధారణముగ నన్నకమునకుఁ ద్రుతత్వము సంగీకరించుచో తాను నేను అనునవి స్వాంతములైన నయింపవలె నన్నము ద్రుత మగుటచే "ద్రుతో న యేషాం స్యాత్" త్తను లక్షణము ననుసరించి యవి కళలు గానేరవు. అట్టి వానిని బరిహరించుటకై 'ద్రుతో న యేషాం స్యాత్' తను నవారంభమైన దన్నను దప్పు లేదు. 'అస్య ద్రుత ప్రకృతయః' యనుదానిచేత నయ్యవి ద్రుతప్రకృతికములే యగును. నన్నకమిక్కడ ద్రుత మనుచో స్వరలోపమునకయి శ్రమింప నక్కర లేదు. అసగా నన్నకము ద్రుత మని యహోబలుఁడు సామాన్యముగాఁ దలంపనందువలననే యిట నత్వలోపప్రసంగము చేసె. అంతేగాదు. సముచ్చయార్థక

విశేషణ మయిన సువర్ణకమునందును నుత్వలోపానంతరమే నకారము ద్రుతమగు నని యాజ్ఞోబలపతి "కించ సువర్ణకే హ్యల్లోపే ద్రుత ప్రకృతికత్వం సిధ్యతి" యని చెప్పి విశేషార్థక ను ప్రత్యయము నకారమును జూపి యున్నాఁడు. కావున సాధారణముగా ద్రుతము నకారముఁ బోలె యనియు 'ద్రుతాద్ధ్రుత' యనుచో మాత్రమే సువర్ణకము గ్రహింప వలె ననియు యాజ్ఞోబలపతి యభిప్రాయమగు నన్నమాట.

కాని యిట్టి భేద మనవసర మనియు నిందువలనఁ క్లేశము గల్గు చున్నదనియు గుర్తింప వచ్చును. 'ద్రుతాద్ధ్రుతః' అనుచో సువర్ణకము ద్రుత మని యంగీకరించుచో 'నాత్మన్యద్యోః' అనుచోట మాత్రము ద్రుతము సువర్ణక మని యేల తలంపరాదు? ద్రుతాద్ధ్రుత యనుచోటి ప్రత్యేకత యేమి? ఆ కారికే సార్థకము. అందున్న [illegible] నందు ద్రుతత్వమును [illegible] చేయుచున్నచో [illegible] గా న. సి. చం. [illegible] లో ప్రయోజనము [illegible] యుంచుకొనవలయును. నకారముఁ బోలె ద్రుతి యని చెప్పినను యాజ్ఞోబలుఁడు ద్రుతత్వమును మాత్రము ను (ని) స్వరూపముగనే భావించెను. అయినను నే 'నాత్మన్యద్యోః' అనుచో ద్రుతము లోపించినను ద్రుతత్వమునొసన్న [illegible] 'తెను ఘనీ [illegible] కీతిగా' ను స్వరూపము తోనే [illegible]. కావున నకారమే ద్రుత మనుట వలన "ద్రుతాస్వలుక్" అనుటచేత ద్రుతత్వసాధనకై యుత్వ లోపమే చేసె. ప్రధాన సాన్నిధ్యము ననుసరించి [illegible] ద్రుతమునకు సంశ్లేషము లేదు. బిందువెల్లను లేదు. ఇంక స్వతిత్వ [illegible]. స్వత్వసంబంధమున నింతకు ముందు స్వరలోపము చేసిన నకారమునకు స్వరము చేరు. ఆ స్వరమేది? ఇంతకు మున్ను లోపించినదే కాదు వేఱొకటా? ఎన్నను సర్వ అనుకృతిగా నుత్వము కావలె. అదా

దులు స్వరము లేయని చేరినను సిద్ధుని వర్ణాంతరముగా బరిగణింపఁ బడుట యను ఫలము సిద్ధించును కాని యవి చేరవనియు వత్వము మాత్రమే చేరు ననియుఁ జెప్పుటకుఁ బ్రమాణ మేదియును లేదు గదా. ఇటువంటి నిరాధార మైనకల్పనముకంటె 'న' వర్ణమే ద్రుత మని చెప్పుట యుచితము.

బాలసరస్వతి యీ సూత్రమునొద్ద నకారమునకు వికల్పముగా లోపము వచ్చునని యర్థము చేసి 'తా ఘనుఁడు తాను ఘనుఁడు' అని యుదాహరించినాఁడు. ద్రుతము లోపింపని రూపము తాను ఘనుఁ డనునది యనఁగా తాఘనుఁడనుచో లోపించిన ద్రుతము (నకారము) నువర్ణమే యగుచున్నది. కాఁగా 'ద్రుతస్యాస్యాల్లుక్' అనుచోట ద్రుతశబ్దముచే నతఁడు తాను నేనులయందు నువర్ణమునే గ్రహించి యుండుట స్పష్టము. ఇదియే యుచితము. బాలసరస్వతి ద్రుతశబ్దమునకు నకారమని యర్థము చేసి తాను ఘనుఁడని రూపమును సమన్వయించు దృష్టితోనే యహోబలపతి తాను నేను లందు నుత్వలోపము చేసె నేమో కాని ద్రుతాద్ధ్రిత యనుచో నేల యయినను నువర్ణకమును ద్రుతముగా స్పష్టముగాఁ జెప్పియున్న యహోబలపతి యిట నుత్వ లోపమునకయి యత్నించుట వృథాప్రయాసమే యనక తప్పదు. తాను చెప్పె లేదా తాను సెప్పె అనురీతి రూపములు లేవని గుర్తించిన యీతఁడు (వజ్ఝలవారివలె) ఉత్వలోపము చేయుట ప్రయోజనవంతము గాదనుట స్పష్టము.

కాఁగా నువర్ణము ద్రుత మని సాధారణముగనే చెప్పఁదగును. 'ద్రుతద్ధ్రిత' యను నొక్కచోటనే ద్రుతమున ను వర్ణక మని విశేషముగాఁ జెప్ప నక్కర లేదు. అసలు నువర్ణక మని యహోబలుఁ డేల చెప్పెను? ప్రత్యయమైన నువర్ణమే గ్రహింపఁ బడవలయు నని యాతఁ డెంచెనా? 'నువర్ణక' మనుటవలని ప్రయోజనముగా నహోబలుఁ

డటఁ జూపినది "అన్నను సఖుండు" అన్నది. పై వివరణము ననుసరించి చూచిన అన్నను అనుచోట సువర్ణకము ద్రుతము కాఁగా దానిపై నింకొక ద్రుతము రాఁగా అన్నను సఖుండ అని వ్రాసినవని యహోబిలు నభిప్రాయ మనవలె. కాని 'అన్నను' అనుచోట సువర్ణము ప్రత్యయమా? అనుధాతువుపై "భూతార్థానాం తు నః క్రియాణాం స్యాత్" త్తని సువర్ణకమును "క్త్వా భూతయోః క్రియాస్త్వా స్యాత్" త్తని ముందటి యుత్వమున కత్వమును రాఁగా అనిన అని యవు ("అస్య ద్రుతప్రకృతయః" యను సూత్రముచే) ద్రుత ప్రకృతికము గాన దీనిపయి ద్రుతము చేరఁగా అనినన్ (నస్యచ్ఛ లోపవాన్ అన్నన్ అని కావలె. ఇట్లు చివరఁ జేరిన ద్రుతమునకు సువర్ణము వర్ణక మెట్లగు? ఈ వివరణమునకు ముందు దాతేఁడు ప్రత్యాప్తియును సత్యంత-ప్రజయును నానందమునను అనునవి చూపెను. అక్కడ నున్న సువర్ణము వర్ణకమే యని యహోబలపతి యభిప్రాయము. కాని వాని నుద్దేశించియో అట సువర్ణక శబ్దమును ప్రయోగించె ననుటకు వీలు లేదు. "ఇతి ద్రష్టవ్యమ్ తేన-" అను ప్రారంభముచే దానికిఁ బ్రయోజనము 'అన్నను సఖుండు' అను ప్రస్తుతస్థలమే యనుట స్పష్టము. పూర్వోక్త స్థలములందును సువర్ణకమే యుండ నాలక్ష్యములకును ముందే యీ వివరణము చేయుటకె నడుమను జెప్పుట సముచితముగాఁ గాన రాదు. అహోబలపతి యభిప్రాయమేమో? ఏది యేమైనను 'అన్నను సఖుండు' అనుచోటి సువర్ణము ప్రత్యయము గాదనుట స్పష్టమును ముఖ్యమునైన యంశము. అట్టియెడల నిట సువర్ణక శబ్దము నాతేఁడు ప్రత్యయ మను విశేషార్థమునందుఁ గాక సువర్ణము అను సామాన్యార్థమునందే ప్రయోగించె ననవలసి యున్నది. ఇది యాతనికి మొదట నపూర్వమును గాదు. "టాచి విభక్తౌ నిర్ణేత్యేకే" యను సూత్రమును వివరించుచు "టాది విభక్తౌ పరతో నివర్ణకో నేతి వదంతి కేచి

దాచార్యాః" అని ని వర్ణమును వర్ణక మనెను. అటనే "ప్రకృతి సంబంధివిభక్త్యో పరతస్సామాన్యతో న్యాగమం కృత్వాంతర ని దంత్యేకిః కార్యః తేన రామునికి సతి" అని నివర్ణకు నాగమముగాఁ జెప్పెను. ఇట్లే అదాగమమును ప్రత్యయముగాఁ జెప్పుటయుఁ గలదు. (సంధిర్నిత్యం ప్రత్యయాచః విన.) ఇట్టి స్థలాంతర సంపర్కముల ననుసరించి యిచ్చట నువర్ణక శబ్దముచే ప్రత్యయమే తెలిసెను గాని 'ను' వర్ణమును గ్రహించుట పొసఁగుగాదు. కావుననే 'అన్నను నతండు' అనుచోట నువర్ణము వర్ణకము గాకున్నను నాతనిచే నుదాహృత మైన దని గ్రహింపవచ్చును. ప్రజయును సత్కృతియును అనుచోట్ల 'ను' అనునది ప్రత్యయము.

ఇట్లు **పరిశీలింపఁగా** నువర్ణము ద్రుత మనునభిప్రాయమును "ద్రుతాద్ద్రుతిః" అను కారికే తెల్పుచున్నట్లుగా నహోబలపతియభిప్రాయమును గుర్తింపవచ్చును. దీనిచేత రాములను మొదలగు స్థలములందలి నువర్ణమును ద్రుతమే యని నిశ్చయింప నవకాశ మేర్పడుచున్నది. అయినను (వర్ణమును వర్ణకముగా వ్యవహరింపక) నువర్ణమని చెప్పుటయే నిర్దుష్ట మని మాత్రము చెప్పక తప్పదు.

అట్లుండ 'అన్నను' అనుచో నని వర్ణకము గాకున్నను నన లా నువర్ణ మెక్కడిది? "అన్యే ద్రుత ప్రకృతయః" అనుదానిచేత వచ్చిన దంతము. ఆ సూత్రముచే వచ్చునది పొల్లు నకారమా? నువర్ణమా? ద్రుతము నకారపుఁ బొల్లే కాఁబట్టి అదే వచ్చు నన్న 'అన్నన్' అనియే కావలయును. నువర్ణసమన్వయమునకుఁ బ్రస్తుత స్థలము లక్ష్యము గానేరదు. వర్జులవారన్న ద్రుతను స్వరూపమును సమర్థించుటకు 'అన్నన్' అను అనుదానిపై విశేషార్థకముగు 'ఉక్' శబ్దము చేర్పఁగలరు. కాని యహోబలుఁడు ప్రత్యయములను సముచితముగా 'యును' లుగాఁ జేర్కొన్నాఁడు. వానితోడి

సమన్వయము నహోబలుఁ డూహించుటకే యవకాశము లేదు. కాఁగా ఇంక అన్యే- యను సూత్రమునే నకారముఁబోలె యగు నన్న 'అన్నను' అను రూపమే కాదు గావున నా సూత్రముచే నవు ద్రుతము సువర్ణమనవలె. ద్రుతము పోల్కి నకారము కాఁగా నిట సువర్ణ మెట్లయినది? సువర్ణ మనిన యనుచో ద్రుతము సువర్ణమే యనియు స్పష్టమువు మన్నదే. నకారము బోల్తె ద్రుత మన్న నదియే 'యన్నే' యను సూత్రముచేఁ జేయవలెఁగదా. నిజమున కహోబలుఁడు ద్రుతప్రకృతికముల ద్రుతము 'అన్యే ద్రుతప్రకృతయ' యను సూత్రముచే వవు నని చెప్పియుండ లేదు. కాని రామునిన్ అను రీతిగా నుదాహరించిన స్థలముల ననుసరించి ద్రుతప్రకృతికములకుఁ దుదిని ద్రుతము చేర్పవలెనని యుండుట సూత్రము తస్మాతముగా గుర్తింపవలసి యున్న దొరుకదు రెండు చోట్లఁ దప్ప. అట్లు ద్రుతమును జేర్చుట కొక యాధారము చిం. వి. పి. లయందును లేదు. గావున నజ్జలవారు కేర్కొన్నట్లుగా 'అన్యే' యను సూత్రముచేతనే యగునని యహోబలు నభిప్రాయముగా నెంచుఁగవలెనే గా. ఆ సూత్రముచేఁ గాకున్నను రామునిన్ అనుచోని వర్ణకముపై ద్రుతమును జూపి యనఁగా (ఇట్లే పెక్కుస్థలములందును) ద్రుతప్రకృతికములగుటంబట్టి యన్నింటికిఁ దుదిని ద్రుతమును జేర్చుట తన్మాత్రముగా గుర్తింపక తప్పదు. అది ప్రత్యేకముగా నే సూత్రముచేతను వచ్చునది గా దన్న ద్రుత ప్రకృతికము గాఁబట్టి చివర ను ద్రుతము వచ్చి చేరు నని యెట్లో చెప్పినను 'అన్నను' అనుచో సువర్ణ మయిన దనఁగా నదియే ద్రుత మనక తప్పదు గదా. రామునిన్ అనుచో నకారముఁ బోల్పను జూపి యిట సువర్ణమును జూపుట విశేషము. ఏది యేమైన నీ ద్రుతప్రకృతిక ముతుది ద్రుతము సువర్ణమే. ఇంక నహోబలుఁడు 'నకార సువర్ణక ద్వయసాధారణ" యని పదము వివరించుటలో నభిప్రాయమేమి?

'సత్కృతియును' 'సత్క్రియయును' అనుచో 'యువర్ణకస్యాద్యన్తాత్తు నువర్ణక ఉక్తో భవే' త్తని నువర్ణకమే విహితము. అట 'ను' వర్ణమునకు విశేషము గాదు. 'అన్ననున్' అనుచో ద్రుతము గాకయు నువర్ణముండుట - విశేషము. ద్రుతప్రకృతికి నువర్ణముగాని ద్రుతము గలది. ఆ ద్రుతము నువర్ణముగూడఁ గావచ్చును. రామునిన్ అను రీతిగా నకారమును గావచ్చును. అనునభిప్రాయముతోఁ జెప్పెనా? అట్లయి యుండవచ్చును. కాఁగా ద్రుతము నకారమును (రామునిన్) నువర్ణమును (అన్నను) గావున ద్రుతప్రకృతికముల తుది నదియు నిదియు నిలువవచ్చునని యహోబలుఁ డెంచెనా? అట్లయిన నకారమును గూడ గ్రహించుటకు "ద్రుతాఖ్యోనః" అనుట యొక కారణమా?

అయిన నిట నింకొక యనుమానమునకును దావు గలదు. అహోబలుఁ డింతకు మును ద్రుతస్వత్వము నుదాహరించుచోఁ జూపిన "ఎన్నను సర్వ" - అను దానివంటిదే గదా అన్నను నఖండ అనునదియు. ఎన్న - ఎన్నన్ (ఏ మర్థకము) - సర్వ, ఎన్నను సర్వ - అని స్వత్వస్థితిలో నెట్లున్నదో అన్నన్ - అఖండ అను స్థలము లోను "(లుక్సంశ్లేషౌ నాచి" యన్నాఁడు గాబట్టి ?) ద్రుతమునకు స్వత్వము రాఁగా అన్నను - అఖండ అని స్వైన దనవచ్చును గదా ?

కాని స్వరపరకత్వమున ద్రుతమునకు స్వత్వ మెట్లు? "లుక్సంశ్లేషౌ నాచి" యని లోపసంశ్లేషలను నిషేధించును గావున స్వత్వ నకారాలు కలుగవలె. కాని యహోబలపతి "లుక్సంశ్లేషౌ నాచి" యను సూత్రము "నిర్గళితాంశానుపాదకే మేవ" యని వ్రాసియున్నాఁడు. పోనీ లోపసంశ్లేషనిషేధముచే స్వత్వ మగుటవలన నిది యిట్లున్న దన్న నాయభిప్రాయము నిట గాతఁ డేల చెప్ప లేదు? ఇట్టిది సాధించుచో "లుక్సంశ్లేషౌ" యను సూత్రము కొంతయు వ్యర్థమంతము నగు

చున్నది గదా. ఇది స్వత్వమె నైన "ప్లుతాద్ద్రుతః క్వచి" త్తని గదా చెప్పబడినది. దీనిపై ప్లుతము రాకున్న అన్నను అఖండ అని యుండవలె. అట్టివి గలవా ? లేక స్వరపరకత్వమున ప్లుతముపై ప్లుతి యగునపుడే ప్లుతమునకు స్వత్వ మగునన వలెనా ? అట్టిదాని కాధార మేది ? విశేష మైన నాతం డది యేల స్పష్టము చేయలేదు ? - లోపసంశ్లేషనిషేధముచే స్వత్వ మగు నన్న బింపవున నవకాశ మున్నదా ? వచ్చు నతం డనుకృతిరూప మెట్టి కార్యమువలన నైనది ?

కాఁగా "లుక్సం శ్లేషః" యను సూత్రమును ప్రయోజనవంతముగా నహోబలుఁడు భావించనే లేదు. కావున నిట ప్లుతమునకు స్వత్వము వచ్చునను తలంపు నవకాశము లేదనియే చెప్పవచ్చును.

ప్లుతము నకారపుబొల్లును సువర్ణమునగా వచ్చు ననియు నందువలననే రామునిన్ అనుచో నకార మైనను అన్నను అనుచో సువర్ణమైన దనియు నహోబలుఁడు తెలియించునట్లు చెప్పుటయే యుచితముగాఁ దోఁచుచున్నది. అట్టియపుడు "ప్లుతాద్ద్రుతః" అనుచోటనే యట్లు భావించుట కాధారము నిట్లూహించుట పిలు గలదు. ఎన్నను సర్వ - కతాంశ్యమలో హలవనానుకరణత్వము - స్వత్వముచే నారూపములు సిద్ధించుచున్నవి. ఇంక స్వరపరకతలో నన్ ఎన్నను సర్వ అనుకృతి స్థలములందే ప్లుతము సువర్ణముగా నంగీకరింపవలసి యున్నది. అట్టివి "ప్లుతాద్ద్రుత" యనుదానికి లక్ష్యములే కదా. కావుననే యాతఁడు "ప్లుతాద్ద్రుతః" అనుచోటనే ప్లుతశబ్దము సువర్ణమునకును బోధకమని యెంచి యుండవచ్చును. "సువర్ణకేఽవ్యల్లోపే ప్లుతప్రకృతికత్వం సిద్ధ్యతి" అని చెప్పియు నత్కృతియను నత్వంత - అనుచో ప్లుతముమీఁద ప్లుత మగుస్థలమున "ను" వర్ణము నిల్చుట యెట్టిది యని యెంచె నేమో ?

అయిన నిట నిర్ణేయానుసారముగ మున్నది. నకారమునం బొల్లు ప్లుతము. ఎన్నను సర్వ అనుచో స్వాత్త్వమునకు నున్నదేమైనది. ఇది ప్లుతముగాదా? స్వత్వరూపము ప్లుతమే యైనచో "ప్లుతా న్ప్రకృత్యత్ర" అను నీవివరణ మేల?

అనుగోబలుడు ప్లుతస్వత్వస్థితిని ప్లుతముగా భావింపలేదని తోచుచున్నది. స్వత్వమును గూడ ప్లుతమున కగు విశేష కార్యము గానే భావించినట్లున్నది. "అల్లుకి చ సంశ్లేషస్యాత్" అనుచో చకారమువలన స్వరూపావస్థితిని శోధ్యమని "వర్ణాంతరత్వేన సంవర్ణ వేళాయాం పృథక్పరిగణనం తస్య ఫ" మ్మని వివరించెను. పొల్లు లైన హల్లులను ప్రత్యేకాక్షరములుగా గణించుట కానరాదు. అది ప్రత్యేకవర్ణము యయ్యెనా గురులఘువులను నిర్ణయించు సందర్భమునం బొల్లు హల్లులకుం ప్రత్యేకగణనము లేదు. "ఆద్యాస్వరాః పంచాశ ద్వర్ణాః" అను శ్లోకమును ననుసరించి నకారము ప్రత్యేకవర్ణముగా గణింపబడుట లేదు గాని దిద్దేనా / పొల్లు హల్లులను వర్ణములుగా బరిగణనము గలదు గదా) శ్రీశోభ జగాజగమున అను సంశ్లేష స్థితిలో నకారము పృథక్స్థితినే యున్నది గాని నకార గకారములు రెండును గలిసి యొక్కటే వర్ణమని రాదు గదా. కాగా నిట పృథక్పరిగణన మనుచో ప్రత్యేకాక్షరముగా ఛందస్సంప్రదాయములో గురులఘు నిర్ణయించు నవకాశ మేర్పడ దని తెలియవలెను. అట్టి స్థితి పొల్లు హల్లులకు లేదు. కావున నిపొల్లు హల్లులపై నష్ప్య చేర వలసియున్నది. ప్లుతమునకు స్వాత్త్వస్థితి యున్నచో ప్లుతముపై నప్ప్య చేర యది ప్రత్యేకాక్షరముగా నుండుట యని గుర్తింపదగును.

ఎక్కడ నేస్వరము చేరునో నిర్ణయించుటకు శాస్త్రమున నాధారము లేకుండుటం జేసి ప్రయోగములు ననుసరించియే గుర్తింప

వేసియుండు. దాని ననుసరించి యా త్రైస్వర్యము లాగునా సంపూర్ణ్యముగం దవ్వుటను గుర్తింపవలె. కానీ యీ పక్షమునకు నాకొక బొల్లుపను స్వాత్వముచే నుండిన స (ని) స్వరము ప్రాతమగునా? కాదా? ప్రాతస్వత్వ స్వాపము - ప్రాతము కావుండుటేమి? అని యెల్లుడు నముచ్చ యూపశ్లోకక్షేమైన నుస్వరకముండును సాత్త్వము లోపించుటచేతనే తదంతములకు ప్రాతప్రకృతిత్వము సిద్ధించు నని చేర్కొనెను. అనగా అన్యయును తప్పుగాడును అనుకీలగా నున్నచో సాత్త్వము లోపించును. మరి ప్రాతప్రకృతులుగా నుండవు చెప్పవలసియున్నది. అయిన సాత్వలోప ప్రసంగము స్వర్గము కదా. సకారమే ప్రాతము. కాని యదిగాక పక్షమున నా స్వాపముతో నుల్లయుండగా స - ని - అను నాకారముతో నున్నయు మరి ప్రాతము కానవలె. అహోబలుడు సీతను గొలిచె నని యుదాహరించినట్లు నర్తులవారు చేర్కొనిరి. ఇది సుస్వర మైయున్నదా మార్గ పరిగమము నదిగా వున్నైనది. "అనకారాదగతే" యను సూత్రము ననుసరించి ... ప్రకృతి అంపనీయను గాదలె ననుసరి ప్రాతము గా వలెనా? ఇక దాను నేను అను శబ్దముండును ప్రాతకార్యము ఏమ సత్వలోపమును జేయుటకు బట్టి అనునది నని యున్నది మరి ప్రాతము మైనను దాను నదినె నున్నచో నా నది ప్రాతమే కాక తప్పదు. కావున సత్త్వలోపప్రసక్తి యేల? సామ్యకమే నికేవలముగా లోపించిన దనవచ్చుగదా. తాను చెప్పె, తాను చెప్పె నను త్రిప్రయోగములు లేవు గాబట్టి స్వనస్థితిభావముచే నిట సత్త్వలోపము సత్యమని చెప్పవలసినయక్కర యేమి బలమైన కేమి గల్గినది? కాగా నిచ్చట బలువభిప్రాయము సిద్ధాంతముగా నిట యుని నిష్ఠయుండు నవకాశము లేకున్నది. కాని ప్రాత స్వత్వము (స ని) ప్రాతము గా నుండునో లేదో నేమో యను యనుమానించుటకే కొంతవరకు యాధారము లున్నై కతిని గాన నవ్వుచున్నది.

కాని ద్రుతము వేఱు, ద్రుతస్వత్వరూపము వేఱు, స్వరూపముతో నున్న ద్రుతమునకు ద్రుత మనుసంజ్ఞ చెల్లదనుట సంగతముగా లేదని మాత్ర మంగీకరింపక తప్పదు. పైఁగా నహోబలపతియు స్వత్వప్రయోజనమును వివరించుచు నను స్వత్వమును 'స్వరూపేణావస్థితిః' అని చెప్పుకొని యున్నాఁడు. అందువలననే దానిని బింద్వాదులవలె విశేషకార్యముగా విధింపకపోవుటయు 'అలు కి చ' యనుచోటి 'చ' శబ్దముచేతనే సంగ్రహించుకొనుటయును జరిగిన దని యూహింపఁదగి యున్నది. స్వత్వ మనఁగా ద్రుతము స్వస్వరూపముతో నుండుటయే యని స్పష్టమగుచున్నది. ద్రుతము స్వస్వరూపముతో నుండుట యనుచో నయ్యది ద్రుతముగా నుండఁ బోవు టెట్లు? అనఁగా నకారపుఁ బొల్లై ద్రుత మని యంగీకరించుచో స్వత్వము నను, ని అనురూపముతో నుండుటయే విశేషము. కాని యది యట్టిరూపము నందునప్పుడు దానిని ద్రుతము కా దనుటకు వీలు లేదు.

బిందులోపముల నందునప్పుడు ద్రుత మటఁ గానరాదు. సంశ్లేష మైనప్పుడు నకారపుఁ బొల్లుగాఁ గాన నగును. అయ్యది సంశ్లేషము యొక్క ధర్మము. 'సంశ్లేషం బనఁగా మీఁదిహల్లుతోఁ గూడికొనుట' యని చెప్పినసూరిమతమున ద్రుతము నవర్ణమే కద. కాఁగా సంశ్లిష్ట స్థలమునుబట్టి ద్రుతముయొక్క స్వరూపమును నిశ్చయింప నవకాశము లేదు. పైఁగా ద్రుతము స్వరసహిత మయి యున్నప్పుడే సంశ్లేషవిధాన మవసరమును సార్థకమును గాఁగలదు. కాని పొల్లు నకారమే యనుచో నది మీఁదిహల్లుతోఁ గూడుకొనుట యనుదానిని విశేషముగా విధింప వలసినయవసరమే లేదు. ఇట్టి యెడల సంశ్లేషముకంటె స్వత్వమునందే విశేషమున్నది. అయ్యది యుకారేకారములతోఁ గూడుట విశేషమే కదా. దాని కేదేని పేరు పెట్టి యూహూప

ములు ప్రత్యేకసూత్రముతో సాధించుట యనవసరము గాని యిట్టి సంశ్లేషవిధాన మేల? ఏది యేమైనను స్వత్వమును స్వరసహితత్వముగాఁ జూపియుండుట మాత్రము స్పష్టము. స్వత్వ మనఁగాఁ బ్రకృతి భావము. అనఁగా నెట్టి వికారమును బొందక సహజమైన రూపమున నుండుట. అయ్యది న, ని అను నాకారమున నుండుట యన్న నదియే ద్రుతస్వరూప మనియు స్పష్టమే. కాఁగా సీతఁడు సూచిన ద్రుతస్వత్వ రూపము ననుసరించియే ద్రుతము నకారపుఁబొల్లు గాక 'న' (ని) అనునదే యని గ్రహింపఁ దగియున్నది. ఏది యేమైనను ద్రుతమున కార్యాకార్యము లవు చుండఁగా నందు ద్రుతము స్వరూపమును గుర్తించుట కవకాశము కలిగినది, గుర్తింపవలసినది స్వాస్థ్యము నందే యనుట నిశ్చయము. దాని ననుసరించి ద్రుతము న, (ని, న్) అను రూపము గలది. యనుట స్పష్టము.

అంతేకాఁ బదియుఁ దెలుఁగు వ్యాకరణ కర్తలుఁ జేసిన వివరణముల ననుసరించి పరిశీలించఁగా నాఁడు ద్రుతమును నకారపుఁ బొల్లుగాఁ జేసి, దాని స్వత్వము మాత్రము న, ని అను నాకారము గలదిగా నిరూపించుట సక్రమము గా నున్నది. కావున స్వత్వస్థితిని బట్టి ద్రుతము 'న' (ని) అనునదే యని నిశ్చయింప వలసియున్న దనుట యథార్థము.

ద్రుతము నకారపుఁబొల్లు గాఁగా ద్రుతస్వత్వమును న, ని, అని చూచుట సరి కాదను పై యభిప్రాయముతోనే సూరి ద్రుతమును నకారముగానే వ్రాసెను - కేవల లిప్యాదిగాఁ బ్రదర్శించి యున్నట్లు గుర్తింపఁ దగు.

పై యహోబలుని యభిప్రాయమునకు వివేకీయము నాధారమనిపించుచున్నది. అప్పకవి 'ద్రుతాఖ్యస్య' యను సూత్రమును వివరించుచు "ద్రుత మనంగ నకార మితిశయుల్లు" (2-14) అని

చెప్పుటయే కాక నకారవ్యంజనమును వేరొక్కసమాసినసందర్భమున ద్రుత మనుట పెక్కుచోట్లఁ గానవచ్చు. పద్యాంతేతర స్థలములందును నకారవ్యంజనమును ద్రుతముగా వ్యవహరించుట యప్పకవీయమునఁ బ్రసిద్ధమే. కాని యాతఁడు ద్రుతప్రకృతికములను వివరించుచు "వెలయుచోఁ దుది ద్రుతములు తెలుపఁబడు శబ్దములు ద్రుతప్రకృతు లనన్ వెలయు" (5- 2) నని చెప్పిన పిదప నిట్లనె. " ధాతృ, ధాతను భూపతి ధరణీపతిని, జనకు జనకుని గనుఁ గన్గొనియె ననుచు, గడ ద్రుతము లిట్లు లోపము గాంచి, వెలయు నిట్లఁ గనుపట్టు నవి ద్రుతప్రకృతు లీశ. (23) అని ను, ని వర్ణాంతములను ద్రుతప్రకృతికములుగాఁ జూపె. అనఁగా నివి యపి ద్రుతాంతములు. ఇందలి చివరి ను, ని వర్ణములు ద్రుతములే. ధాతను అనుచో నువర్ణము ద్రుతము కాఁగా భూపతిని అనుచో నివర్ణము ద్రుతము. అంతే గాక యప్పకవి "గూను. మీను, అన్న, తన్న (25, 26, 27) అను మొ॥ ద్రుతప్రకృతికములుగా వచించుటనుబట్టియుఁ గేవలము నకారమునుఁ బొల్లే ద్రుతముగా నప్పకవిమతమును నిర్ణయించుటకు వీలు లేదు. 'అపి కార గతే" యను సూత్రమును వివరించుచు నప్పకవి "అవని ద్రుతప్రకృతికాంత ద్రుతంబులు చెడి బిందువులు గాని యొకల" నని ప్రారంభించి యట్టి వికారము లేమికి 'సముదవి రాధుని జాన మొత్తె - నగరమునకు మహీజాతను గొని వచ్చె' (5-142) నని ద్రుతమును సస్వరముగానే చూపించుచున్నాఁడు.

ఇంకొక చోట స్పష్టముగా "శ్యామాంగ నేను దా నను, నీ మాటలలోన ద్రుతంబు లేఁగు నిలుచు మ్మి, ల్లా మీఁద నుండు నప్పుడు, నే మనుచును నే ను మనుచుదు నీ కృప నసఁగన్ (5-134) అనియు, 'తాను నే నను పలుకుల లోని ద్రుతములు' (5-135) 'ద్రుతప్రకృతు లౌ నేను దా నను రెండు దక్క (5-180) ననియు,

తాను నేను అనునవి ప్లుతాంతములుగా స్పష్టము చేసి యున్నాఁడు. అహోబలపతియు వజ్ఝలవారును జెప్పినట్లు స్వరలోప మయినవానినే ప్లుతప్రకృతులుగాఁ జెప్పుకొంట గమనింపఁ దగు. ప్లుత మనఁగా నకారపుఁ బొల్లే యని పేర్కొనుచోఁ బైవాక్యములు సమన్వితము లవుట యెట్లు ? బాలసరస్వతియు నప్పకవియు నుత్వలోపప్రసంగము (తాను నేను మొద) చేయుచుంటం బట్టియే నవర్ణము ప్లుతమే యని సరి మతముగా గుర్తింపవచ్చు. 'పదునపు' అను తెన్గు ప్రయోగ మును సంస్కృతప్రాకృతములను నప్పకవి యుదాహరించియుండుట నిబన్ధిం పఁదగు.

అందుచేఁ బట్టి ప్లుతము కేవలము న (ని) వర్ణమే యని యప్పకవి మతమునఁ నిర్ణయింపరా దనుట స్పష్టము. నకారము ప్లుత మని చెప్పియుండుటయే కాక హల్ప్లుతము (నకారము) ను బోధించు వలసినప్పుడును గూడ నప్పకవి ప్లుత మని వ్యవహరించె.

ఎక్కడిది ప్లుతము ?

“అల ప్లుతమునకు వర్ణ్యమాన నాసికమునకుఁ జెప్పు” నను కీర్తి గలము లప్పకవీయమునందుఁ గానవచ్చు. అక్కడి ప్లుతిశబ్దము కేవలము నకారవ్యంజనమును మాత్రమే తెలుపునని చెప్పుక తీఱదు. ప్రాతిశాఖ్యములను వివరించి వ్యంజనానునాసికముగాఁ జెప్పుటయు ననుసరించి యుట హల్ప్లుతమే యని చెప్పరాదు? తప్పనా? కకారము పరమైనట్లుగా నకారము ప్లుతమైన నెప్పటికిని తోఁ గూడి యున్నను నకారవ్యంజనమునకు ప్లుతత్వము చెల్లుననియే యప్పకవియు భావించి యుండవలెను. అనఁగాఁ బదమునం దెచ్చట నున్నను నకారము ప్లుతమే యని చెప్పవలసి యున్నది. అప్పకవి యిట్టి సందర్భమున 'అన్న, మిన్న' అనువానిని గూడఁ జూపుట

గమనార్హము. పైఁ జేర్కొన్న యతిసంబంధమున నకారము వేఱొక హల్లుతో సంయోగించి యున్నను యతిమైత్రి కడ్డంకి లేనట్లుగా సంయుక్తాక్షరయతి నంగీకరించి. అనఁగా నట ప్లుతస్వరముచే సంయుక్తస్థలములందలి నకారము సైతము పరిగ్రహింపఁబడు. అదియును ప్లుతమే.

అనఁగాఁ బదాంతమునందలి నకారము మాత్రమే (కొన్ని సమయము లట్లుంచి) ప్లుత మను నభిప్రాయ మప్పకవికి లేదని చెప్పవచ్చును. పదాంతేతరస్థలములందలి నకారము ప్లుత మగు ననుసరియభిప్రాయము బాలసరస్వతికిఁ గల దనుట కాధారము గానరాలేదు. కాని యుదాహరణలు కలవు. 'స్థానికృతే' యను సూత్రవివరణములో "తేన సస్య ప్లుతాఖ్యస్య ప్యాపి సస్వర సంజ్ఞా, తేన మెచ్చ నలిగాక్షులం ఇత్యాదౌ నకారస్య స్వస్య కీర్తి జ్ఞేయ" మన్నాఁడు. అనఁగా నలినాక్షులను పదమున నున్న నకారము ప్లుత మైనను స్వర మవు నని యుదాహరణాభిప్రాయము. పదమునాదియం దున్న నకారము ప్లుత మని చెప్పె నన్నఁగా నకారము శబ్దమునం దెచ్చట నున్నను ప్లుతమే యగు నని భావించె ననుట స్పష్టము. అనఁగా నప్పకవి యభిప్రాయమునే యుదాహరణ యతి యనుసరించె ననవచ్చును. త్రిలింగశబ్దానుశాసనములో నక్షత్రకారుఁడు 'ఉ కారలోపో నామాంతే ప్రాయ స్స్యా ద్దలయో ష్టాలి, ప్రాయిస్యే చ' అని పేర్కొనెను. పూర్వోక్తస్థలమునుబట్టి దలు న్నముందునట్టి నవర్ణమునం దుత్వము లోపించు నని చెప్పుట తలంపు. మిన్నను అన్నవంబు ననురీతి యుదాహరణములు. ఈనకార మిట ప్లుతముగనే వ్యవహృతము. ఇట్లే పిదప 'అఖైకపదే' యని ప్రారంభించి 'పూర్వోక్తే నాన్య ప్యసా హాలః' అనెను. ఇటుఁ బదమధ్యమునందును ప్లుతమునకుం జెందిన 'ఇ, ఉ' లకు లోప మగు నన్నమాట. ఏనిః - ఏన్కి

కావునక-కావ్య యందలి [illegible] విలక్షణములు. అయినా నత్వర్ణములను నెల్ల [illegible] ప్రాకృత మని సాధారణముగనే వ్యవహరించె నని గుర్తింపవచ్చు. అప్పటికైనను నిక్కే గదా.

ఒకవేళ జైనాచార్యులకే కూడ నిక్క భాషించెనా? అయినా బుద్ధాంతేవాసులు [illegible] (ఏ కృష్ణ నన్ననూ, నెక్కైనను) ప్రాకృతముగా చెప్పలేదని [illegible] దేవా [illegible] స్పష్టముగా.

[illegible] నాటకకావ్యములు చెప్పినట్లు [illegible] జైనులకు మారి ప్రాకృతప్రకృతికశబ్దముల ప్రయోగించి యందలి ప్రాకృతము [illegible] సూత్రముల చెప్పుట గమనింపవచ్చును. ప్రాకృతప్రకృతికముల చెరొక్కనుచో 'అనుజీవిత ప్రాకృతా' యనుటుండిన్ని (అనుకృత [illegible] అని వ్యాఖ్యానాలు) చివర ప్రాకృతము కలవే ప్రాకృతప్రకృతికము [illegible]. ఏయుచ్చుతో కూడినను [illegible] మాత్రము [illegible] గావున జేయుచును, [illegible] అనుకృతిగా [illegible] యున్నను [illegible] ప్రాకృత [illegible]. [నుడితో లిప్రాస్వ [illegible] కె ([illegible]) నతె.] [illegible] అనుజీవితప్రాకృతములే యనగా ప్రాకృతప్రకృతికములే [illegible] [illegible] ప్రాకృత మని చెప్పినయప్పుడు [illegible] కూడిన [illegible] మంతయుం గలవానిని ప్రాకృతప్రకృతికము [illegible] యిట్టియభిప్రాయముతో నేమో. ఏ [illegible] ప్రస్తుతము [illegible] చివర ప్రాకృతము గా ప్రాకృతప్రకృతిక [illegible] 'పరుషాః ప్రాకృతప్రకృతికా [illegible]', '[illegible] ప్రకృతికా త్పరతస్సరళే స్థితే చ' యని హల్పరికతియుం [illegible] సాధించుచో 'ప్రాకృతప్రకృతికాని' (అ) 'ప్రాకృతము' [illegible] ననుసరించి యుట ప్రాకృతప్రకృతికత్వవ్యవహారమునకు మూలము మగు

ప్లుతాంతత-చివర ప్లుత ముండుట-అనగాఁ జివరినకారము గ్రహింపఁ బడు నని గ్రహింప వచ్చును. అనఁగాఁ గేవలము ప్లుతమునకే కాక ప్లుతప్రకృతికశబ్దమును గూడ నుచ్చరించినసామర్థ్యము ననుసరించి ప్లుతప్రకృతికత్వమునకు మూల మైన ప్లుతము, అనఁగాఁ బదమునం దెక్కడ నేని నకారము (ప్లుతమై నను) ఉన్నను, ప్లుతప్రకృతిక మైనయాపదమునందినకారమునకే యట ప్లుతమునకుఁ జెప్పఁబడిన కార్యము లగు నని గ్రహింపవలెను. '...ప్లుత... ప్లుతప్రకృతికేభ్యో లుక్సంశ్లేషౌ నాచి' మన్నగాన నిట్లని. 'వాక్యాన్తగతపదాన్త్యాచ్చ' యనుచో 'వాక్యాన్తగతపదాన్తస్థితస్య' యని యభిప్రాయము విశేషమే యనక తప్పదు.

కాఁబట్టి పదాంతేతరస్థలములం దున్ననకారమునకు ప్లుత మనుసంజ్ఞ యున్నను దానివలన నాయాప్లుతకార్యములు ప్రసక్తి లేమి నది ప్రయోజనవంతము గాదు. గాని నష్టముఁ గల్గించునదియుఁ గాదు. 'లేక' అనుచో 'క' కారము ప్లుతము గాదుగదా? కాని దానికిఁ బ్లుత మనుసంజ్ఞవలన నట్టిదేశా ప్రయోజనములు పదాంతస్థిత ప్లుతములకువలె లేవు గదా. అట్లే పదాంతేతరస్థలములం దున్న నకారమునకుఁ బ్రయోజనము లేకున్నను ప్లుతసంజ్ఞ యుండుట యనవసర మని తిరస్కరింపవలసినయవసరము లేదని గుర్తింపఁదగు.

'వాక్యస్థదీర్ఘోతస్య ప్లుతః' కృతమైన సూత్రమునందు స్వాంతము లవుటచేఁ దానిసేనలు కిశోరే యనియు నందు నకార మునకు ప్లుతసంజ్ఞ గలిమి, వైకల్పికలోపవిధానముచే లోపించుట లోపింపమి యనురెండుస్థితులే యనియు, 'అలుకి చ' యున్నంత ప్లుత ప్రకృతికములు ప్లుతమునకు సంశ్లేషమును జెప్పన దగుటచేత నిట ప్లుత మున్నను నీయవి ప్లుతప్రకృతికములు గామి సంశ్లేషము లేదనియు నొకరీతియూహకు నవకాశము లేకపోలేదు. కాని 'ను' వర్ణ స్వరవిషయమున నిబ్బంది యున్నది.

చింతామణి చెప్పుచున్న సంజ్ఞావిధానక్రమము ననుసరించి చూచిన నకారమెల్ల మొదల ద్రుతసంజ్ఞకే మారు ననునభిప్రాయము తత్కర్తకుం గలదేమో యనిపింపకయు మానదు. చిం. 'ప్రాణాస్సమానతోఽఙ్చః' యని ప్రారంభించి పిదప సవ్యాప్తులోని వక్రి వక్రతమాది సంజ్ఞలు విశేషముగాం గ్రమముగం జెప్పినది. అట్లే 'హాస్స్య స్సమానతః ప్రాణిన' యని ప్రాణులను పేర్కొని పిదప ద్రుతపరుష సరళస్థిరము లను విశేషసంజ్ఞలను గ్రమముగాం జెప్పినది. దాని ననుసరించి చూడంగాం బరుషసరళసంజ్ఞలకంటెనే ద్రుతసంజ్ఞ నియతము నకారమునకు సాధారణముగా (హ్రాస్వ్యత్రము నుద్దేశించి) చెప్పఁ బడినట్లు గ్రహింపఁ దగి యున్నది.

అయినఁ బైనవహోబలుని సమర్థనమునబట్టి యీ పక్షమునందు నిబ్బంది తెలియవచ్చు. హల్లులకుఁ బ్రాణాలను విశేషసంజ్ఞను జెప్పి చింతామణికర్త యంతటి యవాంతరభేదములను ద్రుత, పరుష, సరళములనుగాం బేర్కొని యవి కానివి స్థిరము లన్నాఁడు. స్థిరసంజ్ఞకుం బూర్వము చెప్పఁబడిన పరుషసరళములవలెనే ద్రుతము కూడం గానిదే స్థిర మని చెప్పవలె. పరుష మనుటచే 'క' కార మొక్కటియు స్థిరము కానేరదు గదా. అట్లే నకారము ద్రుతము కాంగా ద్రుతమునకు స్థిరసంజ్ఞ నిర్ణయము కాపున నకార మెల్ల స్థిర మనుట కవకాశము లేదనక తప్పదు. బాలసరస్వతి మొదలగువారి వ్యాఖ్యాతలందఱును పరుషసరళములు గానివే స్థిరము లన్నారు. పరుషసరళములకు ముందు పేర్కొన్న ద్రుతమును విడుటకుం గారణ మేమియో స్పష్టము గాలేదు. లక్షణక్రమము ననుసరించి పరుషసరళములే కాక ముందు పేర్కొన్న ద్రుతమును గానివే స్థిరము లని చెప్పవలె. అట్లే మొదల నహోబలుండు సూచిన 'మెచ్చె నలినాక్షుఁ' డనునీతిస్థలము లందలి ద్రుతప్రకృతిక నవకాశము లేదనకయుం దప్పదు. అహో

బాలుఁ డుద్దేశించినయర్థము గావలసినదే. కాని యిట్లని నిర్ణయించుటకుఁ జింతామణికారుఁడు సహకరించుట లేదే. 'వ్యాఖ్యానతో విశేష ప్రతిపత్తి' యనుకొనవచ్చు.

ఆతరువాతి నింకొకయిబ్బంది యున్నది. సమసమాసంజ్ఞ వలెనే యీద్రుతసంజ్ఞయును హల్మాత్రమునకే. అట్టియెడ బిందుద్రుత కార్యములు వ్యంజనమాత్రమునకే యగు నని చెప్పి యుండవలె. 'కొలిచెదను - గోపాలుని' ననుచో నకారము హల్మాత్రమే లోపించినఁ - గొలిచెద - ఉ, (గోపాలుని) సంధియై కొలిచెదు గోపాలుని నని యగును. ఇది యుద్దిష్టమైనయర్థము నిచ్చుచున్నదా? కొలుతును - కమలాక్షుని ననుచో నకారమునకు భిన్నమైన స్వరము నిలిచియుండి కొలుతుంఉ ఇత్యాదిగా నపరూపము లేర్పడు. కొలుతుని గమలాక్షుని ననుచోఁ బరుషము సరళ మగు ననఁగా 'క' కారవ్యంజనమునకు గకారవ్యంజన మవుటయే కదా కలదు. ద్రుతసంజ్ఞమునఁ బైయిబ్బందులు తొలఁగవలె నన్న స్వరలోపప్రసంగము తప్పదు. కొలిచెదను' అనుచో నుత్వమునకు లోప మయినపిదపనే యది ద్రుత ప్రకృతిక మగు నని చెప్పవలె. (వ్యక్తిలవా రిట్టిచోట్ల స్వరద్రుతిని జేర్పనలేదు. కాని యవసర మగువలె. సమకుమును) అట్టిచోఁ గల్గు నిబ్బందులు పైని స్పష్టము గాఁగలవు.

'నకారంబు ద్రుతం' బని సూరియు సామాన్యముగనె సూత్రించెను. దానింబట్టి సూరికిని బైయప్పకవ్యాఖ్యానులయభిప్రాయమే కల దేమో యనిపించు. చింతామణియందు స్థిరసంజ్ఞకు ముందు పరుషసరళములను ద్రుతమును గూడఁ జేర్చుటచే నకారమునకు స్థిరసంజ్ఞ సిద్ధించుటలో నిబ్బంది గల్గినది. ఆయిబ్బందిని గూడఁ దొలఁగించు నుద్దేశముతోనె సూరి స్థిరమునకు ముందు పరుషసరళములను మాత్రమే చేర్చి ద్రుతము నాపిదప నెచ్చటనో చెప్పెను. (నకారమునకు

ద్రుతసంజ్ఞమాత్రమే యుద్దేశించినచో చింతామణియు న్యాక్రమానుగుణ
ముగా సర్వప్రథమసూత్రోక్తవర్ణాక్షరములు నలుగాం బరుసనరళములను
జేర్కొన్నపిదపనే ద్రుతమును జేర్కొనియుండవలసినది.) దీనివలన
శబ్దమునందెక్కడ నున్నను నకారము ద్రుతమై యుండును మధ్యా
క్షరమునకున్ను గూడం బొందును. కావున 'మాన్ప నలినాక్షుం'
డిత్యాదులు వ్యాఖ్యానకారులు సిద్ధములుగా వెదక నక్కఱ లేదు.

సూరిలక్షణమున నకారమునకు స్థితిత్వము సాధించుట
యొకవిశేషమే. కాని యాతఁడు ద్రుతాంతములను నిర్ధారించుచోఁ
జింతామణియందువలె ద్రుతప్రకృతికములని చెప్పలేదు.
“కొన్నియెడల ద్రుతంబు మీఁద నకారంబు గానంబడదు” అంది
లగుపడ దిట్టిది. 'పూచెను గలువ' లిత్యాదులలో ద్రుతమునకుఁ జెప్పబ
డిన లోపమునంతను సర్వము, వచ్చు (ను) లోపు లనుటకు
ద్రుతమునకుఁ జెప్పిన ... నవర్ణమును కలుటను గాంచినచో.
'కన్ - దోయి' యను ... నకారములోపమునే సూరి ...
... లమునందు నవర్ణమును ... ద్రుతము ... నకారమే
యని చెప్పవలసి వచ్చెను. సూరి ... ద్రుత ...
కాఁగాఁ బరుషాదిసంజ్ఞలవలె ద్రుతసంజ్ఞ నకారమున కెక్కడ ...
జెల్లునని సూరిమతముగాఁ జెప్ప వీలు లేదు.

భాష్యకారుఁడు ... ద్రుతప్రకృతికము ... ద్రుతము ...
నున్నట్లే ... సాధించినాఁడు. ...
అనుని ద్రుతము ... సూరిమతమును సిద్ధించినట్లు. ...
ద్రుతప్రకృతికములు ద్రుతము నొకటి ... చెప్ప ...
యుండ లేదు. అది '... ద్రుతప్రకృతియు' యను సూత్రముచేఁ
జేసికొనవలె నని వ్యాఖ్యాతలు స్పష్టము చేసిరి. నకారమునకుఁ బరుష
సంజ్ఞ యెట్లో నకారమునకుఁ జెప్పబడిన ద్రుతసంజ్ఞయు నట్టిదే

యన్న పక్షమున నకారపుఁబొల్లుమాత్రమే ద్రుతముగా నేల యుండదు. 'అన్యే' యనుసూత్రముచే నైన దన్నను, ద్రుతప్రకృతికము గాన ద్రుతము వచ్చి చేరిన దని యెట్లుఁ జెప్పినను నా వచ్చినది నకారపుఁ బొల్లేకదా. రామునిన్, రామునిచేతన్ ఇత్యాది. రామునిని, రామునిచేతను అనుకృతి స్థలములు కయి. ఇందు నకారము-పయి నిత్వోత్వ లెక్కడ నుండి వచ్చెను? అప్పకవి 'అతివతోడను దేవు టాకుబంటు' (5-142) ననుకృతి జూపినస్థలముల ననుసరించి ను (ని) అనునవి చివరి ద్రుతములుగాఁ జెప్పవలె.

ఏది యే మైనను నప్పకవి ద్రుతస్వరూపమును ని, ను, లు గాఁ జూపుట ననుసరించి లభ్యపడని పరిచ్ఛేదములం దప్పకవీయచింతామణిలో బాలవ్యాకరణమునందువలె ద్రుతప్రకృతికములు తుది ద్రుతము ను, నివర్ణములుగా నాయాయెడల విధింపఁబడియుండు నందామా? అప్పుడు ద్రుతము నకారపుఁబొల్లే యని యర్థము చేయ వీలు లేదు. అట్లు ని, నులు విధింపఁబడియుండ వని (కొలిచెదను మొ॥ తప్ప) లభ్య మగు చున్న బాలసరస్వతీయచింతామణి ననుసరించి గ్రహింతుమా? (పరుషాదులవలె) నకారమున కెల్లయెడల ద్రుతసంజ్ఞ చెల్లు. కాని యప్పకవి స్వోత్వస్థలములందు నునివర్ణములు చూపుటలో నకారముపై నుత్వేత్వములు సిద్ధించుట ప్రమాణరహితము. అయ్యది యప్పకవీయచింతామణియందుఁ జెప్పఁబడిన దేమో? అని వీలు లేదు. అట్లయినతో ఇత్వములస్థితి స్వత్వస్థలములందలివి శేషము. కావున నీసంధి ప్రకరణముననే చెప్పఁబడి యుండవలె. తత్సమాదిపరిచ్ఛేదముల నీస్వత్వస్వరూపవర్ణమునకు సందర్భము లే దనియే చెప్పవచ్చు.

కకార మెక్కడ నున్నను బరుష మై యొనట్లు నకార మెక్కడ నున్నను ద్రుతమే యనుమార్గములో నింకొకయిబ్బందియును గలదు. 'కు' అనుచోఁ బరుషము కకారపుఁబొల్లే. ఉత్వముతోఁ గకారము

పరుషము గాదు గదా. అట్లే (పదాంతమున సంయుతము) ను, నివర్ణ ములయందలి నకారము ద్రుత మైనను దానిపైని బరుషములకు సరళ ములు రా వీలు లేదు. అచ్చుతోడివ్యవధానమువలన. అనఁగా వజ్ఞల వారు చేర్కొన్నట్లు ను, నివర్ణములపై, నాదేశసరళము లుండుట లక్షణవిరుద్ధమే యగునవలె. 'ఉత్వయుతో వనకాకాః' యని చెప్పినసంద ర్భములందు సంయుత మూయాద్రుతకార్యములు చేయవలయు నన్న మునుగా స్వరలోపము చేయవలె. ఇది ప్రక్రియాగౌరవమే కాని ప్రయోజనాంతము గా దనుట స్పష్టము. కొలిచితిని, కనిని అనురీతి స్థలములందలి యుత్వమునకు లోపము స్పష్టముగాఁ జెప్పినట్లును గానరాదు. ద్రుతమునకు సంశ్లేషవిధానము సరళస్థిరపరకత్వమున వ్యర్థము. పరుషపరకత్వమున సంశ్లేషమును జెప్పకుండుటయు నాపకి మున నట్టిదే యగును. కాఁగా నకారమునకుఁ జెప్పిన ద్రుతసంజ్ఞ నకా రముయొక్క పరుషసంజ్ఞవంటిదె యని చెప్ప వీలు లేదు.

బాలవ్యాకరణమునందు నిట్టినిర్ణయమువలన నిబ్బంది గలుగు చుం. నుమాగమమును జెప్పినట్లుగా సూరి యూద్యెమొదల నగాగము మును జేర్కొనెను. దానికి ద్రుతత్వ మెట్లు? 'రామునిచేతను' అనుచో నిగాగమమును నుగాగమమును జెప్పఁబడినవి. ఇం దేది యెట్లు ద్రుతము? నకారము సామాన్యముగా ద్రుత మని నిర్ణయించు చుచో నుగాగమమువలెనే నిగాగమము సంయుతము ద్రుత మనవలసి యుండు. రాముని - చేత ననుచో నకారము ద్రుత మయ్యె (ఇకార స్వరవ్యవధానము నుపేక్షించెము. రాముని జూచెను.) నయ్యది ద్రుతాంత మయ్యెఁ బదము గాదు గావున ద్రుతప్రకృతికము గా దనియు నిబ్బంది లే దనియుఁ జెప్పనగునా? జ్ఞానము - పట్టి, 'సుప్తి విభక్తౌ' జ్ఞానముంబట్టి, జ్ఞానమునుబట్టి యని యుండుటచే నిటుఁ గూడ రాముఁజేత, రాముంజేత, రామునిజేత నని యేర్పడును గాదా?

నుగాగమముగాఁ గాక నిగాగమముగాఁ జెప్పుటచే నీయది భిన్న మని తలంప నగునా? నుగాగమము చెప్పిన స్వత్వరూపము రామునుజేత నని యుండవలె. నిగాగమ మన్న రామునిజేత నని యుండు. ఈభేదము ననుసరించి నిగాగమముగాఁ జెప్ప నవసరమ్మునే కద. ఇట్టియిబ్బందులను వారించుటకయి నకార మెల్లయెడల ద్రుతము గానేరదని చెప్ప వచ్చును. కాని యప్పుడు 'రామునిచేతను' అనుచోఁ బడినువర్ణము ద్రుత మగుట యెట్లు? అనఁగా ద్రుతాంతము లయినపదములు ద్రుత ప్రకృతికము లనుచుఁ "ప్రథమా, కయిపట్టిమొక్కటితరము లయిన విభక్తు" లని పేర్కొనె - నది యట్టిది గావున ద్రుతప్రకృతికము. ద్రుతాంతము. అనఁగా నిందలిచివరినువర్ణము ద్రుత మని యంగీకరింప వచ్చును. కాని చిగురును - కయిదు ననునీతిస్థలములం దాగమముగా వచ్చిన 'ను' వర్ణమునకు ద్రుతత్వ మెట్లు? 'రామునిచేతను' అనునది ద్రుతప్రకృతిక మనుట కం దాధార మేమి? దీనికయి నకారము సామాన్యముగా ద్రుత మని చెప్పవలెనా? అపుడు పైయిబ్బంది తప్పదు.

పైఁగా నిట నాగమముగా వచ్చునది నువర్ణము గాని నకారా మాత్రము గాదు. ఎచ్చట నున్నను నకారము ద్రుతమే యగు నని చెప్పినప్పుడు సూరిమతమున నైనను బొల్లనకారమే ద్రుత మన వలసియుండును. ఈనుగాగమమునం దుకార ముచ్చారణార్థ మనియు నకారమ్ముఁబొల్లె యాగమ మనియుఁ దలంప వీలు లేదు. (చిగురును గైదువువంటి) స్వత్వరూపము లిట నిషేధింపఁబడియున్నవి. నకారముఁ బొల్లె యాగమ మన్నఁ జిగురున్ గైదు నన్నది స్వత్వస్థితి యగును. అట్టియెడలఁ జిగురు గైదు ననుసంశ్లిష్టరూపము నంగీకరించి చిగురున్ గైదు ననుస్వత్వస్థితిని నిషేధించుటలోని ప్రయోజన మేమి? పైఁగాఁ జిన్నయ యొక్కచో వచ్చెన్ ఋషి యన్నది ద్రుతమునకు సంశ్లేష

మేయ నస్థితిగా నుదాహరించుటయు గమనింపఁదగును. నిషేధింపఁబడినది చిగురునకైన నుస్వత్వస్థితి. కాన నిట నాగమముగా వచ్చునది నయితము నువర్ణమే కాని నకారపుఁబొల్లు కాదు.

ఎల్లెడల నకారము ద్రుతమే యవు నన్నను నీనాగమనువర్ణము ద్రుత మగుట విశేషమే. కాని సూరి ద్రుతకార్యములను జూపి యున్నాఁడు. నకారమే ద్రుత మన్నను కిట్లో యీయాగమనువర్ణము ద్రుత మని యంగీకరింపవలసియున్నది. అట్లు చేయుదము. ఈయాగమ నువర్ణాంత మగు పూర్వపదము ద్రుతప్రకృతిక మై యా ద్రుత మాయము కార్యము లందుట యుపపన్న సిద్ధించు. కాని యిదే సిద్ధ ముగఁ గర్మధారయమునందుఁ జెప్పినట్టినిగాగమము మాత్ర మేల ద్రుతము కాదు? అట నువర్ణమైన నిట నివర్ణ మగును. "చప్పనికూర" యనుచో నిగాగమము (నుగాగమమువలెనె) ద్రుతము కాఁగాఁ 'చప్పని' అను నది ద్రుతాంత మై ద్రుతప్రకృతిక మైనది. కాన ద్రుతకార్యములు జరిగి చప్పఁగూర, చప్పంగూర మొ॥ కావలదా? చప్పనికూర యని యుండు టెట్లు? నిగాగమముగా విధించుటలోనివి శేషము ననుసరించి యిట స్వత్వ ముండు నని యంగీకరింతము గాక. 'చప్పనిగూర' యని మీఁదిరూపములు సరళములు కాకుండు టెట్లు? నల్లనియది మొ॥ విశిష్టములే యవును.

చిగురును - కయిదువు మొ॥ స్థానములందు విహిత మైన నుగా గమము ద్రుత మగుట నెం కెట్లో సాధించుకొనవలసినదే కాని దాని ద్రుతత్వసాధనకై నకారము నెల్లయెడల ద్రుతముగా నంగీకరించిన నిజ్నిగాగమాదులును ద్రుతము లై యపమానము తీర్పఁదక తప్పదు. అట్టియెడల నకారము హల్మాత్రమునకె ద్రుతసంజ్ఞను జెప్పుట ననుసరించి ని, న-ఆగమములు ద్రుతములుగా నవకాశము లే దందుమా? నుగాగమముమాత్రము స్వరసహితము కాదా? ద్రుత మగు టెట్లు? స్వరసహితము గానిచో స్వత్వనిషేధ మేల సమాసముల?

కాని యొక్క ప్రత్యేకస్థలమునం దున్న నకారమే ద్రుత మనుటకు లక్షణమున నాధార మేదియును గానరాదు. 'ద్రుతాంతము లైనపదములు ద్రుతప్రకృతికము లన్నది గూడ నీయంశమును నిర్ణయింపఁజాలదు. నకారము చివరఁ గలశబ్దములుమాత్రమే ద్రుత ప్రకృతు లని యర్థము చేయునా సూత్రము పదాంతేతరస్థలములం దున్ననకారము ద్రుతమే యవును గాని యది ద్రుతప్రకృతికము గాదని చెప్పుచున్న దన్న నవరోధము లేదు. కాఁగా నీసూత్రము పదాంతేతరస్థలములందలి నకారము ద్రుతము గాదని చెప్పుటకు నవకాశ మిచ్చునదిగాఁ గుర్తించు టెట్లు?

నకార మెక్కడ నున్నను ద్రుతముగనే వ్యవహరించిన యప్పకవి ద్రుతస్వత్వమును ను - ని అనురీతిగాఁ జూపుట సమన్వయింపఁబడుట లేదనక తప్పదు. స్వత్వస్థితినిబట్టి ను (ని) అనునది ద్రుతముగా నంగీకరించువారో నీసంజ్ఞ పదుపాదాలవంటిది గాక విలక్షణ మని చెప్ప వలసియుండును. ఎట్లున్నను నకారము ద్రుతమే యనుట కెట్టి యవకాశము లేదని గుర్తింపఁదగు.

నకారమునకు స్థిరత్వము కలుగకుంట ను (ని) అను స్వత్వ రూపము సాధింపఁబడకుంట మున్నగునవి యీ పక్షమునందలి యిబ్బందులు. అయినఁ జింతామణినిబట్టి యెక్కడి నకారము ద్రుతము?

చిం. 'తిఙ్మధ్యశేషషష్ఠీ' యనుసూత్రమున 'యేషాం ద్రుతో న స్యాత్' త్తేనను. వేనికి ద్రుతములేదో యాతిఙ్మధ్యత్యాదులు కళ లనఁబడుచున్నవి. 'వినరు' అనునవి కళలే. కాని 'వినరున్' అనురీతిగాఁ జివర ద్రుత మున్నఁ గళ కానేరదు. ('అన్య ద్రుతప్రకృతయః' యను ద్రుతప్రకృతికమే యగును.) 'యేషాం ద్రుతః' అనుచో 'యేషా మన్తే ద్రుతః' అని యహోబలునివ్యాఖ్య. దీనినిబట్టి చూచినఁ జివర ద్రుతము లేనివి కళలు. కాఁగాఁ బదాంతేతరస్థలమునందు నకార

(ద్రుత) మున్నను నయ్యది కళ లగుట కవరోధము లేదు. నయము, కసము ఇత్యాదిగా నితరస్థలములందు నకార మున్నను నది ద్రుతమే యైనను నాశబ్దములు కళ లగుట లక్షణానుగుణమే. 'అన్తే' యనుకృతి వివరణమువలన నెక్కడ నున్నను నకారము ద్రుతమే యని చెప్పిన నవరోధము గానరాదు.

కాని 'యేషా' మ్మనుదానికి 'యేషామన్తే' యనునర్థ మెట్లు లభించినది? 'అన్తే' యనుట కాధారము గానరాదు. 'యేషా'మ్మను చోటిషష్ఠి కీయర్థము నెట్లు ముడిపెట్టుట కవకాశమున్న నయ్యది యహోబలుఁడు ప్రస్తావించియే యుండు ననఁదగు. పదమునందంతమం దున్న నకారమే ద్రుత మని నిశ్చయింపఁబడుచో, నట్లు చెప్పుటకుఁ దై నేదే నాధారము గల్గుచో వివరణాత్మకముగా నిల "యేషామన్తే" యని చెప్పవచ్చుఁ గాక. కాని యట్టిది యీసూత్రమునందును లేదు. 'అన్త్య ద్రుతప్రకృతయో యే స్యు స్సానుకీర్తితద్రుతా నిత్య' మ్మనుదానియందాధార మున్నదా? అట నానుకీర్తితత్వ మనా న్నాశ్రితత్వము. నకారాశ్రిత మగు పదము ద్రుతప్రకృతిక మనుచో నకారము పదాంతేతరస్థలములం దున్నను దాశబ్దము నకారాశ్రిత మనుటకు వీలు లేదా? 'నలినాక్షుఁ' డనుచో నాశబ్దమున నకారమున్నది. అది ద్రుతప్రకృతిక మగుఁ జెల్లునా? (ఇట నెట్లుఁ బదాంతమున ద్రుత మున్నదే ద్రుతప్రకృతిక మని చెప్పుదురు గాక. అప్పయ్యసీక్ష్యాదుల ములం దట్టిదృష్టమును సమన్వయింప నవకాశము లేదు.)

చిం. 'యేషామన్తే' యని స్పష్టముగా నేల చెప్పలేదో? 'యేషా'మ్మనుచోటునుబట్టి నకారము పదమునం దెచ్చట నున్నను గ్రహింపవలె. పదమునంతమున నని యొకఁ డర్థము చేయుచో నది యవిరుద్ధమన్నఁ బదమునాదియం దని యింకొకఁ డర్థము చేసిన నది విరుద్ధ మనుట కవకాశము లక్షణమునుబట్టి యున్నదా? 'అన్తే' యని

యుక్తము సేయుట నిరాధారము. కాన 'యేషాం ద్రుతో న స్యా'త్తేను దానికిఁ బదమునం దాదిమధ్యావసానములం దెచ్చటను నకార ముండరా దనియే చెప్పవలె. అట్టియెడల నలినాక్షుఁ డన్నది కళ కాదు. నకార మిందు లేదా? (రెం డున్నవే.) ద్రుతము లే దన్నాఁడు గనుకఁ బదమునం దెచ్చటను నకార ముండరా దని యుక్తమా? లేక యున్నను నానకారము ద్రుతము గా దని భావమా?

అయిన నిట్లు సందేహింపక 'వ్యాఖ్యానతో విశేషప్రతిపత్తి' యని 'యేషామన్తే' యనునర్థము స్వీకరింతము. అహోబలుఁ డైనను 'అద్యః క్రియాసు' అనుసూత్రస్థలమునవలె నిటను ప్రయోగానుసారముగ నట్లు నిర్ణయించె నని చెప్పవచ్చును. కాని యిట్టియెడల నప్పకవి ప్రస్తావించినగూను, మేను, ఇత్యాదులవిషయ మేమి? కన్ (కను) అనుచో నది ప్రథమాంతమే యైనను జివర నకార (ద్రుత) మున్నది గావునఁ గళ గానేరదు గదా. కనుదోయి, కన్దోయి యనుచో సమాసమునను స్వరలోప మగుటనే యహోబలుఁడు పేర్కొనెను గాని యానకారము ద్రుత మగుటనుగూర్చి ప్రస్తావింపలేదు. కాఁబట్టి యె యది ద్రుత మగు నని యాతఁ డెంచ లే దని తెలియవచ్చును. 'యేషామన్తే' యనువివరణము చొప్పున నీయవి కళలు గాకుండఁబోవుట తప్పదు. అనఁగా నహోబలుని వ్యాఖ్యానము సంయుతము సందేహమును పూర్తిగా వారింపలేదనవచ్చును. అప్పకవివలె నిట్టివి ద్రుతాంతములగును గాని ద్రుతప్రకృతులు గా వని యహోబలుఁడు విశేషముగఁ జెప్పలేదు. అయిన నహోబలుఁ డనుసరించినమార్గ మొకటి.

ప్రయోగముల నాశ్రయించియే నిర్ణయింపవలసివచ్చుచో నిం కొకతీరుగాఁ జెప్పనవకాశము కల దేమో చూతము.

నునురు, వినుము ఇత్యాదులలో నకార మున్నది. అయ్యు నియ్యవి కళలే. ('తిఙ్మధ్యశేషషష్ఠీ సు' స్ననుసూత్రమున 'ద్రుతో న

యేషాం స్యాత్' త్తన్నవి లేకున్న నివి కళలే.) ఇంకవలెననకారము ద్రుతమైన 'ద్రుతో న యేషాం స్యాత్' త్తనుదానిచొప్పున నివి కళ లగుట యెట్లు? (పొల్లునకారము మాత్రమే ద్రుత మని యెంచినపక్షమునఁ బదాంతేతరస్థలములఁ బొల్లునకార ముండదు గదా యనుకొనరాదు. కిన్క, కాన్క ఇత్యాదులలోఁ బదమధ్యమునఁ గలదు గదా. ప్రయోగానుగుణముగా నహోబలపతి 'యేషా' మ్మనుదానికి 'యేషా మస్తి' యని విశేషార్థమును జెప్పెను. అట్టివిశేషము ద్రుతశబ్దమునెడలనే ప్రయోగానుగుణముగ గ్రహింతము. నకార మెల్లయెడల ద్రుతము గానేర దనియుఁ బ్రత్యయగమాత్మక మైననకారమే ద్రుత మనియుఁ జెప్పవచ్చును. అట్లు చెప్పుటకును లక్ష్యములే యాధారము కాని, యీలక్షణము కా దనుట స్పష్టమే. దీనిప్రకారము పదాంతేతరస్థలములందు (జ్ఞానముం బట్టి, మొ॥ చోట్ల నకారము ద్రుత మగుటతో పాటు) నుదును, చినుకు, ఇత్యాదులలోను, చేను, పేను ఇత్యాదులలోఁ బదాంతమునందును నకారము ద్రుతము గాకుండుట సిద్ధించును. దాని వలన నీశబ్దములందు నకార మున్నను నయ్యది ద్రుతము గామి 'ద్రుతో న యేషాం స్యాత్' త్తనులక్షణము ననుసరించియు నివి కళలే కాఁగలవు. ఈ మార్గమునందలి సాధకబాధకము లింకను నిశితముగాఁ బరిశీలింపవలసియున్నది.

పదాంతమునం దున్న నకార మెల్లయెడల ద్రుతమే యగుచో ద్రుతాంతము లైనవి ద్రుతప్రకృతులును గానివి కళలు నగును గావున నకారాంతములు ద్రుతప్రకృతికాలు కానివి కళ లని యొక్క మాటలోఁ దేల్చి చెప్పవచ్చునే కద. అట్టియెడఁ గళలపట్టికయో ద్రుతప్రకృతుల పట్టికయో చెప్పనేల? అట్లు చెప్పుట ననుసరించియే నకారాంతము లైన వెల్ల ద్రుతప్రకృతులు గా వని తెలియుచున్నది. అనఁగాఁ బదాంతమునం దున్ననకార మెల్లయెడల ద్రుతము గా దనియు

స్పష్టము. నకారాంతాలైన నెల్ల ద్రుతప్రకృతులు గావు గాని ద్రుతాంతాలు కానివి మాత్ర మెల్లయెడలఁ గళలే యగును. అన్న యును, కవిని - అనుకీర్తిగాఁ గళ లొక్కొక్కచో ద్రుతప్రకృతికము లగుచున్నను నప్పట్టు నవి నకారాంతము లగుచున్నవి గదా. దీనిని బట్టి సామాన్యముగా 'యేషా మన్తే' యను నొప్పు ననిపింపవచ్చు. కాని యట ద్రుతస్వరూపమును నకారసామాన్యముగాఁ జెప్పుటఁ బై యిబ్బంది గల్గు.

కాఁగా దీని ననుసరించి ప్రత్యయాగమాత్మక మైననకారము ద్రుతముగా గ్రహింపఁ బడుచున్నది. దీనివలన నెల్లయెడల నకారము ద్రుతము గామి ద్రుత మైననకారముతోపాటు ద్రుతము గానినకారము నొకఁ డున్న దని స్పష్ట మగుచున్నది. కాఁగా 'స్థిరాః ఇతరే' యను సూత్రమునొద్ద లక్షణక్రమము (హలన్త్యసమాసతః ద్రాణినః — ద్రుతాఖ్యో నః, కచటతపాః పరుషాఖ్యాః, గజడదబాస్తు సరళాః - స్థిరా ఇతరే') ననుసరించి ద్రుతమును బరుషసరళములును గానిహల్లులు స్థిరము లని యర్థము చేయనగు. ఇట్టియపుడు నలినాక్షుఁ డిత్యాదులం దున్ననకారమునకు ద్రుతత్వము లేమి నది ద్రుతేతరము గావున (పరుషసరళములలోను జేరమి) స్థిర మగుట సిద్ధించుచున్నది. పరుష సరళేతరము లైన నకారాదులు లేవు గావున నది స్థిరము గుట కెచ్చట నవకాశము లేదు. కాని నకారము ద్రుత మనుచోట మాత్రము ద్రుతము గానినకారమును గలిమి ద్రుతేతర మగుటద్వానికి స్థిరసంజ్ఞ సముచితముగ సిద్ధించుటలో వింత లేదు. కావున నే నలినాక్షుఁ డనుచో నకారపరకత్వమున స్థిరపరకద్రుతకార్యము లగుట కెట్టియవరోధ మును లేదు.

ఎల్లయెడల నకారము ద్రుతమే యనియుఁ బదమునం దాది మధ్యముల ద్రుత మున్నను నంతమున లేనిదే కళ యనియుఁ జెప్పుచో

గళలన్నియును నుడువవచ్చును. దాని నకారమునకు స్థిరత్వము సిద్ధించుట కష్టము. అందుకయి తత్క్రమమును ననుసరింపక పరుషసరళములు మాత్రమే కానివి స్థిరము లనుచు నాపరుషసరళములకు ముందు చెప్పిన ద్రుతమును విడిచి యిచ్చుటయు బాలసరస్వత్యాదుల కవసర మైనది. ద్రుతపరుషసరళములు క్రమముగాఁ జెప్పి యాపిదప 'స్థిరా ఇతరే' యనుచుండఁగాఁ నితరశబ్దమునకుఁ బరుషసరళేతరము లని చెప్పుట యెట్లు ? అట్లు నిరాధారముగఁ జెప్పి తనవివరణము ననుసరించు 'తేన మెచ్చ నలినాత్ముఁడు ఇత్యాదౌ నలోప స్సిద్ధః' యనుట నెట్లా మోదింపవచ్చును ?

దీనివలన ద్రుత మయిన నకారమునకుమాత్రమే స్థిరసంజ్ఞ యుండదు. దానివలన నెట్టియిబ్బందియును లేదు. ద్రుత మైన నకారమునకు స్థిరత్వమువలన నెట్టిప్రయోజనమును లేదు. ద్రుతాంతమునం దుండున దగుటచే నది పరమగునపుడు స్థిరపరకకార్యములు రావేమో యను బాధ లేదు. దాని కవకాశమే లేదు. '[illegible]' అనురీతి నొకానొకస్థలములో ద్రుతముపై ద్రుత ముండుట సంభవించును. ఇందు (రెండవ) ద్రుతమునకు స్థిరసంజ్ఞ లేకుండుటవలన మొదటిద్రుతమునకు లోపాదివికారములప్రాప్తి కవకాశము లేకపోయినదే యనువిచారము నక్కర లేదు. అట్లు లోపించినఁగా నుండు యుంచుచోట్ల ద్రుతముపై ద్రుత ముండ దని తెలుపనే యక్కర లేదు. అదియునుం గాక అనురీతిసంశ్లేషములు నిలువవు. అప్పురకతిలో నిట్టియు నదియు న్నిట్లనియో నని తోఁచును. కాని యది 'నో వా ద్విత్వ'మ్మని ప్రాతిద్విత్వముగాఁ బ్రత్యేకముగా విహితం బవుచునే యున్నది. లోపమయినను నవు నన నీలు లేదు. 'ప్రత్యాహృతః' అనుటచే నావచ్చిన ద్రుతము నిలిచి యుండవలయుటయు గమనార్హము. సంశ్లేషాదులస్థితి కవకాశమును లేమిఁ బయి ద్రుతము స్థిరము

కాకుండుటవలన నష్టము లే దనుటకంటెఁ గూడ నయ్యది స్థిరము గా ననుటయే యొప్పు ననఁదగియు నున్నది. అయినను నట్లనుట యుపచారము గాక పోవచ్చును.

కాఁగా ద్రుతమును బదాంతస్థలమందలి నకార మనియుఁ బరుషసరళములతో పాటు ద్రుతమును గానివాఁడులు స్థిరము లనియుఁ (ఇందు ద్రుతము గానిపదాంతేతరస్థలములందలి నకారము గలదు.) చింతామణియభిప్రాయము నెన్నుట సముచితమే కదా. పదమున నెల్ల యెడల నకారము ద్రుతము కాదు. ఇది ఇకారమునకుఁ బరుష మను సంజ్ఞ వంటిది గాదు. పదాంతమున నున్న నకారమే ద్రుతము. జ్ఞానముఁ బట్టి యిత్యాదులు విశేషస్థలములు.

కాఁగా నప్పకవ్యహోబలు లెక్కడ నున్నను నకారము ద్రుతమే యగు నని భావించుట యొప్ప దనక తప్పదు. అప్పకవి "ధాతుపదముల నడుమను నటులపిఱుఁద నెలయు ద్రుతములు స్వరసమన్వితము లగుచుఁ దొలఁగి తనుచోటఁ బూర్ణబిందువులు నిలుచుఁ, గొన్నిటను గనుఁగొందుఁ జేకొంటి ననఁగి' (5-183) అనెను. కనుగొనుదును అనుచో 'ను' వర్ణమునకు బిందు వయినది. (చేకొంటి ననుచో నివర్ణమునకుఁ గావచ్చు. ఇందలి నకారము శబ్దమధ్యమున నున్నను ద్రుత మనియే యప్పకవి చెప్పెను. (ఇట్లే 5-181) కాని యిట "ద్రుతములు స్వరసమన్వితము లగుచుఁ దొలఁగి' యనుటలో స్వరసమన్వితములనుటను బ్రత్యేకముగాఁ జెప్పుట ననుసరించి ద్రుతము నకారవ్యంజనమే యైనట్లు తెలియవలసియున్నది. నస్వరమును ద్రుతముగాఁ జెప్పుచో 'ద్రుతములు దొలఁగి' యన్నఁ జాలును. స్వరసమన్వితములగుటను జెప్పను నక్కఱ లేదు. ద్రుతము పొల్లు నకారము కాఁగా నది యొక్కటియే కాక దానిపై నున్నయచ్చును దొలఁగి పోవు ననుటకయి స్వరసమన్వితత్వము ప్రత్యేకముగాఁ బ్రస్తా

నిందింపఁబడిన దనవలె. అప్పకవి పద్యము ననుసరించి యప్పకవిమతమునఁ బొల్లనకారమే ద్రుతమనవలె. ఇట్లే యితఁడు "తెలుఁగుల వర్తమాన వర్ణముల వ్యస్తవర్ణంబు కొమ్ముపిలుచు ద్రుతముకొమ్మునరిఁ గొమ్ము లోపమగు ద్రుతమ్ము పూర్ణంబగు నుమను గొన్నిట వికల్పమునను (5-131) అనుటతోను బొల్లనకారమే ద్రుతమనునభిప్రాయము వ్యక్తమగుచున్నది. ఇట నుత్వలోపమును, ద్రుతమునకు బిందువనఁగా నుత్వలోపానంతర మున్న నకారమునకు బిందువని యప్పకవియభిప్రాయము. అంతే కాని 'కొమ్ములోపమగు' చో నప్పకవియు ద్రుతమ్ము పూర్ణమగునపుడు కొమ్ముతో నకారము పూర్ణబిందువయి అనుచు అంచు అని యుండు ననియుఁ గాదు. ఏలనఁ నీలక్షణమునకు లక్ష్యముగఁ జెప్పినపద్యమున "చనుచును బాఱుచు నెన్నుచు ననుకొన్నిటఁ దక్క (అహోబలపతి యీయభిప్రాయమును దనవ్యాఖ్యానమున స్వీకరించెను.) నంచు ననుచును నించున్ వినుచును గనుగొంచును గనుగొనుచును దించుఁ దిను చనఁగఁ గూడును స్థితులన్" (5-132) ననుచో ననుచు అంచు అనువానినే చూపెను గాని కొమ్ములోపమాత్రమైన 'అన్న' అనుకృతిరూపము నసలు మాపనే లేదు. కాఁగాఁ గొమ్ములోపమైనపిదప ద్రుతమునకు నఁగా నకారపుఁబొల్లునకు బిందువు చేయవలె నన్నమాట. ఇయ్యది చింతామణి లక్షణమున కనుగుణమైనవివరణము కాకపోవచ్చును. కాని యప్పకవిసిద్ధాంతమును జూడఁ బొల్లనకారమే ద్రుతమని తెలుపునదై యున్న దనక తప్పదు. అనుభ్యమున్నయు తానునాసికము నిశ్చయముగ ద్రుతమునకుఁ జెల్లు' (3-105), 'అల ద్రుతమునకును సాధ్యమాను నాసికమునకు' (3-62), 'తృతీయోష్మమును ద్రుతంబు' (3-329) మున్నగు ననేకస్థలములలో నకారవ్యంజనమాత్రమును దెలుపుటకై ద్రుతశబ్దమును బ్రయోగించుట విస్పష్టమే.

ఇట్టివాఁడు మఱల 'నాంతప్రాంతద్రుతమునకు స్వరలోప'మును (5-138) ననుచో స్వరము ద్రుతావయవమే యన్నట్లు చెప్పెను. చింతామణియవసానమున ద్రుతలోపము సూత్రము చెప్పి యుండ నీతఁడు స్వరలోపమును జెప్పెను. ద్రుతము పొల్లనకారమ యయి యున్న నింక స్వరలోపమును జెప్ప నేల? [ప్రథమాబహువచనమున లువర్ణము విహితమైనట్లు (అంతలి స్వరమునకును నిట లోపమును జెప్పి) నినులు ద్రుతములు విధింపఁబడ లేదు గదా.] అప్పకవీయచింతామణిలోఁ వత్సమావిపరిచ్ఛేదములు లభ్యములు గాని నటఁ బ్రక్షిప్తములైనపాఠములలో నీనినులు విధింపఁబడి యున్నవేమో, యని యనుమానించుటకు నవకాశ మున్నమాట నిజము. కాని యప్పకవి ద్రుతప్రకృతికములస్వరూపమును వర్ణించుచో 'నలసినచోఁ దుదిద్రుతములు తలచూపెడుశబ్దములు ద్రుతప్రకృతు' (5-22) లనెను. వలసినచోఁ దలచూపుట యన నెట్లు? ద్రుతప్రకృతికములద్రుతము నప్పకవీయచింతామణి విధించియున్న నవసరము లేనప్పుడు రాకుండు టెట్లు? వికల్పముగా విధింపఁబడవలె. 'నిరమా మహతాం లుక్స్యా'త్తనుచో బాలసరస్వతీయచింతామణియందు నిసర్గము విధింపఁబడుటతో పాటు ద్వితీయైకవచనలోపమును విహితము. ఈనివర్ణమునే యప్పకవి ద్రుతముగాఁ జూపెను. కాఁగా నవసరమైనప్పుడు 'ని' చేయుటకుఁ గాకున్న ద్వితీయైకవచనమునకు లోపము చేయుటకును వీలున్నది. 'ధాత ధాతను భూపతి భూపతిని' నని యుంచవచ్చు. కాని యితరస్థలముల నట్టివిధాన మేది? వికల్పముగా విహితమైనపాఠ మప్పకవి చూచెనేమో. అందుకే 'వలసినచోఁ దలచూపు'నని యుంచెను. కాని వికల్పముగాఁ జెప్పనా చింతామణి? ఏల యనఁగ నన్నిద్రుతప్రకృతము యనుచో 'యే స్యుర్బహ్వాజ్జీవితద్రుతా నిత్య'మ్మని చెప్పి యున్నవాఁడా ద్రుతమును వికల్పముగ విధించు ననుట యుచిత మగునా? దీనిని

బట్టియే 'నిరమోహమహాత్ములక్కు' యని చెప్పఁబడినసినగ్గణము ప్లుతము గాదేమో యనుటకు నవకాశము లేక పోలేదు. 'వఁసినవో'నను నప్పకవివివరణము 'అనుజీవిత్ప్రుతా నిత్య'మనుదాని కనుగుణము గా దనుట స్పష్టమే. అప్పకవి తనసిద్ధాంతమున కనుకూలముగా నిట్టి ప్రారంభము చేసి యుండు. అప్పకవీయమందిత్తామణి యుద్దైనను 'నుని' వర్ణములు ప్లుతములు విధింపఁబడలేదని యనుమానించుట కవకాశము గలదు. అట్టియెడల ప్లుతము నకారపుఁబొల్లయిన స్వరలోప మెట్లు? కాక సకల్పమునగనే నిను విధింపఁబడినవేమో యనం దురా అప్పుడు 'నిను' వర్ణములకును ప్లుతత్వము స్పష్టమే యగును.

ప్లుతమునకు స్వరలోపము చెప్పుదున్నాఁడు గదా యని యనిన యే స్వరముతో నున్నను ప్లుతమే యని చెప్ప నక్కర లేదు. నచ్చునే? వచ్చునే. అనుకీతిగా నున్నయు తదస్వరములర్థశేషముతో నున్న యున్న యములేయయి యుండుటచే నయ్యవి కళలే. వచ్చెను ప్రు. ప్రు. వచ్చెనే ప్రు. ప్రు. అగు రెట్లు ఇందు రెండుశబ్దములు గలవు గదా. పూచెను గలువ లన్నియు మొత్తము ప్రుత్రప్రకృతికమా? కదా? యన్నప్రశ్నముండునా? అట్లే యిదియు కలువలు బహ్వర్థకశబ్దమై యుండ వచ్చున వచ్చునే మొ॥ చోట్ల నున్న దే కాకుశబ్ద మంతియు. ఇంక ప్లుతమునం దుండుస్వరము లేదా? అదియు నప్పకవి పైని సూచించెను. తెలుఁగు పద్యంబులకెడల నుండు నలుపొల్లు ను మహాకవి గురుసులు శృంగముల నిలుపదు చనువునెడ లాక్షణికు లెచ్చోటన్ (135, 139) అని గురుసులు శృంగములు చేర్కొనెను. ఎచ్చోటన్ అన్నఁడు గాని యూతఁడే 6-131 - పద్యమునంతమున 'కమను గొన్నిటను సకల్పమునను' అని ప్రయోగించినాఁడు. ఇటుఁ బొల్లుగాఁ జదివిన నాటవెలఁదికిఁ బదభంగ మగును. ఈ యప్పకవి పద్యమును జూచికొని యహోబలుఁడు “ వైజమంతీయనాంకెక

వ్యాజమునను" అనుదానినే తిరస్కరించియున్నాఁడు. ఇంతేకాక ప్రస్తుతస్థలమునను చేర్చాన్నది యుత్వోత్వములే. వలల పై నని చేర్చాన్నను పూర్వోక్తము ప్రథమావిభక్తికి కదా. అచ్చోట లకారముపై నిల్పి యుండుట యసంభవము. కాఁగా గుణములు చేర్చు నుట ద్రుతమునకు సంబంధించినదే యగుట స్పష్టము. ద్రుతమునకు స్వరలోపము చెప్పుచు నిత్వోత్వములను చేర్చుటచే ద్రుత మున నుండుస్వరము లిత్వోత్వములే యను సంశయము స్పష్టము చేసినట్లయిన దన్నను దప్పు లేదు. అసఁగా (ఉకర్ణము బహువచ నము నిటఁ జెప్పినదానింబట్టి) నినులు ద్రుతములుగాఁ జేర్చన్నట్లే గుర్తింపవచ్చు, ద్రుతప్రకృతికాంత ద్రుత మని చెప్పుచు నా ద్రుత మును నినువర్ణములనుగాఁ జూపుట యింతకు ముందు గమనించి యున్నారము. ఇట్లే యింకొక స్థలమున నప్పకవి యిట్లు చేర్చెనె. "అలుకిచ సంశ్లేషః స్యాత్" త్రిసూత్రవివరణమున "సరసస్థిరములు డాప లినాంతపదంబు లూఁదిపలికెడుచో సంధులు గాంచును బొల్లు లయి (5-145) యనుచోఁ బొల్లు లగుటను చేర్చుటంబట్టి (సంధి యనుటంబట్టియు 5-37 పద్యము ననుసరించి) ఊఁదిపలుకుటను ప్రస్తావించుటనుబట్టియు సంశ్లేషవిధానమునందు ద్రుతస్వరమే లోపించిన దన్నమాట. సూరి గారి యభిప్రాయమునే సంశ్లేషవిషయమునఁ గల్గియున్నట్లు స్పష్టము. ద్రుతము సస్వర మయినచో డే పొల్లు లయి మీఁదిహల్లుతోఁ గూడుట యనుసంశ్లేషమును విధింపవలసియున్నది. కావున నీ యప్పకవివివరణ ముచితమే. కాఁగాఁ బొల్లు లవుటను వర్ణించుటనుబట్టి ద్రుతము సస్వర మనవలసియున్నది. ద్రుతము పొల్లే యయిన నూఁదిపలుకుటయుఁ బొల్లవుటయు విశేషముగాఁ జెప్పవలసిన యవసరమేమి? * తన్ను నిన్ను నన్ను విన్నము న్నామిన్ను చన్ను కన్ను వెన్ను శబ్దములకు జడ్డ లుండుఁ బోవుఁ జక్కింప నివి

ద్రుతప్రకృతు లెప్పుడు గావు భక్తసులభ" (5-27) యనుచో జడ్డలుండుట పోవుటను బ్రస్తావించెనే కాని యుత్వ ముండుట పోవుట యన్నవి ప్రస్తావింపలేదు. (తన్ను నిన్ను నన్నుల నట్లుంచి) కన్ను అని యున్నను కను అని యున్నను నది ద్రుతప్రకృతికము గా వనఁగా నందలినువర్ణము ద్రుతము గా ననుచున్నారము. ఇట్లనుటను బట్టియే ద్రుతము పొల్లునకారముగాఁ జెప్పఁబడలేదని నిర్ణయింప వలసియున్నది.

పొల్లునకారము గా దన్నచో నది యే స్వరముతోఁ గూడి యున్నప్పుడు ద్రుత మగును? అనఁగా నింతకు ముందు వాక్యాంతద్రుత స్వరలోపమును జేర్కొనుచోఁ బ్రస్తావించినస్వరము లిత్త్వోత్త్వములు కావున నిత్త్వముతోను నుత్త్వముతోను గూడియున్న నకారము. ఉత్త్వముతోఁ గూడియున్న నకారము ద్రుతముగా భావించుటచేతనే గాను పేను ఇత్యాదులు ద్రుతప్రకృతికములు గా వని యప్పకవి చేర్కొనుటయు సరిపడుచున్నది.

అప్పకవియభిప్రాయ మేది? కొన్నిచోటుల నకారమే యున వలసియున్నది. కొన్నిచోటుల ను, ని వర్ణము లుండవలసియున్నది. ఇంకను బదాంతస్థలమున ను, ని వర్ణములు ద్రుతము లనియుఁ బదాంతేతరస్థలము లందు నకారములు ద్రుత మనియు నప్పకవి వ్యవహరించినట్లుగా గుర్తింపవచ్చును. పదాంతేతరస్థలములందు నకారమును ద్రుతముగా నంగీకరించుట నాధునికవ్యాకరణులు గుర్తించియున్నారము. కావున నప్పకవి పైరెండభిప్రాయములలోను బదాంతేతరస్థలములందు నకారమును ద్రుతముగా వ్యవహరించుట మాత్రమే సమంజసము గా దని గుర్తింపవచ్చును.

'ద్రుతాఖ్యో నః' అనుటచే పరుషసరళసంజ్ఞలవలె నకారమునకు ద్రుతసంజ్ఞ సాధారణముగనే గల దని యప్పకవి తలఁచినట్లు తోఁచు

చున్నది. నిజ మెట్టిదనఁగ నాదానికిని లక్షణముననే నకారమునకు స్థిరత్వము సిద్ధింపమి యనునిబ్బంది యుండనే యున్నది. 'ప్లుతాశ్లోక్య నః' ఇత్యాదులను వివరించుచు నప్పకవి 'ప్లుత మనంగ నకార మతిశయిల్లు వర్ణానులను గలవర్ణంబు లైనను బరుషనామంబులై ప్రణుతి కెక్కుఁ బంచవర్గతృతీయముల్ (పరుష రుప) సరళముల్ శేషహల్లులు స్థిరము లగ్యో.' (2.14) నని యథాతథముగనే చెప్పినాడు. శేషహల్లు లన నేవి? పరుషసరళములు కితరము లని స్పష్టముగా నడుమ నుండుటచేఁ జింతామణిసూత్రము ననప్పకవీయ వివరణమునను గ్రమము ననుసరించి ప్లుతమును స్థిరము గా దనవలె. పదాంతేతరస్థలములం దున్న నకారంబు బోల్లునకు ప్లుతసంజ్ఞ నంగీకరించిన యప్పకవిమతమున వర్ణానికి స్థిరసంజ్ఞ సిద్ధించుట కవకాశము లేదనక తప్పదు. కాని 'లుగ్వా' సూత్రవివరణసందర్భమున 'కల్పించె నీరేజగర్భుం' డనియు సంశ్లేషస్థలమున "గంధవాహోద్ధతిల్పు న్నలకలిభయహర్త" - యనియు నకారమును స్థిరముగా లక్ష్యములందు సమన్వయించి యున్నాఁడు. ఈనకారమును ప్లుతమునుగా వ్యవహరించిన యప్పకవి దీనికి స్థిరసంజ్ఞ యెట్లు సిద్ధించు నని తెలుపనో యర్థము గాకున్నది. బాలసరస్వతి "పరుషసరళములు వదియు వినా గానుగడమహల్లు లన్నియు స్థిరము (11 పట) లనెను ఆతఁడు దంత్యచజల నిటఁ బరిగణింప లేదు. ఈబాలసరస్వతియభిప్రాయము నప్పకవి యేల స్వీకరింపలేదో? శేషహల్లు లని సామాన్యముగాఁ జెప్పిన ప్లుతమును బరిహరింపఁబడును గదా. బాలసరస్వతి ప్లుతమును బరిహరించుట నిరాధార మని యప్పకవి యద్దాని నుపేక్షించిన నకారమునకు ప్లుతత్వమే కాని స్థిరత్వ ముండరాదు. దానిస్థిరత్వమునుగూడఁ బ్రదర్శించెను. అది ప్లుతమును' స్థిరము నవుట యెట్లు?

బాలసరస్వతియభిప్రాయము నహోబలుఁడు స్వీకరించి 'కల్పించె నీరేజగర్భుం' డను నప్పకవిలక్ష్యమును బోలుదానిని సమర్థించుచును

బాలసరస్వతివివరణమువలని ప్రయోజనమును స్పష్టము చేయుచును మెచ్చ వలసినాతఁడు అనునది చూపెను. ఈయహోబలునివ్రాఁతను బాలసరస్వతివ్రాఁత మూలము. కాని యుక్తినిర్ణయమునకు నాధారము లేని బాలసరస్వతియభిప్రాయము నంగీకరించు నయహోబలుఁ డాసూత్రమునందలి (స్థిరా ఇతరే) యితరశబ్దముచేఁ బరుషసరళములను రెంటినిమాత్రమె పరిహరించి ద్రుతమును స్వీకరించుటకుఁ గల యాధార మేమియో స్పష్టము చేయలేదు. ఏదే మైనను దానిని గూడ గ్రహింపవలసియున్నది గావునఁ బదాంతేతరస్థలములందలి నకారము నప్పకవి ద్రుతముగా వ్యవహరించెను. స్థిరత్వము చూపుట సరిగాదు. దానికి స్థిరత్వ మవసరము. కావునఁ బదాంతేతరస్థలములందలి నకారము ద్రుతముగా వ్యవహరించుట సరిగాదని చెప్పవచ్చును. 'ద్రుతాద్యా యేషాం స్యాత్' స్థిరాక్షరములు నియ్యదను సిద్ధించుచున్నట్లు గానవచ్చు యున్నారము కదా. కాఁగా నప్పకవి యీయభిప్రాయము నంగీకరింప నక్కఱలేదు.

పదాంతస్థలమున నప్పకవి 'ని, ను' వర్ణములను ద్రుతములుగాఁ జూపుట స్పష్టము. అట్టియెడలఁ బొల్లునకారమునుమాత్రమునే ద్రుతముగాఁ జూపినతావులు గానరాలేదు. నినులయందలిస్వరము సాకాంక్షతమునను సంశ్లేషమునను ప్రత్యేకముగా లోపముచేయుట ద్వారా నేర్పడిన నకారపుఁబొల్లు దప్ప. కాఁగాఁ బదాంతస్థలము 'ని, ను' వర్ణములను (నందలిస్వరము లోపించుటచే నేర్పడువానియందలి నకారమును) ద్రుతముగాఁ జెప్పినయప్పకవి యభిప్రాయము సముచితమైయున్నది. ఇదియే పిదప సూరిసమ్మతము నైయున్నది. ఇది గ్రహింపఁదగియున్న దనుట నిర్వివాదమే కదా.

'అనుకీర్తితద్రుతాం నిత్య' మ్మని చెప్పి 'నలసిరిచో ద్రుతములు తెలుపూప్పి' నని వ్యాఖ్యానింపఁగలయప్పకవి బాలసరస్వతివలె 'స్థిరా

ఇతరే' యనుదానిని వ్యాఖ్యానింపవచ్చు నేల మానెనో? అట్లు గాక యుఁ బదాంతమునందలి ను, నిణ్ణులే ద్రుతము లనియు నకార సామాన్యమునకు ద్రుతవ్యవహారము గూడ దనియు నర్థము సాధింప లేఁ డనలేము. అదియు నేల యుపేక్షించెనో? కొన్ని చోటుల నకార ముగాఁ జెప్పి కొన్నిచోటుల ని, నులుగాఁ జూపుటలో వైరుధ్యము గలదు. 'తనూభవను - తగ - తనూభవుఁడగ, తనూభవను వగ' నని నువర్ణమునకే బిందువు చేసియు, బిం. 'అంచు'అనుచో స్వరలోపముతో బిందువును జెప్పఁగా నప్పకవి యది ద్రుతము గా దని గుర్తింపకుంట విచార్యము. దానినిబట్టియే పదాంతమున నినులు ద్రుతము లైనను పదాంతేతరస్థలముల నకారమే ద్రుత మని యప్పకవి యెంచె నేమో. లేనిచో నట్టిభేదకల్పన మేల?

పదాంతమున నైనను నకారమే ద్రుత మనియు ని, నువర్ణము లందలిస్వర ముపేక్ష్య మనియు నప్పకవి యెంచెనా? అనఁగా నకార మేయచ్చుతోఁ గూడినను ద్రుతమే యగు ననియు నందువలననే పదాంతమున స్వరసహిత మైనను ద్రుతముగాఁ జెల్లు ననియు నంతే మాత్రముచేఁ బదాంతమున నినులు ద్రుతము లని యాతనిమత మనియుఁ జెప్పరా దనవచ్చునా? అప్పకవి యీచోట్లఁ గొన్నె, కన్నె యనురీతిగా నితరస్వరముతోఁ గూడిన నకారమును జూపకుంట గమనార్హము. అయినను నినువర్ణములకు సస్వరములకే బిందుత్వమును జూపుట ననుసరించి పదాంతమునందు వానినే ద్రుతము లనె ననుట చెల్లును. పదాంతేతరస్థలములం దిట్టిసమన్వయమున కవకాశము లేమి యప్పకవి వచనములలో స్పష్టమే.

ఏది యే మైనను బాలసరస్వతియు నప్పకవియు చెన్నని నకా రప్పుఁబోల్లను, ని,నువర్ణములను ద్రుతములుగా భావించియున్నట్లు గుర్తింపవచ్చును.

తరువాతి యహోబలపతి పై యిరువురియభిప్రాయములందలి వైరుధ్యమును దొలఁగించి సమన్వయమార్గమును జూపుటకు యత్నించెనేమో. అందువలననే యాతఁడు ప్లుతము నకారపుఁబొల్లే యని చెప్పి ప్లుతస్వత్వమును మాత్రము న - నిషణ్ణములుగాఁ జూపియుండెను. చింతామణితో సన్నిహితసంబంధము గల వైకృతచంద్రిక ప్లుతమును నకారపుఁబొల్లుగనే నిర్వహించుచు 'ప్లుతస్యాత్', 'న్రతః' అని (పాఠపరిణామము?) దానిపయి స్వత్వత్వములను ప్రత్యేకముగా సాధించికొన్నది. కాని యీచింతామణియం దట్టినిర్ణయము కాధారమేది? నకారపుఁబొల్లే 'ప్లుత' మన్న దానిస్వత్వనిరూపణము నకారపుఁబొల్లే యవుచున్నది. స్వత్వము న, నిషణ్ణములుగా సిద్ధాంతఖ్యాతులందఱును సమానముగాఁ జూపియుండుటను బట్టి ప్లుతమే నకారస్వరూపము గలిగినదే గుర్తింపఁదగియున్న దనిమాత్రము స్పష్టము. కాని యిందు మీఁద 'ప్లుతాద్ద్వితి' యనుచోఁ దప్ప అహోబలుఁడు ప్లుతమును పొల్లుగా మాత్రమే చూపెను. స్వత్వస్థితియందలి న (ని) ప్లుతముగాఁ దలఁపలే దని గుర్తింపవచ్చును.

అహోబలపతిమార్గమును దెలుఁగువ్యాకరణకర్త లనుసరింపఁగా ప్లుతస్వత్వము న (ని) అయి యుండ ప్లుతము నకారపుఁబొల్లగుట సమంజసము గా దని సూరి ప్లుతమును గూడ నిషణ్ణముగనే చూపెను. వద్దులవారు దీనినే తిరుగవేసి ప్లుతము నకారపుఁబొల్లయియుండఁగా ప్లుతస్వత్వము న, ని అనురూపమున నుంట సరికా దని స్వత్వస్థితిలోను ప్లుతమును నకారపుఁబొల్లుగనే యుంచిరి. మున్ను వారు ప్లుతము నకారపుఁబొల్లే యనియు న, ని స్వత్వము కా దనియు నిరూపింపవలసియున్నది గదా. వారు చేసినయానిరూపణమును బరిశీలించిన స్వత్వాదులయందలియసామంజస్యమును స్పష్టము కాఁగలదు.

ద్రుతము పొల్లునకారమే :

ద్రుతము పొల్లునకారముమాత్రమే యనుటకు లక్షణ గ్రంథము నుండియే వజ్ఝలవారు కొన్ని యాధారములు చూపియున్నారు. 'ద్రుతాఖ్యో నః' అని నకారవ్యంజనమునకుమాత్రమే ద్రుతత్వము నంగీకరించెను. (వ్యాసం. స. 93) అని చింతామణిమతమును జెప్పెను.

'ద్రుతాఖ్యో నః' అను సూత్రము 'నకారంబు ద్రుతం'బని చెప్పుచున్నది. కాని నకారపుఁబొల్లుమాత్రమే ద్రుత మనుటకు నిది బలమైనయాధారముమాత్రము కానేరదు. చింతామణి 'ద్రుతాఖ్యో నః' అన్నట్లుగనే చిన్నయసూరియును 'నకారంబు ద్రుతం' బనియే చెప్పెను. 'ద్రుతాఖ్యో నః' అనుటచేఁ జింతామణిమతమున నకారపుఁబొల్లుమాత్రమే ద్రుత మని చెప్పవలసియున్నపుడు నకారంబు ద్రుతం బని యట్లే సూత్రించిన బాలవ్యాకరణపక్షమున మాత్రము పొల్లునకారమే ద్రుత మని చెప్పవలసియుండలేదా? కాన వజ్ఝలవారు బాలవ్యాకర్తృమతమున ద్రుతము నవర్ణ మని చెప్పిరే కద. (వ్యాసం. స. 92) కాఁగా నవర్ణము ద్రుత మనుటకు సూరిమతమున 'నకారంబు ద్రుతం' బన్నది నిర్ధింపఁబడును. చింతామణియందును ను (న) ద్రుత మనుటకు 'ద్రుతాఖ్యో నః' అన్నది నిర్ధింపఁబడి గుర్తింపఁబడియే యున్నది.

సూరి నకారము ద్రుత మని చెప్పినను వ్యంజనమాత్రమే ద్రుత మనుటకు వీలు లేకుండ నాతఁడు లక్ష్యలక్షణములందు నకారస్వరూపమును 'న' అనునదిగాఁ జూపెను. అట్లు లక్ష్యములందు నుస్వరూపమును ప్రదర్శించిన సామర్థ్యముచేఁ బొల్లునకారము గాక నువర్ణమే ద్రుత మని సూరిమతమును గుర్తించుటకు నవకాశము గలదు. కాని చిం., వి.వి.లు లక్ష్యములను జూపి యుండమిచే నిను

(న్) లే ద్రుతములని నిర్ణయించుట కాధార మేది యని సంశయింప నక్కరలేదు. బాలవ్యాకరణమునం దిడెను పొల్లునకారము మాత్రమే ద్రుతము కా దనునభిప్రాయమును 'సంశ్లేష' విధానమే స్పష్టము చేయుచున్నట్లు గుర్తింపఁదగియున్నది. ద్రుతము వ్యంజనమాత్రమే యైనచో దానికి సంశ్లేషమును విశేషముగాఁ జెప్పుట యనవసరమే కదా. కాఁగాఁ జింతామణి యందు (సి. వి. లోను) సంశ్లేషవిధానసామర్థ్యము వలననే ద్రుతము సస్వర మని గ్రహింపఁదగియున్నది. ఇచ్చోటి సంశ్లేషము సస్వరవి వివరించినచో గమనించిన స్వరలోప మగుట (పిదప మీఁదిహల్లుతోఁ గూడుట యెట్లును విశేషము కాదు.) యను విశేషలక్షణమును బట్టియే సంశ్లేషము విశేషముగా విధింపఁబడియుండుట గుర్తింపఁగలము. కాఁగాఁ జింతామణియందును సంశ్లేష విధానము ద్రుతము సస్వర మగుటను నిరూపించుచున్నట్లు చెప్పఁబడును. 'ద్రుతాఖ్యో నః' అను లక్షణము బాలవ్యాకరణమునందు న కారము ద్రుతం బనుదానికి విరోధింపదా యని స్పష్టము. ఇంకను జింతామణి 'అస్త్రస్యస్త్రద్వ్యచ్ఛ్యాదేః త్వప్పుత్తోనిపి' మొదలగు లక్షణములచే కవిని, భక్తుఁడను, చేసెదను, కొలిచితిని అనునవిగా నిదర్శనములు చేర్చియుండుటచేతను నేతత్సంబంధములు లక్ష్యలక్షణములు సమన్వయించి ద్రుతప్రకృతికములుగనే గుర్తింపనగుచుండుటచేతను నట్టి విని లు ద్రుతములే యని చెప్పవలెను. ఇట్లు చింతామణిశబ్దములు (బాలవ్యాకరణమునందువలెనే) నిదర్శనములను ద్రుతములుగా సాధించుట గుర్తింపనగుచున్నది. నట్లయినా నిట్టిచోట్ల స్వరలోపము చేయుట ప్రయోజనహీన మగుటను (కేవలము ద్రుతము పొల్లునకార మని సమర్థించు వారిసిద్ధాంతమున కనుగుణ మగుట ప్రయోజనము కావచ్చును.) గుర్తింపనగుఁ గావున నట్లు స్వరలోపము చేయ నక్కరలేదు.

కాఁగా 'ద్రుతాఖ్యో నః' అను కంఠోక్తి ననుసరించి ద్రుతము నకారవ్యంజనమాత్రమే యని (చిం.వి.ప. 14) నిర్ణయింప నక్కరలే దని స్పష్టమగుచున్నది.

"అట్లగుటచేతనే (వ్యంజనమాత్ర మగుటచేత) 'వాక్యస్థగతపదానాఞ్చ' అనుసూత్రముచే నవసానద్రుతలోపమును మాత్రమే నన్నయ యుపదేశించెను గాని ద్రుతమునస్వరూపము నంగీకరించు సూరిప్రభృతుల వలె ... ద్రుతస్వరలోపవిధానమును జేయు చుండలేదు. (వ్యా. సం. స. 83) అని యింకొక హేతువును జూపిరి.

ద్రుతస్వరమునకుఁ జింతామణి ప్రత్యేకముగా లోపము చెప్పనిమాట వాస్తవము. నిసువర్ణములను ద్రుతములుగా నంగీకరించు నప్పుడు ద్రుతమున స్వరమే లేకపోఁగాఁ దద్విధాన మనవసరమే కదా. ఏతత్సూత్రవివరణమున నప్పకవి 'పదాంతప్రాణలోపమును విధించెను. కాఁగా నప్పకవిమతమునఁ బదాంతమునందలి ద్రుతము స్వర (గుణ సులు శృంగములు) సహితమే యని నిర్ణయింపఁబడు. అయిన నిసులలో స్వరమునకుఁ జింతామణి లోపము చెప్పలేదు గావున నవి ద్రుతములు గా వని వజ్ఝలవారియభిప్రాయము. ఇదియు వారివివరణమునుబట్టి సముచిత మన లేదు. వీరే కవిభల్లటసూత్రమునొద్ద 'అవసానద్రుతలోపా నంతరము నిల్చు, చేసెదను చేయుదును మున్నగుక్రియలయు ల్లోపము సైత మీసూత్రముచేతనే సిద్ధింపవలయు'నన్నారు. ఇచట నువర్ణమును ద్రుత మన లేదు గాని యందలిస్వరమునకు లోపము రాక మానినదా? ఇది యవసానమునను నుత్వలోపమును జెప్పుశాస్త్రమే కదా. 'పూజలఁ దన్పెద నల్ల నోడుదునన్' (ఆది. 1-38) మొదలైనస్థలము లలోఁ జివరిది ఓడుదును' అనునది. (వజ్ఝలవారిమతాన 'ఓడుదునున్' అని యుండును. కావున వారు ముందుగా నవసానద్రుతలోపము చేసి

యూపిదప స్వరలోపము చేయుదురు.) ఇం తవసానమునందలి నవర్ణమున నుత్వమునకు లోపము చేయవలసిన నీకవిభల్లటసూత్రముచేతనే కదా. ఇట నువర్ణమును ద్రుతముగాఁ జేర్కొన్న నీకవిభల్లటలక్షణము ద్రుత స్వరమునకు లోపము చెప్పినది కాదా? ఇతరస్థలములందలి నువర్ణము నుత్వమున కిట్లు లోపము చేయ వీలు లేదా? అట్టియెడల ద్రుతస్వర లోపము చెప్పినట్లే కదా.

'ద్రుతము నుస్వరూప మనుటకుఁ జింతామణికర్తకు లే దని నిర్ణయించుట కీయొక్కనిదర్శనమే చాలు' (చిం. వి. వ. 212) అని మీరు ద్రుతస్వరలోపము చెప్పకుంటను ప్రధానకారణముగా భావించిరి. కాని మీ రంతకుముందు 'కవిభల్లటైః' అనుసూత్రముచేతఁ గాని అపిశబ్దార్థస్యైత యనుసూత్రముచేతఁ గాని మఱి యేదైన నితరవిధమునఁ గాని పదములయొక్క తుది నున్న స్వరవిశిష్టనకారమునందలి స్వరము లోపింపఁగా మిగిలినకారము పొల్లు ద్రుత మనిపించుకొనఁజాలి యుండదు (చిం. వి. వ. 195) అనిరి. ద్రుతము కావలసినపుడు నకారముపై నున్న స్వరము నేవిధముగా నైన లోపము చేయవలయు ననియు ననఁగా లోపించు ననియు వారు చెప్పిన ట్లగు నది. అట్టి యెడల ద్రుతస్వరమునకు లోపము చెప్పలే దనునది యెట్లు ప్రబల నిదర్శనము? 'నన్స ద్రుతప్రకృతయః' యనుదానిచే నవ ద్రుతముగా నిర్ణయములుగా గుర్తించుటచే నందలి స్వరమునకు లోపము రాకుండఁ బోవునా? చకిత... చకిత.. ఇత్యాదులందు నైతే వేరో విధముగా స్వరలోప మగుచుండ 'నువర్ణములందే స్వరలోపము లే దనుభావము వింతగా నున్న దనక తప్పదు. ద్రుతమునందు లోపింపవలసినస్వరము ఉత్వోత్వములే యనుట నిర్వివాదము. చేయుదురు అనువాటవల లాములను ఇత్యాదులందును నువర్ణమునందుత్వలోపము

కవి భల్లటసూత్రముచే నవు ననుటలో బాధ యున్నదా? కొలిచితిని అనుచో నివర్ణము నువర్ణస్థానికి యవుటచేఁ గవిభల్లటసూత్రము చేతనే యుత్వలోప మవుననిరి. అది సంగతము గాను కాని నేను 'కవిని' అనుచో నివర్ణమునందు ఇత్వ మెట్లు లోపించినది? ఆనకారము ద్రుతము కాక తప్పదు కదా. అట నెట్లు లోపించుచున్నదో రామునిని ఇత్యాదులందును ద్రుతము నందలి యిత్వ మట్లు లోపింపఁగలదు గదా. కవిభల్లటసూత్రోదాహరణములను జెందనియు కాకేతరస్వరలోపమును వీరు 'అన్యేషాం చ ప్రయోగమహిత్వాన్' మ్మనుదానిచేఁ జేసిరి. అట్లే యిత్వమును ద్రుతమున లోపించు నని యెంచుచో స్వరలోపము చెప్పినట్లే యవుట లేదా. ప్రాచుర్యము ననుసరించి ప్రాధాన్యము స్పష్టపడునట్లు సూరి స్పష్టముగా ద్రుతస్వరలోపమును జెప్పియుండఁగాఁ జింతామణి యట్లు గాక 'వత్తుర్వా' రను మొ॥ రీతిసూత్రములతోనే కలిపి యాస్వరలోపమును సాధించిన దని చెప్పుట తప్పగునా? 'అన్య యనుసూత్రముచే యథాప్రయోగముగా నినుఁలు (ద్రుతము) చేరు నన్న స్వరలోప మసంభవము గాదు.

ఇంకను సాంగత్య మెట్లున్నను వీరట "పయిఁ గపడ్భమునఁ బట్టి సుప్తిఙంతములతుది నున్న నకారము మీఁదియుకారమునను వైకల్పిక లోపము ప్రాయిక మనియు నాదిశబ్దముచే నట్టికారము మున్నగు వానిమీఁద సైతము యచ్చు టచ్చుట నల్లోపము గల్గుచుండు ననియు" (వ్యాసం. స. 783) వివరించిరి. రాములను ఇత్యాది సుబంతోదాహరణముల నల్లోపము సాధ్యము కదా. ఇంకను నువర్ణకారలోపనే ప్రధాన మనియు నితరమును ప్రయోగానుగుణముగా నుండు ననియుఁ జెప్పుటలో నువర్ణకారలోపమునఁ బ్రాధాన్యము చెప్పఁబడినదే. ప్రథమైక వచనాంతము లనక సుప్తిఙంతము లని సాధారణముగా వీరు వివరించుట గమనార్హమై యున్నది. ('పద్యభేదావగానేషు శిష్టతా' యను సి.వి.

వచన మవ్యకవివాగనుగుణముగా ద్రుతస్వరలోపము చెప్పుచున్న దనఁదగియున్నది.

చేయుదును ఇత్యాదిస్థలములందు స్వరలోపము చేయుచునే ద్రుతస్వరలోపము చెప్పమిచేనట్టి ద్రుతము వ్యంజనమాత్రమే యని నిర్ణయించుట యెట్లు కుదురును ? వ్యాకరణాభిప్రాయము సంవలితముగాకయసంగతి పైని స్పష్టమగును.

కాఁగా 'స్వరలోపము చెప్పఁబడకుండుట' యని యొకకారణం జూపి దీనివలన ద్రుతము వ్యంజనమాత్రమే యని నిర్ణయింప నలవడదు.

3. 'ద్రుతము నకారవ్యంజనమే యనుటకు బాలవ్యాకరణమునందు పరకద్రుతసంధిప్రక్రియ నిరూపించుచున్న (వ్యా. సం. స. 209) సూ యొకొక్క సూత్రాధారమును జెప్పిరి. ఇదియు సరిగా లేదని నా విచారమున లోనే గుర్తింపవచ్చును. "ద్రుతము పూర్వస్వరముతో గలసి యుండుట సంశ్లేషము. పరుషపరకత్వమున సత్సంశ్లేషము వచ్చినచో ద్రుతసంయోగము పరుషములకు సంభవింపనేరదు" (వ్యా. సం. స. 208) అట్టియెడల మీఁది పరుషములకు సరళము లగుటయే యుక్తి లే (చిం. వి. ప. 209) అని వీరి సిద్ధాంతము. ద్రుతము సావర్ణ్యమైన సంశ్లేషమున (పూర్వస్వరములవ లనుకోవచ్చు. సిద్ధాంతమున నియమిది సత్వ మగును.) బాం., చిం. వి. లు చెప్పియుండకుండేని యట సందేశము రాదు. అది లక్ష్యవిరుద్ధము కావున ద్రుతము పొల్లునకారమే యను వీరి యభిప్రాయ మసమ్మతము.

కాని వీరే యీ సిద్ధాంతమునకు విరుద్ధముగా నాలుగేన్-బాఁడి సెట్లులు (వ్యా. సం. స. 204. చిం. వి. ప. 204) సంశ్లేష ముప్పుండగా జూపిరి. ఇట్లే అప్పరంబు మీఁదనేరఁగలు మీఁదస్వరఁగలు మొదలుగా ననేకస్థలములలో నేకవిధ్యముగా నుదాహరించిరి. అది యట్లుండఁగా

ద్రుతము నకారపుఁబొల్లుమాత్రమే యైనఁ జాలును. అది మీఁది హల్లుతోఁ గూడుట యున్నది స్వత్వ మైనప్పుడే పై వజ్ఝలవారిసరళాదేశయుక్తి సరిపడును. అనఁగా నీయది వారి ద్రుతస్వత్వసంశ్లేషముల నాశ్రయించి యున్న యాధారము. వారు చెప్పిన స్వత్వసంశ్లేషముల నిర్వచనములు సరిగా వని స్పష్టము. కాఁగా నదియు ద్రుతము వ్యంజనమాత్రమే యని నిర్ణయింపఁజాలును. ఇంకను 'ఎందును బరఁగి' అనురీతిగా వీరే చూపి వివరించి యున్న తిక్కనాదుల ప్రయోగముల ననుసరించి చూడఁగను (అయ్యెన్ను, ప్రభాకర... అనురీతి నన్నయ ప్రయోగములలో సైతము) వీరియీయుక్తి పని చేయ దని గ్రహింప వలసియున్నది. తిక్కనాదులు ద్రుతనుస్వరూపమును బ్రయోగించి రని వీరు నంగీకరించిరే కద. అక్కడ ద్రుతము మీఁదిపరుషముతో సంయోగించినదా? మఱి పరుషము సరళ మెట్లయినది? 'ఎందును బరఁగి' యని పరుషమే యున్నదా? మీఁదిపరుషమును సరళము చేయుటకే యుక్తే యుంచిన ఎందుశబ్దము ద్రుతప్రకృతిక మను వారు ప్రతిపాదించు సిద్ధాంతమున కిది యాధార మెట్లగును? కాఁగా మీఁదిపరుషముతో సంయోగము కుదురమి సరళాదేశము యుక్తియుక్త మటనెట్లయినది? వజ్ఝలవారియీయుక్తి నన్నయప్రయోగములందును సరిపడ దని పైని స్పష్ట మగును. కావున నున్నము ద్రుత మనువారి పక్షమున సరళాదేశము యుక్తిశూన్య మనుట యవసరము. తిక్కనాదుల (నన్నయయు) ప్రయోగములను సమన్వయించుటకుఁ జింతామణియం దట్టియుక్తిశూన్యతయే యంగీకరింపవలె. లేదా యవి నన్నయభారతప్రయోగమాత్రమునకే చెప్పఁబడినలక్షణములుగాఁ జెప్పుకొనవలె. అస లిది యుక్తియే యగుఁ గాక వాని శబ్దశాస్త్రమునకు నీచరిత్రతో సంబంధ మవసరము గాదు. డెబ్బది అనుచోఁ బరుషము సరళ మగుట కట్టియుక్తి చూపవలె నన్న నెట్లు? యథావ

కాలముగా లాక్షణికులు లిప్తి చెప్పినను గాక కాని ప్రధానలక్ష్యము భాషాస్వరూపవర్ణనమే కాని శబ్దచరిత్రను వర్ణించుట గాదు గదా. యుక్తిసాహ్యము లైన నది యొకలోపము కాదు. ఏది యేమైన నిది ద్రుతము నకారప్రభొల్లె యని నిరూపించునది కాదు. పరుషపరకత్వమున సంశ్లేషముఁ జెప్పనంటచే ద్రుతము వ్యంజనమాత్రమే కావలె నన్న సరళస్థిరపరకత్వమున సంశ్లేషమును జెప్పుటనుబట్టి యది వ్యంజనమాత్రమే యనుట కుదురదు.

ఇట్టి సూక్ష్మాలోచనముతోనే చిం. వి. వ. లోను వీరు "వేయేల? చింతామణికర్త ద్రుతము నకారస్వరూపమే యని 'అలుకి చ సంశ్లేషస్స్యాత్' 'లుక్సంశ్లేషౌ నాచి' యనుసూత్రద్వయమున విశదపఱచియే యున్నాఁడు" (212) అనిరి. అలుకి చ యనునది సరళస్థిరపరకతలోనే సంశ్లేషమును విధించుచున్నది. పరుషపరకతలోఁ జెప్పమి ద్వితీయసంశ్లేషస్థితిలో మీఁదిపరుషములు సరళము లగుట యుక్తిసాహ్య మగు ననియే చిం. కర్త భావించి పరుషపరకతలో సంశ్లేషము విధించలే దనియు నున్నను ద్రుత మన్న నిట్టిది యగునని యనియుఁ గావున అలుకి చ యనుసూత్రమునుబట్టి వ్యంజనమే ద్రుత మనియు వీరిసిద్ధాంత మన్నమాట. అది సరి కా దని స్పష్టమే. కావున నిద్దానిచే పొల్లయే ద్రుత మని విశదపడుట లేదు. (పొల్లు గా ననియే యుక్తము విశదపడు చున్నది గూడ.)

4. 'లుక్సంశ్లేషౌ నాచి' యన్న దే ట్లీయంశమును విశదపఱచు చున్నదో వారిమాటలను బరిశీలింతము. 'స్వరాంతికే వ్యంజనాన్యుత్తరస్య' అనుప్రాతిశాఖ్యవచనము (చిం. వి. వ. 213) 'స్వరపూర్వకమును స్వరపరకము నగునేకవ్యంజనము (అసంయుక్తవ్యంజనము) పరస్వరమునకే యంగ మగును గాని పూర్వస్వరమున కంగము గా దని'- (213) 'కావునఁ బ్రత్యేకాక్షరములోఁ బదాంతమున నిల్చినద్రుతము

పూర్వస్వరాంగ మై పూర్వస్వరము నంటియున్నను నట్టిప్లుతము స్వరాదిశబ్దపరక మగునపు డట్టిపూర్వస్వరాంగ మైనపొల్లు పరస్వరాంగ మగు ననఁగా నట్టిస్వరముతోఁ గూడిన దగు నని తాత్పర్యము. ఈ సందర్భము నైతము (లుక్సంశ్లేషో నాచి) ప్లుతము నకారవ్యంజన రూపము గలదే యని సిద్ధాంతీకరించుచున్నది. గదా.'(చిం వి.ప 214) ఈవాక్యములు పూర్వమునకు విరుద్ధములు. సంశ్లేష మనఁగాఁ బూర్వస్వరము నంటియుండుట యైనప్పుడు స్వరపరకతలో దానిని నిషేధింప నలసినయవసర మేమి? హలుపరకత్వమున సంశ్లేషము జెప్పలేదు. కావున నచ్చెన్ కొఱకు కనురూపము లేదు. (అనఁగా ప్లుతము వ్యంజనమే యని నిరూపించినది.) అట్లే స్వరపరకత్వమునను సంశ్లేషము విధింపఁబడలేదు గదా. స్వరపరకతలో ప్లుతము పూర్వస్వరము నంటియుండుట కవకాశ మేది? నిషేధింప నవసర మేమి? హలుపరకతలో సంశ్లేషమును జెప్పకుండుటచేతనే పొల్లు నచ్చెన్ కొఱకు ననుకృతిరూపములు వారింపఁబడినవో యట్లే స్వరపరకత్వమునను సంశ్లేషవిధానము లేమి నిట్టినచ్చెన్ అతఁడు ననుకృతిరూపములు వారింపఁబడుచుండఁగా నిట నిషేధావసరము ప్రత్యేకముగా నేల కల్గెను? దీనికి సమాధానముగాఁ గాఁబోలు ప్రత్యేకావకాశలోఁ బూర్వాచ్చు నంటియున్న నకారము స్వరపరకత్వమున స్వరముతోఁ గూడదు అని. ఇట్లు ప్రత్యేకావకాశ మున్నదిగదా? అట్టియెడ స్వరపరకత్వమున ప్రత్యేకముగా నేల యున్నది? 'నచ్చెన్' అన్నది ప్రత్యేకావకాశ. దీనిచే స్వరాదిశబ్దము పర మైనది. అట్లు గాక సరస్వతీరాదిశబ్దములు పర మైన నచ్చెన్ గోవులు మెఱసెన్ శిష్టు మనిరో యుండును. ఇది సంశ్లేషస్థితిగాదు సరళస్థితములు పరము గాక ముందు ప్లుతము సంశ్లేషావస్థలోనే యుండఁగా 'అలుకి చ సంశ్లేషః' అని సంశ్లేషమును విశేషముగా నేల చెప్పెను? అట్లే నచ్చెన్ కొఱకు కని హలుపూర్వశబ్దపరకత్వమున సంశ్లే

షమును విధించనిమాత్రమున విశేషముగా సిద్ధించిన ప్రయోజన మేమి? అట్లు గాక ప్రత్యేకావస్థలో బహావసానమున నున్న ద్రుతము నకు శబ్దము పర మగునపుడు ద్రుతము పైవర్ణముతోఁ గూడునా? వచ్చెన్ అనుచో నకార మట్లు పూర్ణాచ్చు నట్టిదే యుండును. కాని (కొందరు) శబ్దము పరమగునపుడు పైవర్ణముతోఁ గలిసి వచ్చె నొక్కడు కని యగును. ఇట్లే వచ్చెన్నొకఁడు. అందుకై సంశ్లేషము చెప్పెను. కావున మఱల ప్రత్యేకావస్థలో నున్నట్లుగాఁ బూర్ణ స్వరమునొందును బోవునా? ద్రుతము పరుషసరళములఁ జెప్పలేదు గాన నట వచ్చెన్నొకఁడు కనిదే యుండు ననియు నప్పలవారి సిద్ధాంతము సమన్వితమగును. కాని యట్టిది హల్పరకస్థితిలోనే యేల? అచ్చు పర మైనపుడు ద్రుతము మీఁదియచ్చుతోనే కలియక యింకను బూర్ణాచ్చు నత్తుకొనియే యుండును? సంశ్లేషనిషేధముకో అకా? పైఁగా నిది నప్పలవారి మతమున ద్రుతమునకు స్వాతంత్ర్యము నిచ్చుచున్నదే. కాఁగా నీసంశ్లేషనిషేధమును బట్టి పరుషసరళములను వారు చూపిన యుక్తి యుక్తము గా నని యేని జెప్పవలె. లేదా సంశ్లేషనిషేధము వ్యర్థ మని యేని జెప్పవలె. అట్టియెడల 'లుక్సంశ్లేష నాచి' యనుచో నకారవ్యంజనమే ద్రుత మని నిరూపించుచో 'అలుకి చ' యన్నది యట్లు చెప్పరు.

నా సం. వ. లో నప్పలవారు కేసూత్రమున సంశ్లేషమునకు ద్రుతస్వాతంత్ర్యాసంశ్లేషముతోఁ బ్రౌఢవ్యాకర్తయభిప్రాయము నాప రించెనో. కాఁగా నిచ్చట సంశ్లేషనిషేధమునకును ద్రుతము హల్లనకా రమే కావలయుననుటకు సంబంధము లేదని మాత్రము గుర్తింప వచ్చును.

కాఁగా ద్రుతము నకారవ్యంజనము మాత్రమే యనుటకు నప్పలవారు చూపిన యాధారము లేవియు బలీయములుగా నని స్పష్టమగుచున్నది.

ద్రుతము సువర్ణము కాదు :

ఈ సందర్భములోనే వజ్ఝలవారు బాలవ్యాకరణ ప్రభృతులు భావించినట్లుగా ద్రుతము సువర్ణము గా కనుటకును సాధనము లొండు రెండు చూపిరి. అది యెట్లున్నదో చూతము.

'భారతీకవుల ప్రయోగముల వలయుఁగా సందేహనిర్ణయమునకు మఱి ప్రాసస్థలనిబద్ధద్రుతసుస్వరూపము మీఁదిసరళాదేశప్రయోగము లేకుండుటయే గాక (లేదని మిక్కిలిగాఁ బరిశీలించినపిదపనే నిర్ణయముగాఁ జెప్పిరేమో.) కాక వ్యంజననకారము మీఁదిసరళాదేశము నకును ప్రాసస్థలనిబద్ధప్రయోగము లభింపలేదు. (వ్యా. సం.స. 286.)

ప్రాసఘటితప్రయోగము లభింపకపోవుట యున్నది వ్యంజన మాత్రపక్షమునను సమానమా. అయిన సువర్ణము ద్రుతము గా దని చెప్పుటకు నది సాధార మైనయెడు వ్యంజనమును ద్రుతము గా దనుటయే కదిసాధార మయి యున్న దనుట స్పష్టము. అయ్యేను నకారము ద్రుత మని ప్రయోగముఁనుబట్టి గుర్తించు టెట్లు? దానికిఁయు నన్నయప్రయోగ మొకఁడు చూపిరి. 'నాలుగేన్, బాఁడి కుఱ్ఱులు నాలుగేని పాడిఁకుఱ్ఱులు లేదా నాలుగేను పాఁడికుఱ్ఱులు నాలుగేన్బాఁడికుఱ్ఱులు అని నన్నయప్రయోగించె ననుట విశ్వాస నీయ మైయున్నది.' (286) ద్రుతము పొల్లె యనుటకిది యాధార మని యభిప్రాయము. ఇటఁ బొల్లునకారము ద్రుత మనుట కిదియుఁ ప్రాసగత మగుప్రయోగము కా దనుటనొక్కటి వారును గుర్తించియే యుందురు. ప్రాసేతరస్థలములందును సంశ్లేషము (వారి మతమున స్వత్వము.) మఱి యెచ్చటను బరుషపరకత్వమున ద్రుతమునకుఁ గానరాలేదేమో? (ఇట్టిది ప్రమాణీకరింపఁబడఁగా 'ఎందును బరఁగి' అను తిక్కనప్రయోగమున సువర్ణముపై సరళాదేశమును ప్రమాణీకరింపవలసియున్న దనుట గమనింపవలసియున్నది.)

ఇట వజ్ఝలవారు తనుసిద్ధాంతము మఱచి పద్యమున నాలుగేన్ బాఁడికుఱ్ఱు లనియు (చిం. వి. వ. లోను) వివరణమున నాలుగేన్బాఁడి

కుఱ్ఱు లనియుఁ జూపిరి. ఆదేశసరళపరకత్వమున నన్నయాథర్వణుల మతమున సంశ్లేషము లేకపోఁగా సంశ్లేష మనఁగా ప్రకృతము పూర్వాచ్చు నత్తియుండుట నన్నయాథర్వణుల యభిప్రాయము. కాఁగా నీవన్న ఉపపద్యమున నాలుగేన్ (ఇది పాదాంతమును) బాఁడి కుఱ్ఱు లని సంశ్లేషము నెట్లిచ్చిరి ? నన్నయాథర్వణుల యభిప్రాయ మున సంశ్లేషము మాఱినదా ? లేక యిది యుక్తిశూన్యమైనదా ? ప్రకృతము పూర్వాచ్చు నత్తియున్నపుడు మీఁదిపరుషము సరళము గానేర దనియు నిందువలననే గిరివ్రజ మన్పురబు (దీని నన్పురం బనియుఁ జూపుదురు) అనుచో సరళము రాలే దనియు వీరు యుక్తి యుక్తముగఁ జేర్కొనిరి. కాని 'నాలుగేన్' - బాఁడికుఱ్ఱు లనుచో ప్రకృతము పూర్వాచ్చునత్తియున్నను బరుషముతో సంయోగ మును జెందకున్నను మీఁదిపరుషము సరళమైనదే. ఇయ్యది నన్నయాథర్వణుల సరళాదేశయుక్తిసిద్ధాంతమునకు విరుద్ధము గదా. తదనుగుణముగాఁ జెప్పవలె నన్న నాలుగేన్బాఁడి అని యైనఁ జూప వలె. లేక నాలుగేన్ - అని యుంతురా ? అప్పుడు పాఁడికుఱ్ఱు లని పరుషము నట్లె యుంచవలె. పరుష మట్లె యుండఁగా నిటఁ బొల్లు నకారము ప్రకృతమైన దనుటను విశ్వసించుట కాధారమే లేకుండఁ బోవును. అది వీరి సిద్ధాంతమునకు విరుద్ధము. పద్యమునఁ జిం. వి. ప., వ్యా. సం. స. లు రెండిట వీరుసంశ్లేషమే సరళాదేశముతోఁ జూపిరి.

కాఁగాఁ బద్యమున నాలుగేన్ బాఁడి యనియు, వివరణమున నాలుగే న్బాఁడి యనియు నిచ్చుట ననుసరించియు అన్నారంబు, మీనాస్త్రరఁ గలు ముప్పగు స్థలాంతరముల ననుసరించియు వీరు చూపిన స్పష్టసంశ్లేషముల నడిమిభేదము కృతకమే కాని యుక్తియుక్త మనుట కుదుర దని మాత్రము స్పష్టమగుచున్నది. ఇది నన్నయాథర్వణసమ్మత మనుట కింపలికూచిత్య మేమో ? కనిపెట్టిన

వ్యాఖ్యలవారికే యూపాంతేము సరిపడలేదు. అది స్వత్వసంశ్లేషము విషయమున **సహో**బలపతి మాత్రమందలి యిబ్బంది సవరింపఁబడకపోఁగా సహోబలపతిసూత్రమే కొంత నయ మనిపించినది. కాఁగా సమన్వయమున సూరిసూత్రమే సముచిత మని సిద్ధాంతీకరించుట యుక్త మని స్పష్టమైనది.

ఇంతకును నాలుగేన్బాఁడి యను వివరణము తప్పా? నాలుగేన్ బాఁడి యను ప్రయోగము తప్పా? యతిప్రాసగతిప్రయోగమే కావలయు నని వీ రంతాలకే పేర్కొందు రేమో. ప్రస్తుతస్థలము ప్రాసగతిమైనను నిర్ణాయకముగా లేదు. ఇంక నెట్లు నిర్ణయించుట? అని యట్లుండఁగా ముద్రితప్రతులందు నాలుగేన్ బాఁడి యనియే యున్నది. నాలుగేను బాఁడి యని యుండఁగా నిండారము ప్రాతిపదిక గాదు గావున సరళాదేశాదులు లేవు. "ప్రథమైకవచనస్యాప్రత్ర్తే నాంతం దయోఽపి" యనుదానిచే నత్వలోప మైనదన్నమాట.

ఈ ప్రయోగమున స్వత్వసంశ్లేషమువిషయ మట్లుండి సరళాదేశమే లేమి నిండారము ద్రుత మనుటకే యాధారము లేదనియు నేతస్సూత్రముగమాత్రమే వ్యాఖ్యలవారు పొల్లునకారము ద్రుత మని (కవిప్రయోగము లాధారముగా) నిర్ణయించినారో నని సరిగా వివరముగఁ జెప్పవలసియుండును. 'తాఁ జెప్పె' నిత్యాదిస్థలముల బిందు పున్నను నయ్యది నకారవ్యంజనమునకే వచ్చిన దనుట కెంత మూలము గలదో యంతే 'ను' వర్ణమునకై నదనుటకును గలదు. కాఁబట్టి బిందుస్థలముల నిర్ణయింపలేము. సరళస్థిరపరకతలలో సంశ్లేషమయిన దంతము గాను నటు నకారపుఁబొల్లే ద్రుత మని చెప్ప వీలులేదు. అవసానమునం దుండదా? నకారపుఁబొల్లుతోపాటు ని, నువర్ణములు నుండును. వీనిని సాధించుటయే యట విశేషము. కాన నవియు నిర్ణాయకములు కాఁజాలవు. ఇట్లే స్వరపరకస్థలములును. స్వత్వస్థలములలో ని, నువర్ణము

లుండును. కాని వానిని బ్రత్యేకప్రకరణములో మార్గాంతరమున సమన్వయింతురు. ఇఁక ద్రుతస్వరూపము తేలున దెక్కడ? పరుష పరకత్వమునను మాత్రమే. లంఘించెను వాఁడు లేక యనుచోట ఉన్ లో నకారము లోపించిన దనవచ్చు. పరుషపరకత్వమున ద్రుతలోపము తను గదా. అందుకేయిదే వ్యాఖ్యలలో నాదేశసరళపరకత్వమును ప్రస్తావింతు రనుట విస్పష్టము. ('ఎందుకు బతిఁగి' యనుదాని నిటఁ బ్రస్తావింపరు. అందు ద్రుతముస్వరూపము భారతసమ్మత మైపోఁ గలదు గదా.)

ఇఁక నన్నయాంధ్రదర్పణములు చెప్పుట నొక్కటియుఁ గన ప్రయోగములు వేఱొకటియు (నవ్వుమందు నటునటు.) నవ్వుట యొప్పని,(కవిప్రయోగములం దట్లు నిల్పుండు రాకున్నను) నకారప్రయోగే ద్రుత మని నన్నయించుట నొక్కటే మిగిలినమార్గ మని వ్యాఖ్యానాన స్థలాంతరమున స్వయముగోచరించినట్టి చెప్పవలెను.

వ్యా. సం. స. 162 పుటలో 'ఆదేశసరళపరకత్వమునఁ ద్రుతము నుస్వరూపముతో నిల్పుటకుఁ బ్రాసస్థలనిబద్ధప్రయోగములు నన్నయ భారతమందే కాక సోమనాథకవిగ్రంథమందును జూపట్టెలో యన్నారు. చూపట్టిన దప్పింతకర్త మహాకవి కాక సామాన్యులకవి యని చెప్ప వలె నేమో. 'నగరమునకు మహారాజనుఁ గొన్ని వచ్చె' నని ప్రయోగించినయప్పకవి నల్పకవి యనవలె నేమో.

96 పుటలో వ్యా. సం. స. 'నన్నయభారతభాగమందు వలెఁ గాక సోమయాజిభారతభాగమున 'సం'స్వరూపమునకుఁ బ్రాసఘటిత ప్రయోగములు గలవు. కాని తిక్కయజ్వ భారతభాగము మన్నగు ప్రామాణికగ్రంథముం దెందును నట్టినుస్వరూపము మిక్కిలి కనట తపలకు గజడదబాదేశము ప్రాసస్థలనిబద్ధమై గానరాదో వచ్చెఁ. పిదే 97 పుటలో 'అట్టినుస్వరూపమునిండ ద్రుతకార్య మగుగజడ

వబాదేశము నన్నయతిక్కనభారతభాగమందే కాక ప్రామాణిక కవిప్రయోగములం దెందును లే దని కొన్నారు. కాఁగాఁ బైయుప్ప కవివచన మప్రామాణిక మనవలె నని తేలినది.

మొత్తముమీఁద 'ను' స్వరూపముమీఁద సరళాదేశము ప్రాగ్ఘటితమై లే దని సారాంశము. ప్రాచీనతరగ్రంథములం దున్నదా? ఉన్న నది గ్రాహ్యము కాదా? ప్రాచీనతరగ్రంథములం దుండి గ్రాహ్యమైనపుడు ద్రుతనస్వరూపము నంగీకరింపరాదా? యన్నవి యనుమానములు.

పుట 280 (వ్యా. సం. స.) లో కల్గెను దాని, లంఘించెను మఱవు లేక, యను తిక్కనప్రయోగములను జూపిరి. వీనినిబట్టి తిక్కన ద్రుతమును నస్వరూపముతోఁ బ్రయోగించె ననుట స్పష్టము. కాని యిక్కడ సరళస్థిరాలే పదము లున్నవి. కాన 'మీఁదిపదపదములు సరళము లగుట' లేదు. అయినను కల్గెన్ – ఉన్, కల్గెనున్ – దాని, కల్గెను దాని యని యున్నందున తిక్కనకు సరళస్థిరపరకత్వమందైనను ద్రుతనస్వరూపము ప్రయోగించుట నచ్చినవా? అంగీకరించుట కెంతయు సంతసింపఁదగిన యంశము. కాని సరళస్థిరపరకతలో ద్రుతమును నస్వరూపముగాఁ బ్రయోగించినవాఁడు పరుషపరకతలో బ్రయోగింప లే దనుట యొప్పునా? ప్రాగ్ఘటితమై ప్రయోగింపక పోవచ్చు. కాని సరళస్థిరపరకస్థలముల ననుసరించి పైని తిక్కన ద్రుతనస్వరూపమును బ్రయోగించినట్లు (ఇది ప్రాసంగికమే.) అంగీకరించునపుడు దీని యాధారముగాఁ బరుషపరకనస్వరూపము ప్రాచీనతరస్థలముల నున్నను నట్లే తిక్కన నస్వరూపముపైఁ బరుషములు సరళములు చేసిన ట్లంగీకరింపవచ్చును గదా. కవిప్రయోగించిన దెల్ల ప్రాసంగికమే యైయుండవలె నన్న నెట్లు? వివాదస్థలమున నైనను నిరూపకములగు నితరస్థలముల ననుసరించి యంగీకరింపవలసినదే గదా.

అసలు ప్రాసగతమై యుండుట యున్నచో, ద్రుతమైన సువర్ణము ప్రాసగతమైయుండవలెనా? లేక ద్రుతసువర్ణము నాదేశ సరళమును రెండును ప్రాసగతమై యుండవలెనా? పోనీ వలెనా సుద్రుతము, ప్రాసగా నాదేశసరళమును, లేదా ద్విప్రాసగా నిది రెండును దిక్కన ప్రయోగించియున్నాఁడే యనుకొందము. అట్టి దిక్కన సూక్తి శేషములోఁ బొల్లుకారముపై 'ఉన్' చేరి వని పిని నయ్యుండు రని నమ్మికే మేమి? నన్నయప్రయోగములో నున్న ద్రుత స్వస్వరూపమును వీ రెట్లు గదా సమర్థించిరి ప్రాకృతర్క ముంగున్న యుక్తి నన్నయప్రయోగసముచ్చయములో వీరు 'ఉన్' లోని నకారము స్థానము ఖండబిందు వని జూపియున్నవారు కారు. (ఆదేశ సరళపరకతలో.) ఒకవేళ నాలోచనము వారించుకొని ఖండబిందు వప్పనే యూహించుకు గాక. అయినను దిక్కన ఖండాఖండప్రాసను ప్రయోగించినవాఁడు (వ్యా. సం. స. 115) గావున (నన్నయుఁడు సర్వప్రయోగము చేసిన ట్లప్పకవి చెప్పె.) నయ్యది యుట్టి ప్రాసమునకు సంపన్నయుంచిన సమాధాన మేమి? కాఁగా వ్యాఖ్యలవారు సోదాహరణముగనే ప్రాసస్థలమున నున్నను నయ్యది వారికిష్టము గాకున్న దుర్గాంతరమున సమన్వయించుటయును వారికి తప్పదు.

కర్తను లంఘించెను అనుచోటివాని సమాసించి ద్రుతోచ్చారణచే ప్రాసఘటితమైయుండవలెఁ గాని యాదేశసరళము గా నున్న స్థలే ప్రయోగమును వ్యాఖ్యలవారే చూపిరి. ఆదేశసరళము ప్రాసఘటితముగాఁ దిక్కన ప్రయోగించుటకుఁ బ్రమాణము, నాకతఁ డొసఁగును నంతటి ప్రమాణమే సున్న ప్రయోగమును వారు సందేహించినను జూపిరి. 'ఎందు' అనుచోట దీర్ఘ యనుదఖి ప్రాయమును నిరూపించుచు 'నెందును బరఁగ' యను తిక్కనప్రయోగమునుబట్టి యిది ద్రుతప్రకృతికమే యనిరి. కం డెందులో (అది ద్రుతప్రకృతిక మగుటకొఱకా?

ఎట్లయినను) నువర్ణకలమునకు సర్వనిశేష మేమియు లేదనిరి. (వ్యా.సం. సూ. 89) కాఁగా 'ఎందును' అనుచోటఁ బ్రాసఘటిత మైయున్న నువర్ణమే ద్రుతము. ఇక్కడ సర్వనిశేషము లేదని వారే చెప్పుటను బట్టి ఎందున్ 'ఉన్' అని కానీ లేదా ఎందు - నున్ అని కానీ విశేషార్థక ద్రుతప్రకృతిక మైనశబ్దమును (ఇది వ్యాఖ్యలవారివిలక్షణసిద్ధాంతము) జేయుటకు వీలు లేదన్నమాట. కావునఁ బైపరుషము సరళ మగుటకుఁ గారణ మీనువర్ణమే యనఁగాఁ బ్రాసఘటిత మైయున్న యీనువర్ణము ద్రుతమే యనక తప్పునా? ఇటుఁ గూడ ఉన్ లేక నున్ చేసినఁ బైపరుషము సరళ మగుట కా విశేషార్థకద్రుతప్రకృతిశబ్దమందలి ద్రుతమే కారణము గాని యెందుశబ్దము (ద్రుతము) కాదు గదా. అట్టియెడ 'ఎందు' ద్రుతప్రకృతిక మనుటకు వీలు గలదు. (అందులకే యిట సర్వనిశేషము లేకుండఁబోయియు నుండవచ్చునని వేఱుసంగతి.) అప్పుడు ఎందు ద్రుతప్రకృతిక మనువారిసిద్ధాంతము నిరూపింపఁబడు నట్లు? ఎందును వరకు అనియో లేక యెందును వరఁగి యనియో చూపి ప్రాసఘటితనువర్ణము పైఁ దిక్కన సరళాదేశము చేయలేదందమా? అప్పుడు నెందు శబ్దము ద్రుతప్రకృతిక మనుట కాధార ముండదు. పైఁగాఁ గళ యని వారు నిరసించినయట్టి ప్రాయమే నా కిచ్చిన ప్రయోగము... స్థాపింపఁబడును. కాఁబట్టి యీ దేశసరళము ప్రాసఘటితము గాకున్నను ద్రుతము ... సరళాదేశము తిక్కన ప్రయోగించెననుటకిది ప్రబలమైన యాధారమే కదా. ఇయ్యది ప్రాసఘటితము గాదని యుపేక్షింపవలసినయవసరము లేదు. ఎందు ద్రుతప్రకృతిక మనువారిసిద్ధాంతము సమంజసమే కావలయునన్న నీప్రయోగ మొక్కటి దప్పనిట్టివారింకొకటి చూపియుండినప్పుడాసిద్ధాంతమును వదలికొందురా? లేక యీదేశసరళము నంగీకరింతురా!

మొత్తముమీఁదఁ దిక్కనప్రయోగముల నిర్ణయించుటకుఁ బ్రబలమైన యాధార మగుస్థలమునందే వజ్ఝలవారి మాటలనుబట్టియే సుస్వరూపముపై సరళాదేశము కల్గి దిక్కనప్రయోగములను నంగీకరింపకుండుట వింతయే. సరళాదేశాదిప్రసంగము లేక తిక్కన ద్రుతమును 'ను' (ని) స్వరూపముతోఁ బ్రయోగించె నని తేల్చి చెప్పఁబడియున్నదే కదా. ప్రాసఘటితము లే వని యనుమానింప రాదు.

వ్యా. సం. స. పుట183లో భట్టారకుఁడు 'ద్రుతాంభోక్త్వ వ్యక్తిః' అని సూత్రించి యెల్లెడలను నకారవ్యంజనమునే ప్రయోగించియున్నను (ఎట్లు ప్రయోగించెనో చిం. వి. వ. లో వీరొక ప్రకరణమున నిరూపించిరి.) "సోమయాజి ద్రుతసుస్వరూపమును ప్రయోగించె" నన్నారు. కాని యక్కడఁగూడ 'లఘించెను మఱియు లేక' యను దానినే చూపిరి. ఆ తరువాత పుట 286 మొ॥ చోట్లఁ జెప్పినదానిని బట్టి యిట వీరియభిప్రాయము వట్టిది గానే గుర్తింపవలసియున్నది. పైఁగా వజ్ఝలవారు వ్రాసిన నోటులో "సోమయాజిభారతభాగప్రయోగములంజూపిన ద్రుతమునకు ను, ని అనురూపములు గల వని యగును గాని యట్టి సుస్వరూపము కళ. దానిపై సరళాదేశాదిద్రుతకార్యము లుండవు (వ్యా. సం. స. 284) అని యింకను విస్పష్టముగాఁ జేర్చిరి. దీనింబట్టి యొందును ద్రుతప్రకృతికమే. ప్రాసగతమైన సువర్ణము ద్రుతమే. కాని పైఁబరుషములకు మాత్రము సరళములు రావు. అట్టి యెడల నీవు పైతిక్కనప్రయోగమునందు 'ఎందును బరఁగి' యను సరళమును జూపుట తిక్కనప్రయోగపద్ధతికి విరుద్ధమే కదా. అన్నచో 'వెండు' అను దాని యొందును అని సువర్ణాంతమే యవుఁగాక కాని యది కళయే యని చెప్పవలెను. ద్రుతప్రకృతిక మని వజ్ఝలవారే యనుట పొరపాటు కాదా?

అన లిచ్చుటవాక్యము సముచితము గాదు. తిక్కన నన్, ని అను ద్రుతమును ప్రయోగించె ననీ, కాఁగా నవర్ణము ద్రుత మగుట విరుద్ధముగాదు. అట్టియెడలఁ దదంతము ద్రుతప్రకృతిక మగుటయు విరుద్ధము గాదు గదా - అవి డునువర్ణాంతములు ద్రుతప్రకృతికములే యవును. "కురుమా ద్రుతప్రకృతికా స్స్యాదికాః స్మృతాః" అని కారగతే యని చింతామణియం దెఱ్ఱానుచుండఁగా ద్రుతప్రకృతికము పయిని (డునువర్ణాంతశబ్దములపయిని) పరుషములు సరళములు గాకుండుటకుఁ బ్రమాణ మేమి? అట్టియెడల నీ నినువర్ణములను ద్రుతమన నేల? పరుష సరళతలో ద్రుతము లోపింపదు (వ్యా. సం. సూ. 301) గాన నిల్చియుండఁగా మీఁది పరుషములు సరళములు గాక తప్పదు. 'ఏను నేను' అనుదానిని దృష్టియం దుంచుకొని పై రెండు నిసులపై సరళాదేశము లేదని చెప్పఁబడియుండెనేమో? అప్పుడు నినులు ద్రుతము లనుటయే సరిగాదు.

అప్పుడు గాక 'ను' వర్ణము ద్రుతమునకు కళయు నవునా? ఎందును అన్నది కళయే యన్నమాట. కానట స్వనవ్యాపవిరుద్ధము. ఎందును కళ యగుటచే దీనిపయిపరుషములకు గసడదవలు రావలె. భారతమున గసడదవాదేశము నియతమే గదా. ఎందును వరఁగి యని యుఁగాక ఎందును బరఁగి యని యేల సరళమును జూపిరి?

రామునిచేత నిచ్చె ననవచ్చు. రామునిచేతను జచ్చె ననరాదు. రామునిచేతను అనుచో నువర్ణమున్నది. ఇది ద్రుతమో కాదు కళ. (అదే విచిత్రము) కావున మీఁది పరుషములకు గసడదవలు కావలె. రామునిచేతను నచ్చె ననుకృతిరూపము లుండునా? లేవు. రాముని చేతను చచ్చె నని యొకచోటను నుండ వీలు లేదు. ఇంక రాముని చేతను జచ్చె నని యుండవలె. అట్లే యుండును. అనఁగా రాముని చేతన్ అనుదానిపయి 'ఉన్' చేయవలయునా? పరుషపరకతలో

ద్రుతము 'ను' స్వరూపములో నున్నయెల్లెడల నిది తప్పదా ? అయిన సరళస్థిరపరకతలోఁ గూడ నిట్లే చెప్పవలెఁగదా. కల్లెన్ - ఉన్, కల్లెనున్ దాని, సరళపరకద్రుత లోపము, కల్లెను దాని. ఇట్టి సమన్వయము నుండఁగాఁ దిక్కనమాత్రము నినులు ద్రుతములుగాఁ బ్రయోగించె ననఁ నేల ? తిక్కనయే కా దీసమన్వయమునకు లోఁబడని తావే యుండదు. కాన భాషయందెల్లెడలఁ గవిసామాన్యము ద్రుతమును వ్యంజనమాత్రముగనె ప్రయోగించె ననవచ్చు. పరుష పరకతలో గల్గుభేదము మీరు పట్టించుకొనలేదు. అయ్యెన్ + ఉన్ - ప్రభాకర, అయ్యెనుఁ బ్రభాకర. అని నడుమ ఇంపబ్బినను వేరుండవలె. అట్లుంచకయే 'ఉన్' తో మీరు సమన్వయింతురు. కాఁగాఁ దిక్కన నినులు ద్రుతములుగాఁ బ్రయోగించె ననుటయు దానిపైఁ బొమ ములకు సరళము లుండవనుట కేవలము నిరాధార మనక తప్పదు.

సూరిమతమును బరామర్శించుచో మహాకవి ప్రయోగము లుండుటచే ద్రుతస్వరూపము నంగీకరింపవలె నని చెప్పినవీరే యూపినప 'నిది నన్నయాద్యనేకమహాకవిసమ్మతము గాదు గావున వ్యాకర ణాసనర అనియు నప్పకవియు సూరియు స్వీకృతి నంగీకరించుటవలన నేఁటివారెల్లరును స్వరూపముపై సరళాదేశమును ధారాళముగా వాడుచున్నా రనియు నది కేవలము పొరపాటనియుఁ జెప్పిరి. (వ్యా. సం. స. ౨౭౨) ఇట్టిపొరపాట్లు మీరును దుర్గ్రంథమునఁ జెక్కు వలఁ జేయుట యందే గనఁదగును.

స్వస్వరూపమునే యంగీకరింపరాదా ? లేక స్వస్వరూపముపై సరళాదేశము నంగీకరింపరాదా ? స్వస్వరూపమును ద్రుతముగా నంగీకరించు నపుడో దానిపయి సరళాదేశము నంగీకరించుట (అంగీకరింప కుంట) నన్నయాద్యనేకమహాకవిసమ్మతమే యనవలసియుండును. ద్రుతము నకు (ని) స్వస్వరూపమునే యంగీకరింపరా దన్న నన్నయప్రయోగము

గ్లించి తిక్కన వినులు ద్రుతముగాఁ బ్రయోగించుటను లక్షణవిరుద్ధముగా నిర్ణయింపవలె.

ఇట్లిట వీరియభిప్రాయములు పెక్కువివాదములకు లోనైనవి. స్థిరమైనయభిప్రాయ మిట నేర్పడియుండలేదు. శా. ఉ. లో 'సంపూర్ణంబు ద్రుతే' యని స్పష్టముగా నిర్ణయించి వానిపయి సరళాదేశమును సాధించిరి. నన్నయాథర్వణీయసమ్మతితోపాటు కవిప్రయోగసమ్మతియు లేకున్న భ్రాంతులై నయాధునికుల ప్రయోగములను సాధించుటకుం గాదు కదా యిట్లు చెప్పుట? తిక్కన వినులు ద్రుతములుగాఁ బ్రయోగించె నన్నప్పుడు ద్రుతముపై సరళాదేశమును బ్రయోగించె నని యంగీకరించుట సముచితము.

బా. ఉ. లో వీరు సూరి నకారంబు ద్రుతంబనుట సరిగా దని " ఒక్క నన్నయభారతమందును నన్నయాథర్వణీయగ్రంథమందును మాత్రమే ద్రుతము వ్యంజనరూపముగా వాడఁబడినది. తిక్కన సుస్వరూపముగనే ప్రయోగించె. (13 పుట) నని చెప్పి 'పదాంతనవర్ణంబు ద్రుతం' బని సూత్రించిరి. ఇందిబ్బందులు పెక్కులు. (చూ. బా. సూ.) వారును ద్రుతంబుమీఁదిపదములకు సరళములను జెప్పిరి. అట్టిచో వీల 'ఏందును బరఁగి' యనుచో నవర్ణమువలననే మీఁదిపదము సరళమైనట్లును నవర్ణము ద్రుతమే యైనట్లును స్పష్టము. వ్యా. సం. స. ననుసరించి సరళాదేశము రాదు కాని? నవర్ణము ద్రుతమే. కాని యుద్దేశ్యతము ననుసరించిన సరళాదేశము నచ్చితీరవలె. వీరిసిద్ధాంతమునుబట్టి కవిప్రయోగము మారునా? వ్యా. సం. స. అభిప్రాయమే షారహా టండఁదగును.

తిక్కనప్రయోగాలలో ద్రుతనుస్వరూపమును గుర్తించియుం వారము చెప్పిన యూబింతానుణసిద్ధాంతమును దిక్కనపై రుద్దుట యుచితము గాదు. 'నేను, ఏను, తాను అను వానితుదిస్వరము లోపింప

నవు దని చింతామణిపక్షమునఁ గళలె యగుటంజేసి వానిమీఁది పరుషములకుఁ బ్రకృతసూత్రముచే గసడదవాదేశమే వచ్చును. కవ ద్రోనలు- 'ప నువిశప' (వ్యా. సం. స. 260) పొల్లనకారమే ద్రుతి మని చిం. మతముగా వ్యాఖ్యాతాభిప్రాయము. ఈచిం. కర్త యైన నన్నయగారి భారతమున దాను నేనులను. గసడదవాదేశ మున్నదా? ఉన్న వ్యాఖ్యాతా లేల చూపలేదు? ప్రాసఘటిత మైనదని యున్నను నుపేక్షించిరా? పైఁగా భారతమున గసడదవాదేశము నిత్యముగనె కలదు గదా. (వ్యా. సం. స. 260) అట్టిప్రయోగ మొక్కఁడేని జూపరేమి? నకారపుఁబొల్లు ద్రుత మనుటకీయు పీరు ప్రాసఘటితము గానున్న 'అకారాగతే' యను దానిచేత సరళాదేశము తప్పదు గాన (అసలు ముందే ద్రుత మైనఁ గదా.) సరళాదేశము గల దని చెప్పి దానిని ద్రుతముగాఁ జూపిరే. అట్లే యిటఁ గూడఁ ప్రాసఘటితము గానున్న 'గసడదవాః స్యుః' అను దాని ననుసరించి నిత్యగసడదవాదేశము తప్పదు గావున గసడదవలు చేసిరే యుండు నని తాను ప్రబోధించె, నేను వాంఛాల- అనుకీలిగాఁ జూపి విశ్వసింపఁదగు నని వచ్చునే గద. ఇక్కడ ప్రాసఘటితప్రయోగముకంటెను వ్యంజనమాత్రము ద్రుత మనుచింతామణి వాక్యము ననుసరించి ప్రాసేతరస్థలమునం దున్నను నన్నయప్రయోగము బలీయమే కాఁగలదు. ప్రాసలయందే కాక యెచ్చటను దాను నేనులపై గసడదవాదేశము నన్నయభారతమున లే దన్నమాట. పొల్లే ద్రుత మని చెప్పి యట్లు ప్రయోగించినది నన్నయ యొక్కఁడే యనియుఁ దక్కిన ద్రుతమును 'ను' స్వరూపముతోఁ బ్రయోగించెననియు పీరు (16వ) స్పష్టము చేసిరే కద. అట్టిసందర్భమునఁ జిం. ననుసరించి తాన్, నేన్ అనునవే ద్రుతప్రకృతికము లయినను దక్కిన తాను, నేను అనువానిని ద్రు.ప్ర.లుగా ననఁగా నకారాంతపద్రమనే ద్రుతముగాఁ బ్రయోగించువాఁడు

గదా. చిం. పొల్లునకారమే ద్రుత మను స్వరూపము ద్రుత మగు తిక్కన ప్రయోగములందును (తాను) నేను అనుచో నున్నమున్నై గనడడవాదేశ ముండు టేమి? అందుకే తిక్కన ద్రుతమును నున్నముగాఁ బ్రయోగించిన ట్లంగీకరించుచునే దానిపై సరళాదేశము ప్రాసఘటితముగా బ్రయోగింపలే దని ఫలానుమేయముగాఁ బ్రారంభించి రేమో. కాని యది సరిగా దని పైని స్పష్టము. ద్రుతస్వరూపమును సాధారణముగఁ బ్రయోగించిన తిక్కన తాను నేనులలో మాత్రము స్వరలోపము వచ్చినచో నకారము ద్రుత మగు నని భావించె ననవలెనా? తానునేనులు గళ లైనఁ దాన్నేన్నను గళలుగనే ప్రయోగించియుండు నను కొంత యొప్పును. కాని యది చిం.తో విరోధము. కావునఁ దిక్కన యట్లు బ్రయోగింపఁ డేమో. అట నట నన్నయ లక్ష్యలక్షణములకు భిన్నముగాఁ దిక్కన ప్రయోగించుట గలదు. (వ్యా. సం. స. 183) కాని యిట మాత్రము వజ్ఝలవారు చెప్పిన చిం.అభిప్రాయమున కనుగుణముగనే తిక్కన ప్రయోగించును. తానునేనులనుగూర్చి పైని విపులముగాఁ బరికింతము.

మొత్తముమీఁదఁ దిక్కనాదులు ద్రుతమును 'న' (ని) స్వరూపముతోఁ బ్రయోగించిరి. కావుననే వజ్ఝలవారు ద్రుతములో నున్నమునే ద్రుతముగా సూత్రించిరి. కాఁగా ద్రుతము పొల్లునకారమే యని చెప్పుటకుఁ గల ప్రయోగము ననుబట్టి చూచిన నన్నయభారతభాగ మొక్కటిమాత్రమే యాధారముగాఁ జెప్ప మిగిలినది. పై వ్యా.సం. స. పుట. 183. లోని వజ్ఝలవారివాక్యముననుబట్టి చూడఁగా 'ద్రుతం ఖ్యోన' యని చిం. చెప్పుచున్నది గావునను జిం. కర్త నన్నయయే కావునను నన్నయ యొక్కఁడైనను ద్రుతమును వ్యంజనమాత్రముగఁ బ్రయోగింపక తప్ప దని భావించుటచేతనే నన్నయప్రయోగములందలి ద్రుతస్వరూపమును సమర్థించుటకుఁ బ్రత్యేకప్రకరణమును వీరు వ్రాసి రనవచ్చును.

నన్నయ ద్రుతమును వ్యంజనమాత్రముగనే ప్రయోగించి యున్నాఁడా? అన్నది పరిశీలింపవలె. తిక్కనాదులు నుస్వరూపమును ప్రయోగించుటను వారే యంగీకరించిరి. నన్నయయును నట్లు ప్రయోగించిన నింకఁ దెలుఁగున ద్రుతము వ్యంజనముగ మాత్రమే ప్రయోగించినవాఁ డొక్కఁడును లేఁడ వచ్చు.

కాని వ్యాఖ్యలవారే "రామునిచేతను మున్నగుచోట్ల 'ను' స్వరూప ప్రయోగము ప్రామాదికమనఁబడ్డ దైకపిప్రయుక్త మనఁదగినది నన్నయ భారతమున నెచ్చటను లేదు. ఇంక రామునిచేతను (రామునిచేతన్-ను) లక్ష్మణునిచేతను (లక్ష్మణునిచేతన్-ను) ..అనుచోట గలసముచ్చయార్థ విశేషబోధక నుశబ్దములు మాత్రమే నన్నయభారతభాగమునఁ గాన్పించు చున్న" (వ్యా. సం. సూ. 84) నన్నారు. సముచ్చయార్థకమో యింకేదో తరువాతి సంగతి. 'రామునిచేతను' వంటి రూపాలు నన్నయభారతములోనే యున్న వని వారే స్పష్టము చేసిన ట్లయినది. 'ను' శబ్దాంతములై నయివి ద్రుతాంతాలు కావు కదా వీరియభిప్రాయము. దీని వలనఁ జివర నున్న సవర్ణము ద్రుతమే యైనది. వీరు 'ను' వర్ణమునే చూపుట గమనింపఁదగును. కాఁగా నన్నయభారతములోనే సవర్ణము ద్రుత మైన దన్నమాటయే. ఇంక సార్థవిశేషసముచ్చయము దేనికి? అర్థమునుబట్టి నుశబ్దము చేరిన దని. కాని 'ను' స్వరూప ముండుటనుబట్టి యర్థవిశేషమును సముచ్చయింపవలసివచ్చుట యీ శేషము.

కాని యిట వీరి ప్రక్రియలో వైరుధ్యము గలదు. 'రామునిచేతన్' అనునది యుపసర్గాంతము కాఁబట్టి యు (న్) ప్రత్యయము రావలె యును గాని సుప్రత్యయ మెట్లు? సుప్రత్యయ మైనను ప్రాతిపదికకు మని వీరియభిప్రాయము. (వ్యా. సం. సూ. 89) అవి వుపి నుశబ్దాంతము లగు నను వారిమాటల కర్థమేమి? అంతమున నుశబ్దమే యుండునా లేక నుశబ్దముపై ద్రుతమే యుండునా? అట్లైనచో నెట్లో నుశబ్దము

వచ్చు నన్నను రామునిచేతన్ - నున్ అని గదా చూపవలయును. చివరి ప్రత్యయ మవసానమున లోపించిన దనుకొందము. మొదట నసలు చూపవలయును కదా.

పైఁగా 'రామునిచేతన్-నుం' అని యున్న దని వజ్ఝలవారు చూపినట్లుగా స్వీకరించిన నుశబ్దమునకు ముందఱి ప్రత్యయ మే మైనది? స్థిరపరికతలో లోపించిన దనుకొనవలెనా? నుశబ్దాంతములుగా (రామునిచేతను) సమన్వయించుచో నందలి నువర్ణము ప్రత్యయమే యైనది. ప్రత్యయ మైనను వర్ణమునందలి నకారమును స్థిరమే యగుట విశేషమే. అయ్యు నట్లు ముందఱి ప్రత్యయము లోపించిన దనుకొందము. 'లుగ్వా' యనుసూత్రము ననుసరించి యీలోపము వికల్పము గదా. వజ్ఝలవారిమతము ననుసరించి రామునిచేతన్ను, రామునిచేతన్-ను అనియు ద్విత్వసంశ్లేషములతో రూపము లుండునా? ఇట్టి యసాధువు లనుట నిర్వివాదము. వీనిని వారింపవలె నన్న 'వా' శబ్దమునకు వ్యవస్థ చేసి యిట్టిచోట్ల (ప్రత్యయస్వరూపమునకై నుశబ్దమును జేర్చినచోట్ల) ముందఱి ప్రత్యయమునకు లోపము నిత్య మనవలె. అట్టివ్యవస్థను వారు స్పష్టము చేయలేదు. అయిన నింత చేసి సాధించిన దేమనఁగా నన్నయప్రయుక్తస్వరూపమును బ్రయోగింపలే దన్నదే. అది యైనను సరిగా సిద్ధింపలేదు. రామునిచేతను అనుచో నువర్ణము ప్రత్యయమే కాని యది నుశబ్ద మనవలె. నుశబ్దము ప్రత్యయమే యయినపుడు దానికిని నుస్వరూప మున్నట్లే కదా. అట్టిచోట రామునిచేతన్ అనునదిగా నన్య-సూత్రముచే నైనది వ్యంజన మనుబంధింప నన్నము నని చెప్పుచోఁ వైకృతి యనసహజప్రక్రియతో ననవసర మైనపాట్లు తప్పవే గదా. 'ఉన్'తోఁ గాక నుశబ్దముతో సమన్వయించుటవలన నన్నయప్రయుక్త మును 'ను' స్వరూపముతోఁ బ్రయోగింపలే దనువారిసిద్ధాంతము భగ్న మయిన దనియే గుర్తింపఁదగియున్నది.

ఏ మైనను వజ్ఝలవారి పై వాక్యములనుబట్టి నన్నయభారత లోఁగూడ 'రామునిచేతను' అనుకృతిప్రయోగము లున్నట్లంగీకరింపఁ బడినది. సువర్ణ మెట్టు లైన దన్నను నవ్యది ద్రుత మని యంగీకరింపక తప్పదు. లేకపోయిన రామునిచేతను అని ప్రయోగించినను నీపదము కళ యే యనియు నిందలి స్వరము లోపించినఁ గాని యిది ద్రుతప్రకృతికము గాదనియు లక్షణవిరుద్ధముగనే చెప్పవలసియుండును. అట్టియెడల నీచివరిసువర్ణము విశేషార్థకనుశబ్దము మున్నగుటకంటె ద్రుతప్రకృతికములకుఁ బరమైనందు ద్రుతమే యనియు 'నస్సే' యను సూత్రముచే సువర్ణమే యట ద్రుతముగాఁ జేరిన దనియుఁ జెప్పుట యుచితము గదా. ఒకవేళ నిట్లు సువర్ణ మున్నయేసందర్భముననైనను సర్వవిశేష మన్న సక్రమడ 'అయితే' అనుదానికి వజ్ఝలవారు చేసినయర్థము ననుసరించి నుశబ్దము చేరలే దన్నను విరోధము లేకుండుటయు గమనింపదగు. (వ్యా.సం.స. 314)

నన్నయభారతమునందు ద్రుతమునకు 'ను' స్వరూపముతోఁ బ్రయోగము లే దని నిస్సంశయముగా నిర్ణయించుటకు నవకాశము లేదు. అట్లున్న ప్రయోగములను సమర్థించుటకయి వజ్ఝలవారు చిం.వి.వ.లో నొక ప్రకరణము నేర్పఱచిరి. (చిం.వి.వ. 134 విషయము.) అట 'ను' వర్ణ మున్నయన్నియెడల నకారపుఁబొల్లె ద్రుతము కాఁగాఁ జానర్థకనుశబ్దము ప్రయుక్త మగునని వ్రాసిరి. అందులకు గన్పె. (119పుట) అది గోలెను గృష్ణునిచే, ఊయును గమలాక్షు (224) ఆకుయుం బగును గావున, (225) అయ్యును బ్రభాకరతేజుఁడు (226) ఉష్ణవిల్లుడును గ్రవ్యాదారవంబుల్. (226). వీనియం దెల్ల ను స్వరూపముపైఁ బరుషములు సరళము లైనవి. కాని యిట 'అయ్యెన్-దున్' అయ్యెను అనుకృతిగాఁ జార్థకనుశబ్దము చేరె నని వీరినిశ్చయము. 'ను' ద్రుతము గాదు. నకారపుఁబొల్లె ద్రుతము. మఱి యట్టి

యెడలఁ బైని నుస్వరూపముపై సరళము లెట్లాదేశము లగునో ? 'ను' వర్ణమునకును బై నాదేశసరళములకును నడుమ ఖండానుస్వార మునయితము లేకుండుట గమనింపఁదగియున్నది. పై పరుషములు సరళము లగుటకుఁ గారణము ముందున్న నువర్ణమే యనవలె. అట్టి యెడ నువర్ణము ద్రుత మయినట్లే కదా. ఈనువర్ణమునకును బై నాదేశసరళములకును నడుమఁబొల్లునకారమున్న దని యు (నున్ లోనిది?) ఇదియే ద్రుత మనియు దానివలననే మీఁదిపరుషములు సరళము లైన వనియు వజ్ఝలవారియభిప్రాయము గానవచ్చును. అట్లు గాక. పై పరుష ములను సరళములను జేసినయాపొల్లునకారము నాంపినది నే మైనది? సరళాదేశముతోఁ బనియైన దని లోపించినదా? లోపింపనిచో ఖండ బిందు వైన నుండవలయును. ఆదేశసరళవికల్పములో ద్రుతము నకు లోపము రా వీలు లేదు గదా. 'వికల్పేన ద్రుతే లోప పరుషాః సరళాః పరే' యను నదిప్రక్షిప్తకారిక యనియు మూలమైన కేసకెర భూష ణమున లేనియు కాకునూరి కవిజనాంజనమునం దుంటకు వీలు లేదనియుఁ గవిజనాంజనకర్తకుఁ బ్రత్యేకముగా వి. వి. లభింపలే దనియు వీరు తేల్చినారు. (వ్యా. సం. స. 302) ఇంక నట వీరు 'పరుషపరకత్వ మున వికల్పముగా గజడదవాదేశము వచ్చి ద్రుతము లోపించు నప్పుడుగా బిందుద్వాదు లుండనేర వని దీని కర్థము తోఁచుచున్నది. ఇట్టిస్థితి యెం దును ద్రుతాంతము' (వ్యా. సం. స. 301) మని స్పష్టము చేసిరి. అట్టి యెడలఁ బై నాదేశసరళ (పరుష) పరకతలో ద్రుతము లోపింప వీలు లేదు గావున ఖండబిందు వైన నుండవలె. ఖండబిందువులవలన ఛందస్సులో నెట్టిభేదము ను గల్గదు గాన నట నట్లుండవలయు నని యనుట. అన్నిచోట్ల నచ్చుపొరపాటువలననే ఖండబిందువు లోపించిన దని సమర్థించుకొనవలెనా ? ఇది యసహజము. ముద్రితప్రతులందు నయితే మిట ఖండము గానరాదు. కాఁగా నెచ్చటను ద్రుతాంతర మైన

పరుషపరకప్లుతలోప మిట వ్యాఖ్యలవారు ధారాళముగఁ బ్రశంసించి రనుటయు యుక్తము గాదు. ఖండించునప్పుడు వారును జూపలేదు. ఉన్న దనుట కాధారమును లేదు. కాఁగా నిట సవర్ణమునకును నాదేశ సరళమునకు నడుమ నింకొకనకారము లే దనుటయే చెప్పవలె. అనఁగాఁ బై పరుషములు సరళము లగుటకు నిమిత్తము ముందున్న సవర్ణమే యనవలె. పైని రాముని చేతను అనుదానిని... చేతన్ ను అని (నున్ అని కాక) చూపుటయు గమనింపవచ్చు. ఇట్టి వైరుధ్యములు వ్యాఖ్యలవారి గ్రంథమున స్థలాంతరమునను గానవచ్చును. కాఁగా నిట సవర్ణమే ప్లుత మనియు నప్లుతముపై సరళాదేశమును గొన్నచో ప్రాచీనేతరస్థలములం దేని బ్రయోగించె ననియుఁ జెప్పక తప్పదు.

ఇదేవిధముగా 'సభూతిని బలిజనులకు' ననుకితిస్థలములోను వ్యాఖ్యలవారు విశేషార్థకనుశబ్దముతోనే సమన్వయము చూపుదురు. ప్లుతము వ్యంజనమాత్రమే యగుటచే నివర్ణముపైఁ గూడ సరళాదేశము వచ్చినపిదపఁ బొల్లునకార మే మగునో యుక్తము గాదు. ('ఉన్' శబ్దము వచ్చినదే యందులకుఁ గావున సరళాదేశము రాఁగానే లోపించెనా?)

పరుషపరకస్థలములే గాదు వ్యాఖ్యలవా రిట సరళాదిపరకస్థలము లందలి సవర్ణమును గూడ నిర్ణయించుచు. అట నకారముఁ బొల్లుపై 'ఉకి' చేరఁగా సరళస్థిరాదినామపరకత్వము 'ఉన్'లోని నకారము లోపించిన దనుటకు నవకాశము గలదు. కావున నిట నట్టి సమాసమువలన బాధ కాస్పదమనవచ్చును. కాని కర్తను వాని, లంఘించెను మఱియు లేక యనుకితి తిక్కన ప్రయోగములందు ప్లుతసవర్ణరూపము నంగీకరించి యున్నచో అట్టివే యనఁదగినన్న యప్రయోగములందలి సరళాది పరకసవర్ణములను ప్లుతములుగాఁ జెప్పకుండుటకుఁ గాని చెప్పరా దనుటకుఁ గాని యాధార మేమి? 'ప్లుతాఖ్యాః' అని సూత్రించిన

నన్నయ యెక్కడైనను ద్రుతమును వ్యంజనమాత్రముగనే ప్రయోగించె ననకున్న ద్రుతము వ్యంజనమాత్రమే యనుటకు నేకవిప్రయోగములు నాధారములు గాకుండఁ బోఁగా నా కథనము లక్ష్యవిరుద్ధ మని చెప్పవలసినచ్చుట కావలెను దప్ప నిం కొండు లేదు. ఇట్టినన్నయ ప్రయోగములందువలెనే 'కలెను దాని' యనుకొని తిక్కనాదుల ప్రయోగములను 'ఉన్' శబ్దముతో సమన్వయించినఁ బ్రామాణికకవు లందఱును ద్రుతమును వ్యంజనమాత్రముగనే ప్రయోగించి రని నిర్ణయింప వచ్చును గదా.

నన్నయప్రయోగములందు ద్రుతనుస్వరూపము సమర్థింపవలసిన స్థలములం దెల్ల నేదో యొక యర్థవిశేషమును జూపిరి. సంస్కృతభాషా వాసనాతిశయముచే నథర్వణుఁడు నిరర్థకముగ యు, సువర్ణకములు వచ్చునని చెప్పినను మహాకవు లట్లు నిరర్థకముగాఁ బ్రయోగింపరు గదా. మఱి నన్నయ యట్లు ప్రయోగించునా? కావున నర్థవిశేష మేదో యొకటి తప్పదు. కాని ద్రుతము నుస్వరూపమునం దున్న యన్నియెడలను నర్థవిశేష ముండుట యొక్క విశేషము. అసహజమును. అంతే కాక ద్రుతము వ్యంజనమాత్రమే యనుసిద్ధాంతము వలననే కేవలము ను (ని) వర్ణ మెక్కడఁ గన్పించినను (నన్నయప్రయోగములందుమాత్రమే) జాత్యర్థకనుశబ్దము తప్పనిసరిగాఁ జేయుచున్న దన్నఁ దప్పు గాదు.

వ్యాఖ్యలవారిట నక్కడక్కడ సువర్ణమును 'నున్' అనుదానిని జూపినను నిజమునకు ద్రుతాంత మనువాత మగుటచే 'ఉన్' అను నదియే వారు చూపిన కారికాపాఠము ననుసరించియు దానికి వారి వివరణము ననుసరించియుఁ జేర్పవలసియున్నది.

అని యిక్కడ నర్థవిశేషము సంగతి తరువాత గాని చేరవలసిన చాత్యర్థకశబ్దము 'ఉన్' అనుటయు విరుద్ధమే. దీనిని విధించుచున్న

వి. వి. వచనమును 'యువర్ణకస్యాన్యత్రాత్తు' అని యహోబలుఁడు చూపెను. పైఁగా నహోబలునిపాఠము 'నుస్త్వవ' అనునది. ఆయువర్ణకమును వీరు 'ఉ' శబ్దముగాఁ జూపుట యెట్లు?

కవిజనాంజనకర్త్రుప్రభృతుల కెట్లు వి. వి. గ్రంథము ప్రత్యేకముగా దొరకలేదో (వ్యా. సం. న. 301) యట్లే వజ్ఝలవారికిని లభింపలేదు గదా. అట్టియెడల వారికివలెనె వీరికిని నహోబలుఁడు చూపిన వి. వి. పాఠమే యవశ్యగ్రాహ్యమైయుండఁగా 'యువర్ణకః' 'నుస్త్వన' యనువానిని వీరు 'ఉవర్ణకః', 'నుస్త్వవ'యని చూపుట కేమి యాధారము? కాన నిట నమువంతములపైఁ గావలసినది యువర్ణకమే కాని 'ఉ' వర్ణకము గాదు. 'ను' వర్ణకము నకారాంతములపైనే గాని యితరములపైని రాదు. అర్థవిశేషముతో వీరు దానిని జేయఁబూనిన అయ్యన్ - యన్, అయ్యెయన్, అయ్యెన్న్, అనునీతిగా నవరూపములే యేర్పడును గాని 'అయ్యెను' అనునీతి రూపము లేర్పడుట కవకాశమే లేదు. కాఁగా వజ్ఝలవారు చూపిన ఉవర్ణకపాఠమే నిర్ధార్యమగుటచే నట్లు 'ను'స్వరూపము సమర్థించుట కెంతమాత్రమును వీలు లేదు. ఇంక వీరు 'ను' 'నున్' అనువాని నట నటఁ జూపిరి. సువర్ణమువంతములపయి రావలసియుండ ద్రుతాంతములపైఁ బ్లుతకారముపై నుశబ్దమువుట కారికకే కాక వారివివరణమునకును విరుద్ధము. అంతే గాక వజ్ఝలవారు సాధించిన 'అయ్యెను' అనురూపముతో పాటు 'అయ్యెన్నున్' మొదలైనయపరూపములతో పాటిరము లైన పెక్కుబృందములు దానిమూలమునఁ గల్గుచున్నవి. కాఁగా నీనువర్ణన మార్గమే లక్షణానుగుణము గాని గ్రాహ్యము గా దనక తప్పదు. 'ద్రుతాఖ్యేన' యని కాక 'ద్రుతాఖ్యే నుః' అనియే చింతామణి సూత్రించిన నిట నర్థవిశేషము నుండెడిది కాదో లేక అతిమానుష మత్యద్భుత మనుచోట్లవలె నావిశేషార్థకశబ్దము చేరెడిది కాదో నిశ్చయించి చెప్పలేము.

కాఁగా వజ్ఝలవారివాక్యములవలన నన్నయకూడ 'రాముని చేతను' ఇత్యాదిగాఁ (దిక్కనవలె) ప్రయోగించియే యుండె నని స్పష్టము. దానిని సాధించిన వజ్ఝలవారిమార్గము సముచితము గావున నన్నయయు ద్రుతమును ను (ని) వర్ణముగాఁ బ్రయోగించె నని యంగీకరింపక తప్పదు.

నన్నయప్రయోగములందు ద్రుతము నుస్వరూపముగ నున్న స్థలములు ప్రస్తావించుచు వజ్ఝలవా రింతకంటెను వింతగ వ్రాయుట నిట్లు గమనింపవచ్చును. 'నన్నయభట్టభారతభాగమును బ్రతిపుస్తకము లలో ననేకస్థలములందు అయ్యెను, అగును, అను రీతినుస్వరూపముతో ద్రుత మగపడుచున్నది. కాని యట్టిస్థలములం దెల్లవ్యంజననకార ముండుటయే నన్నయాభిప్రేతము. (చిం. వి. ప 223) ఇట్లు నిర్ణయించుటకుఁ దాళపత్రప్రతు లాధారమా? అని స్పష్టము చేయలేదు గనుక ద్రుతము వ్యంజనమే యని చింతామణిసిద్ధాంతము గనుక నట్లు ప్రయోగించుటయే నన్నయాభిప్రేత మనుట కాధార మనవలె. అయిన నేమి? దిద్దుటకు వీలు లేనిచోట్లఁ బైరీతిఁ జాదృక్శబ్దముతో నన్వయించుకొని వీలు గల్గుచోట్ల నుస్వరూపమును నకారమునుగా దిద్దుటయే నన్నయాభిప్రాయమున కనుగుణ మనియా? అనియే స్పష్టముగాఁ గూడఁ జెప్పిరి. 'ఒప్పెను రనకర, (ఆది 2-137) అని యెను దక్షుకు, (ఆది 2-190) పంక్తిరీతి నుస్వస్థలముం దెల్ల ఒప్పెన్, అనియెన్ అని యుంచినను ఛందోభంగ మొందనేరదు గావున నట్టి యెడల వ్యంజననకారపాఠమే నన్నయభట్టప్రయుక్త మైయుండు నని యూహింపఁదగును. (చిం. వి. ప. 223) నన్నయప్రయుక్తము వ్యంజన మైయుండఁగా నువర్ణముగాఁ జూపుట పొరపాటు కావున దీనిని వ్యంజనముగా దిద్ది నన్నయాభిప్రాయముగా స్వీకరింపవలె నన్నమాట. ఛందోభంగము లేకున్నఁ జాలు నెట్లయిన దిద్దవచ్చును.

ఇట్లయిన వ్యాఖ్యాతలు తమతమసిద్ధాంతముల కనుగుణముగా గ్రంథము లెత్తి వ్రాయుచున్నను. గణాలబ్ధపడకున్న వ్యంజనముగా దిద్దవలె ననుటయు ఛందస్సున వైరుధ్యము గల్గుచో 'ఉన్'తో సమన్వయింపవలె ననుటయుఁ జూడ నిది కేవలము నన్నయ యొక్కఁ డైనను ద్రుతమును వ్యంజనమాత్రముగాఁ బ్రయోగించె నని నిరూపించుటకుఁ జేయుయత్నమే కాని యథార్థము కా దని తెలియుచున్నది.

అయినను పైవివరణము ననుసరించి యిట నింకొకవిషయమును గుర్తింపవచ్చును. 'అనియెను, వచ్చెక' అనుచోట 'అనియెం వచ్చెక' అని యుండవచ్చును. అనఁగా నిక్కడ నర్థవిశేష మేమియు లే దని వారే స్పష్టము చేసినట్లయినది. అర్థవిశేష మున్నయెడల ఛందస్సు సరిపడి నను నర్థము సరిపడదు గదా. అర్థవిశేషము లేనపుడు 'ఉన్' చేర్చు ననుటకు విలులేదు. అహోబలుఁడు నన్నయ సార్థకముగా దీని బ్రయోగించలే దనఁగా వజ్ఝలవారు కేవలాకారము నిరర్థకముగా నిదే శేషార్థకప్రత్యయమును బ్రయోగించలే దనుట (వ్యా. సం. స. 31.) గమనార్హము. కాఁగా నిక్కడ 'ఉన్' రాలే దన్నమాట. అట్టియప్పుడు "అనియెను వచ్చెక" అనుచోట మీఁదివర్ణము సరళమగుటకు "అనియెను"లో నున్న నకారమే కారణము. అనఁగా నువర్ణమే ద్రుత మన్నమాట. ఇదే విధముగా "ఒప్పును దారిని" అను స్థలమునను "ను" స్థితి ద్రుతత్వముగా గుర్తింపఁబడియున్నది. ఛందస్సు సరిపడను గదా యని దిద్దుకొనుట గాని నువర్ణము ద్రుతము గాదు గావున దానిపై సరళ మగుట లక్షణవిరుద్ధ మగుటం జేసి యది గ్రామ్య మనుకొనుట గమనార్హము. నన్నయభట్టు ప్రయుక్త మైయుండు నని యూహింపఁదగు ననుచో నన్నయభట్టు "అనియెను వచ్చెక" అని ప్రయోగించిన నది గ్రామ్యము గాదు గాన నట్లు ప్రయోగింపఁ దనియుఁ గావున "అనియెంవచ్చెక" అనియే యుండి

తీరవలయు ననియు నిశ్చయము వ్యాఖ్యలవారివాక్యములలోఁ బొడ గట్టదు. "అనియెను దక్షుక" అనియు నుండవచ్చుఁ గాని యపు డున్ - చేరిన దనుకొనవలెను. లేక "అనియెం దక్షుక" అని యుండవలె. నన్నయభిప్రాయములో నర్థవిశేషము ప్రసక్తియే లేదు. ఇట నర్థ విశేషము సంగతి పోయి ఛందోభంగ మగుట, కాకుండుటల ననుస రించియే నువర్ణ మెట్లుండవలయునో ఉండఁదగదో యూహించుట జరుగుచున్న దని స్పష్టము. గణభంగము లేనప్పు డిట్లు దిద్దుకొను నవకాశ మెచ్చటనే నుండును గదా. అట నట్లు దిద్దుకొనుచుండఁగా నర్థవిశేషము లేదనియు నట్లు దిద్దుకున్నను దిద్దిన గణభంగ మవుచోట్ల దిద్దరాకున్నను నట్టిచోట్ల నర్థవిశేషము (ఉన్) తప్ప దనియుఁ జెప్పుట కేవలము నన్నయ ద్రుతమును నకారపుఁబొల్లుగా మాత్రమే ప్రయో గించె నని నిరూపింపయత్నించుటయే యని స్పష్టము చేయుచున్నది.

కాఁగాఁ గేవలము వ్యాఖ్యలవారియూహాసమర్థనయత్నమే నన్న యయు ద్రుతమును న(ని)స్వరూపముతోఁ బ్రయోగించె నని నిశ్చ యింప నాధారమగుచున్న దన్నఁ దప్పు లేదు. సమర్థించినచోట్ల నట్టి ప్రయత్నమును లక్షణదూర మవుటం జేసియు నమార్గమే గ్రాహ్యము గా దని తెలుపుచున్నది. కానఁ దిక్కనాదులకు ముందే నన్నయయు ద్రుతమును 'న' (ని) వర్ణముగాఁ బ్రయోగించి వారికి మార్గదర్శకుఁ డయ్యె నని నిశ్చయింపవచ్చును.

కాఁగాఁ గవిప్రయోగముల ననుసరించియే నిర్ణయింపవలసి వచ్చుచో ద్రుతమును నువర్ణ మనియే చెప్పవలసియుండును.

ఇఁక ద్రుతము నువర్ణము గాదనుటకును బొల్లకారమే ద్రుత మనుటకును బ్రబలమనఁదగిన యాధారము నన్నయాథర్వణ సమ్మతి. అనఁగాఁ జిం.వి.వి లు ద్రుతమును బొల్లునకారముగానే చెప్పియున్నవి కావున నది యట్లే యనవలయు నని యభిప్రాయము.

వ్యంజనమే యనుట కవరోధాలు:

‘ద్రుతాఖ్యోనః’ అని చింతామణి చెప్పినది. వి.వి. ద్రుతము నట్లు పేర్కొనలేదు. కాని ‘నస్య’ నోవా - అనుకీర్తి పేర్కొనుట గలదు. ఈపక్షమున ద్రుతస్వత్వసంశ్లేషము లభిన్నములే యగుచున్నవి. అట్టివజ్ఝలవారు పేర్కొన్న స్వత్వసంశ్లేషములస్వరూపము ప్రయోజనవంతము గాని, సముచితము గాని గాదు.

1. ‘పద్యభేదావసానేషు శ్లిష్టతా నస్య కథ్యతే’ యను వి.వి. వచనమును ప్రయోజనవంతము గాకుండఁబోవును. ఇది యాథర్వణ మని గదా వజ్ఝలవారి నిశ్చయము. ద్రుతము పూర్వాచ్చు నత్తియుండుట సంశ్లేష మని సన్నిధాధర్వణులమతముగా వజ్ఝలవారు పేర్కొనిరి. ఎన్నను సర్వ అనుకీర్తిగా ద్రుతస్వత్వమును నిరూపించి మీఁది వర్ణముతోఁ గలియుట సంశ్లేష మన్నయుదాహరణలఁ డిట ‘కరుణాంబుధికిన్’ అన్నది సంశ్లిష్టత కుదాహరించెను. వజ్ఝలవారిపై నిర్ణయమున కీయుదాహరణలును క్రియు నాధార మ్మై యుండవచ్చును. మీఁదివర్ణముతోఁ గలియుట యను సంశ్లేషలక్షణ మిటఁ గుదురదు. పద్యాంతమునం దున్న ద్రుతము మీఁదివర్ణముతోఁ గలియవలయు నన్న తరువాతిపద్యాదివర్ణముతోఁ గూడవలె నయ్యెడి యసంగతము. కాని ద్రుతమున స్వరము లోపించుటయే సంశ్లేషముగా నుదాహరణలుఁ జెందియుండును. (ఇది “ద్రుతకావ్యానుశీలనము” వలన స్పష్టమగు.) వజ్ఝలవారు పూర్వాచ్చు నత్తియుండుట సంశ్లేషముగాఁ బేర్కొనుటలో నీకారిక యన్వయింపఁబడుటను సాధించిరి. కాని యది చెప్పవలసిన యవసరమునుమాత్రము ప్రస్తావింపరైరి. తరువాతిపద్యము మొదటి వర్ణముతో సంధి యసంభవ మని వారే

చెప్పిరి. 'పద్యావసానే సర్వేషా' మ్మనుకారిక యూ యర్థమునే సాధించుచున్నట్లును జెప్పిరి. మఱి యప్పుడైనఁ బూర్వపదాంతము మగుపొల్లనకారము పూర్వాచ్చు నత్తియుండక నేమై పోవును? చిం.వి.వ.లో 'లుక్సంశ్లేషౌ నాచి' సూత్రవివరణమునఁ బ్రత్యేకస్థితిలో ద్రుతము పూర్వాచ్చు నత్తియుండు నదే యయ్యును స్వరసంకేతలో మీఁదిస్వరముతోఁ గూడు ననిరి. అదియుఁ జెప్ప నక్కఱ లేదు. అయినను నది సమర్థించుటకై యి పదము పరముఁ జేర ద్రుతము పరపదాదివర్ణముతోఁ గూడి 'స్వత్వ' స్థితి నందు ననుకొందము. ఆదాని వారించి పూర్వాచ్చు నత్తియుండుట యసంశ్లేషమును విధించుట యొప్పును. కాని పద్యావసానమందలి ద్రుతమునకిట్టిస్థితి యెట్లు? పైని పదము చేరినఁ గదా ద్రుతము స్వత్వముతోఁ బరపదాదివర్ణముతోఁ గూడుట - పద్యావసానమందలివర్ణము మీఁదివర్ణముతోఁ గలిసి స్వత్వముతో నుండును మీఁదఁ బద మేది? మీఁదఁ బదమున్న నయ్యది యవసానద్రుత మెట్లగును? కావున నటఁ జెరొక్కన్నట్లు ప్రత్యేకస్థితిగానే గుర్తింపవలె. శబ్దము పరముగా లేక ద్రుతప్రకృతికము ప్రత్యేకముగా నున్నపుడు ద్రుతము పూర్వాచ్చు నత్తియే యుండును గదా. అట్లత్తియుండుటవలననే గదా స్వరపరకతలో సంశ్లేషమును వారించి స్వత్వమును సాధించి నట్లు వీరు వ్రాసిరి. కాఁగాఁ బద్యావసానమున ద్రుతము పూర్వాచ్చు నత్తియే యుండఁగా నింకొకరీతిగా నుండుట కవకాశమే లేకపోఁగా సంశ్లేషమును విధింపవలసినయవసర మేలగల్గినది? సంశ్లేషవిధానము సమన్వయింపఁబడుఁ గాక. కాని విధింపవలసినయవసరము లేమి విధానము నిరర్థకమే యనఁదగియున్నది. ఇంకను పద్యభేదావసానములందు సంశ్లేషమును విధించుటచేఁ బద్యభేదము లన గుర్వవసాయిపద్యము లన నితరము లగులఘ్వవసాయిపద్యములతుదిని ద్రుతమునకు నితరము లైనకార్యము

లుండునా ? అందుకే 'పదాన్త్యావసానే సర్వేషాం స్వత్వం నాపోతి' యని నిషేధించెనా ?

ఇంకను నకారపుంబొల్లే ద్రుత మని యంగీకరించి దానితోనే స్వత్వసంశ్లేషములను నిర్ణయింపవలయుచోఁ బూర్వాచ్చు వర్తియగుంటయే స్వత్వ మనియు మొదలిదివర్ణముతోఁ గూడుటయే సంశ్లేష మనియుఁ జెప్పుటయేని సముచితము. అట్టిమార్గమున నిట సంశ్లేష విధాన మనవసర మగుటతోపా టనర్థకము నై యున్నది. కాఁగా ద్రుతము వ్యంజనమే యనునభిప్రాయమున కీయది విరుద్ధ మనక తప్పదు.

ద్రుతమును ను (ని) వర్ణముగా నంగీకరించుపక్షమున నీయుపపత్తి యుపన్యసింపఁగలదు. ఇట స్వరసహిత మైయున్నపు డది ప్రత్యేకాక్షర మైయుండును. సంశ్లేషవిధానముచే ద్రుతస్వరము లోపించి ప్రత్యేకాక్షరము గాకుండఁ బూర్వవర్ణముతో నుచ్చరింపఁబడుటగా విధానము సార్థకము కాఁగలదు. దీనికి మూల మనఁదగినయున్నయవి వచనములను బరిశీలించినచో నిట సంశ్లేషము స్వరలోపవిధానప్రయోజకముగా గుర్తింపఁదగియున్నదనుట స్పష్టము. అప్పకవి నియమిత ద్రుతములుగా నంగీకరించుట యింతకు ముందు స్పష్టము. అట్లు గానున్నను స్వరూపముచే నిది సంశ్లేష మనఁదగు. మొదలిహల్లుతోఁ గూడు కొనుట సంశ్లేష మన్నసూరి వచ్చినే బులసీ యని సంశ్లేషస్థితిని జూపుట గమనింపఁదగు. నిజమున కిట సంశ్లేషము స్వరలోపముగా గుర్తించుటలోఁ దప్పు లేదు.

2. ద్రుతము పొల్లునకారముగాఁ జెప్పినప్పుడు స్వత్వసంశ్లేషములు రెండును భేద ముండదు. అంతేకాకుండ పొల్లునకారమే ద్రుత మనియు స్వత్వమును స్వరసహితముగాఁ జెప్పుటచే నాతని మతమున స్వత్వ సంశ్లేషములకు స్వరూపమున భేద మధిక మయినది. కాని యుక్తినిర్ణ

యము సరి కాదు. అది విషయాంతరము. సరిపుచ్చుటకై వజ్ఝలవారు పొల్లునకారమునే ముందు వెనుకలకు జరిపి యవియే స్వత్వసంశ్లేషము లనిరి. ఇందు భేదము లేదు. అందువలన నష్టములు పెక్కులు. దీని వలన 'వాత్మాస్మదోర్ద్రుతస్య స్యాల్లు' క్కనుచింతామణిలక్షణమును 'వినాద్వితీయ' మిత్యాది వి. వి. వచనమును వ్యర్థము లైనవి. నేను తానులు కళలు? యన్న యంశమున నిది విపులముగాఁ బరిశీలింపఁ బడు. నన్నయాథర్వణులలక్షణములనే వ్యర్థములు చేయు చున్న యీ స్వత్వసంశ్లేషలకు మూల మగుపొల్లునకారమే ద్రుత మనుసిద్ధాంతము నన్నయాథర్వణసమ్మతమా? వారిసిద్ధాంతమువలన వారిలక్షణములే వ్యర్థము లవుచున్న వేమి? కాఁగా నీలక్షణములనుబట్టియే పొల్లు నకారమే ద్రుత మని నన్నయాథర్వణసిద్ధాంతముగాఁ జెప్పుట సరి గా దని నిర్ణయింపవచ్చును.

3. దీనివలననే సమాసస్థలమునను వైరుధ్య మేర్పడినది. తెలుఁగున్ గజ్జె లన్నది సంశ్లేషమును దళుఁ గజ్జె లన్నది స్వత్వము నైనయెడల నిందు స్వత్వమును నిషేధించి సంశ్లేషమును సాధించుకొనుట వ్యర్థము కాదా? అందుకే కదా పైని 'వాత్మాస్మదో' అను చింతామణిలక్షణమును 'వినాద్వితీయ' మ్మను వి. వి. లక్షణమును ప్రయోజనహీనము లనవలసివచ్చినది. అయిన వి. వి. 'స్వత్వం ప్రశ్లేషతః భిన్న స్సమాసే న ప్రయోగతః' యని స్వత్వముతోపాటు సంశ్లేషమును గూడ నిషేధించినది. ఈకారికపరమార్థము సమాసమున ద్రుతము లోపించు నని చెప్పుటయే. భఙ్గ్యంతరముగఁ జెప్పె నన్నమాట. కాని యంతకు ముం 'దాద్యతృతీయా తు న యుక్తా శబ్దవిస్మృతే' యని బిందుస్వత్వములు మాత్రమే నిషేధించెను. కాని యిట వజ్ఝలవా' రాద్యతృతీయా తు-బిందుస్వత్వసంశ్లేషములు స-రావు అని సమాసమున సంశ్లేషమును నిషేధింపఁబడినట్లు చెప్పిరి. ఆద్యతృతీయా యన్నప్పటిద్వివచనము

ననుసరించియు 'ప్రుతస్య పాలిబిన్దు స్యాచ్ఛిన్నత్వం చ క్వచిత్స్వతా లోపః' అనుదానిలో మొదటి ద్వైవబిందువును మూడవ ద్వైవస్వత్వ మును రెండింటిని మాత్రమే కర్తృనవలసియుండ ద్వితీయ మైన సంశ్లేషమును గూడ నెట్లు సంగ్రహించిరో యర్థము గాకున్నది. ఇట నట్లు చెప్పకున్నను 'స్వత్వం ప్రశ్లేషతా బిన్దు' అనుచోఁ బ్రత్యేకముగా సంశ్లేషమును నిషేధించియే యుండెను గాన బాధ లేదు. మొత్తము మీఁద నీ ధాతుముఖము 'ప్రుతస్య సర్వత్ర లుక్సమాసేషు' అన్నదే. కాఁగా సామాసిక మైన సమాగమస్థలమున నీకారిక ప్రవర్తింప దని వ్యాఖ్యాతలు పేర్కొనుట యుచితమే. అనఁగా నట్టి బిన్ద్వాది ప్రతికార్యములు నీకారిక నిషేధింపఁ జాల దన్నమాట. కిన్తు యనుచో 'నో వన్యస్యాపి బహుళో'న్యని వి.వి. చెప్పుటచే నెట్టి బాధయు లేదు. కాని సమాసమునఁ జిగురున్ గైదువు చిగురు గైదువు రెండు రూపము లుండుట కభ్యంతరము లేకపోయినది. సమాసమున స్వత్వము ప్రత్యేకముగా నిషేధింపఁబడ లేదు గదా.

కాని సూరిలక్షణమున దీనిం బ్రస్తావించి భేదము నెన్నుటలోఁ గొంత విరోధ మేర్పడినది. సూరి 'సమాసంబులందు ప్రుతంబునకు స్వత్వంబు లే'దని చెప్పుట ఆయా మతభేదకారికను జూచియో యని యాలోచించి వ్యాఖ్యాత లిట్లు పేర్కొనిరి. ఆ మతభేదకారికయు నీసూరిసూత్రమును సామాసికరూపములు గూర్చియే నెంచి యున్నను వంవధర్మకారిక సమాసమందు విధింపఁబడిన భాగమును గూడ ప్రుతము విషయముగాఁ గలది కాదు. సూరి సూత్ర మట్టి భాగము రూపప్రుతమే విషయముగాఁ గలది. (వ్యా. సం. స. 847) సూత్రమునుగూర్చి వీరిన్ని యమ మనుబంధము. స్వత్వనిషేధపర మైనయూ సూరిలక్షణము సమాసమందు విశేషముగా విహిత మైన, కాని, ప్రుతములు రెంటికిఁ జెందినదే. లేనిచో 'చిగురును గైదు' వను స్వత్వము

నిషిద్ధమై తెలుఁగుభాషలను స్వత్వము సిద్ధ మగును. తెలుఁగుభాషలందు ద్రుతము ప్రత్యేకముగా సమాసమునందు విధింపఁబడినది కాదు గదా.

"మఱియు నాధర్వణస్వత్వము వేఱు. సూరిమతమందలిస్వత్వము వేఱు. కావునఁ బయియాధర్వణకారికను మూలముగాఁ గొని యిట్టి విధానమును సూరి చేయుట భ్రాంతిమూలకమే యనక తీరదు. (347) స్వత్వవిషయమున భేద మున్నదనియే యనుకొందము. నిషేధింప కుండు టెట్లు? నిషేధింపకున్నఁ దలఁపుశ్రాలు చిగురుటాకైన వని స్వత్వరూపములు సాధువులు గావా? ఇట్టి వరాఘవు లని నిర్ణయించు టలో భ్రాంతి యే మున్నదో తెలియకున్నది.

పయి యాధర్వణకారికనుబట్టియే సూరి యిట్లు సూత్రించె ననుట కాధార మేమి? పయియాధర్వణకారిక స్వత్వసంశ్లేషవిధానవులు మూఁడింటిని నిషేధించుచుండగా దానిని మూలముగాఁ గొని చెప్పఁ దలఁచిన సూరి స్వత్వము నొక్కటి నేల నిషేధించెను. తనమతమున స్వత్వస్వరూపము వేఱు గావున నట్లు నిషేధించె నని యేని వక్తలు వారు చెప్పక తప్పదు. కాఁగా నాధర్వణము నిషేధించిన మూఁడు కార్యములలోను స్వత్వము నొక్కటి సూరి నిషేధించె నన నాతఁ డాధర్వణముతో సంబంధము పెట్టుకొనక తనప్రణాళిక కనుసరణమైన విధానమే చేసె నని గుర్తింపఁదగునే.

పొల్లునకారము ద్రుత మగుటవలన స్వత్వసంశ్లేషములకు భేదము లేమి స్వత్వమును నిషేధించి సంశ్లేషమును సాధించుట ప్రయోజనవంతము గా దని యాధర్వణుఁడు స్వత్వమును నిషేధింప కుండుఁ గాక. అట్టిభేదము గలతనమతము ననుసరించి సంశ్లేషమును సాధించి స్వత్వమును నిషేధించుకొనుట సూరి కవసరము కాదా? అందులకే చెప్పెను.

ఇట్టియెడలఁ బైని పేరిట్లు చేరొక్కనిరి. సమాసములో 'నియోగము ద్రుతమునకు సుస్వరూపమే కాక ద్రుతము పరహల్లుతో సంయో

గించుట లక్షణముగాఁ గలసూరిప్రభృతులసంశ్లేషము పై ప్రయోగములం దెచ్చటను నిర్వహింపఁబడ లేదు. ఇట్టిస్థితిలో సూరి స్వత్వము నిషేధించి సంశ్లేషము నంగీకరించుట కాధార మేమో తెలియకున్నది. (వ్యా. సం. స. 347) స్వత్వము నిషేధించుట పొరపాటా? లేక సంశ్లేషము నంగీకరించుట పొరపాటా? సన్న్యపహాసము. లేదన్నాను గావున స్వత్వనిషేధము యుక్తమే. పరవర్ణంతో సంయోగించుటలక్షణముగాఁ గలసూరి ప్రభృతులసంశ్లేషమును ప్రయోగములందు లేదు గాన దానిం గూడ నిషేధింపవలె నని యభిప్రాయ ముండదగు. పూర్వార్ధమున స్వత్వముండుట లక్షణముగాఁ గలనన్నయాథర్వణుల సంశ్లేషమును ప్రయోగములం దుండి యుండదు. కావున సంశ్లేషమును నిషేధింపవలసినదే. అంగీకరించుట కాధార మేమియుండును? నన్నయాథర్వణులు స్వత్వసంశ్లేషలు రెండును నిషేధింపలేదు గదా. కావున రెండును రావచ్చును. వానిస్వరూపమున భేదము లేదు. చిన్నయమతమున నయ్యవి రెండును సంశ్లేషములే యగునవి. కాఁగా వజ్ఝలవారి వ్యాఖ్యానము ననుసరించిన నన్నయాథర్వణులమతమున స్వత్వసంశ్లేషములు సూరిమతమున సంశ్లేషమే కావున నన్నయాథర్వణులు స్వత్వసంశ్లేషములు రెండును నిషేధింపలేదు గాన నంగీకరించినట్లే కావునను సూరి యట్టిసంశ్లేషము నంగీకరించుట కాధారము తెలియకపోవుటేమున్నది? వజ్ఝలవారి వ్యాఖ్యానానుసారముగ నన్నయాథర్వణులయభిప్రాయమే యాధారము.

ఇట్లు చెప్పవలయుటకుఁ గాఁబోలును వారు "నన్నయాథర్వణులు సమాసమున నుమ్మును విధించిరే కాని యచటిప్రాతమును నను వచ్చు నాకారములకు నయ్యుచిత విశేషవిధులను వచింపరే" (వ్యా. సం. స. 347) అని సమర్థింపఁబూనిరి. విశేషవిధులు వచింపనపుడు సామాన్యవిధులే ప్రవర్తించును. కాని సమాగము మల్లే యుండిపోవు గదా." (ఉన్న

నది సంశ్లేష మైపోఁగలదు.) చిగురున్ - కై (న్కై)గా విని సమాగమము చేయఁగా సమాసమున నేమగునో చెప్పలేదని ప్రకృత మశ్లేషయుండదు గదా. 'పరుషా ద్రుతప్రకృతికాః' త్తనుదానిచే చిగురుంగైదు విత్యాదిగ నగు. అట్టిబిందాద్యాదికార్యము లపునపుడు 'అవికారగతే' యని చిగురున్నదువని యగుటలో నవరోధ మేమి? నిషేధము లేదు గాన గాక తప్పదు. కాఁగా విశేషవిధిని జెప్పకుండుట చేతనే వ్యాఖ్యాతారు పేర్కొన్న స్వత్వసంశ్లేషరూపములు సిద్ధ మయి సూరిమతమున సంశ్లేషమే యగుటచే సూరి సంశ్లేషము నంగీకరించుట నన్నయాథర్వణసమ్మతమే యనఁదగినది కాదా? సూరి నన్నయాథర్వణులవచనములే యాధారముగా సంశ్లేషము నంగీకరించె. వారిమతమున ద్రుతస్వరూప మెచ్చటను గాదు గాన నది వారి కిష్టము గాదు. తనకుఁ గొన్ని యెడల నిష్టమే కాని యిటుఁ గాదు కావున సూరి స్వత్వమును నిషేధించి సంశ్లేషము నంగీకరించుట సాధ్యమనే యున్నది. దానిని శం. వి. వి. లతోఁ జోల్చిచో నింకను సముచితముగా స్వమతానుగుణముగ సూరి చెప్పుట నిర్దుష్ట మై గ్రాహ్య మై యున్నది.

ఇంతకును నిట్టిసంశ్లేషము కవిప్రయోగములందు లేదా? యన్నది యనుమానము. సూరి 'గరువంపన్స్రగువు' అనునో స్థిరపరక నుగాగమమును జూపెను. స్థిరపరకతలో నుగాగమము గల చోట సంశ్లేషము తప్ప నితర ముండుటకే యవకాశము లేదు. లోపించిన దనఁ దగు నిలములో నుగాగమమే లే దనఁ దగు. సగ్గుముగ్భిన్నస్థిరపరకతలో బిందువును లేదు. సమాసమున స్వత్వము నుండదు. ఇంక మిగిలినది సంశ్లేషమే. అందులకే సూరి 'గరువప్స్రురు' వని చూపెను. స్థిరపరకత్వమున నుమ్ము వచ్చుట యర్వాచీనుల కావ్యములలో గనపడుచున్నది. సిబ్బెపున్నె తెలి, అనుగున్వాలది, (వ్యా.సం.స.336) యని

పీఠను జూపిరి. ఇట్టివి భారతమున లేకుండుఁ గాక. ఇది సంశ్లేషమవునా కాదా సూరిమతమున? ఇట్టిప్రయోగములు విసర్గములా? స్థిరపదకసుత్వ మంగీకరించినసూరి సమాసమున సంశ్లేషమును నిషేధించిన నాయుక్కను వివరించుట వ్యర్థమే యగును గదా. ప్రాచీనప్రయోగములు వెదుకవలసియున్నది. కాని యర్వాచీనము లధికము లే కలవు. కప్పురం బున్నాఁ మంబిడి. (ఉజ.(33-8) నిబ్బరం బెన్ సంగతమో, (మను. 3-59), తళుకున్నెమ్మడల అద్దపున్నెమ్మడములు. మిటారంపున్నసంబల్కులు (కువ.1.77), అబ్బురపున్వ్రాలపు (సీలా 2-102), గారాబున్ సుతునట్లు (రాజ.2-138), సన్నపున్ రంగులురంగు (ఆము.5-4), బల్బిరంపున్నెఆకొతు (ఆము. 4-31), కప్రపున్ వాలులు (ఆము.1-70), ముత్తెపున్నెమ్మడలు (యయా.4-157), మొలకప్రాయం పున్నరుల (రామా.4-81), ఒయ్యారపున్ హంస (అని.3-69), మొ॥ ఇట్టి వెల్ల నాగమవు లని తిరస్కరించుటకంటె సమాసమున సంశ్లేషము నంగీకరించుట యుక్తము కాదా? కఱకుపసపస్విజనుఁ డాంచిన (న్ఫు 2.124), అనుచో నున్నది సంశ్లేషమే కదా. కాఁగా దాని ప్రామాణికముగా స్వీకరించిన రామాభ్యుదయాదులనుండి సూరి ప్రమతమునకు సమాసమున సంశ్లేషము నంగీకరించుట యుక్తమే కాక యవసరము నైయున్నది. ప్రాచీనప్రయోగములు లేని మాటలు నిజము లైన సన్నయాద్యర్థములు వ్యాకరణాలు పేర్కొన్నకతి స్వత్వసంశ్లేషములను వారించుకొనులయే యుచితము గాని సామాన్యవిధిచేత సమాసమందును కిఁ నంగీకరించుటయే సరిపడనేరదు.

అది యట్లుండఁగా ప్రకృతము నుచ్చనమనుచో స్వత్వము సిద్ధ కావున సమాసమున స్వత్వమును నిషేధసనియమమతమున స్వత్వముండవలదా యని యనుమానము. ఇయ్యది యనక్రాంతమే యని పించును.

వికృతివివేకమున 'స్వత్వం ప్రశ్లేషతా బిన్దు స్సమాసే న ప్రయోగత' యనుచో 'నిత్యం ప్రశ్లేషతా' యను పాఠ మున్నట్లు కవిశిరోభూషణము చూపుచున్నది. కవిజనమంజన మీపాఠమునే వ్యాఖ్యానించియున్నది. బిందుసంశ్లేషములు నిత్య మనుటచే బిందువో సంశ్లేషమో రావలసినదే కాని స్వత్వము మాత్రము రాదని చెప్పఁదగియున్నది. ఇట్టిస్వత్వరూపములు వారించుటకై తన్మతానుయాయు లిట్లు కల్పించిరేమో యనుటకు కవిజనాంజనము స్వత్వరూప ముంచకుండుటఁ బ్రస్తావింపనే లేదు. (౨౮) సమాసమున సంయుక్తమున కేకార్యము లవు నన్నమాట. బిందుస్వత్వసంశ్లేషములను నిషేధించి తన్మూలమున లోపము సాధించుచుట్టుఁద్రోవకంటె లోపవిధానము సూటి కదా. లోపము చెప్పక స్వత్వాదులు మూఁటిని నిషేధించ నేల? దీనింబట్టియే 'నిత్యం ప్రశ్లేషతా' యనుపాఠమె యుక్తతమై యుండుటయు గమనార్హము. ఇట నహోబలపతియభిప్రాయ మెట్లు? 'అలుకి చ' సూత్రమునొద్ద స్వత్వమును న (ని) స్వరూపముగా నిరూపించినయనంతరము 'ఏతచ్చ సమాసే న సంభవతి ప్రయోగాభావా' త్తని యాకారికను జూపి, 'ఇత్యేకపక్షేణావచనాచ్చ' (౨౦౪) యనెను. సందర్భమునుబట్టి స్వత్వమును నిషేధించుచున్న 'స్వత్వం ప్రశ్లేషతా' యనుపాఠమే తదభిప్రేత మేమో యనిపించును. కాని నిత్య మ్మనుపాఠము ననుసరించియు బిందుసంశ్లేషములు ప్రయోగానుగుణముగ నియతము లనుటవలన స్వత్వము లే దనియే యభిప్రాయము గావున ప్రకరణానుగుణ మగునర్థము నది యీఁగలను. 'స్వత్వం ప్రశ్లేషతా' యని బిందుస్వత్వసంశ్లేషములను నిషేధించుచో లోపవిధానము ఫల మగుటచే స్వత్వనివారణస్థలమునకంటె ద్రుతలోపస్థలమున 'ద్రుతస్య సర్వత్ర లు క్సమాసేషు' అనుసూత్రముకడనే సందర్భ మధికము కదా. సంశ్లేషబిందువులును లేకపోఁగా స్వత్వము

లే దనుట కిది మూలమేల? ఇతరము లున్న వని యర్థము వివరణమునం గలదు. కాని "స్వత్వ" మ్మనుకారిక యందు లేదు.

ఇట్లు నిర్ణయింపరా దని చెప్పవలసిన ప్రాచీనప్రయోగములందు లేనివ్యాఖ్యలవారి స్వత్వసంశ్లేషములను నన్నయాథర్వణులు నిషేధించు విశేషవిధిని జెప్పలే దన్నట్లే స్వత్వనిషేధ మనుక్త మనుటయే సమాధాన మగును.

దీనితో పాటు 'గసడదవాః స్యుః ప్రథమామాత్రదాత్మనస్త్రదో ర్ద్వినై వైతే' యనుసూత్రమున 'ఆత్మాస్మదో ర్ద్వినై వైతే' యున్నది కూడ వ్యర్థమే. అద్వ్యాది సార్థకము గావలె నన్న నావశ్యకము లేకున్న వానివయి గసడదవాదేశము రావలసి యుండును. స్వరలోపా నంతరము శబ్దగతనకారము కూడ ద్రుతమే యవు ననువ్యాఖ్యలవారియభి ప్రాయము ననుసరించి వారు నేన్ను ప్రకృతిప్రకృతికములు కాంగా సరళా దేశమే కాని గసడదవాదేశప్రాప్తి లేదు. కాబట్టి నావశ్యకమందు లేకున్న నిబ్బంది లేదు. కాంగా నది యనవసరమే. నువ్వను ద్రుత మన్న నిబ్బంది లేదా యున్న నూ. తాను నేనులు కళలా? వ్యాఖ్యలవా రట్లు సయుక్తియుక్తముగ నిరూపించరు. ద్రుతము నకారప్రాంబో ల్లస నిర్ణయమువలననే తాను నేనులు కళ లనియు దానిపై గసడదవలే యగు నిదియుం జెప్పవలసివచ్చె ననుటయు యథార్థమే.

4. అలుకి చ సంశ్లేషః అని సంశ్లేషమును విధించుటయు వ్యర్థమే. వ్యాఖ్యలవారే బాలవ్యాకరణమునుగూర్చి ప్రస్తావించుచు "సుస్వరూపము తోపాటు పొల్లునకారము కూడ ద్రుతమూల మని తెలుంచినచో నాదేశసంధానపక స్వాయము ద్రుతము నకు సంశ్లేషవిధానము వ్యర్థము ... ద్రుతసంశ్లేషసంధానగౌరవమున కేల పాల్పడును? (వ్యా. సం. స. 97) అనిరి. బాలవ్యాకరణమున ద్రుతము సుస్వరూపమే యని స్పష్టము చేసిరి గాన సిందుసుపపత్తి

యుట వారే తొలఁగించిరట్లయినది. మఱి చింతామణి వి. వి.లవలె మునఁ బొల్లునకారము మాత్రమే ద్రుత మని గదా పేర్కొనెను. అట్టియపుడు చింతామణిలోను దదనుగుణముగా వి. వి. లోను సంశ్లేష విధానము వ్యర్థము కాదా? బాలవ్యాకరణపక్షమునఁ జేసినవిమర్శ యిట నేల చెల్లను? కావున ద్రుతము పొల్లునకారమే యన్నపుడు సంశ్లేషవిధానము వ్యర్థమునకే తప్పదు. పొల్లైనహల్లు మీఁది హల్లుతోఁ గూడుట విశేషముగా విధింపవలసినయవసర మేమి? వత్తురువారు అనుచో ఉత్వలోపముచే వత్తు ర్వారు అని కాలేదా? మీఁదిహల్లుతోఁ గూడుట విశేషముగాఁ జెప్పనా? అయినఁ బూర్వాచ్చు నత్తియుండుట గదా సంశ్లేష మనవచ్చు. సంశ్లేషము నట్లు నిర్ణయించుటయే సరికాదు. ప్రత్యేకస్థితిలో పూర్వాచ్చు నత్తియుండు ద్రుతము పైని పదము చేరఁగనే పైవర్ణముతోఁ గలియుట స్వతస్సిద్ధము గాక యంతకుముం దున్నయాస్థితిలోనే యుంట సంశ్లేషము నను విశేషకార్య మనియుఁ జెప్పుట యొప్పునా? అవుఁగాక. పూర్వాచ్చు నత్తియుండుట పరాచ్చు నత్తియుండుటయన్న భేదము సంయుక్తాక్షరము లం దన్నింటనా? లేక యట్టినకారము మాత్రమునకే యవునా? నకారమునకె యని నిర్ణయింప వీలు లేదు. 'వత్తు ర్వారు' అనుచోట్ల వత్తుర్ వారు, విల్ పూని యనురీతి నుంట గ్రామ్యత యగునా? అయిన నిట సంశ్లేష మేల చెప్పఁబడలేదు? కాఁగా ద్రుతము పొల్లైనపు డంతకుముందు వర్ణలవారే పేర్కొన్నట్లుగా సంశ్లేషవిధానము గౌరవమే కాని ప్రయోజనవంతము గాదు. అనఁగా 'అలుకి చ సంశ్లేషః స్యాత్' త్తనుసూత్రము సయితము వ్యర్థమే యన్నమాట. ఇట్లే వి. వి. లోను. 'ఉగ్నా' యనిమాత్రమే చెప్పఁజాలును. 'అలుకి చ' ఎత్తివేయఁదగును.

ద్రుతము న(ని) వర్ణ మవునపుడే స్వరలోపసాధకమవుచు సంశ్లేషవిధానము ప్రయోజనవంతము కాఁగల దని గుర్తింపనగు.

5. పొల్లనకారమే ద్రుత మనుటచేతనే ద్రుతాంద్ధ్రితః అను కారికయు వ్యర్థ మైనది. ఇట్టిదియు ద్రుతద్విత్వమునే చెప్పుచో 'నోవా ద్విత్వ'మ్మను కారిక పునరుక్తిదోష యుక్తమన్నది. నన్నయలవారువివరణములో నయ్యది యనర్థకము నైనది. అహోబలపతి యీకారికను ప్రయోజనవంతము చేయుటకే తనద్రుతసిద్ధాంతమును నవలికొని ఇక్కడమాత్రము ద్రుతము నువర్ణముగాఁ గూడ గ్రహింపవలె నని పేర్కొనెను. అహోబలుఁ డట్లన్నచో తనద్రుతసిద్ధాంతము నేల కడిచెనో ఆసంగతి నన్నయలవారు గ్రహించియుండకపోరు. కాని నన్నయార్యాణులమతమున నకారపుఁబొల్లే గాక నువర్ణ మొంటిమాత్రమును ద్రుతము కానేరదని విశ్వసించియుండుటచేతనే కారిక ననర్థకము చేయుటకేని సిద్ధపడిరి గాని ద్రుతసిద్ధాంతము వీడలేదు.

6. పద్యావసానే సర్వేషా మ్మనుకారిక దేని కంతమును ప్రయోజనవంతము గానేరదు. అప్పకవియు దాని ననుసరించి చెప్పియుండిన దని గుర్తించునో వన్వ్యాఖ్యానము కొంత పొరపాటు. 'పద్యభేదావసానే' యనుకారిక కది వివరణముగా గ్రహించినఁ గొంత యర్థము తగ్గును. వాక్యావసానమునందలి ద్రుతమునకు లోపము ద్విత్వము సంశ్లేషమునకు మూఁడగు. గుర్వావసానము యగుపద్యమునందు ద్రుతమునకు సంశ్లేషమే అవఁగా స్వరలోపమే యను నని చెప్పవలెను. అట్లయినచో పద్యావసానే యను చోటిపద్యము అవసానమున ద్విత్వము సాధువు గాదు. 'సుధాపూరంబు తోరంబుగాన్' అనుకేతనలక్షణోదాహరణము (కీర్త్యంతమై గురు వగుచో వ్రాసినది ద్రుతమునకు సంశ్లేషము వచ్చితీరవలసి లేదు. ద్విత్వము లేకపోవుటచే లోపమును రావచ్చు నని చెప్పి తోరంబుగాన్ అనియే కాక తోరంబుగా అనియు నుండఁదగు నని సమర్థింపవచ్చును. కాని యప్పకవియు నీయమునుబట్టి యహోబలపతి పొరపడె నేమో (యప్పకవి పూర్వపద్యమును వివరణముగాఁ జెప్పియుండు.) యనిపించును.

ఇది యథార్థానికర్థకమే యన్న వ్యాఖ్యలవారిమతమున నీయది యనర్థకమే యగుట విశేషము. దీని ఖండనము చేయుచు వారు "పద్య ద్వయాద్యంతవర్ణసంధి సంప్రదాయవిరుద్ధ మగుటంజేసి పూర్వ పద్యాంతిమనకారము పరపద్యాదిహల్లుతో సంయోగించుట సంభ వింప (౨౭౬) దన్నారు. ఇది చెప్పవలసినయవసరము లేదు. యుక్తియు స్పష్టతకయి చెప్పి నేమో. కాని యనర్థక మైనది. ప్రమత్తమువాని స్వత్వమును (వ్యాఖ్యలవారిమతము ననుసరించి మీఁదిపద్యముతోఁ గూడుట) నిషేధించుటచేతఁ దద్భిన్నములై నకారాంతపదములవిషయమునఁ బద్యద్వయాద్యంతవర్ణసంధి నంగీకరించినట్లా? ఉదాహరణమునకు "రాక్షసులను గాల్చి నైచె నారాయణుండు" అనుపాదముతోఁ బద్యము పూర్తి యయి 'ఈతనికి సాటి లేరెం దెన్న రంచు' నని యింకొక పద్య (లేదా గద్య) మారంభ మైన దనుకొందము. ఇప్పుడు సంధి చేయక తప్పదా? వాక్యావసాన మని సమర్థించినను రాకుండుట నిత్యము గాదు గావున సంధి యప్పుడు నవకాశము గలదే గద.

'ప్రకృతిభావమే స్వత్వ' మనుట యప్పకవిప్రభృతులకు సమ్మతము. ఆమతమునే యనుసరించిన పైస్థలములో నారాయణుండు ఈతని అని సంధ్యభావస్థితి ప్రకృతిభావము. అనఁగా స్వత్వము. అందును వసుస్థము రాకేసలన నేర్పడు. నారాయణుం డీతని అనునదిగా నుండుటయే స్వత్వము (విచ్ఛిన్న స్థితి) అనలేరు గదా. ఇదే దృష్టితో ప్రమత్తప్రకృతిస్థలములను గమనింపవచ్చును. "రాముని విలసద్గుణాభిరాముని దలతున్' అనుటతోఁ బద్యము పూర్తి యయి 'నే ననవరతంబు మదిన్' అనుదానితోఁ దరువాత ప్రారంభ మైన దన్న నట్లుండుటయే ప్రమత్తముయొక్క స్వత్వస్థితి యనుట యుచితము గదా. లేక తలతు నే ననవరతం బని, మీఁదిపద్యముతోఁ గలిసియుండుట ప్రకృతిభావ మనుట కెట్లుపొసఁగునా? కాఁగా ప్రమత్తము తదనంతపద్యము

(గద్యము) మొదటివర్ణముతోఁ గలియక పూర్వపద్యాంతమున నక్షే యుంచుట ప్రకృతిభావ మను దోషము. కాఁబట్టి 'కరుణాంబుధికిన్' అనుకీతిస్వత్స మసాధువే యగునట. దీనికంటెఁ బద్యపద్యాంత్యాంత వర్ణసంధి నిషేధము (కళాప్రముత ప్రకృతికవివక్ష లేకుండ) సామాన్యముగఁ జెప్పుట కొంతవఱకు నైనను సూచితము గదా.

దీనివలన 'పద్యభేదావసానేషు' అనుకారిక యొకదేశముగాఁ గూడ నర్థము సరిపడియున్నది. ఇది ప్రమాణము పూర్వపద్యాంత్యస్వరము వత్తి యుండుట యనుసంశ్లేషమును విధించుచున్నట్లు వ్యాఖ్యాతలు చెప్పి నది. మీఁదిపద్యాల్లతోఁ గూడియున్న ప్రమత్త పద్యాల్లను వదలి పూర్వ స్వరము నాశ్రయించుట యనుసంశ్లేషము సంధికార్యము గాదా? పద్యపద్యాంత్యవర్ణసంధి సంప్రదాయవిరుద్ధ మైన సంధికార్య మెట్లు విహితము? ప్లుతనిషేధముచే నైనను గుర్వవసానము ప్రమాణము మీఁదిపద్యము మొదటి వర్ణముతోఁ గలియు నవకాశము లేదు. అట్లు ప్రమాణము పూర్వపద్యపు వత్తియుండుట దీనిలో నేదో యొకదానిచేత సిద్ధించుచుండఁగా రెండవవిధానము వ్యర్థము. ప్లుతనిషేధముచే 'వాక్యాన్త గతపదానాం' యని ప్రమాణము లోపింపవలె నేమో యను బాధ లేదు. 'వాక్యాంత ప్రమాణలోప మైనట్లే' యని వ్యాఖ్యాతలు చెప్పియున్నారు. (వ్యా. సం. సూ. 308; పద్యభేదావసానేషు అని సంశ్లేషవిధాన మనవసరమువలను. ప్లుతనిషేధము లేకున్నను వచనసమే యని పైని స్పష్టము. ఇట్లు పద్యభేద మనఁగా గుర్వవసాయి యనిరి. గాని వర్ణిస్తున్న లఘ్వవసాయిపద్యములోనను సంశ్లేషము వాలించుటకు యిది చెప్పఁబడినదా? ప్లుతనిషేధముచే ప్రమత్త మట్లు యుండవలసియుండఁగా పీఠిమాత్రమున నది సంశ్లేషము కావలసియుండఁగా నయ్యది పద్యభేదావసానముందుమాత్రమే యని నియమించుటకుఁ జెప్పఁబడినదా? అయిన లఘ్వవసాయి యనుపద్యముల

తుదిద్రుతమునకు స్వత్వముండునా? అనఁగా నియ్యది తరువాతిపద్యము మొదటివర్ణముతోఁ గూడియుండుట చెప్పనా? దీనికంటె లఘ్వవసాయిపద్యము తుదినున్న ద్రుతము లోపించుచో గణభంగ మగునెడ నట ద్రుతము లోపింప దనియు 'సంశ్లేషము నొంద దనియు స్వత్వమును లేదనియుఁ జెప్పుటకంటెఁ జాత్యక్షక మగు 'ఉన్' శబ్దము దానిపై యతి ముగాఁ జేరు నని చెప్పుట కొంత నయము. (అయినను నియ్యది పాదపూరణార్థమున ఛందస్సునకయి వచ్చినది గా దనియు గణములు కొఱకె యైనను స్థానివిశేషముమాత్రము తప్పక యేదో యొకటి యుండు ననియు వజ్ఝలవారిమతమును నెన్నవలసియుండు) కాఁగా నిదియుఁ జెప్పవక్కఱయే లేదు.

7. ఉత్వాయతౌ నవకాశా స్యాతామ్, భూతద్రుతాం ప్రదేశామిత్తను చింతామణిలక్షణములు ఘటింతును ఘటించితిని అనురీతిరూపములను సాధించుచున్నవి. పొల్లునకారమే ద్రుతమనుపక్షమున నీయవి ద్రుతప్రకృతికములు గా నవలసియుండును. వజ్ఝలవారు నదిపైఁ బొల్లునకారమును జేయుదురు. అయినను ఘటింతున్ అనిరావలయుటకు నవసానద్రుతలోపము చేసి సువర్ణమునం దుత్వమునకును లోపము చేయక తప్పదు. ఇందలి యుక్తము 'ద్రుతపూర్వస్వర సంధి' లో స్పష్ట మగును. కాఁగా నవసానద్రుతలోపానంతర మైనను వజ్ఝలవారిమతమునను 'ఘటింతును' అని నిలుపక తప్పదు. ఇందలి సువర్ణము ద్రుతము గావచ్చియుండ ద్రుతప్రకృతిక మగునా? కళ యగు వలె. చేయుదునున్, చేయునున్ అనునని ద్రుతప్రకృతికములు చేయుదును అనునది కళ యనునిర్ణయము లక్షణానుగుణ మవునా? ఈయిబ్బంది పొల్లునకారమునే ద్రుత మనుటచేత నేర్పడిన దనుట వాస్తవము. లేకున్న నవసానద్రుతము లోపించుచోఁ నంతకుఁ బూర్వమున్ననునులయుండవలిస్వరము లోపించుట నియతి మని చెప్పవలెను.

ఇదియుఁ బొల్లునకారమే ద్రుత మనుటకుఁ జేయవలసిననిరాధార మగు నిర్ణయమే కాని సముచితము కాదు. 'చేసెదను దపము భాసురముగ' ననుకీర్తిస్థలములో సువర్ణముపైని ఖండబిందువును నియతముగా నుంచవలయును. ఖండబిందువు లేకుండుట పక్షాంతరమునను బొసఁగదు. కాని ఆ వ్యాసను ప్రభాకర- అనుకీర్తిస్థలములందును నకారముఁ బొల్లుపయిఁ జాదృచ్ఛికమును జేసినస్థలమునను వీరు ఖండానుస్వారమును జూపలేదు. తదనుగుణముగ సమన్వయించుచో నవహానద్రుతలోపము, పూర్వస్వరలోపము, దానిపయి ఉన్ చేసెదనున్ చేసెదన- చేసెదన్ - ఉన్, చేసెదనున్, అని చేయవలె గాని యిది మొదటికే వచ్చినది.

కావున నిట్టియెడ నట్టి ప్రక్రియ యక్కర లేదు గాని ఖండానుస్వార మైనను నాదేశసరళములకును సువర్ణమునకును నడుమఁ దప్పదు. ద్రుతము పొల్లునకారమే యని తలంచుచో దానినే విధించినను లేదా నిషేధించినను జాలెడిది. వీనిపయి ద్రుతము చేరె నని నిర్ణయింపరాదు. అప్పకవి ప్రభృతులు (బాలసరస్వతియు) నట్లు చూపలేదు. అట్టియెడల సూత్రమైకవచనములయెడ సువర్ణవిధానము చేసెఁ జెం.కి స్త్రీ వానిని గళలుగనే సాధించె ననియే నయినను స్వరలోపానంతర మున్న నకార మెల్లయెడల ద్రుత మగుటచే నిట చేసెదన్ అనుకీర్తి పక్షమునందు ద్రుతప్రకృతికత్వము గల్గిన దనియుఁ జెప్పవలె నది యుచితము కాదు గదా.

ఇట్లు పరిశీలింపఁగా ద్రుతము పొల్లునకారమే యన్నవాదము చిం.వీ.సి.లు చేసిన ప్రక్రియావిశేషలు నష్టము లగుచున్నవి. అట్లు దాని చెప్పిన లక్షణములనే యుద్ధృతములో నిరర్థకములుఁ జేయుచున్న పొల్లునకారమే ద్రుత మనుసిద్ధాంతము నన్నయాదికవిసమ్మత మనుట యెట్లు? సువర్ణము ద్రుత మన్న పక్షమున స్వరలోపము

సిద్ధింపకుండుటయు సమాసమున స్వత్వము నిషేధింపకుండుట యను రీతిగా నొండు రెండు చోట్ల చిం., వి. వి. లు చెప్పినవిధానములనేనం గొంతక్లిష్టముండి యుండవచ్చు. మరియు మార్గాంతరమున గుర్తింపం బడుట కవకాశము చాలవఱకున్నది. చెప్పినవిధుల నన్నిటిని దృష్టియం దుంచుకొని సువర్ణము ద్రుతము గా దని వారిసిద్ధాంత మనుటకంటె 'నలుకిచ' మున్నగాఁ జిం. వి. వి. లు చెప్పియున్నవిధులే వ్యర్థములు నసంగతములును జేయుచున్న పొల్లునకారమే ద్రుతము గా దని నన్నయాథర్వణమతముగా గుర్తించుట యుచితము గదా. పొల్లు నకారపక్షమున వ్యర్థము లగుచున్నయాయావిధులు ద్రుతము సువర్ణ మనుపక్షమున సముచితముగఁ బ్రయోజనవంతము లగుటను గుర్తింపవచ్చును. దీనినిబట్టియే నన్నయాథర్వణులమతమునఁ బొల్లు నకారమే ద్రుత మనుట సరికా దని నిశ్చయింపఁదగును.

కాఁగా ద్రుతము వ్యంజనమాత్ర మనుటయే నన్నయాథర్వణ సమ్మతముగాఁ జేకొన్నయీకారణము సైతము వారిలక్షణముల ననుసరించియే సరి కా దని నిశ్చయింపఁదగియుండుటంజేసి, పైని స్పష్ట పడినదాని ననుసరించి, నన్నయాదికవుల ప్రయోగములను జింతా మణ్యాదిలక్షణగ్రంథములనుబట్టి ద్రుతము పొల్లునకారమే యనుట యుక్తము గా దని గుర్తింపఁదగును.

సువర్ణము ద్రుతము గానేర దనుటకు వ్యాఖ్యాత లొకయుక్తిని (లక్ష్యలక్షణములతో సంబంధములేక) చూపిరి. 'వ్యంజనమునకుఁ బ్రాణము నఁగా జీవకళను స్వర మొసంగును. కావున నట్టిస్వరము తుదిని గలశబ్దము కళ యనిపించుకొనును. బాలవ్యాకరణపక్షమున నట్టిసార్థక్యము పొసఁగదు.' (వ్యా. సం. స. 95) చిం. పక్షమున నిది యెంత పొసఁగినదో స్థలాంతరమున స్పష్ట మగు. దీనింబట్టి నేనుదానులు కళ లనియు నేన్, తాన్ అని యున్న (జీవకళ పోయి)

ద్రుతప్రకృతికము లగునవియు వారి సిద్ధాంతము. ఇట్లే చేసెదను కళ. చేసెదన్ ద్రుతప్రకృతిక మని చెప్పవలసియే యున్నది. కాని వజ్ఝలవారిసిద్ధాంతము నెల్లయెడల ననుసరించినట్లు గానరాదు. లేనియెడల జేసెదను కొలిచితిని మొ॥ నయితము కళలే యని నిశ్చయించి చెప్పవలసియున్నది. కాని యిట్టివానిని వారు కళలని వ్యవహరించినట్లు గానరాలేదు. 'నేను తాను' అను రెండుశబ్దములయెడమాత్రమే యీయుక్తి ననుసంధింపవలె ననలేము గదా. ఈయుక్తియందలి సార మెంతయూ స్పష్టముగాదు. వ్యంజనమునకు ప్రాణము గల్గుట యనగా జీవకళ గల్గుట స్వరమువలన ప్రాణము నిచ్చుస్వరము ప్రాణ మనియో జీవమనియో యట్టియుక్తియేదియో యనక తుదకి వజ్ఝలవా రుచ్చరించినట్లు జీవకళ యని యేని జెప్పక కేవలము కళ యనుటలో యుక్తి యేమి? సరిగ ననరా దేమో కాని చిం. చెప్పిన ప్రాణసంజ్ఞ యెట్టిది? ఇంతలి యనెడు చిత్రము నప్పకవి బయల్పఱచెను. (3-44) ఆవజ్ఝలవారు చెప్పినయభిప్రాయమునే చిం. కర్త యుద్దేశించినచో గళలు కళేతరములని పదములను గాక హల్లు లనే విభాగింప వలసియుండును. స్వరయుక్తి నొందుహల్లు కళ యనియు స్వరరహిత మైనది కా దనియు వ్యంజనమునకు ప్రాణము నిచ్చుచో నావ్యంజనము నకారమే కానేల? (లాక్షణికము?) ద్రుతి నకారము నెడల నే కళలు గావున నట్లే యనుకొనవలయునా? అయిన నకారము స్వరయుక్తమైనచో గళ యనదగు, కాని సమాస్యంతము లగుపదములు కళ లని వ్యాకర్త నేర్పఱచుచున్నారు.

ద్రుతము - ద్రుతాన్తే' సూత్రమనుసరించి స్వరము లోపించిన నకార మెల్లయెడల ద్రుత మవునని యు శబ్దగత నకారము ద్రుతమే యనియు వజ్ఝలవారు నేర్పఱచుటలోని యభిప్రాయ మున్నదేమో. స్వరయుక్తముగా నున్న ద్రుతము అనునది కళయే. ప్రాణము

ననఁగా జీవకళ నిష్ప్రస్వరము పోవుటతోఁ గళాత్వము పోయి 'అన్యే ద్రుతప్రకృతయ' యని ద్రుతప్రకృతికత్వము సిద్ధించు నన్నమాట. 'నోరవ్యాప్యాపి' యను వి. వి. వచనమున బహుళశబ్దముచేఁ బ్రయోగానుగుణముగా నాయాకార్యము లెన్నైనుండ నగుఁ గావున సిద్ధాంతము బాగుగనే యున్నట్లనిపించును.

కాని యిట్టియెడల 'తిఙ్మధ్యశేషష్ఠీ' మున్నగు సూత్రము చెప్పవలసినయవసరము లేదు. శబ్దగతనకారమును గూడ ద్రుతమే యని యంగీకరించినచో నకారాంతములు ద్రుతప్రకృతికములే యగుచున్నవి కదా. కాఁగాఁ బొల్లనకార మెట్టిది యైనను నది యంతమునఁ గలది ద్రుతప్రకృతికము. అట్లు కానిది కళ. నత్తుకొ కళ నత్తును కళ. ఇట్లు పొల్లనకారాంతము ద్రుతప్రకృతికము కానిది కళ. అని సూక్ష్మముగా లక్షణము చెప్పిన సరిపోవును దానికి 'తిఙ్మధ్యశేషష్ఠీ' మున్నగు సూత్రమేల? కాఁగా వఝ్ఝలవారియూసిద్ధాంతము చిం. కర్తచే సాధింపఁ మనలేము. అట్టియెడల 'ఆత్మాస్మదోర్ప్యైనై వైతే' యను నది సైతము వ్యర్థమే యని నిర్ణయింపవలసియున్నది.

కాఁగా వఝ్ఝలవారు చెప్పినయూహయు నియు సమంజసము గానేరదని నిశ్చయింపవచ్చును. అయిన ద్రుతము సవర్ణ మున్నచో నే యిబ్బందులుండవా? అనఁగా నప్పుడు చేయుదును చేయుదున్ అనునవి రెండును ద్రుతప్రకృతికములే యగును. నేను తాను అను ప్రథమాంతములకు ద్రుతప్రకృతికత్వమును జ్ఞాపకము చేయుచు 'ఆత్మాస్మదోర్ప్యైనై వైతే' యన్నది సార్థక మగును. (చూ. ద్రుతప్రకృతికావలోకనము) ఇంకఁ 'తిఙ్మధ్యశేషష్ఠీ' యన్నది మిగిలినది. కళలపట్టిక చెప్పుటకంటె ద్రుతప్రకృతికములను వివరించుటలోనే ప్రయోజన మధికమనక తప్పదు. అందుకే సూరి కళలను గాక ద్రుతప్రకృతికములను చేర్చెను. అట్లయినను శబ్దగతనకారము ద్రుతము గా దని చిం.,

వి. వి. ల సిద్ధాంతమును గుర్తించినచో నిది కొంతవఱకు సార్థకము గాఁ గలదు. నాంతములైన వెల్ల ద్రుతప్రకృతికములు గావు. ద్రమాను, ద్రమాన్ మున్నగునవి నాంతములై యయ్యుఁ గళలే యవుచున్నవి. కావునఁ గేవల నాంతములు ద్రు. ప్ర. లు. కానివి కళలని చెప్పినఁ జాలదు. కావున నేవి (కళలో లేక యేవి) ద్రు. ప్ర. తో చెప్పవలసియుండును. కవి భక్తుఁడు మొదలగునవి ప్రథమాంతములే యయ్యు 'అస్మద్విశేషణము లగు [illegible] నందుచో నయ్యవి ద్రు. ప్ర. లే యవును. [illegible] కానరును మున్నగురీతిగా నిష్ప్రత్యయముఁ జాద్వర్థమున నుశబ్దము చేరుచో ద్రు. ప్ర. లే యవును. కావున ద్రుతము చేరినపుడే [illegible] మొల్లఁ గళ లవు నను టలో నర్థవిశేషము నందు వీనిపం... నుశబ్దాను లగు ద్రుతము చేరుచోఁ గళలు గాకుండుటను జెప్పుటయుఁ బ్రయోజనముగా నుద్దేశింపఁబడియుండవచ్చును. నాచేతను అనురీతి [illegible] నినును అనురీతిగా ద్రుతాంతము లగుతిఙ్ఙర్థ్యాదిశబ్దములు [illegible] తము 'అన్య' మనుటకు నముచే ద్రు. ప్ర. లవు నని గ్రహింపఁదగును.

పొల్లునకార మెల్ల మొదల ద్రుతమే యని స్వరసహిత మగునపుడు గళ యనియుఁ గాకున్న ద్రుత మనియుఁ జెప్పిన వజ్ఝల వారి న్యాయము వలనఁ గలుగునిబ్బంది యూపక్షమున లేదనియే చెప్పవలెను. కావున నై సిద్ధాంతము చిం., వి. వి. ల యభిప్రాయమే యనుటయు నిరాధారము.

ఇట్లు వజ్ఝలవారు నువర్ణము ద్రుతము గా దనుటకుఁ జెప్పిన యాధారము లెల్ల సరియైనవి గా వని గుర్తింపవచ్చును.

వజ్ఝలవారి వచనాలు-వైరుధ్యాలు :

ద్రుతము పొల్లునకారమే కాని నువర్ణము కా దనుటలో సరియైన హేతువులు లేమింజేసియే కావచ్చును గాని వజ్ఝలవారివచనము

లో వైరుధ్యములు చాలు చేసికొన్నది. పొల్లునకారమే ప్రకృతి యన్న వీరు తద్విరుద్ధముగాఁ జిం,ని సంకేతములు దే ... యుట ... గమనింపవచ్చును.

వ్యా. సం. స. 1028 పుటలో "జాడ్యము-పట్టి అనియుండఁగా 'అందుపట్టికూర్చిపిభక్తికి' అని సూత్రము రాఁగా జాడ్యమును - పట్టి జాడ్యముంబట్టి అని రూప మగు' నన్నారు. సూత్రములోనియు వార ముచ్చారణార్థ మనియుఁ దన్మూలమునఁ బొల్లునకారమే ప్రయోగమగు ననియు నంతకు ముందు (347) పొల్లునకారమే ప్రకృత మనుసిద్ధాంత మున కనుగుణముగాఁ జెప్పికొన్నవి రిట వి.వి.వచనముచేతనే (యుత్వ సహితముగా) సవర్ణము నాగమము చేయుట విరుద్ధమే కదా. పైఁగా దీనివలన 'ను' ప్రకృతముపైనే పరుషములకు సరళము లగును ననియు నుప్రకృతమునకే బిందు వైన ననియు సీవిసరణములో నచ్చులవారియభి ప్రాయముగా గుర్తింపవలసియున్నది. జ్ఞానమున్ పట్టి అని చూపిన జ్ఞానమునుబట్టి యని యగు టెట్లు? అట్టిరూపము దుష్టమా? లేక యక్కడఁ గూడ ప్రాతిపదికపైని (సూత్రము ప్రాతిపదికావయవమే కదా.) అర్థవిశేషమున 'ఉక్' చేసిన దని సమన్వయింపవలెనా? నకా రమునుబొల్లే యుట నాగమముగాఁ జేసిన (పొల్లే ప్రకృతము గదా యని) జ్ఞానమునుబట్టి యను రూపము కా దనునభిప్రాయముతోనే న...వా రిట సవర్ణము నాగమము చేసియుందు రని నిర్ణయింపఁ దగునే.

పొల్లునకారమే ప్రకృత మనుటవలననే తాను నేను లనునంతములు కావలె యనియు నందువలననే తిక్కన 'ఏను నేను' నను (గణపతి) వాదేశమే ప్రయోగించె ననియుఁ జెప్పిన వ్యాఖ్యాతలు వ్యా. సం. స. 1040 పుటలో అతిక్కనగారి యింకొకప్రయోగమును 'ఎక్కుడారయు నేను ప్రజాపతులందు (అశ్వ. 2-162) అని సవర్ణము పైని సరళాదేశ ముతోఁ జూపిరి. వారిమతము ననుసరించి ఏనుప్రజాపతులయందు లేనన్న

'ఏను ప్రజాపతులం దనిరే) ఇవ్వు టంచేత హైయుండగా సరళాదేశ మును జేయుటయే కాక దానికి సువర్ణమునకును సమును ఖండించువు నేని జూపియుండ లేదు. (అక్షర శేషము వివరింప నక్కరలేదు. ఎట్టు సతిశయమో యక్షరాక్షరమో యుండును గనుక.) ఇక్కడ తాను బ్రబో ధించె (అపి. 6) అని యన్న ప్రయోగమునకు దానికేదియు సువర్ణ ముపై నాదేశసరళమును జూపిరి. 'నేను బ్రతుకును' అని తిక్కన ప్రయోగమును 1091 పుటలో నిచ్చిరి. నేను జన్ము అనుచో దిక్కన ప్రయోగమున 1094 పుటలో సమము ఖండానుస్వారమును జూపిరి కాని 1995 పుటలో రెండుచోట్ల నిచ్చియు ఖండనమును జూప లేదు. ఖండము లేనిచోట్ల నెల్ల ఖండానుస్వారము చేర్చుకొనవలెనా? ముద్రిత గ్రంథముల ననుసరించి (ఖండము లేదనగును గదా.) కాంగా నిట సువర్ణము ప్రతి మగటితో పాటు తాను నేసలు కళ లను సిద్ధాంతము నంగీతము సరిగా దని నిర్ణయింప దగియున్నది. ఒక ప్రయోగకోశములో నిట నటం చాను, నేనలపై బహువచన మక్క యుంట గన్పించుం గాని సరళాదేశ మింట ప్రచురము. గసడదవలు గానరావు. సరళాదేశము గ్రాహ్యమని చింతించుచున్నదిని గసడదవా దేశనిషేధారంభమునుబట్టి గుర్తింపదగినదే యున్నది గదా.

పుట 1486 లో 'ప్రయుక్త-ఉను ప్రయుక్తి' అని మార్పిరి. ఉపుష్కర శ్వాధ్యస్మాత్ (ఇది వీరిపాఠము. 'ను సన్నికర్ష్యాద్యాన్న్యస్మా' యహోబలపతి పాఠము.) అని యును ఉకారము ప్రాతిపదికకే యని వజ్ఝలవారి సిద్ధాంతము. దీనిపయి 'అన్య ప్రతిపత్తియు' యని ప్రమతము చేయ నన్నమాట. అట్లైనాని వీరు 'ఉను' అనుకొనుటగాం జూపి రంగా 'నన్ను' యను సూత్రముచే నిట సువర్ణమయిన దని స్పష్టము. పొల్లునకారమే ప్రతి మన్నవారిసిద్ధాంతమునుబట్టి యిక్కడం బొల్లు నకారమే గదా రావలసినది. 'నేను-ను బ్రియ్యం బాపంగ లేక-అను

ప్రయోగము నిచ్చుటచే నువర్ణమునకే ద్రుతకార్యము నవుట గుర్తింపఁదగు. ఇట్లే 'శత్రర్థకచువర్ణకము'నకుఁ దన్వాత నర్థవిశేష బోధకావ్యయ మగు ఉనుశబ్ద ప్రయోగము స్థలాంతరమునందును స్పష్ట ముగా నున్న దన్నారు. (చిం. వి.ప.216) ఇక్కడ చున్ అనువంతమ్ము గావున ఉశబ్దము నుశబ్దము నని రెండును వేరుగా గ్రహింపరాదు. ఇంక ఉశబ్దమే, అయ్యది ద్రుతప్రకృతిక మని వీరి సిద్ధాంతము గావున దానిని ద్రుతాంతముగాఁ జూపి రన్నమాట. అనఁగా నిక్కడఁ గూడ 'నన్వో ద్రుతప్రకృత యనియ నైననుత్రితమునువర్ణమే యనవలె. ఉన్ శబ్ద మనుట వారిసిద్ధాంతమున కనుగుణము.

కవిభల్లటసూత్రముచే నుత్వలోప మగుటను వివరించుచు వీరు 'వినుము-విను-విన్' అగియును ను ఆదియున్ మున్నగున వెల్ల దీనికె లక్ష్యము లని యెఱుంగునది (వ్యా. సం. స. 768) అన్నారు. ఇక్కడఁ గూడ నదియును అనుచోటనువర్ణము 'అన్వోద్రుతప్రకృతయ యని యైనద్రుతమే యనుటలో విప్రతిపత్తి లేదు. వీ రట్లుత్వసహిత మగు నకారమును జేయుటయే కాక యందలియుత్వమునకు లోపమగుటను వ్యాఖ్యానించుటయు విశేషమే. ఏదే మైనను అన్వో యనుసూత్రముచే నగుద్రుతము నున్న మవుట సారాంశము.

మఱి యింకొకచోట 'స్త్రీయశ్చ స్త్రీసమన్వితో ద్రుత స్స్యాన్ని ప్రకృతిః క్వచి' త్తనుకారికను వివరించుచు ద్రుతమునకు నిశ్శేతిని శేర్వ్యాని, ఏమిని జేయఁగ సిమి అని యుదాహరించిరి. ఏమియున్ - ఏమిన్ - ఏమిని జేయఁగ సిమి (310) అనుచో నుత్వలోపాంతమను ద్రుతము నిశ్శేతిని బొందినది. దానిపయి నింకొకద్రుతము వచ్చినట్లు వజ్ఝలవారు చెప్పలేదు. నివర్ణము పైనిబంధనమునకు సరళ మాదేశ మవుటను జూపిరి. ఆయాదేశసరళమునకును నివర్ణమునకును నడుమ ఖండబిందువును గూడఁ జూపలేదు. అది సరళ మగుటకు నివర్ణమే

హేతువు. అనఁగా నయ్యది ద్రుతమె యైనది. ఇది తిక్కనప్రయోగమె గదా యని యుపేక్షించిరా? తిక్కన ద్రుతమును నిను స్వరూపముతోఁ బ్రయోగించి యుండె నని యంగీకరించియు నినుఁపై సరళాదేశమును దిక్కన చేసిన ట్లంగీకరింతురా? ప్రాసగతము లై యట్టి తిక్కనప్రయోగములు లే వనిరి - ప్రాసేతరస్థలములందు నిను లపై సరళాదేశ ముండ నవును గదా? అయినఁ బ్రాసేతరస్థలములలో సరళాదేశ ముండఁగాఁ బ్రాసస్థానమునఁ బ్రయోగింపకున్నను నినుఁపై సరళము లాదేశ మగుట తిక్కనయభిప్రాయముగా నిశ్చయింప వచ్చునే? ప్రాసేతరస్థలముల సరళాదేశ ముండ నొకవేళఁ బ్రాసయందుఁ బ్రయోగింపవలసిన సరళాదేశము మాని గసడదవాదేశము చేయునా! లేక ద్రుతముపై 'ఉన్' చేయునా? 'ఎందు' ద్రుతప్రకృతిక మని చెప్పుటకు 'ఎందును బరగ' యను తిక్కనప్రయోగమునే చూపియు నను (ని) వర్ణముపై సరళాదేశ ముండ దని తిక్కనప్రయోగమును గూర్చియే చెప్పుట గమనించియే యుంటిమి. ఇట నివర్ణముపైఁ జూపి రాదేశసరళము. ద్రుతమునకు వి.వి.- కర్త నిశ్శక్తిని చెప్పెను. నిశ్శక్తి నాఁటి ముందు నకారముంబోల్ల యుండును నాపున నది ద్రుతమే. నిశ్శక్తి యైనపిదపఁ గూడ దానియందు ద్రుతత్వ ముండునా? ఉండు నన్న నెటనే నధర్వణుండు నివర్ణమందు ద్రుతత్వ మంగీకరించినవాఁడే యగును,. పొల్లే ద్రుతము గాని నిశ్శక్తిని బొందిన పిదప నయ్యది ద్రుతము గా దందురా? అట్టిచో నను పిదప నను రీతిగా పదిని జేయుఁగా అది గసడదవాదేశము గదా యుండవల యును. ప్రాసస్థలము గాదు గనుక నిల్లున్నదా?

ఇట్టివై యధర్వణుల నద్దేశాప్రగ్రంథమునందు దిఁకను నాయై చోట్ల గమనింపవచ్చును. యచ్చున కొక్కటిగాఁ బ్రస్తావించిన స్థలముల ననుసరించి 1. ఆగమముగా విహిత మైనను మ్హస్థలమున 'ను' వర్ణమే

యవుట 2. ఆనునేనులు ద్రుతప్రకృతికములే యవుట. 3. అన్వేయానుసూత్రముచే నద్రుతము నువర్ణ మగుట. 4. నివర్ణమునైం గూడ సరళాదేశము గలిమి నద్వ్యర్థము ద్రుతమే యగుట యన్న యంశములు వజ్ఝలవారి సిద్ధాంతములకు విరుద్ధములుగాఁ దర్శితములై యున్నది. స్వాత్మసంశ్లేషవాదులు వెం॥ వార్లును వైరుధ్యము లున్నవి. అయ్యవి తత్తత్సందర్భముల గమనింతము.

కాఁగా నీవివరణస్థలములఁ బట్టి చూచిన జిం., వి.వి. లు నినులు ద్రుతములుగా నంగీకరించినట్లు వజ్ఝలవారి వాక్యములందే నిర్ణయింప నవకాశమేర్పడియున్నది. ద్రుతము పొల్లునకారమే యని నిర్ణయించుటకంటె నినువర్ణములుగా నిర్ణయించుటయే చిం., వి.వి. (సన్నయార్థవర్ణన) సమ్మతమనుట స్పష్టము.

ఇట్టియెడలఁ జిం., వి.వి.లమతమునను ద్రుతము న (ని) వర్ణమని యే నిర్ణయింపఁదగును గదా. అయిన ద్రుతము నట్లు నిర్ణయించుటకెవియే నవరోధము లున్న వేమో పరిశీలింపఁదగియున్నది.

ద్రుతము - న (ని) వర్ణము :

మొట్టమొదటఁ బ్రస్తావింపవలసినది. 'ద్రుతాఖ్యోనః' అను చింతామణిసూత్రమున "ద్రుతాఖ్యోనః" అనఁగా నువర్ణ మగుట యెట్లు? ఇట సూరిమతము ననుసరించి గ్రహింపఁదగు. సూరిమతమున నువర్ణము ద్రుతమనుటలో సంశయము లేదు గదా. అయినను నాతఁడు పయిచింతామణిసూత్రమును సమన్వయించుటకో యన్నట్లుగా "నకారంబు ద్రుతం" బనియే సూత్రించెను. ఇటఁ జింతామణికిని బాల. కును గల భేదమును వివరించుచు వజ్ఝలవారు "చింతామణిపక్షమున ద్రుతము పొల్లునకారపురూపము కలది. సూరిపక్షమున నిది "ను"

స్వరూపము కేంద్ర (67) యనిరి. కాని 'ప్లుతాఖ్యోనః' అని చింతామణి పేర్కొన్నట్లు 'నకారంబు ప్లుతం' బని సూరియుఁ జేర్కొనుచుండఁగా బైతిభేద మెట్లు సమన్వయించును? ఇంక సూరి ప్లుతమును నస్వరూపముగా లక్ష్యములందుఁ బ్రదర్శించియుండుటచే నాతని మతమున నువర్ణ మనియుఁ జిం.,వి.వి. లు లక్ష్యములే చూపలేదు గావునఁ బోల్లునకారమే ప్లుత మనియుఁ జెప్పవలె. కాని యీగ్రంథములు లక్ష్యములు చూపకున్నను బైని జేర్కొన్నలక్షణముల ననుసరించి సంశ్లేషాదివిధానముల ననుసరించి ప్లుతము న(ని)వర్ణమే యనవలసియే యున్నది. కాఁగా లక్ష్యములలో సూరి నువర్ణమును జూపియుండుటను బట్టి నువర్ణము ప్లుత మని నిర్ణయించుటకు నకారంబు ప్లుతం బను లక్షణము విరోధింపకున్నఁ జిం., వి. వి. లలో నాయాయివిధానముల ననుసరించి ప్లుతమును ని,నువర్ణములుగా నిర్ణయించుచో 'ప్లుతాఖ్యోనః' అనుసూత్రము సంయుతము విరోధింప దనియే చెప్పవలసియున్నది. అవుఁగాక. సూరిమతమునననె చిం.,వి.వి.లమతమునను ను (ని) వర్ణమే ప్లుత మని యంగీకరింతము. కాని నః - నకారంబు అనువానిచే నువర్ణము బోధింపఁబడుట యెట్లు? నకార మనునది వ్యంజనమాత్రమునే బోధింపఁగలదు. ఇంకను నొకవేళ 'ఋకారము' (ప్రశ) వలెఁ బ్యారమనుకొనినగా ఉత్వముతోఁడి 'న'వర్ణము నని బోధింపఁగలదు. ఈ న్, న అనునవి రెండును గాక నువర్ణమునుల వానిచే సిద్ధించు టెట్లు? అట్లు సిద్ధింపవనియే చెప్పవలసియున్నది.

తె. వ్యా. వి. ఇట్లు పేర్కొన్నది. 'హరుసము అనఁగా కేకను కొన్ని కైలలో నది హ్రస్వ గానమ్మును. - ప్లుత మగుతఱి నొనుసిలో నవి హ్రస్వ కానవ్వును' (౩౮౦ ప్రకరణ) ప్లుతాఖ్యోనః' అన్న నిబ్బందిలే నన్నమాట. కాని 'కేకెను' మొదలగు నవానిని బహుమము లనరాదు. అందు స్వరాంతమోఁ గూడ నకారమును ముక్తమును బహుష నుండుటను

వీలు లేదు. 'కచటతపాః' పరుషాఖ్యాః' అను సూత్రము ననుసరించి వ్యంజనమాత్రములకే సంజ్ఞ చెల్లవలసియున్నది. కావునఁ బై నేయచ్చున్నను "క" కారము హల్లుమాత్రము పరుష మగుట కవరోధమేమియు లేదు. కాని స్వరసహితము పరుషముగాఁ జెప్పరాదు. అట్లే సరళస్థిరములును. అందువలననే పరుషములకుఁ గాయా కార్యములు విధించినపు డవి యచ్చట వ్యంజనమాత్రమునకే యగును. పరుషముపైన నచ్చట్లే యుండును. పూచెను - కలువలు (క్-అ.గ్-అ.గ.) గలువలు అని యగును. ఇట్లే యతఁడు చూచెను అతఁడు సూచెను. మొ॥ నకారంబు ద్రుతం బనునది సంయుత మట్టిది కాఁగా నటఁ గూడ నకారము హల్లునకు మాత్రమే ద్రుతసంజ్ఞ చెల్లును. నకారము శబ్దమునందెచ్చట నున్నను నేయచ్చుతోఁ గూడియున్నను వ్యంజనమాత్రమే ద్రుత మగు ననుట పరుషసంజ్ఞవలె నొప్పును. కాని పరుషమునకు విధించినకార్య మట హల్లునకయి పరుషముపైన నచ్చట్లే నిలిచి యున్నతీరుగా ద్రుతమునకు విధింపఁబడిన కార్యము నకారము హల్లునకు మాత్రమే యయి దానిపైనిస్స్వరము నిల్చియుండుట లేదు. అట్టిచో వచ్చెను గోవు లన్నది వచ్చు గోవు లని కావలసియుండును. కావున నీపోలిక సరికాదు.

కకిశుకోక్తైలు పరుషములైనట్లే ననునోన్నైలు ద్రుతము లవు నని తె. వ్యా. వి. స్పష్టముగాఁ జెప్పలేదు గాని తదభిప్రాయ మదియే యనుట సక్రమమే. న్,ను,న,ని ద్రుతము గావచ్చు ననిరి. పూచెను - కలువలు పూచెఁ గలువ లని యైనట్లుగా వచ్చెన - కాదె, వచ్చెం గాదె, వత్తును - ఏని వత్తునేని-ము న్నగుకేతిని గావచ్చునా? ఇటులే నీకునై వచ్చితి నీకు వచ్చితి, అవునో కాదో, అవుం గాదో, యను రీతిగా నపరూపము లేర్పడవలదా? ఎట్లయినను నకార మాయా స్వాతములతోఁ గూడియుండుట సమానమే కాదా? నకారమునకుఁ

బునకు ముసంజ్ఞ యుండుటకు నకారమునకు ప్లుతసంజ్ఞ యుండుటకును ఫల మిది కావని గ్రహింపవలెను.

నకారము ప్లుత మనుటకు సమర్థింపుచు తె. వ్యా. వి. ఇంకను "నకారము ప్లుత మని సాధారణముగాఁ జెప్పఁబడినను ప్రత్యేక పరిస్థితులలో దానిని ఉచ్చరించుటయుగాఁ గాని హ్రస్వముగాఁ గాని [illegible] తోఁ గూడిన దానినిగాఁ గాని గ్రహింపవచ్చును. ఈ కారణముచే [illegible] చెప్పఁబడుచునూ [illegible] దీర్ఘత గావించి [illegible] బా. వ్యా. వంటి చింతామణిని ననుసరించె" ([illegible]) అని చెప్పఁబడినది. 'ప్లుతాక్షరాలు' అనుటలోఁ జింతామణికి [illegible] అభిప్రాయ మున్న దనుటయు [illegible]. [illegible] లేదు చెప్పవు. వచ్చునా పోవునా అన కాని [illegible] [illegible] ప్రత్యేకపరిస్థితులలోనే [illegible] [illegible] గూడినది. కావున నిది ప్లుతము [illegible] ప్లుత [illegible] జరిగి [illegible] యనకూడదు.

[illegible] ప్లుతసంజ్ఞయు [illegible] ప్లుత [illegible] చింతామణియందు సాధారణ మున్న [illegible] లేదు వచ్చు. కాని బాలవ్యాకరణము [illegible] లేదు. [illegible] ప్లుతసంజ్ఞ [illegible] చెప్ప నేల? నకారమునకు ప్లుతము [illegible] [illegible] ప్లుతము [illegible] గ్రహణముగాఁ జెప్పవచ్చును. చింతామణియందుఁ జెప్పిన సూత్రము ప్లుతమునకు [illegible] చున్నది. ఇంకఁ [illegible] నకారము ప్లుతమే యని చిం. బాల. లనుసారముగా [illegible] నంగీకరించిన [illegible] మునకు [illegible] ప్లుతము లనుట యసంగతము. కాఁగా

నిట్టిప్రయోజనమునకై సూరి తనయభిప్రాయము సవరించుకొనె ననుట యంగీకార్యము గాదు.

సూరి తనయభిప్రాయమును బా. వ్యా. లో సవరించుకొనె ననుటయు సరికాదు. బాల.కు ముందే వ్రాసినపద్యాంధ్రవ్యాకరణము నందు 'నాన్త మునకు ద్రుతసమాఖ్య యొప్పు' ననియు నాంధ్రశబ్దానుశాసనములో 'నకారంబు ద్రుతం' బనియును నకారమే ద్రుతముగాఁ జెప్పెను. అసలు 'విభక్త్యాగమయాదేశ ను ర్ద్రుతః' అని చెప్పిన సూత్రాంధ్రవ్యాకరణమునందే దానిఁ గొంచెము వివరి 'నో ద్రుతః' అని నకారమే ద్రుత మనెను. కాఁగా బాల.కు ముం దెప్పుడో ద్రుతము నున్న మని చెప్పినప్పుడే యది నకార మనియుఁ జెప్పెను. కావున బాల.లో సవరించుకొనె ననుట సరికాదు. ఇంకను సూత్రాంధ్రవ్యాకరణమునందు నున్ననకారమునను బ్రస్తావించుటనుబట్టి ద్రుత మేదో నిర్ణయించుటకీయ చేయు ప్రయత్నమే యని తెలియఁదగును. చిం.ననుసరించి సవరించుకొనుట కా దనఁదగును. నున్న మనియు నకార మనుటం గూర్చి పైని స్పష్టము గాఁగలదు. తె వ్యా.వి.కర్త బాల.కే తాక వ్యాఖ్య యందు నకారము ద్రుత మనుటయు ద్రుతత్వమును నన్నముగాఁ జూపుటయుఁ బ్రస్తావించెను గాని నకారంబు ద్రుతం బనుటలోనియభిప్రాయము చెప్పలేదు. తె వ్యా. వి. ననుగుణముగా గ్రహించుట యభిప్రాయము గావచ్చును. కాని తె.వ్యా.స. అభిప్రాయము సరికా దని స్పష్టము.

ఏ మైనను నకారంబు ద్రుతం బనుసూత్రము 'న'న్నమును ద్రుతముగా సాధింపలేదు. మఱి నన్న మగుట యెట్లు సాధింపవలె?

నకారంబు ద్రుతం బనుసూత్రము సాధారణముగా నకారము ద్రుత మని చెప్పుచుండఁగా నాలక్షణమును ద్రుతాంతము లైనపదములు ద్రుతప్రకృతికము లనుతరువాతిసూత్రము నియమించుచున్నది.

సూరి యీసూత్రముక్రింద ద్రుతప్రకృతికములపట్టిక నిచ్చియున్నాడు. ఇది యే ద్రుతప్రకృతికలక్షణములకు నియామకమై యున్నది. వజ్ఝలవారు "చింతామణియందునను గాక బాలవ్యాకరణమున ద్రుతప్రకృతికములతుదిద్రుతము ప్రత్యేకముగా విహితమవుటచే నిచటి ద్రుతప్రకృతికముల పట్టిక స్పష్టప్రతిపత్తిమాత్రఫలక" (వ్యా. సం. స. 67) మనిరి. కాని యది సరికాదు. ద్రుతప్రకృతికములతుదిద్రుతము ప్రత్యేకముగాఁ జెప్పలేదు. ద్రుతప్రకృతికముల పట్టిక యీలేదు. కళల పట్టికయందున్న తదితరములు ద్రుతప్రకృతము లని ప్రయోగానుసారముగ గుర్తింపవలెను. సూరి ద్రు. ప్ర. పట్టిక యిచ్చుట ప్రయోజనవంత మైనది. ఇట వివరణమున బ్రహ్మసూరి పట్టికయందుకే ఇతరములు ద్రు.ప్ర. లని చెప్పఁబడినవి. అనఁగా బ్రహ్మసూత్రములు ద్రు.ప్ర.లు కా వన్నమాట. చేసి చేసి (మొదలగునవి ప్రథమాంతములగుటచే ద్రు. ప్ర. లు కావు. అనఁగాఁ నీయవి ద్రుతాంతములే కావవలెను గదా. అందు ద్రుతప్రకృతికమే. కాని చేసి కాదు. ఏకీభవింప జివర నువర్ణము సమానమే. కాఁగా జివరనువర్ణ మున్నశబ్దము లెల్లను ద్రు.ప్ర.లే యగు నని చెప్ప వీలులే దన్నమాట. కేవలము ద్రుతాంతము లైనపదములు ద్రుతప్రకృతికము లని సూత్రించి యూరకున్నఁ డాను సేనలతో పాటు చేసి చేసి ఇత్యాదులను ద్రుతప్రకృతికములు గాక తప్పదు గదా కావున నాంతము లెల్ల ద్రుతప్రకృతికములు గావు గావున నేయుని ద్రు. ప్ర. లో నిర్ణయింపవలసియున్నది. సూరి పట్టిక కిది ప్రయోజన మని గుర్తింపవలెను. కేయు పట్టిక కొన్నింటి ప్రసంగ మనవసర మనవచ్చును. కాని యిట్లు పరిహరించిన ప్రథమేతరములు సేనతానాదపదముల వలెప్రకృతులు ద్రు ప్ర లని చెప్పక తప్పదు. ఇవి తప్ప ద్రుప్రలు లేవా! అందుకే ఇతరములను నాదుల గలిపి సూరి వివరించె నని గ్రహించుట సముచితము. పట్టిక యిట్లు ప్రయోజనవంతమే.

ఇంతవఱకును [illegible] తరము [illegible] ననుసరించి చేసిన ఇత్యాదులు ప్లుతప్రకృతికములు గావు. అయినచో నీయవి ప్లుతాంతములు గావా? లేక ప్లుతాంతము లయ్యును ప్లుత ప్రకృతికములు గావా? ప్లుతాంతము లగునవియును అని సూత్రీకరించుట ప్రథమా...వల్లె ప్రభృతులును ప్లుతప్రకృతికము లనుటచేత నయ్యె; వియే ప్లుతాంతములైన పదములు అని స్పష్టమగుచున్నది. అయినచో ఇతరములు ప్లుతాంతములు గా వనుట స్పష్టము. చేసిన నీవు ఇత్యాదులు ప్లుతాంతములే కాని ప్లుతప్రకృతికములు గా వనుటకంటె నయ్యవి ప్లుతాంతములు గా వనుటయే సముచితము గదా. ఇవి ప్లుతాంతములు గా వనుచో [illegible] ప్లుతము గా నున్న మాటయే. ఆయ్యది ప్లుతమే యయ్యెంత గాని [illegible] ప్లుతాంతము కాక, ప్లుతాంతము ప్లుతప్రకృతికము గాక యుండుట యెట్లు? కావున నీవున్నది ప్లుతము గా నగుటచే నకార మెల్లచోటుల ప్లుతము గానేర దని స్పష్టము. నకారము (సువర్ణము) ఎల్లచోటుల ప్లుత మై తదంతము ప్లుతప్రకృతిక మగునెడల ఆ యంశము సామాన్యమే. అప్పుడు సూరి ప్లు॥ ప్ర॥ లక్షణమును జెప్పుట యనావశ్యకమే. యనదగియుండగా చింతామణికర్తలక్షణమును జెప్పుటయు నవసరమే యగుచున్నది.

ఇక్కసూత్రము ప్లు॥ ప్ర॥ లేవో మాత్రమే కాక ప్లుత మేదో గూడ నిర్ణయించుచ [illegible] దనవచ్చును. ఇట్లు [illegible] లో జూపిన [illegible] ప్లుతప్రకృతుల ప్లుతములను సూరి (వల్లె ప్రభృతులం [illegible] దట్లు) ప్రత్యేకముగనే సాధించియున్నాడు. కాని యెల్ల చోటుల సువర్ణమునే [illegible] న్నాడు. తృతీయాధ్యాయము [illegible] నామయముగా జెప్పినలక్షణములం [illegible] [illegible] సువర్ణమునే చేసియున్నాడు. ఇక్కారణంబు [illegible] సూత్రమున

నిత్యము చెప్పి హారికిని శ్రీకిని వారికిని అని యుదాహరణములను జూపెను. కాగా నివి యుత్వసహితమే. ద్వితీయమునందు సూత్రమై కవచనములను సువర్ణకమును జెప్పెను. ఇట్లే లిఙ్గాట్టుల సజ్ఞాన కెనుముల మొద లగుకేతిగాం బ్రత్యయములను సువర్ణములుగా సిద్ధించెను.

ముస్తేముమీఁద స్త్రీద్రుతప్రకృతులచివరి ద్రుతమును జిన్నదు పొల్లకారముగా విధించుచో బాక్కటియును లే దనుట స్పష్టము. అట్లు విధింపనిచో వలెను (అయ్యెను) మొద లగుచోట్ల 'ను' వర్ణమే శబ్దమున సహజముగ నుంట గుర్తింపదగు. అయ్యెను ద్రుతాంతము అని చెప్పి తుదిద్రుతము నెల్లయెడల సువర్ణముగా విధించుట ననుసరించి యూనువర్ణమే ద్రుత మని గుర్తింపవచ్చును. ఉదాహరణమునకు ద్వితీయాంతము ద్రుతప్రకృతిక మగుగా ద్రుతాంతము. ఆవిభక్తి ద్రుతము. దాని సువర్ణముగా సిద్ధించె నగుగా సువర్ణమే ద్రుత మైనట్లే కదా. నకారం బని చెప్పియున్నను ప్రకృతి సూత్రము ననుసరించు చున్నను ఇత్యాదులలో ద్రుతము సువర్ణముగానుండుటచేత యుత్వసహిత ము నకారము ద్రుత మని చెప్పవలెను. అనగా నకారము ద్రుత మనునామమాత్రలక్షణము. స్త్రీద్రుతప్రకృతికి శాస్త్రము ఉత్వసహిత మైనదిగా సాధించుచున్న దని గుర్తింపవచ్చును.

అట్లు గాక నకారంబు ద్రుతం బనుటచేఁ బొల్లుమాత్రము ద్రుత మనుట కెట్లు పనికివచ్చును? (నకారాంత ... నకారమే యనుటయె) లోపము చేసి పొల్లునకారము నే చెప్పి దానికే ద్రుతకార్యములు నిర్వహింపవలయు ననియుఁ జెప్పవలెనా? పైఁగా సూత్రములలో నున్నన్ నాచేతన్ అనునట్టిగా పొల్లునకారమునే చూపియున్నాఁడు గూడ.

కాని యట్లు నిర్ణయించుటకును వీలు లేదు. 'నను' లందలి స్వరమునకు లోప మెట్లు? ద్రుతస్వరమున కవసానమున లోపము విహితము. అట ద్రుతస్వర మనఁగా ద్రుతమునందలిస్వర మనియే గదా యర్థము. ద్రుతము పై నిస్వర మున్నను నవసానమునఁ జెప్పిన లోప మెల్లయెడల నగు టెట్లు? నన్నన్ - అడిగె ననురీతిగా స్వరపరకత్వమున విశేషముగా సమన్వయింపఁదగు. ప్రాచెను - కలుగ ననురీతిగా సూరి యందుచేతనే ద్రుతమును నుస్వరూపముతోనే ప్రయోగించెను. 'ద్రుతమునకుఁ' జెప్పినకార్యములు 'ను' వర్ణమునందే చేయుట గమనింపఁదగు. ఇం తేల? ద్రుతప్రకృతికములుఁ జెప్పఁబడు చున్న ప్రకృతిస్థలమునందే 'తాను నేనుపదములను' నని యుత్వవిశిష్టములనే చూపెను. పొల్లనకారమే ద్రుత మని యుద్దేశించినయెడల తాన్ - నేన్ అని పొల్లనకారమునే చూపవలసియుండెను గదా. పొల్లు నకారమే ద్రుత మని భావించిన యడలఁబలపతియు వ్యాఖ్యలవారును నట్లు స్వరలోపము చేయుట స్పష్టమే. కాఁగా స్వరలోపానంతరమె ద్రుతప్రకృతికములతుదినకారము ద్రుత మగు నని నిర్ణయింపరాదు. లక్ష్యసామర్థ్యము ననుసరించి నకార ముత్వవిశిష్టమయ్యు ద్రుత మగుట స్పష్టము. అనఁగా నేను తానులలో నువర్ణము ద్రుతమే యైన దనఁగా నాచేతను, ప్రాచెను, వచ్చెను అనురీతిగా నితరస్థలములందును నువర్ణము ద్రుతమె యైనది. కాఁగా నిట సూరి నన్నన్ అనురీతిగాఁ బొల్లనకారమునే యంతమునఁ జూపుట స్పష్టతకే యనఁదగును. నువర్ణమున స్వరము లోపించినను (నుత్వమిత్వమైనను) నయ్యది ద్రుతమే యగు నన్నయంశము స్పష్టతయే యనఁదగును.

కాఁగా ద్రుతప్రకృతికములపట్టికకు రెండు ప్రయోజనము లున్నట్లు తెలియనగును. నకారాంతము లెల్ల ద్రుతప్రకృతులు గామి చేను, పేను ఇత్యాదులకు ద్రుతప్రకృతికత్వము వారించుట

ద్వారాన నాంతములలో నేవి ద్రుతప్రకృతులో చెప్పుట యొక్కటి కాఁగా ద్రుతస్వరూపము నేర్పఱచుట రెండవ ప్రయోజనము. నకారంబు ద్రుతం బని సాధారణముగా నకారము ద్రుత మని చెప్పచుండఁగా నయ్యది యుత్వవిశిష్ట మగుట యనువిశేషలక్షణము గలదగుట యీవివరణమువలన స్పష్ట మగుచున్నది. తాను నేను వనంబు ఉన్నది సైతము దీనికి నాధారము కాఁగలదు. నన్నున్ అనుచోటి ప్రవర్తనమునుబట్టి స్వరలోపానంతరము మిగిలినహల్లు కారమును ద్రుతమే యనియుఁ (నిల్లే నువర్ణము నుత్వమున కిత్వ మగుటచే నేర్పడినరామును, రామునికిని ఇత్యాదిస్థలములును ద్రుతప్రకృతికములే యనియుఁ) దెలియుట యీపట్టికకుఁ బ్రయోజనమే కదా.

దీనినిబట్టి పదాంతేతరస్థలములందలి నకారమునకు ద్రుతత్వము లేకుండుటయు సాధింపఁబడఁగలదు. ఇట ద్రుతప్రకృతికములుగా నేఁటివి గ్రహింపఁబడుచున్నవో యాశబ్దములతుదివర్ణమే కదా ద్రుతము ఇతరస్థలములందు నకార మున్నను నయ్యది ద్రుతము గాదు. అందువలననే చేను, మీను ఇత్యాదులలో నువర్ణము ద్రుతము కాదు. అట్లఁగా నకారము ద్రుతము గాకుండుటయుఁ గలదన్నమాట. అయిన నెచ్చటినకారము ద్రుతము ? ఎక్కడిది ద్రుతము గాదు. ద్రుతాంతము లైనపదము లన్నిస్థలము లనుసరించి ద్రుతప్రకృతికములలోఁ జేరిన నుండునకారము ద్రుత మగుచున్నది. అట సంగ్రహింపఁబడినచేన్వాదులయందు నకారము ద్రుతము కాదు. ఇట్టి పదాంతస్థము సూత్రమే పరిగ్రహింపఁబడుటచే పదేతర మెట్లును గ్రహింపఁబడదు. ఇట్టి ప్రసక్తి లేని చేన్వాదులందలి నకారమునకే పదాంతేతరస్థలములందలి నకారమును ద్రుతము గా దని యీసూత్రము మూలముననే గుర్తింప నవకాశ మున్నట్లు తోఁచుచున్నది. ఇది దీనికిని సూక్ష్మముగాఁ బరికింపఁ దగినయున్నది. ఇపుడు (ద్రుతప్రకృతిక)

పదాంతనువర్ణము ద్రుత మని (దీనియుత్వమును కత్వమైనను నా…త్వ త్వములు లోపించినను నయ్యది ద్రుతమే యగుననియు) గుర్తింప నవకాశ మేర్పడుచున్నది.

అయినఁ 'బదాంతనువర్ణంబు ద్రుతంబు' అని సూత్రించిన వి…లి సులువుగా ద్రుతస్వరూపము స్పష్టము చేయుండెడిది గదా. ఆట్లు చెప్పలే దని యనుమానము కల్గుట సహజము. వ్యాకరణాలు తుదికి ద్రుతము నవర్ణ మనియో నిశ్చయించుకొని సూరి నకారంబు ద్రుతం బగుట సరి గా దని బా॥వ్యా॥లో పదాంతనువర్ణంబు ద్రుతంబని సూత్రించి: అంతలి యుదాహరణము ననుబట్టి ద్రుతము నట్లు నిరూపింపరా దని 'బాలవ్యాకరణసూత్రములలో' నిరూపింపఁబడినది. కావున 'పదాంత' శబ్దమును జేర్పరాదు. కాని 'నవర్ణంబు ద్రుతం' బనియైన జెప్పవచ్చును గదా.

సూరి సూత్రాంధ్రవ్యాకరణములో '… ద్రుతః, తదంతం ద్రుతప్రకృతిః' యని ననుసరించి … 'ద్రుతో … (నకారంబు ద్రుతంబు)' అనుటలో సాధారణనకార మెట్లు ద్రుతము గా దనియు 'నకారం బసాధారణంబు ద్రుతంబు' అనియుం జెప్పి 'ప్రత్యయాంగమూన్యయాత్మకమై' యత్యంతశిష్టమైన నకారంబు ద్రుతం బని స్పష్టము చేసిన ప్రౌఢవ్యాకర్త్రువచనము పై సూరి సూత్రాంధ్రవచనమునకనువాదమే యగుచున్నది. అయిన సూరి తనసూత్రమును దానే యనువదింపక పోగా సూత్రాంధ్రము నందే యాయభిప్రాయమును గట్టిగా నాటింపలే దని 'నో ద్రుతః' అనునచ్చటిసూత్రాంతరము తెల్పుచున్నది.

సూరి యట్లు చెప్పకుంటకుఁ గారణము లేకపోలేదు. బాలవ్యాకరణమునందలి ద్రుతప్రకృతికములను బరిశీలించిన నందలి చివరనువర్ణము ప్రత్యయముగనో యాగమముగనో విధింపఁబడినదే యగుట

స్పష్టము. ప్రథమాంతము లైన నేనుతాను శబ్దములయందలి నవర్ణము నైతము ప్రత్యయమే యైయున్నది. సర్వనామములకు నిష్పత్తి క్రమమును బాలవ్యాకరణమునఁ జెప్పకున్నను సూరి తదితర వ్యాకరణముల ననుసరించి ప్రస్తావించెను. అతఁడు 'త్వాభ్యాం (సుపో) సోః వృత్తా, అస్మదో [illegible] యోః, వానికి జగ్గించిన ప్రకరణము లను, వాని కన్నడ [illegible] పోలె సుప్తి లగు మున్నగు [illegible] నేను వాని నవర్ణమును 'సుప్తి' కాదేశముగాఁ బ్రత్యేక వచనముగానే సాధించెను. కావున నేనులందలి నవర్ణమును ప్రత్యయవర్ణమే. ఇంతవఱకే ప్రకృతికములను [illegible] ప్రత్యయాంత లగు నవర్ణము ద్రుత మని సూత్రాంధ్రాభిప్రాయముగాఁ జెప్పవచ్చును. కాని సూరి గారితరువాత వలె ప్రభృతులను [illegible] ప్రకృతికము లన్నాఁడు. వలెను పోలెను ఇత్యాదులును [illegible] కములే కాని యుందలి నవర్ణము ప్రత్యయముగాఁ గాని [illegible] ముగాఁ గాని గణింపలేము. కావున నీనవర్ణము శబ్దమునందు [illegible] ముగా నున్నదే యని యంగీకరింపక తప్పదు అవంగా [illegible] వాక్యములకంటె భిన్నమైన నవర్ణము ద్రుత మనుటకు [illegible]. వలెప్రభృతులలోని యీ శబ్దాంతనవమే కాని సూరి [illegible] శబ్దాంత యవరూప [illegible] మొదలగు [illegible] యుండవలెను వలె ప్రభృతులలోని ద్రుతము శబ్దాంతనవకారమే. ఇట్లు శబ్దాంతనకారము గాన వలెప్రభృతు లగు నవ్యయములలో ద్రుతమన్ప్రమంచుటకు సూరి [illegible] (ప్రథమా [illegible]) ప్రయోగములే తగవు.

ఎంతయున్, అయ్యెన్ అనునవియు వలెప్రభృతులలోఁ జేరు చున్నవి. అనఁగాఁ [illegible] సంబంధాంతములును వలెప్రభృతులలోఁ జేరును. మిగిలిన ప్రాకృతరూపములవలె నీయవ్యయమును సూరి బాల

వ్యాకరణమున విధించియున్నవాఁడు గాడు. అయ్యది ప్రత్యేకముగ నొకపదము. ప్రత్యేకముగఁ బ్రయోగింపఁబడుట లేదంతే. అశబ్దుచే ద్రుతము. అయ్యది యాయయియర్థవిశేషములందుఁ బ్రయోగింపఁ బడుటను సూరి చెప్పలేదు ప్రత్యేకపదము గాన నుపేక్షించె నేమో. అవధారణార్థకాద్యవ్యయములు నిట్లు కదా ప్రౌఢవ్యాకర్త స్పష్టము చేసెను. ఇట్లు వలెప్రభృతులలో శబ్దసహజ మగునున్నమును నవ్యయ మైననువర్ణమును ద్రుతముగా సూరి స్పష్టము చేసిన ట్లయినది. ద్రుత ప్రకృతికముల నుదాహరించునపుడు 'వలెన్ ఎంతయున్ పోలెన్ అయ్యున్' అని యుదాహరించెను. ఇందు శబ్దావయవనువర్ణము వలె పోలె శబ్దములం దుండఁగా నెంతయున్ అయ్యున్ అనువానన్నచో నున్నది యవ్యయద్రుతము. అట్టిసామ్యము ననుసరించి వలెన్, పోలెన్ ఎంతయున్, అయ్యున్ అని యిచ్చియుండవచ్చునది. అందుకే నవ్యులవా రును అట్లారెండు నొకజాతి యగుటచే బాలవ్యాకరణమూలమందు వలె ప్రభృతుల నుదాహరించుటలోఁ బోలె ననుదానితర్వాత ఎంతయున్ అనునది యుండుట యుక్త (౪౯) మని చేర్కొనిరి. ఇది యుచితమే. వీని నన్నింటిని యథేష్టముగాఁ గలుపుట ననుసరించి వలెన్ పోలెన్, అనువాటి నకార మవ్యయనుశబ్దముగఁ జెప్పలేము. నుశబ్దము నియతి ముగాఁ బ్రయోగింపఁబడు నని చెప్పవలసివచ్చుట యట్లుండి ఇఁ యనువంతములపై నెప్పుడును నుశబ్దము యున్నపూర్వకము గాకుం డుట గమనింపవలసియున్నది.

సూరిత్యక్రమమున నాతనియుద్దేశ మేమో స్పష్టమగుట లేదు కాని వలెన్, ఎంతయున్ అనువాటి ద్రుతములకు ద్రుతత్వముఁ దప్ప సామ్యము లేదనక తప్పదు. సూత్రాంధ్రమున సూరి 'చార్థః' అనఁగాఁ బ్రౌఢవ్యాకర్త యవ్యయాత్మక మనుటయు ననుసరించి యవ్యయ మైన నుశబ్దము ద్రుత మగుట గ్రహింపఁబడును. వలెను

మున్నగునవి యవ్యయములే యైనను నందలి నువర్ణము ద్రుతత్వము నీచార్థః అనుకొతిలక్షణములు సంగ్రహింపఁజాలవు. కాఁగా నెట్లు చూచినను వలెప్రభృతులలోని నువర్ణము శబ్దావయవమె యగుక తీరదు. ఇవి ప్రకృతిసిద్ధమైన ద్రుతము గల వగుటచేతనే (ఇందలి నువర్ణము శబ్దావయవమె కాని యాగమమాది కాదు గనుకనే) ఇట్టి వలెప్రభృతులను మాత్రమే ద్రుతప్రకృతికము లనఁదగు నని వేటికి భావించి యుండె నని గుర్తింపఁదగు.

ఇట్లు (నుశబ్దమే ద్రుత మగుట) శబ్దావయవ మగు నువర్ణమును ద్రుత మగుట కలదు గనుకనే సూరి విభక్త్యాగమేత్యాదిలక్షణము నాదరింప లే దని గుర్తింపవచ్చును. ఇట్టియెడఁ ప్రౌఢవ్యాకర్త ద్రుతమును ప్రత్యయాగమాన్వయాత్మక మయి యత్యవిశిష్ట మైనది గాఁ జెప్పుటను సమగ్రముగా లే దనవలసియున్నది. వలెను మొదలగు వానియందుఁ గల నున్ను నువర్ణ మెట్టిది? ప్రౌఢవ్యాకర్త బాలవ్యాకరణము కాక యాంధ్రశబ్దచింతామణి ప్రామాణికమైనదిగా గ్రహించి దాని ననుసరించుట గానవచ్చు. చిం.లో నిది యాగమాగములోఁ జేరునా! అందు ద్రుతప్రకృతికములతుది ద్రుత మెల్లయెడల 'అస్త్య ద్రుతప్రకృతియ' యను సూత్రముచేతఁ గాని లేక యొక్కసూత్రాధారము లేక కాని చేరవలసియున్నది. అప్పు డది యాగమము యగును. నేను, వత్తును అను మొ॥ కొన్నిచోట్లఁ ప్రత్యయము విహితము కాఁగా వలె ప్రభృతులలోని నువర్ణము కూడ నట్లు చేరున దగుటచే నాగమము నని ప్రౌఢవ్యాకర్త యెంచియుండవలెను. వలె ననుకృతి దానిని ద్రుతసందర్భమునఁ జూపలేదు. అప్పయ్య 'చోట్లుంబలె నున్నగుశోభా' అనుచో ద్రుతద్విత్వమునకు లక్ష్యముగాఁ జూపుచో నట్టివారమును దురితముగాఁ జూపియేయున్నాఁడు. కాని యవ్యయము లైనను ములయందలి ద్రుత మాగమముగా వచ్చిన దని చెప్పుటలో

నౌచిత్యము గానరాదు. ఇది శబ్దానయనకారమే యనంబడియున్నది. 'క్త్వా కిల తూష్ణీ మిత్యాదిగా నవ్యయము లనేకము ప్రత్యేకముగాఁ గణములుగాఁ బ్రస్తావించుట ననుసరించి చిం.లో నవ్యయము లెన్నిఁ గణములు గా ననియు వలెను ప్రభృతులు నిత్యప్రకృతికము లనియు గుర్తింపఁదగు నని స్థలాంతరమున స్పష్ట మగును. ఆ స్థానాంతరమునను ప్రమితత్వము సిద్ధమే కాఁగాఁ జిం.లోని స్వానను వలెను ప్రభృతు లలోని నకార మూనయుక్తికము కాని యాగమము గాని ప్రత్యయము గాని కాదు. కాఁగాఁ బ్రౌఢవ్యాకర్త చెప్పిన ప్రమిత మగు నకారము నొక్క యసాధారణలక్షణము చింతామణ్యాదిసమ్మత మని నిర్ణయింప లేము. ఆ లక్షణము సమగ్రము కా దని తోఁచుచున్నది.

ఇట్లు ప్రత్యయము నాగమము నవ్యయము నొండొకదానికి శబ్దాన యనము నగు నకారము ప్రమిత మగుటచే ప్రమిత మది యని స్పష్టముగా నిర్ణయించుట కవకాశము తగ్గినది. అందుచే కేవల నకారంబు ప్రమితం బని సామాన్యముగాఁ జెప్పి ప్రమితాంశము యొక్క సవనము లక్షణా మ చే ప్రమితస్వరూపము నిరూపించ వలె నని చెప్పఁదగును.

అన్నివిధముల నకారము లట్టి ప్రమితములుగాఁ గా వగుటం జేసి ప్రత్యయాదిగా నవ్వాని నెల్లఁ బ్రత్యేకముగాఁ బరిగణించుటలో లాఘవ ముండ దని చెప్పుట కవకాశము గలదు. కావున నిట్లు చెప్పుకొనుట యుచితమే.

అట్లయ్యును 'నకారంబు ప్రమితం' బను సేఁ? పన్నాతి సూ త్రిలు లేకున్నను కథకులుగా నిర్ణయించుట ... ఇట్లు శబ్దానికి కేవలము 'నకారంబు ప్రమితం'బని యేల చెప్పఁదగును గదా? యని యనుమానింపఁదగును.

బాలవ్యాకరణ "సమాసేయము" సూత్రమునందు కిన్ ప్రభృతు లలో శబ్దగతనకారమును ప్రమితముగనే భావించినది. దీనిఁబట్టి ఆఁ

వ్యా. వి. ఇట్లు వ్రాయుచున్నది. దీనిం దృష్టియుంచి (కన్ అనుచో నకారము శబ్దగతమే ద్రుత మను నియమము ననుసరించి) కనులోని శబ్దగతనకారము ద్రుత మని భావించ నని యెంచుచో సూరి నకారం బని సాధారణకథనము గావించుటకూడ నిందుకే యని యేల యనరాదు. ప్రత్యయాగమచార్థో ద్రుతః (విభక్త్యాగమ... యని సూరిసూత్రము.) అనుదానిని తుచతప్పకుండ వర్తయింపఁజేయునట్టి ననుతలంచి యూతని యున్నచో దాని కర్త బాలవ్యాకరణమునఁ జెప్పి యుండవచ్చును గదా. (ఆం. వ్యా. వి. 287 ద్వితీయ) సూరి సూత్రాం ప్రయుక్తందే 'నో ద్రుతః' అనుటయే కాక బాలవ్యాకరణమునకు ముందటి వ్యాకరణములందును నకారము ద్రుత మనియే పేర్కొనెను. ఇంకఁ 'కను'లోని నకారము ద్రుత మనుటలో నాం. వ్యా. వి. శబ్దగత స్థలమునను 'ను' వర్ణమే యని భావించియున్నయెడల నచ్చటను నకారంబు ద్రుతం బనుట సమన్వయింపఁబడదు. శబ్దగతమును వర్ణమే ద్రుత మైన 'ప్రత్యయాగమవర్ణమగు నకారంబు ద్రుతం'బనకున్నను 'నువర్ణంబు ద్రుతం' బనియేఁ జెప్ప నగును గదా? 'కను' ఇత్యాదుల లోని నువర్ణమే ద్రుత మని భావించునెడల తానుసేనలతో పాటు కను, చను, ప్రభృతులను గూడ ద్రుతప్రకృతికములపట్టికలోఁ ద్రుతప్రకృతికముగ నిర్దేశించినదై యుండు నని యూహించుటయు దోసముగాదు. కాని ఆం. వ్యా. వి. అనినట్టిదే యభిప్రాయముతో 'కను'లోని నును కూడ ద్రుతము గాదన్నట్లు. లేనిచో తానుసేనలవలె కనుచనులను గూడ ద్రుతప్రకృతికములపట్టికలోఁ జేర్చియే యుండెడివాఁడు (28) అనుటచేఁ గాని కాకున్నచో ద్రుత మను నభిప్రాయము సిద్ధాంతమును ననుసరించి వ్యాఖ్యానించుచున్నది. అందుకే వ్యాఖ్యలో నకారంబు ద్రుతం బనుట సమన్వయింపఁబడలే దనవలసియున్నది.

కాని నియమమును ననుసరించియు ఆం. వ్యా. వి. అభిప్రాయము నాధారముగా నిట్లు హింపవచ్చును. 'కను, చను' అనువానిలో ని

ణువర్ణము ద్రుత మని సూరి యభిప్రాయమని యనుట సమంజసము కాదు. క్వాచిత్కముగ నైనను కందోయి-కన్దోయి లను ద్రుతకార్యముల నుదాహరించినసూరిమతమున (అం. వ్యా. వి. 287) నిచ్చట ణువర్ణమే ద్రుత మనునభిప్రాయ మున్నచో పాడెను గంధర్వుండు, వచ్చెను ధాత్రీపతి యనుచోటులందువలె (కందోయి, యనుస్థలమునను) కను - దోయి అని ణువర్ణమునే మార్పియుండెడివాఁ డనుటలో సంశయ మక్కఱ లేదు. కన్-దోయి అని పొల్లునకార మేల చూపెను? అనఁగా శబ్దగతనకారము ద్రుతమే యని నిర్ణయింపవలసియున్నను నిట ణువర్ణమునందలి యుత్వము లోపించినపిదప మిగిలిననకారమే ద్రుతము గాని కను, చను అనుకృతిగా నుత్వసహిత మైనప్పు డది ద్రుతము గా దన్నమాట. ఇది 'శబ్దగతనకారము ద్రుతమా' యనుస్థలమున విపులముగా గమనింతము. కాఁగాఁ గన్వాదులలో ణువర్ణము ద్రుతము గాదు. ఉత్వము లోపించినపిదప నున్ననకారపుఁబొల్లుమాత్రమే ద్రుతము. ఇందుకయి 'నకారంబు ద్రుతం' బనుట యొప్పును. 'ణువర్ణంబు ద్రుతం' బని సూత్రించునెడల 'కను' లోని ణువర్ణమునకు ద్రుతత్వము సిద్ధింపఁగల దేమో కాని యందలి స్వరము లోపింపఁగా మిగిలిననకారము ద్రుత మెట్లగును? 'కను' అను దానిలోనిణువర్ణము ద్రుతమే కాదు గదా. ప్రథమాంతమవుటంబట్టి చేను, మ్రాను, ఇత్యాదులందువలె నీణువర్ణము ద్రుతము కాదు. మఱి యం దుత్వము లోపించినను నకారము ద్రుత మగుట యెట్లు? కనుప్రభృతులలో ణువర్ణము ద్రుతము కాకపోవుటం జేసియే ప్రథమాంతము లైన నేను తానులవలె వీనిని ప్రత్యేకముగా ద్రు. ప్ర. లోఁ బరిగణింపలేదు. అట్లు చేర్కొనకుండుటంజేసి యివి కళలే యవుచున్నవి. అయ్యు స్వరలోపానంతరము నకారము ద్రుత మని భావించియున్న నయ్యదియుఁ బరిగ్రహింపఁబడుటకు 'నకారంబు ద్రుతం' బని చేర్కొన్నట్లు

చెప్పుచో నడుమ నది గొంతయేని సమన్వయింపఁగలదు. నువర్ణము ద్రుత మన్న 'నేకదేశవికృత మనన్యవ'త్తని నువర్ణమున కిత్వమైనను నాయుకారేకారములు లోపించినను 'ను'వర్ణమునుండి సిద్ధించిన 'ని, న్' అనునవి ద్రుతములు గాఁగలవు. నకారము ద్రుత మన్నను (నకారమునుండి నినులు సాధింపఁబడ లేవు గావున) నినులు ద్రుతములయ్యెడు నవకాశము లేదు. కాఁగా ద్రుతము కానిను(ని?) వర్ణము స్వరము లోపించినపిదప నకారము కొన్నియెడల ద్రుత మగుటను గూడ నుద్దేశించి నకారంబు ద్రుతం బనియుండవచ్చును.

కాని సూరి యిదే యభిప్రాయముతో నిట్లు చెప్పె నని యూహించుటయు సమంజసముగాఁ గానరాకున్నది. ఒకవేళ యతఁడు 'కన్' ప్రభృతులలో నుత్వలోపానంతరము నకారము ద్రుతమే యని భావించియున్న నయ్యది ప్రయోజనవంతము కాదనియే గుర్తింప వలసియున్న దని పైని స్పష్టమగు.

నకారంబు ద్రుతం బని సామాన్యముగాఁ జెప్పినను ద్రుతము నిరూపించునది పనునాతిసూత్రమే యనుకొంటిమి. దీనివలననే ప్రామాను మీఁదను ఇత్యాదులందలి నువర్ణము ద్రుతము గాదనియు స్పష్టము. అట్టియెడల నిట 'నువర్ణంబు ద్రుతం' బనియే సూత్రించినప్పటికిని (ద్రుతప్రకృతికములలో కన్, ఇత్యాదిగాఁ జూపకున్నను) నన్నయ కన్నడశాస్త్రమునద్ద కన్ - దోయి యని యుదాహరించినసామ్యము ననుసరించి యట నట్టిచోట్ల (ని) నువర్ణము ద్రుతము గాదనియు నందు స్వరము లోపించునపుడే ద్రుత మగు ననియు గుర్తింప నవకాశ మున్నది. నిజమునకు 'నకారంబు ద్రుతం' బని సూత్రించినంతమాత్రమున కన్ ప్రభృతులలో స్వరలోపానంతరము నకారము ద్రుత మగు నన్న యర్థము ప్రస్తుతసూత్రము ననుసరించి గాని లేదా ద్రుతప్రకృతికముల ను వివరించినస్థలము ననుసరించి గాని స్పష్టము గాదు. ఇంక 'కన్-దోయి'

యని యుదాహరించినస్థలము ననుసరించి యీ యుదాహరణము [illegible]ము చేసికొనవలసియున్నది. నకారంబు ప్లుతం బగ్నే లేదా స్వరంబు ప్లుతం బగ్నను కన్ ప్రభృతులలో బొల్లకారము మాత్రమే ప్లుత మగు నను వాక్య మాస్థలమునందలి కృష్ణాచార్యులవారు [illegible] యున్నపుడు నకారంబు ప్లుతం బగునే? అంతేకాకుండ [illegible] వంత మవ్వుచున్నట్టి స్వరంబు ప్లుతం బగుటయే [illegible]. నాన్వయ నకారంబు ప్లుతం బగుటలో బైమీ ప్రాయమే (కన్ ప్రభృతు లలో బొల్లకారము ప్లుతమని) సూత్రకారుని యభిప్రాయము [illegible] [illegible]

[illegible] స్వరంబు ప్లుతం బగ్న సూత్రమునకు (ఉదా [illegible]) [illegible] బరాంతేతర [illegible]ములం దున్నదియు) [illegible], [illegible], [illegible] [illegible]మున్న స్వరము ప్లుతమే యనుటకు [illegible] [illegible] నెక్కడిదన్నను ప్లుత మగు నన్న యంశము ద్వితీయము [illegible] పదము [illegible]తరువాతి సూత్రము ననుసరించియే గ్రహింపవలసియున్నది. [illegible] స్వరంబు ప్లుత మన్నను స్వరము ప్లుత మన్నను నీవిషయ మ్ము [illegible] ప్రయోజనము సమానమే. అయిన నెక్కడినకారము ప్లుత మగు నన్న యంశము తో పాటు [illegible] ప్లుత మగు నన్న యంశము [illegible] తరువాత సూత్రమునందియే గ్రహింపవలెను [illegible] [illegible]మెంచనేమో [illegible] ప్లుతాంతము [illegible] సూత్రము [illegible] ప్లుత ప్రకృతికముల [illegible] [illegible] [illegible]ము (ని) వర్ణములుగా సాధించుటం జేసి [illegible] ప్లుతము. [illegible] తత్త్వాంతములు మొ॥ [illegible] జివరనున్న దే ప్లుత మని చెప్పుటతో పాటు నకార [illegible] [illegible] తరువాతి సూత్రమునందియే తెలియవచ్చును.

అట్లుగా నకారంబు ప్లుతం బనుసూత్రము సాధారణముగా నకారమును ప్లుత మని చెప్పుచుండగా ప్లుతాంతము [illegible]పదము

లను సూత్రమాశ్రిత మెక్కడిదో యెట్టిదో దానియందలియనాధారణత్వమును నిరూపించుచున్న దని చెప్పవలసియుండును. ఇందనౌచిత్యము లే దనవచ్చును.

'నువర్ణంబు ప్లుతం' బని సూత్రించినను కన్యాయములోని నువర్ణము ప్లుతము కాకుండుట యనునంశము సిద్ధించుచుండగాను నెక్కడెక్కడి నువర్ణము ప్లుతమో స్పష్ట మగుటుండగాను ప్లుతప్రకృతికములను నిరూపింపవలసినదే. అప్పుడే కన్ప్రకృతులను వత్రె ప్రభృతులలోఁ జెప్పి యుదాహరించుచో నువర్ణము ప్లుత మన్నను నకారము ప్లుత మగుట సిద్ధింపఁగలదు. నువర్ణము ప్లుత మనుటలో నింకఁ గొంత స్పష్టత యధికము. అందువలన సూరి యట్లేల చెప్పలేదో?

ప్రత్యయాగమాద్యవయవాత్మకమై యుత్పత్తిసిద్ధమైన నకారము ప్లుత మని నిర్ణయించిన ప్రౌఢవ్యాకర్తయు 'నకారం బనాధారంబు ప్లుతం' బనియే పేర్కొనుట గమనార్హము. వివరణమునఁ జెప్పిన యాయంశమునే సూత్రమున నేల చెప్పలేదు? చిం. 'ప్లుతాఖ్యాః' అన్నది గావునను జిం. అభిప్రాయము సైతము ప్లుతము నువర్ణమే యని చెప్పఁదలఁచియుండుటచేతను ప్రౌఢవ్యాకర్త నకారం బనాధారంబని గాని సూత్రించె నని గుర్తింపవచ్చును. అట్టియభిప్రాయమే సూరికి సైతము గల దనియు 'నకారంబు ప్లుతం బను నియమములే చెప్పె ననియు గ్రహింపఁదగునే కద. 'ప్లుతాఖ్యాః' అనుదాని కనువాదమే యగుఁ గాక నకారంబు ప్లుతం బనుసూరికి తేటయము. ఇది నకారసామాన్యమునే ప్లుతముగాఁ జెప్పుచున్నను సాత్పత్తికత్వ మనుటయును (ప్రత్యయాద్యాత్మకమై యుండుటయు నను) విశేషణము గలిగిననకారమే ప్లుత మన్నయభిప్రాయమును 'ప్లుతాంతము లైన' అనుసూత్రముచే సూరి వ్యక్తము చేసెను. అదియే. చిం. ప్లుతము

వనియు ద్రుతాఖ్యోన్యనః అన్న చిం. లక్షణమునందు పైతి విభక్తి పదములందుండి నున్న నకారమే ద్రుత మనియు నకార మన సాధారణ మైన నకార మెల్ల గ్రహింపరా దనియు సూరి సూచించె నన్నమాట. సూరి సూత్రవివరణములనుబట్టి తదభిప్రాయమును ప్రౌఢవ్యాకర్త వాచ్యముగాఁ జెప్పె నని గ్రహింపఁదగును. కాఁగా సిద్ధాంతితే యున్న చిం. లో 'ద్రుతాఖ్యోన్యనః' అనునది సమన్వయింపఁబడునటు డాసూత్ర మెట్లు చెప్పఁదగును గదా. చిం. 'ద్రుతాఖ్యోన్యనః' అను చుండఁగా నువర్ణంబు ద్రుతం బని సూరి కాని 'ప్రత్యయాగమాన్వయం బగు నువర్ణంబు ద్రుతం బని ప్రౌఢవ్యాకర్త కాని చెప్పువోఁ జిం. అభి ప్రాయము సరి కా దని నవరించిన ట్లవును. అటుగాఁ జిం. పొల్లు నకారము మాత్రమే ద్రుత మని చెప్పె నని యది సరి గా దనియు నువర్ణమే ద్రుత మని చెప్పవలె ననియుఁ జెప్పుట వీరియభిప్రాయ మనవలయును. అట్లు గాకుండుటకే బాలప్రౌఢవ్యాకర్త లిద్ద రును 'నకారం' శబ్దమును విడువలే దని గ్రహింపఁదగును. ద్రుతప్రకృతి కములందు ద్రుతము ననుసరించి ద్రుతస్వరూపమును గ్రహింపవలయు ననియు నందువలనఁ జిం. లోను 'ద్రుతాఖ్యోన్యనః' అన్నచో ద్రుతము స్వరూపమును ద్రుతప్రకృతికములనుండి గ్రహింపఁదగు నని యు సూరి లక్ష్యప్రమాణానికి ననుసరించి గ్రహింపఁదగు.

అయిన బాలవ్యాకరణమున సూరి ద్రుతప్రకృతికములందలి ద్రుతమును నువర్ణముగా నిర్ణయించియుండెనో గావున ద్రుతము [illegible] విశిష్ట మగు నకారముగా గ్రహింపవచ్చును. పూర్వకవుల [illegible] రీతి లక్ష్యములనుబట్టియు గ్రహింపవచ్చును. కాని చిం. లో నట్లు గ్రహిం చుట కెందు ద్రుతప్రకృతికములద్రుతము ప్రత్యేకముగాఁ జెప్పఁబడుట గాని లక్ష్యములను జూపుట కాని లేదు గదా. అది యెట్లు గుర్తింప వలెను? అని యనుమానము గలుగును.

ఆ ద్రుతము ప్రత్యేకముగా విధింపఁబడకున్నను ప్రయోగాను సారముగ స్వీకరింపవలె. 'అన్యద్రుతప్రకృతయః' యనుదానిచేత సాధించినను ప్రయోగానుసారముగ గ్రహింపవలె. ప్రయోగముం తో నిమిత్తము పెట్టుకొననిచో నయ్యది యసలు ద్రుతప్రకృతికమే యను టెట్లు? కళలు వన్నియు స్పష్టముగాఁ బరిగణింపకుండ 'నాచ్ఛి ద్రుతప్రకృతి కళా' యనుకొంటి మాత్రశబ్దముచేతఁ బరిగ్రహింపఁబడి కళ నా వని నమ్మిక యేల? ప్రయోగానుసారముగాఁ గళగా నున్నదాని నాద్య శబ్దముచే గ్రహింపవలె నన్నఁ గానుండుటకు నదిగా ద్రుతాంత మగు టనుగూడఁ బ్రయోగానుసారముగనే నిర్ణయింపవలసియున్నది కదా. అట్టిచో నన్నయాదుల కవు లెల్లరు ద్రుతము నని (న్) స్వేచ్ఛానుసారముతోఁ బ్రయోగించుట సంతసముండదే గమనించి యున్నారము కదా. కానఁ బ్రయోగానుసారముగా గ్రహించినను లేదా తనంతనే యుండగా నన్యోన్యానుగ్రహముచేతఁ జేసికొన్నను నాయాయెడలను, కవిప్రయోగము లను జేసికొనవలయు ననుట యుక్తమే కదా. మరి దానిని ప్రత్యేకముగా విధింపఁగాఁ జింతామణియం దది ప్రయోగానుసారముగా గ్రహింపఁబడియున్న దంతే భేదము. ఈ యుదాహరణములచే విశదమగుచుట యొట్లన్నదియుఁ జూడఁదగును.

ఉక్తమైకవచనాంతములు ద్రు. ప్ర. లనుటలో విప్రతిపత్తి లేదు గదా. 'ఉత్వాంతు తౌ న కాలా స్యాతాం సుప్తిఙ్యోః త్వమైకవచనాంతా'న్మని చిం. ఇట్టి సూత్రసిద్ధమైన కార్యము నే విధించుచును 'భూతానుతాం పరేషా మి'త్యని యుత్వముతో ఘటించుచిని ఇతరాన్యను లను సాధించుటయు గమనార్హము. ఇవి ద్రుతప్రకృతికములే గావు యీవిధించిన న(ని)వర్ణము ద్రుతము గాకేని యనుట యుక్తమా? ఉత్వలోపము లేనిదే ద్రుతము గా దన్న ఉత్వయుతమైనదన్నను నయ్యది కళ యగునా? ఉక్తమైకవచనాంతములు ద్రు. ప్ర. లగుట

వికల్ప మనవలయునా? ఇది యసంగతము. అట్టిచోటులం బొల్లునకారము మాత్రమే విధించికొన్న నొకప్పుడు కళయు నింకొకప్పుడు ప్లు.ప్ర.ను గావుట తప్పును గదా. ఉత్వలోపానంతరమే ప్లుత మగు ననుటకు హేతువు పొల్లనకారమే ప్లుత మనుట తప్ప వేఱొకటి కాదు. సూరి లక్ష్యములను బ్రదర్శించకున్న నాతని గ్రంథమునను రాముని, కొలుతురు ఇత్యాదులందు స్వరలోపము చేయనిదే యయ్యది ప్లుతము కాదని చెప్పక తప్పదా? సూరిమతమున లక్ష్యములకు నుదాహృతము ప్లుతముగాం జెప్పుచున్న వన్నం జిం., వి.వి.లయందు సంశ్లేషాదివిధానములు ప్లుతము స్వరయుక్తము మనుటను జెప్పుచున్న వని గ్రహింపనగుచున్నది గదా. నకారంబు ప్లుతం బని సూత్రించిన సూరి యుక్తమైన వచనముగా నుత్వవిశిష్టనకారము చెప్పంగా లేదు. [illegible] ప్లుతమవుట యెట్లు గుర్తింపబడినదో యన్నచో చిం. లోను గుర్తింపదగి యున్నది. బాల.లో నవసరము గాని స్వరూపము చిం.లో నేల? అట లక్ష్యలక్ష్యము లాయంశమునకు నాధారములు గాంగా లక్ష్యములు లేనిచిం., వి. వి. లయందు (ప్రధాన మనందగిన) లక్షణములే యుక్తి నయియున్నవి.

ఇట్లు ఘటింతును ఘటించితిని అనుచోట ననిష్టములు ప్లుతములుగాం జిం. చిన్నయసూరి ముందే శేరొక్కనిట్లయినది. 'ఆత్మస్మదోర్వైనై వైతే' యనునది సూత్రాల [illegible] జ్ఞాపితము చేయు. అటం జిం. సూత్రమున దేశ్యాంతస్వ[illegible] ప్లోన్నమూ, ఇత్యాదిగా నుదాహృతమునే సిద్ధించినది. '[illegible] ద్వావ్యాదేకత్వ ఇతో నిష్, పరేషాం తు [illegible]' త్తని చిం. సాధించిన, కనని, భర్తుడను అనుకీర్తిరూపము లలో నిపులు ప్లుతములే యనక తప్పదు. స్వరలోపప్రసక్తి చిన్నయమతమున వలెనె యిట ననవసర మనక తప్పదు. ఇట్లు చిం.లో ప్లుతమును శేరొక్కన్న

రూపాయయుక్తప్రయోగములలో నినువర్ణములుగా సాధించుట ననుసరించియు ను నితరస్థలములందు ద్రుతప్రకృతికములచివరిద్రుతమును 'అన్యో'యను సూత్రమునఁ జేసినసంధి కెట్లు చేర్చుకొన్నను బ్రయోగానుగుణముగా నినువర్ణములుగా గ్రహింపవలసియున్నట్లు చెప్పవలె. కాఁగాఁ జిం లోనే చిన్నయసూరిమతమునవలెనె ను(ని)ద్రుతముగాఁ జెప్పఁబడి యున్నది. ద్రుతమునకుఁ జెప్పినసంశ్లేషాదికార్యములు నీయంశమును స్పష్టము చేయుచున్నవి. చిం. చెప్పినచోట్లమాత్రమే నినులు ద్రుతములు గాని యితరస్థలములందుఁ బొల్లునకారమే యుండవలె నని చెప్పుటయు సక్రమము కాదు గదా.

ఇట్లు సూరిమతమునవలెనె చిం. మతమునను ద్రుతమునువర్ణమె యగు. అట్లయెడఁ జిం. ద్రుతాంత్యోనః అనక 'నః' అనుటేల ? సూరి ప్రభృతులు నకారం బనుట చిం. కనుగుణముగ నకారము ద్రుతోత్కృష్టమున్న చిం. మతమునను నువర్ణము ద్రుత మని సమన్వయించుట కాధారము కల్పించుటయు నుద్దేశించి యనుకొందుము గదా. ద్రుతమునువర్ణ మని భావించియున్న ననలు మొట్టమొదటఁ జిం. కర్త యేల ద్రుతాంత్యోనః అనక 'నః' అని చేర్కొనెను. దానిని సమన్వయించుచోఁ బ్రౌఢవ్యాకర్త ద్రుతమునకు స్థిరత్వసిద్ధికై యును చేర్కొనెను. అటఁ బ్రౌఢవ్యాకరణవ్యాఖ్యాతలవివిధాభిప్రాయములు గ్రంథాంతరమునఁ బరిశీలింపఁబడినవి. (తి. శే.)

ఇటఁ జింతామణి నిర్వాహణమునకును జిన్నయ ప్రకారమునకు భేదము గలదు. ద్రుత నైసర్గికారము నుసిక్ అనుపాఠమునకు నాదృశుచోట్లసంధి సమాప్రవిష్టము. ఇందు 'న్', అనునది 'ను' ఆలో స్వరలోపము చే నేర్పడిన దనుకొందము. నువర్ణము ద్రుత మె. మిగిలినది నిపర్ణము. చిన్నయ పొల్లునిలను నవర్ణమునే చేర్కొని యుంచెలిని. తెలుగున కిద్దము చెప్పి నిపాతరూపమును సాధించెను.

ప్రత్యేకముగా నివర్ణమును నువర్ణముతో సంబంధము చేసెడిగా సిధించుట యెచ్చటను బాల. లో లేదు. కాఁగా నువర్ణము ద్రుతమున్నను దానియందు దిత్వము చెప్పి సాధించిన నివర్ణమును నినుఁడుఁను స్వరము లోపించుట ద్వారాన సాధించిన పోల్లు నకారమును ద్రుతములవును గాని భిన్నములు గావు. ఉత్వవిశిష్టంబయిన నకారంబు ద్రుతం బని నిర్వచించిన ప్రౌఢవ్యాకరణాంతమునను ని,న్ లకు ద్రుతత్వసిద్ధి యున్నది కదా. కాఁగా నేకదేశవికృత మనన్యవ త్తన్యాయము ననుసరించి నువర్ణమునుండి సిద్ధము లయిన 'నిన్' లకు ద్రుతసంజ్ఞ నిలిచియే యుండును. వ్యాఖ్యలవారు పదాంత నువర్ణంబు ద్రుతం బని చెప్పినట్టి స్థలము నిట్టిదే.

చింతామణి 'భూతానుతాంతకేషామి' సూత్రమున నుత్వమైకవచనముగాఁ జెప్పినవర్ణమునందు ద్విత్వమున కిత్వము చెప్పుచు సూరివలెన సాధించెను. కాని 'అస్మద్యుష్మదాద్యాన్యదేశత్వే ఇతో నిః' యనుచో సూత్రము నివర్ణమును బ్రత్యేకముగాఁ జెప్పెను. పరేషాంతు ధర్మోక్తస్త్యనువ్యక్తమువ స్త్రసక్తిగా నీ నిః యనువానిని భూతద్దమునందువలె నవు నని చెప్పినవాఁడు గాఁడు. సూరి సముచ్చయం సంకేతమములుగాఁ జెప్పి 'ఇకారంబుమీఁద' యనుసూత్రముచే నుత్వమునకిత్వము సాధించెను. చింతామణియందు దీర్ఘకద్ధతి యంట లేదు. దీనింబట్టి చింతామణి 'ని' ద్రుతమును నువర్ణముతో సంబంధము లేనిదానిగాఁ జెప్పుట గలదు. ఇది యాధారముగా అన్య యనుసూత్రముచే నవు (లేదా ప్రయోగానుసారముగాఁ జేసి) ద్రుతము నైతము ప్రయోగానుసారముగా నువర్ణమును నివర్ణము నై యుండు నని గ్రహించుటకవకాశ మేర్పడుచున్నది. రాములను రామునిచేతను ఇత్యాదులందు నువర్ణము చేరఁగా రామునిని రామునికిని మున్నగుచోట్ల నివర్ణము దుర్లితముగాఁ జేయను. నువర్ణమునందు ద్విత్వమున కిత్వము చెప్పుట

ద్వారాననే నిస్సరూపము సాధింపవలె నని చింతామణి యెంచి యుండలేదు. సూరివలె నట్లు తలంచియున్న 'భూతాదుతాం పరేషామి' త్యని భూతాద్యర్థములు మాత్రమే చెప్పునా? 'అస్మద్యుష్మదాద్యచ్చాత్' త్యనుచోఁ గూడఁ జెప్పదా! అట్లే ద్రుతప్రకృతికములతుదినువర్ణమును గూడఁ జెప్పి యిత్వమును సాధించునే గదా. రాముని వారికిని ఇత్యాదులం దట్టిత్వము సాధింపలేదు గావున చిం. మతమునఁ బొల్లునకారమే ద్రుత మని నిశ్చయించుట ప్రయోగవిరుద్ధ మవుటయే గాక చింతామణియందే యాయాయిలక్షణముల కనుగుణము గాదు. ఇంకి కొలుతును కొలిచితిని ఇత్యాదులలో నునివర్ణములు ద్రుతములు గాన రామునిన్ రామునిన్ అనుకీర్తిస్థలములఁ బొల్లనకారముమాత్రమే ద్రుత మని చెప్పుటయు సక్రమముగా నుండదు.

సమాసమును సామాన్యమును జిం., వి. సి. కూడఁ జేర్చాన్నసి. సూరి యితము నతె ఇట సంవర్ణము నాగమము చేయుచో చిగుమనుగయును సకాలిక స్వత్వము రూపము లీవ్యాకరణముచే సిద్ధించుచున్నవి. 'ఇత్యం ప్రశ్లేషతా' యనుపాఠము స్వత్వాను వారింప నవసరమై యున్నది. స్వత్వమును ను(ని)వర్ణముగాఁ జూపిన య ... బాలపత్రి సమాసమున ద్రుతమునకు స్వత్వము లేకుండుటను స్పష్టము చేసెను. కాని ... 'స్వత్వం ప్రశ్లేషతా ... స్నమానేన ప్రయోగితే' ... పాఠమును జూపించుట ననుసరించుయు తద్విధానము ... ప్రథమకు ... గనుక ... ము. ఇట్టి ... ల సమాసము ... జెప్పు ... సామాన్యము ... ముట్టించెడి ... కావున ... భావింపవలెను. ... మాత్రమే యాగమముగాఁ జేయుడు గావున ... స్వత్వము 'ను' రూపముతో నుండుట ... యుండదు గావున స్వత్వమును ప్రత్యేకముగా నిషేధింపనక్కరయుండదు ... లేక ...

దనియు నందులకే చింతామణియు నిషేధింపలేదనియు గుర్తింప వచ్చును. తలంబ్రా లనురీతి యులుక్సమాసములు చిం. ప్రస్తావింపలేదు గావునను వి. వి. 'సమాసే చ శబ్దా నో బిన్దుః' అని బింపువును మాత్రము శేర్కొనుట ననుసరించియుఁ దలఁబ్రా లనురీతిసంశ్లిష్ట రూపములతోపాటు తలబ్రాలనురీతి సంశ్లిష్టరూపములును వాడఁబడినట్లు గుర్తింపవచ్చును.

ఇట్లు చిం. (వి. వి.) సూరివలె సమాసమున ద్రుతత్వము నపేక్షింపకుండుటయు సముచితముగా గుర్తింపవచ్చును.

ఇట్టియెడల ను-ని-వర్ణములవలెనే చిం.లో నకారాంతములయందును ప్రత్యేకముగా ద్రుతముగాఁ బరిగణింపఁబడియున్నది. ఇయ్యది న(ని) వర్ణమునుండి స్వరలోపముచే నేర్పడియున్నది గావున గావున దీని ద్రుతత్వమును ప్రత్యేకముగా గుర్తింపవలసియున్నది. రామునకు రామునిని అనురీతిస్థలములందును 'ను, ని' వర్ణములు ప్రత్యేకముగా ద్రుతము లయినట్లే యిట్టి మార్గమునఁ గలుగు బొల్లునకారము సైతము ప్రత్యేకముగ ద్రుతముగ నెన్నవలసియున్నది. కాని 'ను,ని,న్' అనునవి మూఁడును వేర్వే ఱవస్థలయందును ద్రుతము లగుట ననుసరించియు నవర్ణంబు ద్రుతం బిత్యాదిగా సూత్రింపక 'నకారంబు ద్రుతం' బని సాధారణముగనే సూత్రించియుండుటకు నవకాశ మేర్పడు చున్న దనియుఁ జెప్పఁదగియున్నది.

కాఁగాఁ జింతామణియందు నువర్ణమే ద్రుత మన వీలులేదు. 'న్'వర్ణమును గొన్నియెడలఁ గారకపుఁబొల్లును 'ను' వర్ణమునుండి సాధింపఁబడక నువర్ణమువలెనే ప్రత్యేకముగా ద్రుతముగా గుర్తింపఁ బడియున్న దవుటచే నువర్ణము ద్రుతమని చిం. సూత్రించినచో నందు ని,న్ వర్ణములు ద్రుతములుగా సిద్ధించు నవకాశము లేదు. అట్లే వారిని వారిన్ అనురీతిగా నివర్ణమునందలి యిత్వము లోపించుటచే నేర్పడిన

పొల్లు నకారమున్న తెలుగు ద్రుతము కాకుండఁ బోవును. కాఁగా బాల ప్రౌఢవ్యాకరణములలో నొకవేళ ద్రుతము నువర్ణమన్నను ని-న్‌లు ద్రుత మయ్యెడును గాని చింతామణియందు నివర్ణమును గొన్ని యెడల నకారమును ద్రుతములు గావు.

బాలవ్యాకరణ ప్రణాళికలో 'ను,ని,న్' అనునవి దాదాపుగా నెల్లయెడలను నువర్ణమునుండి సాధింపఁబడి తద్వికృతములే యయి యుండఁగాఁ జింతామణి మతమున నిది కొన్నియెడల నువర్ణమునుండి యేర్పడినదిగా నున్నను (చేయుదును చేసితిని చేయుదున్ చేసితిన్) నొకదానిలో నొకటికి సంబంధము లేకుండఁగా కూడ ద్రుతము లవుట కలిమిచేఁ 'ద్రుతాఖ్యో నః' అనుటలో నింకను గొంతయధికముగా హేతువు లెన్నఁదగియున్నవి.

నువర్ణమును నివర్ణమును నకారమును ప్రత్యేకముగాను నొకదానినుండి యొకటి పుట్టినవియును ద్రుతములయి యుండఁగ నేకైక-దానిని గాని ద్రుతముగా నిర్ణయించి చెప్పరామినిబట్టియు మూఁడింటి సామాన్యముగా నున్నట్టి నకార మవ్వుటనుబట్టియు 'ద్రుతాఖ్యో నః' అనె సూత్రము కూడ నవాంతరసృష్టివలన సిద్ధించునంశముగా నెన్నఁదగును. అట్టియెడ నాయా యెడల ద్రుతప్రకృతికత్వము ననుసరించియే యీమూఁడింటి మాత్రమే నకారము గ్రహింపవలసియున్నది. అట్లు గాక ను,ని,న్ వర్ణములు మూఁడింటిని వేర్వేరుగా నివి ద్రుతము లని చెప్పవలసియుండును. కాని యప్పుడు ను,ని,న్ వర్ణాంతములగు శబ్దము లెల్లను ద్రుతప్రకృతికము లగునా? కను, కాని, మిన్ ఇత్యాదులు ద్రుతప్రకృతికములు గావే. (అట్టి స్థలము నాయా ప్రత్యేకము లని యని చెప్పి ప్రయోగింపవలయు ననవసరమే కాఁగలదు.) అటుగాక ఏనిమిందలి ను,ని,న్‌లు ద్రుతములు గావు. ఇందుకై కళలో లేక గ్రం.ప్ర.లో ఏవి యో నిర్ణయింపవలె. అందు ద్రుతప్రకృతికములుగా

జెప్పఁబడినవానితుది నున్న వర్ణము ద్రుతమే యగును. దానివలననే నినులు ద్రుతము లగుటయు (నట్లే తత్స్వరలోపమున నేర్పడిన నకారము ద్రుత మగుటయు) సిద్ధ మగును. కావున నువర్ణమా-నివర్ణమా యను రీతి వివక్ష చేయక ద్రుతప్రకృతిక మెట్లును దీనికి నిరూపకము లై యున్నది గావున సాధారణముగా 'ద్రుతాఖ్యో నః' అని నకారము నే ద్రుతముగాఁ జెప్పుటకు జరిగిన దని చింతామణిమతమును గుర్తింపఁ దగును.

నువర్ణంబు ద్రుతం బని చెప్పుట కవకాశము సూరిమతముకంటెఁ జింతామణిమతమున నింకను దక్కువ యని గుర్తింపఁదగియున్నది.

ద్రుతసంజ్ఞావిధానము సామాన్యదృష్టితోఁ జెప్పి దానిస్వరూపమును ద్రుతప్రకృతికస్థలమున నియమించుటయే చింతామణి యభిప్రాయ మనియు దానినే సూరి యనుసరింపఁగాఁ దత్సూత్రమును బ్రౌఢవ్యాకర్త స్పష్టము చేయుచు 'నకారం బసాధారణంబు ద్రుతం' బని యట్లే సూత్రించె ననియు గ్రహింపఁదగు.

ఇంతకంటెను విశేష మైన యభిప్రాయము తత్కర్తలకుఁ గల దేమో స్పష్ట మగుట లేదు. నకారంబు ద్రుతం బనుటకు తద్వ్యాఖ్యాతలు వివరించినతీరును బ్రత్యేకవిశేషమును దెల్పుచుండుట లేదు. అది చూతము.

ప్రకాశికావ్యాఖ్య 'సామాన్యముగా నకార మని యిట్లు చెప్పి నను ప్రత్యయము నాగమము నవ్యయము నైననువర్ణమే ద్రుతసంజ్ఞ గలది (9 పుట) అని వివరించెను. సూత్రమునకు నీయర్థమునకు సంబంధము లేదనవచ్చు. ద్రుతప్రకృతికముల వివరణమునుబట్టి యీయర్థము సిద్ధించుచున్న దన్నఁ గొంత యుచితము. అయ్యు 'వలెను' మొదలగు చోట్ల నున్న నువర్ణము ప్రత్యయాగమావ్యయములం దేమను జేరమి ప్రత్యయాదిగాఁ జెప్పినయీవ్యాఖ్య యభిప్రాయమును సమగ్రముగా

నెన్నుటకు వీలు లేదు. ప్రౌఢవ్యాకరణానుగుణముగనే యీవ్యాఖ్య యి ట్లూహించిన దనవచ్చును. ఈవ్యాఖ్య యాగమాత్మక మయిన నువర్ణమునను వానిచేతను, చేయుచును మమ్మును అని యుదాహరించు టలోఁ బ్రౌఢవ్యాకరణానుసరణమే కావచ్చును. ప్రౌఢవ్యాకర్త దీని నాగమాత్మకనువర్ణముగాఁ బేర్కొనుట చిం. అనుగుణముగా సమర్థింపఁబడు. (ప్రౌ. శే.) కాని బాల. పక్షమున చేయుచును, మమ్మును' అనుచోట్ల నువర్ణము లాగమములు గావు. చువర్ణంబు ద్రుతాంతం బని 'చును' అన్నది మొత్తము ప్రత్యయముగానే బాల. చెప్పుచున్నది. సూరి 'తృతీయాదులకు నుగాగమం బగు' నని సూత్రించినవాఁ డగు టచే నాతనిమతము ననుసరించి ద్వితీయకు నుగాగమము లేదు. కావున మమ్మును అనుచోటనువర్ణము ద్వితీయావిభక్తియే గాని ద్వితీయ కైన యాగమము కాదు. కావున వీని నుదాహరింపరాదు.

చింతామణి 'ద్రుతాత్ప్రకృతో నః' అని చెప్పుటలో నుశబ్దమునందలి యుకార ముచ్చరింపఁబడకున్నను నకారమమాత్రమే విశిష్టం బైన నుశబ్దార్థమును జెప్పునని (8 పుట) యీవ్యాఖ్య యభిప్రాయపడినది. ఆగమత్వము నందది స్వార్థికమే కాని విశేషార్థము గలది గాదు. ఉత్వము పోయినను నర్థమునందే యుండు నని చెప్పవలె నన్న మాట. నకారంబు ద్రుతం బనుసూరిలక్షణమునను ప్రయోజన మింతే యని వ్యాఖ్యాతయభిప్రాయము గావచ్చును. కాని యీయర్థము ప్రసంగ మవసరముగాఁ దోఁచుట లేదు. ఉత్వము లోపించు నేమి? అసలు నువర్ణమే లోపించినను నర్థమున నష్ట ముండునా? వచ్చును వచ్చెన్ అనుచోట నర్థమా వచ్చె అన్నను నదియే యర్థము కాదా? నాస్వరకత్వమున సంశ్లేషవిధానముచే స్వరము లోపించుచుండు స్వరావసానపదకలాపమును స్వరలోప మగుచుండు నెప్పడిట్టికారణము మూల మైనను(ని)వర్ణములకంటె భిన్నార్థముల

నిచ్చునా? (చిలుక, చిల్క ఇత్యాదుల యెన్నింట స్వరలోపము లేదు.) రాములు, రాముల్ అనువానిలో స్వరలోపమే కాని లు లోపింపదు. అద్దానికి దీనితోఁ బోలిక లేదు. ఇట నువర్ణ మెల్ల లోపింపదు. అయిన స్థమునుగురించి కాక స్వరము లోపించినను నకారమునకు ద్రుతసంజ్ఞ యుండు నని వివరించుట స్పష్టతకే యైనను సంపరీక్షితమై యుండెడి దనిపించుచున్నది. అయినను నట్టిదానికిని 'ద్రుతాఖ్యో నః' అని (నకారంబు ద్రుతంబని కాని) చెప్పనక్కర లేదు. ద్రుతమైనను వర్ణమునందలి యుత్వము లోపింపఁగా మిగిలిన నకారము ద్రుతమగుటకై నకారము ద్రుత మగుట యసంగతము. నువర్ణము ద్రుతమన్న ను,న్,లు రెండును (నికూడ) ద్రుతములు గావు గాని నకార మన్న 'ను'కూడ నగుట యెట్లు? కావున 'నః' అనుటవలనఁ బ్రయోజనముగాఁ బ్రకాశిక చేసిన యూహ సరి కా దనక తీరదు.

వేటిశావ్యాఖ్యా కారు. సిద్ధాన్తాదుల ననుసరించి ను(ని)న్ లను నవే ద్రుతము అని సూరిమతమును స్పష్టముగా గుర్తించి 'నకారంబు ద్రుతంబు' అను సూత్రము ముత్వవిశిష్టమును బొల్లునకారమును నైన నకారమును బోధించునదిగా సూరి యెన్నె' (బా. సా. క. 16) నని నిర్ణయించెను. సూరి కిట్టియభిప్రాయము గల దేమో యనుట కాధారము లేకపోలేదు ద్రుతప్రకృతికముల నుదాహరించు స్థలములన్నింటఁ జివరఁ బొల్లునకారమునుమాత్రమే చూపెను. ఆయన నిట్లు చెప్పినను నాతఁడు విధించినది నువర్ణమునే. అట్టి నువర్ణమునే యుదాహరింపక పొల్లునకారమును జూపు టేల? అట ద్రుతమునందలి స్వరమునకు 'అవసానంబున ద్రుతస్వరంబుఁ గేపి' నను సూత్రముచేత లోపించిన దనవలె. ద్రుతాంతముల నుదాహరించువాఁడు ద్రుతమును స్వస్వముతోఁ జూపక స్వరలోపము చేసి చూపవలసిన యవసర మేమి? ఇట్లు చూపుట ననుసరించి యట నువర్ణమే విధింపఁబడిన నాను(ని)

వర్ణము ద్రుతము కాదని యనియు నంజలిస్వరమునకు లోప మైన పిదపనే పొల్లుకారము ద్రుత మగు ననియుఁ జెప్పవలెనా? మఱి పూర్ణచను గలుగ నని యొట్లు చూపె. ఇటనే 'తానునేనుచనంబులును' అని ద్రుతప్రకృతికములలో నువర్ణమునే చూపెనే. తానునేనులలో నువర్ణము ద్రుత మని యంగీకరించునప్పుడు నన్నయ యిట్లు సూత్రము నిర్దేశము చేయవలసినయవసర మేమి?

కాఁగా నువర్ణమున కంజలిస్వత్వము లోపించుటచే నేర్పడిన పొల్లునకారమునకు ద్రుతమంతే యని సూచించుట సూరియభిప్రాయమా? అనవచ్చును. కాని యందు విశేషము లేదు. ఉండినను నకారంబు ద్రుతం బని సూత్రింపనక్కఱలేదు. నువర్ణము ద్రుత మన్నను దానినుండి యేర్పడిన నకారము ద్రుతమగుట [illegible] గనే సిద్ధము. కావున నకారం బని సూత్రించుట [illegible] యని నిర్ణయింప వీలు లేదు. కేతనవ్యాకర్త చెప్పినట్లుగా '[illegible] నః' అనుట ద్రుతమునకు స్థిరత్వసిద్ధికై యనుటలోఁ [illegible] జైయభిప్రాయ మూహింపవచ్చును. ఉం. 'ను' వర్ణము [illegible] వర్ణమునుండి సాధింపఁబడిన (న్) లు [illegible] భావించుట గానవచ్చిన [illegible] జేం. [illegible] యము [illegible] వకాశము గలదు. కాని [illegible] వ్యాకరణ [illegible] గుణము. ([illegible] యభిప్రాయము ప్రాచీనవ్యాకర్తలకు లే దన్నను తప్పు గాఁ బోవచ్చును.) కాఁగాఁ [illegible] బాల వ్యాకరణమున [illegible] నిది గాదు.

ఇంకఁ బైని చెప్పినట్లు 'ద్రుతాఖ్యో నః' అన్న సూ.లో ద్రుతము నువర్ణ ముకారమును సూచించుటకై తదనుగుణముగ సూరి యిట్లు సూత్రించె నని యంగీకరించిన, నప్పు డిది యవాంతరభేదముగా

నెన్నఁబడును. అనఁగా న,వి,న్ అను మూఁడింట సమాసముగా నున్నది నకారమే కనుక దానిని వ్యక్తీకరించి చెప్పకొనుటయు నకార మనుటలో గమనింపఁదగు ననుట.

ఇంకను జేటికాభిప్రాయము కేవలము నిరాధారముగా దేమో యనుకొనువారము గల్గుటకు నింకొకయాధారము గన్పించును. సూరి 'స్వరపరకత్వమున నెల్లయెడల దాదాపు నియతముగనే ద్రుతమును బొల్లనకారముగనే చూపెను. అనఁగా ద్రుతస్వరమునకు స్వరపర కత్వమున లోపము గలుగుచున్న దన్నమాట. ఇట్టి ద్రుతస్వరలోపమునకు సూరి ప్రత్యేకవిధాన మేదియుఁ జేసియుండలేదు. 'అవసానంబున ద్రుతస్వరంబున లేని' యనుసూత్రము ద్రుతస్వరమునకు లోపము చెప్పుచున్నది. కాని యవ్యది యవసానమునందే విహితము. (సంశ్లేషముబట్టి ద్రుతస్వరమునకు లోపము చేసికొనవలసి యున్నది. కాని యవ్యదియు స్వరపరకత్వమునందే చెప్పఁబడినది.) కాఁగా స్వరపరకతలో ద్రుతస్వరలోప మెట్లు? అవసానంబునం దనుసూత్రమునం దలి బహుళపదముచే స్వరపరకత్వమునకు గట్టికార్యమును సంపాదించు కొనుట కవకాశ మున్నది. కాని సూరి యిట్టి సిద్ధాంతవిషయములను వివరించియున్నాఁడే కాని తాఁ లక్ష్యస్థలములఁ బ్రవర్తించిన ప్రస్తుత స్థితిని బ్రస్తావింపలేదు. అట్లని యిచ్చట ద్రుతస్వరలోపము సమర్థించెనా? రాముని యడిగెను ఉండెడిది యనుఁ జనుశ్రీతియాపరూపములు దప్పవు. నాకొఱకిచ్చె నిత్యాదులు సిద్ధింపవు గనుక ప్రమాదమును లేకపోలేదు. నాకొఱకును ఇచ్చె నని విభాగించిన ద్రుతమగు నువర్ణమునందలి యత్వమునకే సంధి రావలసియుండును. ఈనుగాగమముత్రుతీ బూరులకు విధింపఁబడిన దగుటం జేసి యుదాగమన్యాయమున విభక్త్యవయవమే యగును గావున నుకున్నందలి యుకారము విభక్త్యర్థక మగును. కావునఁ బ్రథమేతరవిభక్తులందుఁ జెప్పినాము ద్రుతమును

బట్టి యణాసంధిసిద్ధికిని ద్రుతమున స్వరము నుంచవలసియుఁ గావున లోపించు ననియుఁ జెప్ప వీలు లేదు. ఇంక నన్ను న్-అడిగె నన్న సామర్థ్యమునుబట్టి యత్వబలమువలన ద్రుతస్వరలోపము చేయవలసియుండును. స్వరపరకత్వమున దాదాపెల్ల యెడల నియతముగాఁ గన్పించు నీ లక్షణమును ప్రత్యేకముగాఁ జెప్పుటయో లేక యుదాహరణములందు ననుచో బహుళపదముచే సాధింపఁబడుటను స్పష్టముగాఁ జెప్పుటయో యుచితము కదా.

పైఁగా సూరిక్షెలాంతరమున 'నాచేతన్ - ప్రోవు' అనుకృతిగా హల్పరకత్వమునకు బొల్లకారము చూపుట గలదు. వచ్చెను గోవు లనుకృతిగా నాచేతను బ్రోవు అని ద్రుతము నిట సస్వరముగనే చూపవలె. అట్లు చూపుటవలన నష్టము లేదు. (అనఁగాఁ బొల్లుచూపుటలో ప్రయోజనము లేదు.) ఇట చేతాదివిభక్తులు లోపించుచున్నను నిత్యవిసమాసములే యగుటం జేసి 'సమాసంబునయందు ద్రుతంబునకు లోపం బగు' నను సూత్రము ననుసరించి లోపింపను గావున నా లోపించు ద్రుతము సవర్ణ మున్న నేమి? నకారమైన నేమి? ఆసమాసమున ద్రుతము లోపించుటకవకాశము లేనపుడు మాత్రము ద్రుతమును సవర్ణముగాఁ జూపుటవలన నిబ్బంది గల్గును. నాచేతను - ప్రోవు అనుచో విభక్తిపరమైనయుత్వమే కాల్లు గావున సంత్యవర్ణమునకు ననఁగా ద్రుతమునందలి యుత్వమునకే నా చేతని ప్రోవు అని కావలయును గదా. నాచేతన్ బ్రోవు అని పొల్లునకారము నే చూపిన నిత్వము నకారమునకే నా యుపదాదిస్వరసంధి జరిగి నాచేతి ప్రోవు అని కాఁగలదు. [నాయందును (అలి) కరుణ అనుకృతి నలిగాఁ గనుకలము నందే పక్షమునకును నిబ్బంది లేదు. ముందుగా ద్రుతమును స్వరసహితముగనే చూపినను అలిగాఁ గను నైనపిదప స్వరపరకత సిద్ధింప నది పొల్లునకార మవు. అట సంధి జరిగి యిష్టరూప మవు. అనఁగా సమా

నమున ప్రతిము లోపింప నవు భాసించుననుడే నాచేతన్-ప్రోపు అను కిళ్లకలయులందు ప్రతిమను వ్యంజనమాత్రముగఁ జూపుట ప్రయోజనవంతము గాఁగల దని గుర్తింపవచ్చును. కాని యీపద్ధతిలో విప్రకృయోగారవమునాట యిట్లుంచి సమాసమునఁ జెప్పి ప్రతిలోప మిాసమాసముఁ గూర్పుటకుఁ గారణ మేమి? చేతానుల కిల్బిషధానము (అందున కిల్బిషధానము) వలన సమాసము సంధిలి చేతానులు లోపింపవు గాక. ప్రమాణమునఁ జెప్పి సామాసికలోప మిటు గూర్పుటకుఁ గారణమేమి? లోపాభావమును సమస్య యందు టకై తెల్గుబాల్యపులకు జేస్పు నని యున్నవు. కాని దానివలనఁ బ్రయోజన మేమి? తెల్గుబాలు ఇత్యాదిగా న్యాయములందు నిల్పి యున్నట్లుగా నాచేతల్బో వసుకీతిగా సమ్మట (ప్రమాణము నిల్పియుం తునా?) ఇవి యుండవను మైనీపు వనుకుల సృష్టము. ప్రాధాన్యకీర్తి నష్టమ్యలుక్సమాసమును జెప్పి పనయోంబు నా వసుకీతిఁజూపెను. అతఁ డాయలుక్సమాసమున ప్రతిలోపమును ప్రత్యేకముగాఁ జెప్పి యుండ లేదు. ప్రతిస్వ సమ్మతి లుక్సంధిసమాసాదిచిం. లక్షణముచే సాధింపఁబడు నన్ని సట్టిదే యగు సూత్రమాత్రముచే నేఁ గాదు. ఎల్లయున్నములు ఎల్లకలమను ఇనులో లోపించని ప్రతిము నాచేతను ప్రోపు అను సమాసము లోపింప వనుటు నిరాధారము. కాని సమాసమం శ్రీప్రతి మొ ట్లున (అలుక్సమాస న ప్రోపు) లోపింపకతప్పదు. కావునఁ బోల్లు కాలము న జూపు టలోఁ నుతిస్కీ మైన ప్రయోజన ముద్దేశింపఁబడిన ట్లుఁ జెప్పుట కాధారము లేదు.

హాల్ప్రకృతలోని ప్రతిమను బొల్లుగాఁ జూపి నన నిటుఁ గూడ ప్రతిస్వరమునకు లోపమును జేసె నుపలె. స్వరపరకృతులయులలో ప్రతిస్వరలోపము చేయుటలోఁ బ్రయోజనము గల దనవచ్చును. హారిక యందిగ వసుకీతిరూపములు హారింపుట మొ॥ కాని యిట

హల్పరకతలో ప్రాకృతస్వర లోపము చేయుటవలనిప్రయోజన మేమి? సమానంబున [illegible] చుటకు స్వరము [illegible] అభ్యంతరమా?

ఇట [illegible] అనసాంబునం దను [illegible] తము చేతనే యుండవలె. అప్పరకత్వమున దాదాపు నియతముగను హల్పర త్వము [illegible] (పూ చెనుగలుచ అని [illegible]) స్వర లోపము [illegible] ప్రత్యేకముగా చెప్పబడలేదే స్పష్టతి యుండునే మా. అనసాంబున ప్రాకృతలోపము ప్రాకృతస్వరలోపము [illegible] రణముగనే బహుళముగను చెప్పవచ్చుం గదా! బహుళపదము నా [illegible] యుంచి ముట స్వరలోపము సాధించికొన్నను స్వరపరకస్థితియందు [illegible] బ్రయోజనము లేదు. అట్టియెడ స్వరలోపము చేయ నేల? (ఇట్టే ప్రాకృతప్రకృతికముగ నిరూపించు [illegible] 'నన్నన్' అనుటేఁగాం బొల్లు [illegible]) [illegible] ప్రాకృతముచే స్వరలోప [illegible] [illegible] వేమో [illegible] సహజముగ [illegible]. అట్లా [illegible] (ని) [illegible] నిట్లు పొల్లునకారముగ [illegible] ప్రత్యేకముగా [illegible] సూచించుట సూరియభిప్రాయ ము గదా? [illegible] [illegible] బొల్లు [illegible] చేసికొనవచ్చు నేమో, [illegible] వచ్చిన నా చేలక [illegible] యభిప్రాయమై [illegible]? అట్టియెడ నా చేసి [illegible] ప్రయోజనము [illegible] ప్రసంగ ము [illegible]. ఇదే [illegible] ప్రాకృతప్రకృతికము [illegible] దాహరించి [illegible] లలో [illegible] బొల్లునకారమే [illegible] [illegible] వలెనియుండును. అటు [illegible] సమాసమున [illegible] స్వరము [illegible] తేను.

కాని యీసమన్వయము సైతము సముచితము గాదు. ఉగా గమం బగు నెడచో నువర్ణముగుటతోపాటు నువర్ణము వచ్చునెల్ల స్థలములయందును నకారము సైతము వచ్చుట సంగతము గాదు. హారని ఇత్యాదులలో నిత్యమును జెప్పుటనుబట్టి యట సూత్రవిశిష్ట మగు నకారము రాక తప్పదు. ఇక నిదులయందలిస్వరలోపముచేతనే యీనకారము సాధింపబడియుండగా నట్టిప్రణాళికయే సూరి యనుస రించుట గుర్తింపబడియుండగా బొల్లనకారము వేఱ వచ్చు నను టకు వీలు లేదు. 'ను' నుండి 'ని'ని సాధించినట్లే నిదులనుండి నకార మును (ఇది నిదులయందలిదే కాని భిన్నస్థలమునది కాదు) సాధించుట సూరి యనుసరించిన ప్రణాళిక కనుగుణము. వచ్చెన్, వచ్చెదన్ అను రీతి ప్రత్యయస్థలములలో నువర్ణముతోపాటు పొల్లునకారము వచ్చు ననుట కెట్లును వీలు లేదు. కావున నట నువర్ణకమునందలిస్వరమే లోపించె ననక తప్పదు. తదనుగుణముగా నాచేతిన్ ఇత్యాదులందు సంగతము పొల్లునకారము ప్రకృతిస్వరలోపముచే నేర్పడిన దనుటయే యుచిత మని నిర్ణయింపబడును. (అనగా ప్రకృతిప్రత్యయవర్ణస్థల ముల నుదాహృతములందలి నకార మవసానప్రకృతిస్వరలోపముచే నగు నదే యని గ్రహింపవలె ననుట స్పష్టము.)

నువర్ణముతోపాటు పొల్లునకారముగూడ బ్రత్యేకముగా మరిత ముగా నంగీకరించునెడల వజ్ఞులవా రొక్కచో జేర్చినట్లు హల్పరకతలో సంశ్లేషవిధానము వ్యర్థమే యగును. పూచిన్ గలువ లనుకొనస్థలమున నువర్ణమునకును నకారమునకును బిందువు వచ్చు. రెండు ద్రుతములే గదా. పూచె గలువలు వచ్చె గోవు లనుకొనస్థల ముల నున్న ద్రుతము పొల్లునకారమే యనియుం జూచెను గలువలు, వచ్చెను గోవు లనుచోట్ల నున్న ద్రుతము నువర్ణ మనియుం జెప్ప గొనదగు. అట్టియెడల నిట సంశ్లేషస్థముగా జెప్పుచున్నవి సైతము

పక్షాంతరమున సూరిమతమున స్వత్వము లే యనఁబడియుండును గావున నీసంశ్లేషమును నిషేధింపవలసినయవసరమే లేదు.

ఇం తేల ? అవసానంబునందు ద్రుతస్వరంబునకు లోపము చెప్పుట ననుసరించియు నువర్ణముతోపాటు పొల్లునకారమును గూడఁ బ్రత్యేకముగా సూరి ద్రుతముగా నెంచె నని నిర్ణయించుట కుదుర దని స్పష్టము.

ఈకారణములనుబట్టియు సూరి ద్రుత మనఁగాఁ బొల్లునకారమే యని తలఁచి దానిస్వత్వముమాత్రము ను,ని అనురూపములతో నందు నని యహోబలపత్యాదులవలెఁ దలంచె ననుటకును వీలు లే దని గుర్తింపవచ్చును. ఇంకను నట్టిమొదల నాచేతన్ + ప్రోవనురీతిగాఁ బూచెన్ - కలువ లనియే విభాగించి ద్రుతస్వత్వమును బూచెను గలువ లనురీతిగాఁ జూపియుండెడివాఁడే కదా. తెలుఁగువ్యాకరణకర్త యిట్లే చూపియుంట గమనింపఁదగును.

కాఁగా సూరిమతమునఁ గేవలము నకారవ్యంజనమే ద్రుత మని గాని నువర్ణమును నకారవ్యంజనమును బ్రత్యేకముగా ద్రుతములే యని గాని నిర్ణయించుటకు వీలు లే దని గుర్తింపవచ్చును. కాన ద్రుతప్రకృతికవిభక్తులయందును నుదాహృతుల నెల్ల నవసానమున ద్రుతస్వరము లోపింపఁజేయుట ద్వారా నేర్పడినపొల్లునకారమునే సూరి చూపె నని గ్రహింపఁదగు. సంజ్ఞాపరిచ్ఛేదమునందే భేదమును జూపవలె ననియు నకారంబు ద్రుతం బనుదానితో ననుసరించు టకుఁగా నవసానద్రుతస్వరలోపమును జేసి చూపియుండవచ్చు. విశేషము గాకున్నను స్వరలోపానంతరము నువర్ణమునందలి నకారము ద్రుత మగుటను స్పష్టీకరించుటకును నిట్లు చూపియుండవలెను. ఇంక స్వరపరకత్వమున ద్రుతస్వరలోపమే యౌనని గాని ద్రుతముగాఁ బొల్లునకారమే నిల్చునని భావింపరాదు. స్వరలోపమును బ్రస్తావించిన

'అవసానంబునం' దను సూత్రము నవలీబవాలుశబ్దము న్మాత్రం... వి యని గుర్తింపఁదగును. అంతియ ముందు లక్ష్యములలం దెక్కింట నీయంశము ప్రసక్తమై యుంటనిశేషముగా గాక 'అవసానంబున' ననుసూత్రము నొండ్ల వివరించియుండరో దేవో.

నాచేరిన్ ప్రోషకుండో స్వరితోప నేల చేసె సన్నగి యీసూత్రము స్పష్టము గాఁట లేదు. ప్రయోజనమేమో యున్నో యేమేనుండునో మో పరిశీలింపవలె నని మాత్రమే యిప్పటికిఁ జెప్పవచ్చినది.

వెంట్రుములిగాఁ బ సూరిమతమున నువర్ణమే ద్రుతమనియు (నువర్ణమునుండి యీూపస్వాకృతిచే నేర్పడిన ని, న్, లనుమాత్రమే ద్రుతము లగుననియు) ద్రుతమును బోల్లనకారముగాఁ జూపియుండుట వల్ల ద్రుతస్వరలోపముచే నేర్పడినస్థితిగానే గ్రహింపఁదగు ననియు స్పష్టము. కిన్ ప్రభృతిశబ్దగతనకారస్థితులలోఁ ప్రత్యేకముగా నకారముగా నకారముపోల్లుమాత్రమే ద్రుత మగు నని యీ శ్లోకవేళ నభిప్రాయమున్నను లక్ష్మీస్థితి (పూర్వచెను) యున్నట్లు లక్షితిగా నుదాహరించినట్లులందుమాత్రము సమన్వయింపనేగా నవనీతము గుర్తింపవలసియున్నది. చేటికావ్యాకృతి 'కిన్' ప్రభృతులు పట్టు ప్రయోగింపబడుటయు గమనార్హము. కాని నకారమును ద్రుతమేయని చెప్పుటకు నకారంబు ద్రుతం బనె నపులలో 'కిన్' ప్రభృతులలోని శబ్దగతనకారమును చేటికావ్యాకృతి యుద్దేశింపలే దని గుర్తింప వచ్చును. దీని నాధారముగాఁ జేసికొని యింకొకయంశమును గుర్తింప వచ్చును. 'సనిన్' అనువానిలో నకారమే స్థిరము. అందుకే స్థిరత్వము ననుసరించి నకారంబు ద్రుతం బనుట యనునభిప్రాయమును బాలవ్యాకరణమునకు సమన్వయింపఁబడవచ్చును.

నువర్ణమే ద్రుతము. కాని యది స్థిరముగా నారూపమున నుండదు. ఇకారాంతాదులపైని 'న'వర్ణముగా మారును. స్వరపరకలయం

దును తదసానము నందును 'న' కారము వ్యంజనమాత్రముగ నుండును. ఇట్టి రోఁడల యువర్ణము నందలియుత్వమే మార్పులకు లోనగుచున్నది కాని నకారము మాత్రము మారుటలేదు. కాఁగా ద్రుతమున స్థిరముగా నుండునది నకారమే కావున నది [illegible] నకారంబు ద్రుతం బని చెప్పి [illegible] ! ద్రుతమునకు బిందువ్వాది కార్యము వలెనే [illegible] ద్రుతము విశేష కార్యమే యయి యను [illegible] ములు లేక ద్రుతప్రకారము స్వరలోపాంతరము నకారమును [illegible] గదా. నవర్ణము ద్రుత మన్నయంశము 'ద్రుతాం తములు [illegible]' [illegible] స్పష్ట మగుచున్నది. నకారంబునే ద్రుతంబుగాఁ జెప్పవలెనని వైయాకరణాభిప్రాయము గల దేమో యను సం దేహము గానని తోఁచుచున్నది. చింతామణియందు [illegible] వర్ణ ములు [illegible] ('[illegible]' '[illegible]' [illegible]) [illegible] పుటచే నటఁ బైకేతి 'స్థిర[illegible]' [illegible] సమన్వ[illegible].

[illegible] నవర్ణమే ద్రుత మయినను నకారంబు ద్రుతం బను[illegible] అభిప్రాయము [illegible] నవరించినట్లు [illegible] [illegible] నకారము [illegible].

[illegible] ద్రుతాంతము [illegible] అని నవర్ణము [illegible] ద్రుతముగా [illegible] ద్రుతము [illegible] మున్నను వ్యంజనమాత్ర మున్నను బాలవ్యాకరణ ప్రక్రియలో భేదము లే దని తలంచి కావలయు నకారంబు ద్రుతం బని యుండు నిర్దేశించెను.' (పుట.160) ఈ యభిప్రాయము సరి గాదు. సూరి బాలవ్యాకరణమునకు ముందే నకారంబు ద్రుతం బగు[illegible] జెప్పి యుండెను. బాలవ్యాకరణమున నవర్ణ మున్నను నకార మున్నను ప్రక్రియలో భేదము లే దనుట కుదురదు. ద్రుతమునకు

ప్రకృతిభావముగా నువర్ణమును జూపెను గదా. అవసానమునందును ద్రుతస్వరలోపవిధానము, ద్రుతంబు మీఁద నకారము విధించుట మున్నగు నవి ద్రుతము ను(ని)స్వరూపమును స్పష్టముగా నిర్ణయించుచున్నవి. ఇంతేల? ద్రుతప్రకృతికముల ద్రుతమును నువర్ణముగానే సాధించుట స్పష్టమే కద. టీకావ్యాఖ్య 'ద్రుతస్వరము సంశ్లేషప్రతిబంధకముగా నూహించి సంశ్లేషమును సూత్రముఖమున సాధించినాఁ'(18పుట) డనుట యథార్థము. ద్రుతమును 'ను'(ని) వర్ణముగా స్వరసహితముగా నిర్ణయించునప్పుడే సంశ్లేషవిధానము సార్థకము కాఁగలదు. నకారపుఁ బొల్లే ద్రుత మన్న నయ్యది మీఁదివర్ణముతోఁ గూడుటలో విశేషము లేమి సంశ్లేషవిధానమే వ్యర్థ మగును. మఱి ప్రక్రియలో భేదము లే దనుట యెట్లు? భేదము లేదు గనుక నకారంబు ద్రుతం బన్న నువర్ణము ద్రుతము గా దనియుఁ బొల్లునకారమే ద్రుత మనియు నట్లు చెప్పినను బాలవ్యాకరణమునఁ గష్టము లే దనియు రమణీయాభిప్రాయము. కాని యిట్టియెడల బాలవ్యాకరణములోఁ గొన్నివిధులు వ్యర్థము లవుటంబట్టి పొల్లునకారము ద్రుత మన్న భేదము లే దనుట కుదుర దని తెలియవచ్చును.

ఘంటాపథవ్యాఖ్య 'నకారంబు ద్రుతం బనుసూత్రమునొద్ద నువర్ణము ద్రుత మని తాత్పర్య'(10పుట)మని పేర్కొన్నది. ఆ సూత్రము తాత్పర్య మిది యవుటకు నాధార మేదియో యీవ్యాఖ్య స్పష్టము చేయలేదు. కాఁగా దానిం బట్టి యే విషయమును గాని నిర్ణయించుట కవకాశము లేదు.

వికాసవ్యాఖ్య (చింతామణితోఁ బోల్చిచూచుచు) ను అనునది ద్రుతము సహజస్వరూప మని చెప్పెనే కాని సహజస్వరూపము 'ను' అయియుండఁగా నకారం బని చెప్పుటను సమన్వయింపలేదు. ఇంకను వికాసము 'ను-అనునది న్-ని' అని మారుట సూత్రనిరూపణమార్గము

కాఁగా న్-ను-ని అని అవుట చింతామణిమార్గముగాఁ జేర్కొని క్రొత్తగా స్వరము చేర్చుటకన్న ఉన్నస్వరమును లోపింపఁజేయుట లాఘవము గావచ్చు (బా.వి.15) నని చింతామణిమతముకంటెఁ జిన్నయ మతము యుక్త మనుటభిప్రాయమును సూచించెను. కాని చింతామణిలో నకారమునకు స్వరము చేరి ను-ని అని యగు ననుట కెట్టి యాధారమును లేదు. అహోబలాదులు ద్రుతద్రుతస్వత్వముల నిట్లు భిన్నముగాఁ జూపిరి గాని యట్టినిర్ణయమునకుఁ జింతామణియం దెట్టి ప్రమాణమును లేదు. పైఁగాఁ జింతామణి ఘటింతురు ఘటించితిని అనురీతిస్థలములఁ జిన్నయవలెనె నవర్ణమునుండియే నివర్ణమును సాధించుటయు 'అన్త్యస్యమ్ద్వాచ్యాదేకత్వ ఇతో నిపి, పరేషాం తు ధర్మిత్వమధ్యమ వర్త్తిని' యను ప్రత్యేకముగా విధించుటయు మాత్రమే కానవచ్చును. కావున నకారముపై నుత్వేత్వములు చేయు ననుటకుఁ జింతామణియం దాధారమే లేదు. వి. వి. 'స్త్రీయశ్చ... ప్రాతిపాన్త్వనిష్ఠ శ్రుతిః' అని ద్రుతమునకు నిశ్రుతి చెప్పుచున్నది. కాని యది భిన్నస్థలమునది. కాఁగా దీనికి వి. వి. లోను ప్రమాణము లేదని స్పష్టము.

సుగమబోధినివ్యాఖ్య 'ఒకప్పుడీయుత్వవిశిష్టనకారము ఇత్వముగాఁ గూడ మారును (? పుట) అనుట మిక్కిలి యసంగతము. ఉత్వమిత్వ మగు ననియే చెప్పఁదగు నట్లు గాకున్న దువర్ణంబుతోడ దుగ్ధకారంబు తకారం బగుచుస్థలమునవలె 'ను' వర్ణమునకు నిత్వము వచ్చినఁ మాఱఁగా 'ణ' అనియే నిలిచియుండవలసివచ్చును.

బా. ప్రౌ. వ్యా. వ్యాఖ్య 'ను-ని-న్' అనునూఁడింట నకారము స్థిరముగా నుండుటచే నాకారమునే ద్రుత మని చేర్కొనె (41) నను. అనఁగా నవర్ణమే ద్రుత మయ్యును ఉదరియుత్వమిత్వముగ మాఱుటయు సంధిలస్వరము లోపించుటయు ననురీతిగా మార్పులను లో నగుచుండఁగా నట్టిమార్పును బొందక స్థిరముగా నుండునది

నకారమే యవ్వులచే నది ద్రుత మని చెప్పఁబడిన దని యంత్రాన ము సూచించిన యర్థమే నన్నయ వ్యాఖ్యయు భాసించిన దనవచ్చు. పూర్వోక్తముల నిత్యాదులలో నకారముగూడ నుండదు. కాని ఖండమునకు ద్రుత మనువ్యవహార ముండదు. ఉండరాదా? కావునఁ బై యభిప్రాయ ముచితము యనవచ్చును. కాని కేవల మీ యభిప్రాయముతోనే సూరి నకారంబు ద్రుతం బని చెప్పె ననుట మాత్రము కుదురునది కాదు. వచ్చెన్, వచ్చెనే యిత్యాదిగా నక్ విశేషములం దకారాంతముల చేరినప్పుడు నకారము స్థిరముగా నున్నది. అయిన నయ్యది ద్రుత మగునా! మొదట నున్నయు ద్రుత మని నిశ్చయింపఁబడుచో నందలి యుత్వముమాత్రమే సంధిపాటల నుండు చున్నది కాని నకారము స్థిరముగా నున్న దని చెప్పవచ్చును. అట్టి నిర్ణయము లేదో సాధారణముగా నకార మున్న 'న,ని,న్' అను మూఁడింటిలో నకారము స్థిరముగా నున్న దనుట యెట్లు? అనఁగా ద్రుతాంతములయిన పదము లంతటను వాటిమాత్రము వాటి ద్రుతప్రకృతి కముల వ్యవహారమునకు పదాంతమున నున్న శబ్దాగమాన్వయా త్మకమైన వర్ణమును నట్లే నత్రపక్షమున దానియొక్కమైన వర్ణ మును ద్రుత మని నిశ్చయించి దానిం బ్రకృతియం దుండకున్న 'న,ని,న్' అను స్వరూపములలో నకారము స్థిర మని నిశ్చయింపఁగ వచ్చు.

అనఁగా నకారంబు ద్రుతం బని సాధారణముగా నకారమును ద్రుతముగాఁ జెప్పుచుండఁగా ద్రుతాంతములయిన పదము లనియు మాత్రము దానిస్వరూపమును నియమించుచున్నది. దాని ననుసరించి నన్న మని తెలియును. అట్టి యుత్పత్తిశిష్ట మైన నకారము ద్రుత మని స్పష్టముగా చుండఁగా నకారం బనుట యెట్లు ప్రశ్నయే లేదు. ప్రత్య యాద్యాత్మక మైన నకారమే ద్రుత మనునంత మట్లు ద్రుతాంతము లయిన పదము లనుమాత్రము నియమించుచున్నదో యట్లే నకార

ముత్తు విశిష్టమైనది ద్రుతమని తెలియవలసియున్నది. కాఁగా 'ను,ని,న్' లలో నకారము స్థిరముగా నుండుట యనునభిప్రాయముకూడ నధికముగా నున్న దని చెప్పఁగూడదు గాని యీయభిప్రాయముతోనే నకారంబు ద్రుతం బని సూత్రించె నన వీలులేదు. ద్రుతాంతము లైన యనుసూత్రము నియామకమని యంగీకరించుటలో వైపరీత్యమును లేకవచ్చును. నువర్ణంబు ద్రుతం బనియే సూత్రించినను నెల్లయెడల నువర్ణము ద్రుతము కాదు గదా. నునురు అనువు ఇత్యాదులందలి నువర్ణమును ద్రుత మవు నన్న 'ద్రుతంబునకు సరళస్థిరంబు'లను దానిచే లోప మయి నునుకు-దురు. అనువు. అవు. ఇత్యాదిగాఁ గావలదా? పదాదిని సంశ్లేషమును విశిష్టముగనే యుండును (స్దురు) ప్రథమాంతము లవుటచే నీయవి ద్రుతప్రకృతికములు గావున ద్రుతకార్యముల ప్రసక్తి లేదన వీలు లేదు. 'ఉంగ్వా ద్రుతప్రకృతికా'స్త్విని చిం ద్రుతప్రకృతికములు ద్రుతమున కన్నది కాని చిన్నయ 'ద్రుతంబునకు సరళస్థిరంబు'లని సామాన్యముగ ద్రుతమునకుఁ జెప్పెను. సరళస్థిరములు ద్రుతప్రకృతికముల కెట్లు బర మైనప్పుడే యవు నని సూరిలక్షణమునఁ జెప్పె నెట్లు? 'ద్రుతప్రకృతికముమీఁది పరుషమునకు' అనుచో మాత్రమే సూరి యీపదమును బ్రయోగించెను. దాని నిక్కడఁ బ్రకరణమును బట్టి యున్వయింప వలె నన నక్కర లేదు. పరుషపరకత్వమున ద్రుతప్రకృతికము విధి ద్రుతమునకే యీకార్య మవు ననియుఁ గాన సరళస్థిరములు పర మవుచో ద్రుతము ద్రుతప్రకృతికమునందుమాత్ర మవలిదే కావలె నని లేదు. ఎక్కడ నున్నను ద్రుత మైనదానికి సరళస్థిరములు పర మైనచో లోపాదు లగు నని (ద్రుతంబున కనుప్రారంభముచే?) చెప్ప నవకాశము కలదే గదా. కావునఁ బదాంతమునందలిన న్నమే ద్రుతమగు నని చెప్పవలె. అట్లయ్యు నేను మీను ఇత్యాదులందలి తుది నువర్ణము ద్రుతము గానేరదు. కాఁగా నియంతము లెల్ల నొకే

సూత్రమున నిర్ణయించి చెప్ప (సూత్రగౌరవమును దృష్టియందుంచు కొని) వీలు లేదు. ప్లుతాంతము లయినపదములను జెప్పవో నట నెట్లును ప్లుతము నిరూపింపఁబడినట్లె యుండును గదా.

నకారంబు ప్లుతం బగుసూత్రస్థలమునందే యనంగ ప్లుత స్వరూప మెట్టిదో సమగ్రముగా వర్ణించి 'ప్లుతాంతము లైనపదములు ప్లుతప్రకృతికము' లనుచోని య్యది పరుషసరళాదులవలె సంజ్ఞానిర్ణయ మాత్రప్రయోజనము గలది యగును. అనఁగా నెట్లు చూచినను ప్లుత ప్లుతప్రకృతికములను సూత్రించునపో నొకదానికి మిగుల ప్రాధాన్యము తప్పదు. అట్టియెడ ప్లుతనిర్ణయసూత్రము గౌరవము నందును. అట్లని నకారంబు ప్లుతం బనియే సూత్రించి యాప్లుత మెట్టిదో యట వివరింపవచ్చు 'ప్రత్యయాగమాన్వయాత్మకమైనదియు, వలెప్రభృతులఁగయు నైనయత్వవిశిష్టం బగునకారము ప్లుత మని యర్థ మని చెప్పవలె నట్లు చెప్పుటకు సూత్రమం దాధార మేది? అందుకయి ప్రౌఢవ్యాకర్తవలె నకారం బసాధారణంబు ప్లుతం బనవలె. అట్టి యెడ నసాధారణ మని చెప్పుటతో నుద్దేశ మేమి? అనఁగా 'ప్లుతాఖ్యో నః' అని చింతామణి సాధారణమైన నకారమును ప్లుతముగా జెప్పుట సరికా దనియా? ఆయసాధారణత్వమును మార్గాంతరమున (ప్లుతప్రకృతికములవివరణములో) స్పష్టము చేయుచు నందులకయి ప్రత్యేకముగా ప్లుతనిరూపకసూత్రమున భేదము కల్పింపక 'ప్లుతాఖ్యో నః' అని చింతామణి చెప్పుటలోను నభిప్రాయ మిదియే కాని సాధారణముగా నెల్లయెడల నున్న నకారము కాదనియు నీయంశము ప్లుతప్రకృతికములతుదిప్లుతము ననుసరించి తెలియఁదగు ననియుఁ జింతామణియభిప్రాయము నకు ననుగుణముగనే చెప్పె నన్నమాట. చింతామణియభిప్రాయము తమవంటిదె యనుటలో నకారం బసాధారణంబు ప్లుతం బన్నప్రౌఢలక్షణమునకెంతొ నకారంబు ప్లుతం

బన్న సూరిలక్షణము సన్నిహిత మనుట నిర్వివాదమే కదా. సూరివివరణసారమే (ఇంచుమించుగా) ప్రౌఢవ్యాకర్తసూత్రవివరణములుగా నైన దని చెప్పవచ్చు. ప్రౌఢవ్యాకర్త యభిప్రాయము సైతము యథాతథముగా జెం. నుకేయుగాఁ జెప్ప వీలు లేదు. వలెను ప్రభృత్యవ్యయములయందలి సువర్ణము ప్రత్యయాగమాన్యయాత్మక మగుట యను ప్రౌఢవ్యాకర్త చేరొక్కన్న లక్షణమునకు ననుగుణ మైనది గాదు. అట్లే యుత్వవిశిష్ట మైనకార మన్నది సైతము కేవలముగా చింతామణిసమ్మతము గా దన వచ్చు. ఉత్వవిశిష్ట మైనకారముమాత్రమే ద్రుతమని చిం. కర్తయు భావించియున్న యెడలఁ జిన్నయవలెనె నానై యెడల నువర్ణమునుత్వయుక్తమె చెప్పవలసియున్నది. 'భూతాదుతాం పరేషామి' త్రను నొక్కస్థలమునమాత్రమే చిం. ఇత్వమును జెప్పినది. భూతా త్రనువారంభము ననుసరించియే యితరస్థలములందు నట్లు చెప్పనుద్దేశము తత్కర్తకు లే దని యూహింపవచ్చును. ఉన్న యెడల నట్లిత్వము వస్పస్థలముల నెల్ల నొక్కచో సంగ్రహింపక యొక్కచో ప్రత్యేకముగాఁ జెప్పునా? ఏది యే మైనను ఇతరస్థలములం దిత్వము నిట్లు చిం. విధించియే యుండదే దనుట స్పష్టము. కాఁగా నువర్ణమే ద్రుత మని చింతామణిపక్షమున నంగీకరించినప్పటికిని హరికిని, రామునికిని ఇత్యాదిగా నివర్ణఘటితరూపములు చిం.(వి.వి.)చే సాధ్యములుగా ననవలసియుండును. కాఁగా 'కవిని' అను రీతిస్థలములందు నివర్ణమును విధించుట ననుసరించియు, రాముని ఇత్యాదులందు నువర్ణము ద్రుతముగాఁ జేసినట్లు రాముని ఇత్యాదులందు నివర్ణము నస్త్రద్రుతముగాఁ బ్రత్యేకముగా (నువర్ణమునుండి సిద్ధించినది కానట్లు) సాధించుకొనుట యుచితమే యైయున్నది. అట్టి స్థితి ననుసరించి యుత్వవిశిష్టమునవలెనె యిత్వవిశిష్ట మగునకారము సైతము ప్రత్యేకముగా ద్రుతముగాఁ జెం. మతమున గుర్తింపవలసి

యున్నది. కావునఁ బ్రౌఢవ్యాకర్త చేసిన పైనిర్ణయము సమగ్రముగా లేదు. సూరి యట్లు నిర్ణయించియుండకపోవుటచేతను ద్రుతప్రకృతికములయంతమున నున్న నివర్ణములను ద్రుతముగా గుర్తింపవలసియుండుటచే (నువర్ణమునుండి సిద్ధించిన సూరిపక్షమున నువర్ణమే ద్రుత మాత్రఁదగియున్నను) నువర్ణమునుండి సిద్ధింపఁ జేయుని చిం. పక్షమునను 'ని'వర్ణమును ద్రుతమే యగును గావున నినులు ద్రుతము లని తత్పక్షము నెఱుంగఁదగియున్నది. కాఁగా స్పష్టముగాఁ జెప్పఁబడని సూరిలక్షణమునందే చింతామణి 'ద్రుతాఖ్యో నః' అనుట 'రాములను రామునిని' అనురీతివానినెల్ల సంగ్రహింపఁ జాలియున్నట్లు నిరూపింప సామర్థ్య మున్నది.



మొత్తముమీఁద 'ద్రుతాఖ్యో నః' నకారంబు ద్రుతం బను లక్షణములు ద్రుతముయొక్క సాధారణలక్షణమును జేర్కొనుచుండఁగా ద్రుతప్రకృతులైన పదముల ననుసరించి యెక్కడినకారము ద్రుతమో యెట్టినకారము ద్రుతమో ద్రుతముయొక్క స్పష్టమైనస్వరూపమును గ్రహింపఁదగియున్నది యని చింతామణియం జెన్నయయు నభిప్రాయములు గుర్తింపఁదగును.

చిన్నయసూరిగ్రంథముకంటెఁ గూడఁ జింతామణియందు 'నః' అనుటలో లాఘవము గల దేమో యనియుఁ దోఁచును. 'తద్ద్రుతం చ బిన్దుసాన్త్యత్,' 'ద్రుతస్య సర్వత్ర లుక్' అనుచో ద్రుతశబ్దము ప్రయుక్తము కాఁగా 'సరళే స్థిరే చ నస్య' అనుచో నశబ్దమే ప్రయుక్తము. ఇందు లాఘవము గలమాట వాస్తవము యయ్యును జింతామణి ద్రుతశబ్దమునే యధికముగాఁ బ్రయోగించుటనుబట్టి యిట్టిలాఘవమును దత్కర్త యుద్దేశింపలేదేమో. కాని వి.వి.లోఁ బెక్కుచోట్ల నశబ్దమే లాఘవముతోఁ బ్రయుక్తమైయున్నది. మొత్తముమీఁదఁ జింతామణియు వికృతివివేకమును ద్రుతము - న, అనువానిని బర్యాయము

లుగఁ బ్రయోగించుట గమనింపవచ్చును. దీనింబట్టి నః ణస్య అనుకీర్తి వ్యవహారము ననుసరించి చిం., వి.వి.ల మతమునఁ బొల్లనకారమే ద్రుతమని భావింపవలసిన యవసరము లేదు.

ఇట్టిస్థితి బాలవ్యాకరణమునందు సయితము గల దేమో యని యనుమానము. సూరి 'కొన్ని యెడల ద్రుతంబు మీఁద నకారంబు గానంబడియెడి' నని చెప్పెను. ద్రుతము మీఁద ననుచో ద్రుతమైన న(ని)వర్ణము మీఁద నని యుదాహరణమునుబట్టి గ్రహింపవచ్చును. స్వరపరకత్వమున ద్రుతస్వరము నను దఱుచుగా లోపము నంగీకరింపఁగాఁ గొన్ని యెడల ద్రుతస్వరలోపము చేయక ప్రస్తుతలక్షణము ననుసరించి యంటిని నిండఱును అని మిక్కిలి యరుదుగ నుండ నవకాశ మేర్పఱుచుకొనవచ్చును. సాధారణముగా స్వరపరకత్వమున ద్రుతస్వరము లోపించుచునే యుండును గావున అంటిన్ - ఇండఱును అంటి నిండఱును ననుకీర్తిరూపము లెల్లను ప్రసిద్ధములు సాధారణములే యగును. కొన్ని యెడల ననుప్రస్తుతసూత్రస్థలమున నేది పరముగ నుండవలెనో నిర్దేశింపఁబడకుండుటం జేసి యెల్లయెడల ననఁగా స్వరవ్యంజనావసాన పరకస్థలముల రావచ్చును. స్వరపరకతలో అంటిని నిండఱు కనుచో నరుదుగ నవుట గుర్తింపవచ్చును. అట్లే పొల్లునకారమును ద్రుతమే యగుటచేతను స్వరపరకతలో ద్రుతస్వరలోపము (సాధారణముగ) అగునప్పుడును నరుదుగ నిట్టిపొల్లునకారము (ద్రుతము)పై నకార మీ సూత్రముచేతనే యగుట కవకాశము గలదు. అట్టియెడల 'సర్వము న్నతని' ననుకీర్తి ద్రుతద్విత్వరూపములు నరుదుగ నుండుట యీసూత్రముచే సాధింపఁబడెడి దనవచ్చును. (పెక్కురు లాక్షణికులు తిరస్కరించుటచే స్పష్టముగా నుదాహరింపక కవిప్రయోగములం దుండుటచే సాధనమునకవకాశము మాత్రము సూరి నిపుణముగఁ గల్పించె నన వచ్చును. కయ్యానకు, కళ్ళలు ఇట్టివే యనిపించు.) ఇట్లు ద్రుతద్విత్వము సూరిసమ్మతమున నవకాశము గన్పించుచున్నది.

ఏది యే దైనను ద్రుతముపై నకారము నీసూత్రము విధించుచున్నది. అదియును న్గాక, దినంబునుంబోలె నని సూరి దీనికి లక్ష్యములుగాఁ జూపెను. మీఁద నైన నకారమునకు ద్రుతకార్యము లేవుట ననుసరించి యది ద్రుతమే కదా. అదియునుగాక యనుచో నిట్లు ద్రుతముపై ద్రుతము రాఁగా నా ద్రుతమునకు సంశ్లేష మవుటవలన నదియును న్గాక' యని యైనది. బిందు వైన నదియునుం గాక యని యవు. అట్లు కాక స్వత్వ మైన రూప మె ట్లుండును? అదియునును గాక యని కావలెనా? అట్టిరూపము లెచ్చటను లే వనియు నుండవనియు నిస్సంశయముగనే చెప్పవచ్చును. మఱి యట స్వత్వ మెట్లు వారింపఁబడును? సూరి బాలవ్యాకరణమునందు స్పష్టపఱుప లేదు గాని యంతకుముం దాంధ్రశబ్దానుశాసనములోఁ దద్భవప్రకరణమున ద్రుతంబుమీఁది ద్రుతమునకు స్వత్వము లే దని సూత్రించుట గానవచ్చును. అది యుక్తిఫలమునకు సంబంధించినదే యనుట స్పష్టమే కదా. కాని యందు ద్రుతముపై ద్రుతమును విధించినతావు వెదుకవలసియున్న దైనది. 'నుక్పష్టివిభక్త్యో' మున్నగువాని వలె నయ్యది బాలవ్యాకరణమునందుఁ జెప్పఁబడమి నితరసూరివ్యాకరణములనుండి గ్రహింపవలసినదెనచో నద్దానిచే నిట 'అదియునునుగాక' యనునెడ వారింపఁబడవలె. ద్రుతముపై నకారమగుట ప్రయోగానుసారముగా గ్రహింపఁదగినదై యైనను బ్రయోగములందు ద్రుతముపై నయిన ద్రుతమునకు స్వత్వము లేనేలేదు గావున నాయంశమును స్పష్టముగాఁ జెప్పవచ్చునే కదా. ఇతరవ్యాకరణము (ఆం.శ.శా.) నుండి యిట స్వత్వము వారింపఁబడిన దనవలయునా? లేక సూత్రంబుమీఁద నకారంబు గానంబడియెడి' ననుటచే నకారపుఁబొల్లే చేయనగును గదా. నకారపుఁబొల్లే చేయుచో దానిస్వత్వరూపము సైతము నకారపుఁబొల్లుగానే యుండును గావున నదియునును గాక అతని నాతనిని

అనుకరణరూపములకుఁ బ్రసక్తియే యుండదు. ఇట స్వత్వమును బ్రత్యేకముగా నిషేధింప నక్కఱయు లేదు. పొల్లునకారమె యైనప్పుడు అదియును న్గాక యున్నది సంశ్లేషమైన నదియునున్ గాక యున్నది స్వత్వము గానలె. ఇందు మొదటిదాని నంగీకరించునపుడు రెండవ దానిని నిషేధింపవలసిన యవసరము లేదు గదా. కాఁగా స్వత్వనిషేధావసరము లేకుండుటంబట్టియే బాలవ్యాకరణమునఁ జెప్పలే దని చెప్పవచ్చును. ఇది యుచితముగనే కన్పించుచున్నది. కాని యిందొక యిబ్బంది గలదు. 'నకారం బనుటచేఁ బొల్లునకారమునే చేసిన నట నదియే ద్రుతమని యంగీకరింపవలసియున్నది. ఈపొల్లునకారము నువర్ణమునుండి యేర్పడినది కాదు. కాఁగా నిటఁ బ్రత్యేకముగ నకారపుఁబొల్లు ద్రుతమే. ఇయ్యది నువర్ణవికారము గాదు గావున నువర్ణము ద్రుతమన్న నానువర్ణముతో సంబంధము లేని యీనకారము ద్రుతమగుట యెట్లు? కాఁగా నిట నకారము ద్రుతమగుటకే నువర్ణంబు ద్రుతం బని సూత్రింపక నకారంబు ద్రుతం బనియెనా? ఈమాత్రముదానికై యట్లు నిర్ణయించె ననలేము. దానికంటె నిట స్వత్వనిషేధము సూత్రించుకొనుటో ఏభాషకు వ్యవస్థ చేసి తత్కాలమున బిందులోపములు లేనపుడు సంశ్లేషము నిత్యమనియో చెప్పుకొనుట యుచితము. కన్ ప్రభృతులలోఁ బొల్లునకారమును ద్రుతముగాఁ జెప్పుట నుద్దేశించి నకారంబు ద్రుతం బనె ననుటయు యుక్తాయుక్తము గామి గుర్తించితిమి గావున దీనికి దానితోఁ బోలిక లేదు.

కాఁగాఁ బొల్లునకారమును జేయుట సూరి యుద్దేశింపలేదంతము. అట్లయిన 'నకారంబు' అనుదానిచే నేమి రావలె? అదియును కాక యనుచో నువర్ణమైన దనవలసియుండఁగా అతనిని అనుకృతిదానిపై నివర్ణము రావలయును. అనఁగా నుద్రుతముపై నివర్ణము, (పొల్లు ద్రుతముపైఁ బొల్లునకారము?) వచ్చుననవలెనా? అనఁగా సూత్రము

సంవలిన కారం బనునది ద్రుతమును బోధించుచుఁ దన్మూలమున నవర్ణమును నివర్ణమును (నకారమును) జెప్పుచున్న దనవలె. ఇట నివర్ణము వచ్చుచో నయ్యది ప్రత్యేకమే కాని నువర్ణమునుండి యుత్వమున కిత్వ మగుటచే నేర్పడినది గా దనకతప్పదు. కాఁగాఁ జింతామణియం దింతకుముందు ద్రుతప్రకృతికములతుదినునివర్ణములు ప్రత్యేకముగా ద్రుతమఱుఁగా నాన్నెయెడలఁ జేరుచున్న ట్లిట బాలవ్యాకరణమునను వేఱుగా సాధింపఁబడిన వనవలెను. నకారం బనుదానిచే ను, నివర్ణములు గ్రహించుట యెట్లు? నకారంబు 'ద్రుతం బనువోఁ దనువాతిసూత్రమువలన నష్టియర్థమున కవకాశ మేర్పడియున్నది. ఇటు నెట్లు? నిను లగు నని గ్రహించినను నిద్రుతముపై నువర్ణమగునా! దేనిపయి నివర్ణమగునో స్పష్ట మగుట యెట్లు? అదియును - ను 'వాక' అనుచోట నలెనే రామునిని-కూడ అనుచో నిద్రుతముపయిఁ గూడ నువర్ణమునే చేసి యికారంబుమీఁది యనుసూత్రముచే నిత్వము చేసి యాపినవ ద్రుతకార్యము చేయుట సహజ మగుప్రక్రియయే యగునా? దీనికంటె ద్రుతంబు మీఁదఁ దద్ధితం బనుట కొంత యుచితమే నేమో. అనఁగా సుద్రుతముపై మఱల నదే సుద్రుతమును నిద్రుతముపై మఱల నదే నిద్రుతమును నవు నన్నమాట. అట్లయ్యె స్వత్వమును బాలవ్యాకరణము నిషేధింపకుండుట నంతగా విరోధము లేకపోవచ్చును. కాని 'ని' వర్ణము సిద్ధించుటలోఁ గ్లిష్టత తప్పదు.

ఇటు బాలవ్యాకరణఘంటాపథము 'నకారంబు ద్రుతంబు' అనుటచేత నిట ద్రుతముమీఁద ద్రుత మగు ననుకొనవలె. ఆంకిమతమున నువర్ణమే ద్రుతము. కావున నిట నకారమును జేర్పరాదు. చేర్చినచో అనియునున్ గాక స్వత్వము కావలసివచ్చును' (ఘం. 51) అని పేర్కొన్నది. అనియునున్ గాక యున్నది స్వత్వము కావలసి వచ్చును గావున నువర్ణమును జేయవలె నన్న నాస్వత్వారూప మసా

ఘువా? ఇట్టి స్థితిని స్వత్వమైనమాత్రమున పూచెనుగలువ లిత్యాదులందు సైతము పూచెన్గలువ లనునదే స్వత్వము గావలసినయవసరము లేదు గదా. అట (ద్రుతము) నువర్ణము విధింపఁబడియుండుటచే ద్రుతస్వత్వము నువర్ణమే యగును. ఇటఁ బొల్లనకారము విధింపఁబడుటచే నకారం (బొల్లయే ద్రుతస్వత్వరూప మగును. ఇంక 'అదియునున్ గాక' అనునది యసాధు వనవలసినయవసరమే లేదు. కాని యది స్వత్వము కావలసివచ్చు నని నువర్ణమును జేసిన నట స్వత్వము అదియునును గాక యని కావలయును గదా. అట్లవుట యిష్టమే యగునా? ఇష్టము గానపుడు దానిని వారించుటకు మార్గమును జూపవలసియున్నది గదా.

సూత్రాంధ్రవ్యాకరణమునందును 'ద్రుతస్యాచో వా లోపః, నిత్యం సమాసే, ద్రుతాత్' అనునది సూరిసూత్రక్రమము. సమాసే ద్రుతస్యాచో లోపః నిత్యం అనుటలో చిగురుసుగైదు వనుకీతి స్వత్వరూపములు వారించుట ప్రయోజన మనవచ్చును. అట్లే ద్రుతాత్తను ద్రుతముపైని సూత్రమునకు ద్రుతాత్-ద్రుతస్యాచో నిత్యం లోపః'అని ద్రుతమునకు స్వరలోపము నిత్యమే యగుచున్నది. కావున 'అదియునును గాక' యనుకీతి స్వత్వస్థితి వారింపఁబడిన దనవచ్చును. కాని బాలవ్యాకరణమున సమాసమునందువలె ద్రుతముమీఁది ద్రుతమునకు స్వత్వము నిషేధింపలేదు. అట్లయిన ద్రుతముపై ద్రుతమును జెప్పినట్లు గానరాదు. దానింబట్టి భేదము సూచింప నవకాశము లేదు. అందువలన సూత్రాంధ్రవ్యాకరణములో ద్రుతముపైని ద్రుతమునకు స్వత్వము నిషేధించినను కావున నానిషేధము నటునుండియే స్వీకరింపవలెనన్న మనవచ్చు. బాలప్రౌఢసర్వస్వవ్యాఖ్యయందు (105) నువర్ణమునే ఆగమము చేసియు స్వత్వము లేమినూర్చి ప్రస్తావింపనే లేదు. 'ద్రుతమునకు అవ్యవహితపరసంశ్లేషమును వచ్చినరూపములు కూడ

కావచ్చును.'(106)అని చెప్పియున్నది. అనఁగా నీవ్యాఖ్య 'కానం బడియెడి'ననుట ననుసరించి ప్రయోగానుసారముగా నేది కలదో యదియే గ్రహింపవలయు నని యభిప్రాయపడియుండవచ్చును. కాని ప్రయోగములందు బిందుసంశ్లేషములు కానవచ్చి స్వత్వము కానరాకున్న స్వత్వము లే దని స్పష్టముగాఁ జెప్పవచ్చును గదా. ప్రయోగానుసారముగా గ్రహింపవలసినది లక్షణము ననుసరించి ద్రుతముపై నకార మగుటయే కాని బిందుసంశ్లేషములు కాదు గదా. అట్లయిన ద్రుతము పైనినకారమునకు బింద్వాదిద్రుతకార్యములు శాస్త్రానుసారముగా సిద్ధింపవలసియున్నది. అట్లు స్వత్వమును బ్రాప్తింపక తప్పదు. కాఁగా నీచోట ద్రుతముపయి నకార మగుటఁ బ్రయోగానుసారముగా గ్రహింపవలసియున్నది. అట్లయిన ద్రుతమునకు బిందుసంశ్లేషములవలెనే స్వత్వమును బ్రాప్తింపక తప్పదు. ప్రయోగములందా కార్యము లేకున్న వారింపవలసినదే కాని 'కానంబడియెడి' ననుటచేఁ బ్రయోగానుగుణముగా రాలే దని సాధించుట యొప్పదు. (సూత్రాంధ్రమునను) ఆం.శ.శా.లోఁగూడ ద్రుతంబు మీఁదిద్రుతంబునకు స్వత్వము లే దని సూత్రించియుండుట గమనార్హముగా యున్నది. కాఁగా నీసూత్రముచే నువర్ణ మెందు ననుపక్షమున స్వత్వాభావస్థితి నితరవ్యాకరణముల ననుసరించి తెలియుట యవసరము. అసలు 'నకారం' బనుపదముచే నువర్ణ మగు నని వ్యాఖ్యానించుట యెట్లు కుదురును? విధింపఁబడినది నకారమే యన్నను నువర్ణమే యన్నను దానికి ద్రుతత్వ మంగీకరింపక తప్పదు. కాని నకారం బనఁగా ద్రుత మనియు ద్రుత మనఁగా నువర్ణమనియు నందువలన నువర్ణ మగు ననియుఁ జెప్పుటలో భేదము గానవచ్చు. నకారం బనఁగా నువర్ణము రాక నకార మన ద్రుత మగుటచే నువర్ణ మగు ననుచో నకార మగు ననుటకంటె (ఇట్లున్న నువర్ణ మగుట స్పష్టము గా దన్నమాట)

ద్రుత మనుటలో (నువర్ణ మగుట స్పష్ట మవుట) ప్రయోజన ముంట ద్రుత మనుటయే యుచితము గదా. ఇంకను లాఘవమును గల్గును. అసలు ద్రుతమే యవు నన్నను నువర్ణ మగుట యెట్లు? ద్రుతము నువర్ణమే యని భావించినవాఁడు నువర్ణంబు ద్రుతం బనక నకారంబు ద్రుతం బననేఁ? నకార మున్నను నువర్ణమునే గ్రహింపవలయు నని వ్యాఖ్యానించుట సక్రమము కాదు గదా.

ఈ ప్రస్తావనవలన నింకొక యంశము నూహించుట కవకాశ మేర్పడుచున్నది. నకారంబు ద్రుతం బనుసూత్రము సామాన్యముగాఁ బొల్లనకారమునే ద్రుతముగాఁ జెప్పునదె యైనను ద్రుతాంతము లయినపదము లనుతరువాతిసూత్ర మాయాచోటులందలి యుత్వవిశిష్ట మయిననకారము (ఇదే యిత్వ మందుటయు స్వరలోపమును జెందుటయు ననుసరించి ను,ని,న్ లు మూఁడును ద్రుతములే యవును.) ద్రుత మని తత్స్వరూపమును నియమించుచున్నది. అట్టిద్రుతప్రకృతికములతుదిద్రుతము 'ను' వర్ణముగా విధింపఁబడియుండుటచే నువర్ణము ద్రుత మవుట సిద్ధించుచున్నది. కాని యిట నకారం బనఁగా ద్రుతమే యైనను నువర్ణమే యనుట కాధార మేది? కాఁగా ద్రుతాంతము లైన యనుసూత్రమునుబట్టి నకారంబు ద్రుతం బనుచో నకారం బనఁగా నుత్వవిశిష్ట మైననకార (ను-న్) మయినను నిచ్చోట నకారం బన్న నఁగా ద్రుతమె యైనను నువర్ణము వచ్చు నని చెప్పుటమాత్రము నిరాధారమే యగుట తప్పదు. (హరిసం జూచెను' అనురీతిస్థలములం దును నువర్ణమె యైనఁ బైని జేర్చవలసిన 'ని' వర్ణమునుగూర్చి యిబ్బంది తప్పదు. స్వత్వము లేకున్నఁ గొంతవఱకిబ్బంది తప్పును. కాని స్వత్వవిశేషము స్పష్టముగాఁ జెప్పుటలో నవసర ముకీముగాఁ గలదు)

మొత్తముమీఁద 'నకారంబు' గాఁబడిన సూత్ర ననులక్షణము వే నువర్ణము చేయుటకే యాధారము లే దని నిర్ణయింపవచ్చును.

గు. ప్ర. ప్రభృతివ్యాఖ్యలితరము లెల్లఁ బొల్లనకారమునే చూపియున్నది. అదియే యుచిత మగుచునగును. వ్యుత్పత్తి వారిటఁ జెప్పిన వివరణమునను బ్రస్తావింపఁదగినయంశ మేమియు లేదు. నకారపుఁ బొల్లయే యైనను నయ్యది ద్రుతమే యనకతప్పదు. 'నకారంబు ద్రుతం' బనుదానిచేతనె (ఇట యుక్తములనవసరించి?) యాపొల్లనకారము ద్రుతమె. ఇట నీ కాశి వ్యాఖ్య 'అది ద్రుత మే యనకి నకార మనుటచే కొంత ద్రుతలక్షణము కలది యగును' (13) అన్నది. (కొంత ద్రుతలక్షణము గలిగియుండు ననుటలోని విశేష మేమియో యర్థము కాలేదు. (కొంత ద్రుతలక్షణము గలిగి నదిగా మిగిలినది యేలక్షణమో? కేవలము వ్యంజనమాత్ర లక్షణమా) ద్రుతలక్షణము కొంతయే యనుటవలన నిది యైనయెల్లయెడల ద్రుతకార్యములు గావా. లేక యెల్లయెడల ద్రుతకార్యము లవును గాని ద్రుతకార్యము లెల్లఁ గావా? స్వతస్స్వభావ మట్టిది కాదు గదా. కావున నీ 'కొంత' యనుమాట యస్పష్టమై నిలి యనరాకున్నది. ద్రుతమే. కాఁగా ద్రుత మనక నకారమే యనుటలో నేర్పడినలోప మేమియుఁ గానరాదు నిం దేదో విశేషదృష్టి యున్నదన వీలు లేదు. కొంత ద్రుతలక్షణ మనుటవలన స్వత్వము వారింపఁబడు నని విశ్వాసమును జెప్పకుంట యుచితమే. కాని స్వత్వమునుగూర్చి చర్చకు 'ఫలిత' ముండవలెఁ గదా. నకారపుఁబొల్లే చేసిన 'అదియును నుగాక' యనుకితిరూపమున ప్రసక్తియే లేదు గావున స్వత్వమును గూర్చిన విచారమే లేదు. ఇఁక అదియునున్ గాక యున్నదే స్వత్వస్థితి యవును గనుక అదియునున్గాక యనుసంశ్లేషస్థితి వలెనె యియ్యది సాధువే.

బ్రా. ప్రౌ. సర్వస్వవ్యాఖ్య 'నకారంబు ద్రుతంబు అని, చెప్పుట చేత నిచ్చట సైతము ద్రుతమునే గ్రహింపవలయును. కేవలనకార

ముద్దిష్టము గా' (105) నని పేర్కొన్నది. ప్రస్తుత మైననకారము కేవలనకారము అనుభేదము నీవ్యాఖ్య స్పష్టము చేయుచున్నది. కానీ నకారంబు ద్రుతం బనువారు నేనకారము గ్రహించిరో యదియే యిట గ్రహింపవలె నన్న నిట్టి కూడ ద్రుతంబు మీఁద ద్రుత మన్న సరిపోవు దానికి నకారం బని చెప్పి భేదమును గల్పింప నేల ? ద్రుత మన్న నీనను ర్ధన మక్కర లేదు గదా. 'నకారము ద్రుత మని పిలుతురు ఇది మూఁడు రూపములలోఁ గన్పించును ను.ని.నో.' (బా. ప్రౌ. స. 41) అని నిర్ణయించు టీవ్యాఖ్య యొక్క యభిప్రాయమును బ్రకటింపలేదు. నకార మన్నను ద్రుతము నన్నను నొకటే యని చెప్పుటవంటిదే యీవివరణము ననవచ్చు. ఇందు ద్రుత మేదో ముందుగా నిర్ణయించుకొని యందు ద్రుతలక్షణమును బట్టించుట దోఁచును. అనఁగా శాస్త్రము నను సరించి ద్రుతస్వరూప మిది యని చెప్పుట కాక ద్రుత మిది కనుక శాస్త్రమున్నది యని చెప్పిన ట్లగుచున్నది. అట్టిచో నకారమునే ద్రుతముగా గ్రహింపవలె ననుటను 'ద్రుతాంతములు ను' యను తరువాతి సూత్రమునుండి గ్రహింపవలె నని గుర్తించువారు నకారం బని విధించుట యనవసర మనియుఁ జెప్పినరీతి గుర్తింపవచ్చును. అట్టి యెడలఁ బొల్లునకారము మీఁదిహల్లుతోఁ గూడుటలో విశేషము లేమి సరళస్థిరపరకతలోఁ బ్రత్యేకముగా ద్రుతకార్య మేదియు లేదు వలె. నకారంబు గాంచబడియెడి ననుటచే లోపప్రసక్తి లేదు. నకారపుంబొల్లే యగుటచే సంశ్లేషమును విశేషకార్యము గాదు. ఆదియును న్గాక దివంబును బోలె నని పరుషపరకస్థితి నుదాహరించుటలో నూరి సరళస్థిరపరకతలో ద్రుతకార్యవిశేష మున్నదని లే దని చూపనక్కర లే దని తలంచె నన నగు నేమో ? అట్లుగా దన్నను ఆదియును న్గాక అని మొట్టమొదటలక్ష్యమున నకారపుంబొల్లు (మీఁదిహల్లుతోఁ గూడియుండుట)ను బిదప 'దివంబునుంబోలె' నని

బిందువును జూపుటలోఁ బొల్లనకార మవు నని సూచించుటయు సూరి యభిప్రాయ మగు వీలుగల దనవచ్చును. ఏది యే మైనను నిటఁ జేయ దలసినది నకారప్పుఁ బొల్లె యవుటచే అదియునునుగాక యనుకీతి రూపములప్రసక్తి లేమి బాలవ్యాకరణమునందు ద్రుతంబుమీఁది ద్రుతమునకు స్వల్పము లే దని సూత్రింపవలసినయవసరము లేమి సూత్రింపలే దని గమనింపఁదగును.

వికాసవ్యాఖ్య ప్రస్తావించిన 'ద్రుత మనఁగ నకార మనుట' యను దానిం బట్టి యొకయంశ మూహింప నవకాశ మేర్పడుచున్నది.

'ద్రుతంబుమీఁది ద్రుతంబు కానంబడియెడి' ననుచో ద్రుతముపై రావలసిన ద్రుతమును స్వరూప మెట్టిదియున్నను గావుట కాధారము లేకుండుట యింతకు ముందు గుర్తించితిమి కదా. కాఁగాఁ గేవలము పొల్లు నకారమే కావలయును 'నకారంబు ద్రుతం' బని పొల్లునకారమే ద్రుత మని చెప్పినను దరువాతిసూత్రముచేఁ బ్రత్యయాగమాద్యవయవాత్మకమును వలెప్రభృతులతుదినున్నదియు నగునుత్వవిశిష్టనకారమే ద్రుత మని నియమింపఁబడుచున్నది. కాఁగా నిట ద్రుతం బగు నన్న నేది రావలె. (వలెప్రభృతుల నట్లుంచుదము.) ప్రత్యయాగమాద్యవయవాత్మక మైననున్నను కావలెను. ఇది యాగమమే యుంతము. కాని యాగమముగా సువర్ణ మైన నయ్యాది ద్రుతముగా గుర్తింపనవుఁ గాని ద్రుత మాగమ మవు నన్న 'ను' వర్ణ మగు ననుట యెట్లు? ఇటఁ బరస్పరాశ్రితత్వము విస్పష్టమే కదా. కావున ద్రుత మనఁ జెప్పుట కంటె నకారంబును విధించుటయే యుచితము. నకార మనుటచేఁ బొల్లనకారమే యవును. అదియును కాక అదియునున్ - కాక యని న్నౌకడి. ఇయ్యది ద్రుతప్రకృతికమె. అనఁగా సింధుఁ జివరిపొల్లనకారము ద్రుతమె యవును. కాఁగా 'నకారం' బని విధించుటను బట్టి ద్రుతస్వరూపము ద్రుతాంతము లైనపదము లనుసూత్రముచేత నియమింపఁ

బడుటయే సూరియుద్దేశ మని సూచితము నైన దనవచ్చు. కాఁగా ద్రుతప్రకృతికముపై నగు నకార మంతయుఁ గలవి ద్రుతప్రకృతికము లగుటయు నయిన విధింపఁబడిన నకారము ద్రుత మవుటయు సిద్ధించు. ద్రుతం బని విధించుటకంటె నీమార్గమున స్పష్టత గల దనవచ్చును.

'ద్రుతాద్ద్రుతి' యను కారికాభిప్రాయమునె యీసూరి సూత్రముఁ జెప్పెనని యంగీకరింపవచ్చు. అట నహోబలుఁడు 'ద్రుతాద్ద్రుతి ఇత్యత్ర ద్రుతశబ్దః కేవలనకారనువర్ణకత్వయసాధారణ ఇతి ద్రష్టవ్య' మ్మనె. ఆచ్చోఁ గ్రమమునుబట్టి పూర్వ మున్నద్రుతము నకారపుఁబొల్లయే కావలె ననియు మీఁద నవుద్రుతము నువర్ణము కావచ్చు ననియుఁ దలంప నవకాశము గలదు. ద్రుతంబుపై నకార మనుటలోఁ బూర్వ మున్నద్రుతమే న(ని,న్)వర్ణము కాఁగా మీఁద నవునది మాత్ర మెప్పుడును బొల్లనకారమే యని స్పష్టము చేయఁబడుచున్నది. సింహమునుం జూచె నిత్యాదిస్థలములయందును సింహమునునుజూచె ననుటిరూపములు లేకుండుట స్పష్టమే.

కావున నిట్టియుల్బంధములను వారించుకొనుటకుఁ గాక 'నకారం' బనుదానిచే నకారపుఁబొల్లునే చేయుట నినువర్ణములను జేయుటకంటెఁ గొంతవఱ కుచితముగా గుర్తింపవచ్చును. ఇట్లు చేసిన నకారపుఁబొల్లుసంజ్ఞితము ద్రుతమే. 'నకారంబు ద్రుతం' బనుట యిట్టి (నువర్ణమునుండి సిద్ధింపని) నకారమునకును గ్రాహకమే యనవలసియున్నది. ఇందుకై సూరి నువర్ణము ద్రుతం బనక నకారం బని సూత్రించె ననరాదన్నను నిదియు నొకప్రయోజనముగా గుర్తించుట దోసముగాదు. ద్రుతప్రకృతికములను వివరించుస్థలమునఁ దానునేనులలో నువర్ణమును జూపి తన్మున్ ఇత్యాదులలో నకారపుఁబొల్లును జూపుచో నానకారపుఁబొల్లు న(ని)వర్ణములస్వరలోపముచే నేర్పడినదే యయ్యుతు

సువర్ణముతో పాటు పొల్లునకారమును ద్రుతముగాఁ బ్రత్యేకముగా సూచించు నభిప్రాయము గల దేమో యనవచ్చు.

ఇంకను సాంకేతికలక్షణమున సమాసాదులందుఁ జెప్పంబడిన నుగాగమము ద్రుత మగుటయు విశేషమే యనవచ్చును. సున్నాంబు ద్వితీయా, తృతీయాదులకు నుగాగమం బగు' ననుమున్నగు [illegible] లందలి నకారము ద్రుతప్రకృతికములవిషయమున ననుసరించి ద్రుతముగా గుర్తింపవచ్చును. సామాసికనుగాగమము నెట్లు? 'చిగురును' కయినప్పు ఆనుకీతిగా [illegible] జెప్పబడిన నకారమును ద్రుతముగా గుర్తించుట కాధార మేది? ఇందుకయి నకార మెల్లయెడల ద్రుతమే యని చెప్పుచోఁ బెక్కిబ్బందులు గలుగుట నింతకు ముందు గమనించియున్నారము. అనువు ఇత్యాదులలో నలోపప్రసక్తి, చేను, పేను ఇత్యాదులు ద్రుతాంతములే గాని మరి ద్రుతప్రకృతికములు గావలసివచ్చుట మున్నగునవి. ఇంకను జేను పేను ఇత్యాదులలో ద్రుతప్రకృతికత్వము లే దనియును ద్రుతాంతత కలదనియుఁ జెప్పుచో 'శబ్దసాంతంబునందు ద్రుతస్వరంబున కేని ద్రుతంబున కేని' యనుసూత్రముచే నాయాయిలోపములు రావలసియుండును. అయ్యది ప్రయోగవిరుద్ధ మగుట యసమంజసము కాదు. వచ్చుచున్నాను, రాను ఇత్యాదులలో (ద్రుతప్రకృతికత్వము నున్నను) జనకమన్నము ద్రుతమే యనుట్లు ను మరిలోపము గాదు కాదు. (దీనికి బింద్వాదిద్రుతకార్యములు నప్రసిద్ధములే యనవచ్చును.) అట్టెయెడల [illegible] సూత్రముచే (స్వరలోపము క్వాచిత్కముగఁ గల దని [illegible] నేమో కాని) ద్రుతలోపము తత్సూత్రమునందలి బహుళపదముచే వారించుకొన వలసియున్నది. అట్టి మీను, చేను ఇత్యాదులందును నాలోపము బహుళపదముచే వారించుకొనుట కవకాశము గల దనవచ్చును. కాని యుక్తమైకవచన మగునకారమునందు ద్రుతత్వాంగీకారమువలన స్థలాం

తరమునఁ బ్రయోజనము గలదు. కాని చేన్వాదిప్రథమాంతపదములం దాపదమునకే నైనను వర్ణమును ద్రుతముగాఁ జెప్పుటవలన నెచ్చటను బ్రయోజనము లేదు గదా. అంతే కాక నకారం బనుదానిచే 'నను'లు గ్రహింపఁబడుట కుదురక పోఁగా నట్లు గ్రహించు నెడఁ కని, కాని ఇత్యాద్యనుబంధ శబ్దగతనివర్ణమునకు ద్రుతత్వ మంగీకృతమై ద్రుతకార్యములు ప్రసక్తి తప్పదు. కాఁగా నకార మెల్లయెడల ద్రుతమని చెప్ప వీలు లేదు. చిగురుచు-కయిదు విత్యాదులందలి నానునకే నున్న ద్రుత మనుట యెట్లు? ఇక్కడఁ గూడ నాస్థలమున ద్రుతకార్యములను బ్రస్తావించి చూపినసామ్యము నాశ్రయించియే (ద్రుతప్రకృతికత్వమును) ద్రుతత్వమును గుర్తింపవలసియుండునా?

ప్రౌఢవ్యాకర్త 'ప్రత్యయాగమాన్వయాత్మకమై' యనుటచే నాగమనువర్ణ మెల్లయెడల ద్రుత మైనది. ఇంకను నేను, నాచేతను ఆయన్యను ఇత్యాదులయందలినువర్ణమునకు ద్రుతత్వము సిద్ధించుటకయి ద్రుతప్రకృతికములను జేర్చుకొన్నమాత్రము నాశ్రయింప నక్కర లేదు. ఆగమనువర్ణము ద్రుత మనుటంబట్టి తృతీయాదులకుఁ జెప్పిన యాగమనువర్ణముతో పాటు సమాసములం దాగమముగాఁ జెప్పిన యానునకుఁ గూడ ద్రుతమె యగుట ప్రౌఢవ్యాకర్త లక్షణమునఁబట్టి సిద్ధించుచున్నది. అట్టియెడ కాళము సూత్రలక్షణమున స్పష్టముగాఁ గానరాదు. ఇంకఁ బ్రౌఢవ్యాకర్త వివరణమున 'వలెను' ప్రభృత్యవ్యయములం దావలనిదే యయిన 'ను' వర్ణమునకు ద్రుతత్వము సిద్ధింపక పోవుట లోపము. బాలవ్యాకరణమున సామాన్యమైనను నకారమును ద్రుతముగాఁ జెప్పుటను ద్రుతప్రకృతికములు నాధారము గాఁ రాదు. ఇంక వలెప్రభృతులను నోటిప్రభృతిశబ్దములచే సామాసికముగా గమాంతములను గ్రహించి వానికి ద్రుతప్రకృతికత్వమును ఉన్నాలమున సామాసికనునకును ద్రుతత్వమును దెలియుట యొకమార్గ

నైయున్నది. 'నమ్మాతః' అని సుమ్మను జెప్పినది. తెనుఁగుని యందును దానిద్రుతత్వమునకు స్పష్టమైనయాధారము వెదుక వలసియే యున్నది.

తె. వ్యా. వి. అసలు ద్రుతనిరూపణవిషయమునందు సూరి కొంత తికమకపడె నని యంగీకరింపక తప్ప దనుట విచార్యము. నకారంబు ద్రుతం బనుదానిని దరువాతిసూత్రము ననుసరించి సమన్వయముతో నర్థము గ్రహించిన నందుఁ దికమకలపరిస్థితే దని గుర్తింపవచ్చు. ఈతికమకలను దొలఁగించుటకై యుద్ద్యోతవ్యాఖ్యాత యత్నించె నని (తె. వ్యా. వి.) పేర్కొనుట విశేషమె. కానీ యీ ప్రయత్నములో నుద్ద్యోతవ్యాఖ్యాత పెక్కుతికమకలను గల్పించె ననియు గుర్తింపవలసియున్నది. (చూ. బా. సూ.)

అయిన ద్రుతాంతము లైనపదము లనుసూత్రపువరణానుగుణముగా ద్రుతస్వరూపమును గుర్తింపఁజేయుటలో సూరిత్రయము లేదనఁదగునేమో కాని తదనుగుణముగా ద్రుతస్వరూపనిర్ణయమున సమగ్రత లభించుచున్న దని మాత్రము చెప్పఁదగును. ద్రుతము నుజేర్కొన్నసూత్రమునొద్దనే ద్రుతస్వరూపమును వివరింపమునఁ జెప్పినచో స్పష్టత కుపకరించెడి దని చెప్పవచ్చును. ఆగమనకారము ద్రుతత్వమును స్పష్టము చేసియున్నఁ జిగురును (కయిందువు) ఇత్యాది సామాసికనుగంతములను ద్రుతప్రకృతికములలోఁ బఠించుకొని తన్సూత్రలమున నుక్కునందు ద్రుతత్వ మూహించుకొనవలసినయవసర ముండెడిది కాదు గదా. 'ద్రుతాంతో న్య నః' అని చిం. చెప్పినట్లుగాఁ జెప్ప వలసినంతటియవసరము సూరికి లేదనవచ్చును. కాని కేవలము 'నువర్ణంబు ద్రుతం' బనురీతిగా సూత్రించుటయు ద్రుతస్వరూపమునకు సమగ్రముగా నిరూపకము గామిం జేసి చిం. అభిప్రాయ మిది యని సూచించుటకు మాత్రమే కాకయు నకారంబు ద్రుతం బని సాక్షా

రణముగాఁ జెప్పియుండునని గ్రహింపఁదగును. ఇంతకంటెను విశిష్ట మైనవ్యుత్పత్తితో నెది యేని ప్రయోజనము నుద్దేశించియే సూరి నకారం బని సూత్రించెనా? అది యిప్పటికి స్పష్టము గాకున్నది. సూక్ష్మముగాఁ బరిశీలింపఁదగును.

ప్రస్తుతపరిశీలనమును బట్టి నకారంబు ద్రుతం బనుటలో నభిప్రాయ మిట్లు గుర్తింపవచ్చును.

చింతామణిలో ను,ని,న్‌లు ప్రత్యేకముగా ద్రుతము లగుటచే నట నేటియు నిర్దేశింపక నకారం బని సామాన్యముగాఁ జెప్పుట నుచితముగా గుర్తింపవచ్చును. (చింతామణి [వి. వి.ల]లో లక్షణములకు వివరణాదులను తత్కర్తలు చేయకుండుటయు నిట గమనార్హము.)

'కవిభల్లటైః' అనుసూత్రమునఁ జింతామణి 'ఏషు ప్రథమైకవచనాంత్రేతే నాన్తాదయోఽపి కథ్యన్తే' యన్నది. అట నలోపము విధింపఁబడుచున్నది గావునఁ దదనుగుణముగా నాంతము లనఁగా నువర్ణాంతము లని గుర్తింపవలసియుండుట స్పష్టము. (ఇట్లే లువర్ణాంతములు లాంతము లనుకేతిగా నిట సంగ్రహింపవలె.) ఇట్టిదాని ననుసరించి నన్నయ — ద్రుతస్య యని నునివర్ణముల రూపమున నున్న ద్రుతమునకాలుగాకార్యములు సిద్ధించుట యవిరుద్ధ మని తెలియవచ్చును. అప్పకవియు ద్రుతప్రకృతికములను నునివర్ణాంతములుగాఁ జూపియు వానిని నాంతము లని వ్యవహరించుట గమనింపవచ్చు. సరళస్థిరములు దాఁకి నాంతపదంబు లూఁదుపలికెడుచో సంధులు గాంచును తత్సర్గంబుల నాటిటిచెంతఁ దక్కఁ బొల్లు లగు నాకీ' (అప్ప 5-145) యని పొల్లు లవుటను జెప్పుటను ముందే ద్రుతప్రకృతికములు ద్రుతాంతము లను నర్థమున నాంతపదము లనెను. (ఇటఁ జెప్పినసంధిస్వరూపము 5-87 పద్యము ననుసరించి గ్రహింపఁదగును.) కాఁగా నాంతపద మనఁగా నుని (స్వరసహితము) అనుద్రుత మంతమందుఁ గలపద మని యర్థ మగు

చున్నది అనఁగా పదముఁ జివర నున్నను,ని (న్) అనునవి ద్రుతములే యనుట స్పష్టము ఇట్టి సూత్రాధారముల ననుసరించియు నాంత మన ద్రుతాంతము. అనఁగా నుని (న్) వర్ణాంతము ద్రుత మన నుని(న్) వర్ణము. అనఁగా న (కారము) అనఁగా (ద్రుతము) ను, నివర్ణ మని తేలుచున్నది గదా. ఇట్లే 'నస్య లుగ్వా,లోపో నః ప్రాయశోఽద్రి హా' మున్నగాఁ జిం., కే. వి. వచనములలో నస్య, నః అనురీతిగాఁ జేర్కొన్నను నిను (న్) ద్రుతములకే యుక్తార్థములు సంభవించుటలో బాధ లేదు. (ద్రుతంబు మీఁద నకారం బను సూరిలక్షణమునకు వీనితోఁ బోలిక లేదు. అది నకారమును విధించునది కాఁగా నివి యంతకు ముందే యున్నదానికాయూంకార్యములు చెప్పునవి.)

కాఁగా నస్య, నః, (నకారస్య) మున్నగురీతిగాఁ జేర్కొన్న స్థలములును ద్రుతము ను,ని(న్) వర్ణము లనుటకు బాధకములు గానేర వని స్పష్ట మగుచున్నది.

ఇంక సూత్రప్రణాళికలో ని,న్-లు నువర్ణమునుండియే సిద్ధించుట ననుసరించి నువర్ణంబు ద్రుతం బన నవకాశమున్నను నకారం బనియే చెప్పఁబడినది. ఇటు. 1. ద్రుతవిషయమున జింతామణియభిప్రాయము నిట్టిదే (నునిన్) యని (ప్రౌఢవ్యాకర్త స్పష్టముచేయఁగా) విస్తృత ప్రయోజనముతో సూచించుట. 2. నువర్ణం బన్నను ద్రుతస్వరూప నిర్ణయము సమగ్రము గామి, 3. అట్లని ప్రౌఢవ్యాకర్తవలె లేదా తాను సూత్రాంధ్రమునఁ జేర్కొన్నట్లుగాఁ బ్రత్యయాగమావ్యయాత్మకనువర్ణం బన్నను వలెప్రభృతులనువర్ణము సంగ్రహింపఁబడమి, (ప్రత్యయాదిగాఁ బై రీతిఁ జెప్పినఁ దానునేనుల సంగ్రహింపఁబడి చేను పేన్వాదుల వారింపఁబడును.) 4. ద్రుతప్రకృతికనిర్ణయముచే ద్రుత స్వరూపము సంగ్రహింపఁబడ నవకాశము గలిమి సుప్రితనిర్ణాయక లక్షణమున లాఘవసంపాదనము, (ద్రుతమునే వివరింప ద్రుతప్రకృతిక

వివరణము స్పష్టతకే యగుచు గావున ద్రుత, ద్రుతప్రకృతికవివరణములలో నేదో యొకటి మాత్రమే ప్రయోజనవంత మగును గావున నట్టి ప్రయోజనము ద్రుతప్రకృతికములయెడఁ గల్పించె నన్నమాట)- అనురీతియభిప్రాయములతో నకారం బని నిర్దేశించియుండును సూరి. దీనివలన ద్రుతముపై నగునకారమునకు ద్రుతత్వము విశేషము గాఁగుంట యవాంతరప్రయోజనము. (కన్ ప్రభృతులలో స్వరలోపానంతరమే నకారము ద్రుత మగు నని సూరి తలంచియున్న దనియు నిట సంగ్రహించుకొనవలసినదే.)

పదాంతనువర్ణంబు ద్రుతం బని సూత్రించినఁ గల్గునిబ్బందులు బా. సూ. లో స్పష్టము.

ఇంక నితర మయినప్రయోజన మెదియో సూరి యుద్దేశించె నేమో అయ్యది యింకను బరిశీలించి గుర్తింపఁదగును.



శబ్దగతనకారము ద్రుతమా?

ఆంధ్రలాక్షణికులమతమున శబ్దావయవమగు నకారము ద్రుతమా కాదా యన్నయంశము మిక్కిలివివాదాస్పదముగాఁ జేయఁబడియున్నది. వజ్ఝలవారు చింతామణివికృతివివేకములమతమున నిట్టిది ద్రుతమే కాని సూరిప్రభృతులమతమునఁ గా దని నిశ్చయించిరి. తె. వ్యా. వి. "ప్ర. ఆ. అవయవికము గానియిట్టినకారమును ద్రుతమనియు ఈనకారమునకుఁ బ్రకృతులైన పదములను ద్రుతప్రకృతికములనియు సంజ్ఞలను గల్పించె" (357) నని పేర్కొన్నది. ఇది యుచితముగాఁ గానరాదు. ప్రథమాచార్యునిమతమున నావయవికనకారము ద్రుతంబు గాకపోయినను 'అవయవికము కానినకారమే ద్రుత మను నర్థము 'ద్రుతాఖ్యో నః' అనుసూత్రముచే సిద్ధింపదు. ఇంకఁ గళలను నిరూపించుచు 'త్రిజ్మధ్యశేషషష్ఠీ నస్' అని పేర్కొనియెను. కాఁగా నుసంతములు కళ లవుటచేఁ జేను, పేను, కను, చను మొదలగునవి కళలే యగు ననవలె. 'ద్రుతో న ఏషాం స్యాత్' అను వివరణమునుబట్టి యిందలినకారము ద్రుతము గా దనుకొనవలె. ద్రుత మనుకొన్నపక్షమున నుసంతములైనను గళలు గాక ద్రుతప్రకృతికములే కావలసివచ్చును. కళ లని నిశ్చయించుకొని నకారము ద్రుతము గా దనుకొనుపక్షమున నావయవికనకారము ద్రుతము గా దనవచ్చు. కాని యది నిర్ణయింపవలసినది ప్రయోగము లవుట గమనార్హము. ప్రయోగములం దివి ద్రుతాంతములుగాఁ గన్పించునో నావయవికనకారము ద్రుతము గా దని చెప్పుటకు 'ద్రుతాఖ్యో నః' అనుసూత్రమునకు శక్తి చాలదు.

వజ్ఝలవారు చిం., వి. వి.లమతమున నావయవికనకారము ద్రుతమే కాని సూరిమతమునఁ గా దనిరి. సూరిమత మేదో ముం

దుగాఁ బరిశీలింతము. వ్యా. సం. స.లో నిట్లు చెప్పినవజ్ఝలవా రంతకు ముందు చిం. వి.ప.లో నిట్టియభిప్రాయమునే పరామర్శించుచు నిట్లనిరి.

కందోయి :

"వీరు సయితము కందోయి మొదలగుతావులందుఁ దమనూత్న సిద్ధాంతమును గోల్పోయిరే కదా. (199) ఇట గురు ప్ర. మతమును విమర్శించినను దమసిద్ధాంతము మాత్రము బాలవ్యాకరణమునందు సయితము శబ్దగతనకారము ద్రుత మనుటయే యన్నమాట.

'కన్ - దోయి' అనురీతిగా నున్నచో నున్ననకారము శబ్దగతము కాదనియు నాగమమే యనియు నెవ్వరేని... 'కన్ను-దోయి (సంధి 25) కన్నును - దోయి (ప్రౌఢ.సమా. 36) న్నులోపము. అను రీతిగా సమర్థించినను ఈమార్గము...(చిం.వి.ప. 200) సరిగా దనియే వారియభిప్రాయము. ఎవ్వరేనిట్లు చెప్పినను అన్నవీరే వ్యా.సం.స. (100)లో నిట్లే చెప్పిరి. కావున్న నిందు 'న్ను' లోపమునకుఁ బ్రౌఢ వ్యాకరణసూత్రముతో పాటు నిక్కలాదిసూత్రము సైతము చూపిరి. పైని జిం. వి. ప. లో నేది నవీనుల ద్రుతసిద్ధాంతమునకు భంజకమనిరో దానిని మార్గాంతరమున సమన్వయించి "శబ్దావయవనకారమునకు ద్రుతత్వము లే దని సూరి పక్షమున సిద్ధాంత మేర్పడుచున్న" (వ్యా. సం. స. 100) దనిరే కదా. కాఁగా సూరిమతమునను శబ్దగతనకారము ద్రుతమే కావలయు నని మొదట భావించిన నావిధమునట్లు గా దనియే వీరు సిద్ధాంతము చేయుట స్పష్టము. చిం.వి.ప.లోని సిద్ధాంతమునే తదు. సముచితహేతువులతోఁ జేకొన్నది.

ఇంక నిట వీరు చూపినప్రక్రియ గమనార్హము. 'న్ను' వర్ణము నిక్కలాదిసూత్రముచే లోపించినను లేక 'ఆచ్ఛికసమాసములం' దను సూత్రముచే లోపించినను సంతకుముందు బాల.సంధి. 25 సూత్రముచే

నైననుగాగ మబ్లియుండు. అట్టియెడల నుగాగమమును సూరి కన్-దోయి అనురీతిగా నకారపుఁబొల్లుగాఁ జూపు టెట్లు గుదురును? వజ్ఝలవారును నువర్ణమునే నాగమము చేసిచూపిరి. (వ్యా. సం. స. 100) కాఁగా నిట నుగాగమమును నకారపుఁబొల్లుగాఁ జూపరాదు. సూరి యీసూత్రముకడనే వక్ష్యమాణవిధిచే నీద్రుతమునకు స్వత్వము లే దని చెప్పెను. ఇట నగాగమము నకారపుఁబొల్లగానే వచ్చినచో చిగురునైదు వను సంశ్లేషమును సాధువుగా నంగీకరించి చిగురున్గైదువు (ఇది స్వత్వము గావలెఁ గదా) అనుదానిని నిషేధించుట కేవలము వ్యర్థ మనక తప్పదు. సూరి నొకచో వచ్చెన్బుసి యనుదానిని సంశ్లేషస్థితికి నుదాహరించియున్నాఁడు. చిగురున్గైను వనునది యట్టిదే గదా. కాఁగా నిట నిషిద్ధ మయినది 'చిగురునుగయిదువు' అనునట్టి స్వత్వరూపమే గావలయు నన్న నాగమముగా వచ్చునది నుస్వరూపమే గావలయును. చిగురుసు-కయిదు వనుచో 'ను' అనున దాగమమై కన్ - దోయి యనుచో నకారపుఁబొల్ల యాగమ మయిన దనుట నక్రమము గాదు గదా.

ఇట గు. ప్ర. కర్త కన్న (ప్రకీ. 7) కను (ప్రకీ. 16) కన్-దోయి అని కాఁగా సంధి 17 సూత్రముచే నకారము లోపించి కదోయి అను అనిష్టరూపము కావలసివచ్చుచున్నది. (57) అనెను. ఈ వివరణము శబ్దగతనకారమే ద్రుత మనునభిప్రాయము గల్గించుచున్న దనుట యుక్తమే. వజ్ఝలవా రిట్లన దానిని విమర్శించుచు గు. ప్ర. చింతామణిప్రసంగము (వ్యా. సం. స. 105) సన్నద్ధముగఁ జేసినది. గు. ప్ర. కర్త వాక్యములందలి యనౌచిత్యములను వజ్ఝలవారు సముచితముగా స్పష్టము చేసిరి. మొత్తముమీఁదఁ జివరకు శబ్దగత నకారము ద్రుతముగా నంగీకరింపక పోవుట గు. ప్ర. మతముగాఁ దేలినది. (వ్యా. సం. స. 106)

పేటికావ్యాఖ్య 'సంధి.25 సూత్రముచేఁ గావలసిననుగాగమము కర్మధారయమునందే గాని షష్ఠీతత్పురుషములందు సంభవింప దని యవ్వోప్పటీకకర్తలు స్పష్టము చేయుటచే నిట సూరి బిందువు నవ యనునకారమునకే విధించె ననక తీర' (76) దన్నది. కాని వజ్ఝులవారు సింగభూపాలుని యనుచో నితరస్థలమున షష్ఠీతత్పురుషమందు నుగాగమ మగుటకు సూరి ప్రశ్నించినదే యున్నాఁడు గావునను గన్నంగన ఇత్యాదిగాఁ బ్రయోగములం దని ప్రసిద్ధమే యయి యుండుటచేతను సంధి 25. సూ.చే షష్ఠీతత్పురుషములందు నుగాగమము రా దనుటను సముచితముగా ఖండించిరి. ఏమైనను శబ్దగతనకారమే ద్రుత మని పేటికావ్యాఖ్య భావించుటయుమాత్రము గుర్తింపవలసి యున్నది. కాని షష్ఠీసమాసములలో నుగాగమ మగుట సూరి కభిమతమే యని గుర్తించుచో కన్ అనుదానికి యావశ్యక మని కాక యని సంధి 5. చే నైననుగాగమమే యని పటిక తలంచునవకాశ మున్న దనియు గుర్తింపవలసియుండెను.

దీని నాధారముగాఁ జేసికొనియే కాఁబోలును, అనఁగా షష్ఠీసమాసములలో నుగాగమసిద్ధిని గుర్తించుటచేతనే గావచ్చును వజ్ఝులవారు కన్ అనుదాని నకారమును నుగాగమసంబంధిగాఁ జైని సమన్వయించిరి. అది సరిగా దని స్పష్టమే. కను. శబ్దగతనకారము ద్రుతమని యీ సందర్భమున సమన్వయించినది. నర్సింగవ్యాఖ్య 'యథార్థమెట్లున్నను కన్ను, కను, కన్ అనువానిలోనివర్ణమును పూర్వప్రయోగములబలమునుబట్టి సూరి ద్రుతముగనే నిర్ధారించి వ్యవహరించుచున్నాఁ డనుట స్పష్ట (107) మన్నది. ఆయథార్థ మెట్లున్నదో యీవ్యాఖ్య స్పష్టము చేయుటలేదు. కాని పూర్వప్రయోగములబలమునుబట్టి నిర్ణయించునపుడు యథార్థ మెట్లో యుండునవకాశము లేదు. కాని పూర్వుల ప్రయోగబలమే దీనికిఁ జాలకున్నది. 'కన్' అని సూర

నుంటఁ జూపె. కన్ను కను అనువానిలోఁ గూడ నువర్ణము ద్రుత మని సూరిమతముగా నీవ్యాఖ్య చెప్పుచుండె. అట్టియపుడు కన్ను అనియో (పాడెను అనుదానివలె) కను అనియో గాక 'కన్' అని యేల యిచ్చె? కన్ను కను అనువానిలో నున్ననువర్ణములు ద్రుతము లే యగు ననుటకుఁ గలిగినపూర్వుల (ఇతరుల నైనను) ప్రయోగముల బలము నీవ్యాఖ్య స్పష్టము చేసిన బాగుండెడిది. నున్నను వర్ణము లిట్టివి ద్రుతము లనుటకుఁ బ్రమాణము గాని యాధారము గాని లేదు. చెప్పఁదలచిన 'కన్' అనునీతి నుదాహరించుటనుబట్టి స్వరలోపానంతరము మిగిలిన నకారముపొల్లుమాత్రమే వీనియందు ద్రుత మని తను. వలెఁ జెప్పుట యుచితము గాఁగలదు.

ఇంతటియిబ్బంది యను నేల? యని బాలవ్యాకరణవికృతి 'కను-దోయి' అనుచో 18 సూ. చే సంశ్లేషము వచ్చి కన్దోయి, 19. సూ. చే నువర్ణమునకు నింపుసున్న వచ్చి కందోయి' (వి-52పుటలు) యని పేర్కొనె. సూరి 'కన్-దోయి' యని పొల్లునకారముఁబొల్లును జూపి దానికి బిందువును జేయఁగా వీరు నువర్ణమును జూపుట యింత. సూరి నువర్ణము నేల చూపలేదో పరిశీలింప లేదు. 'కను, చను, పెను మొ॥ శబ్దములలో నువర్ణమును గూడ ద్రుతముగానే పూర్వులు దలఁచిరి. (50) అని వివృతివ్యాఖ్య పేర్కొన్నది. అట్లు చెప్పినయాపూర్వులెవరో తెలియదు. కాని కను, చను ఇత్యాదులలో 'ను'వర్ణమే ద్రుతమనునభిప్రాయము సూరికే యున్నయెడల 'కన్-దోయి' యని నకారపుఁబొల్లు నేల చూపెను? అనవసరముగా స్వరలోపము చేయు ప్రక్రియాగౌరవ మేల? 'పెను' అనుదానిలోను నువర్ణము ద్రుతమనుటయు సరి కాదు. పెను శబ్దమును (లేదా పెద్దశబ్ద మనఁదగు ననిపించు. పెద్దస్య పెనుః పెన్నరచి సూత్రాంధ్ర.) ప్రాంతాదులలోఁ జేర్పఁగాఁ బెందోడలు ఇత్యాదిరూపము లవును, పెందూళి, కింజడ

యనురీతిగనే కందోయి యనునప్పుడున నకారపరకముగాగమము లుప్తశేషమున కంగీకరింపవలెను. గన్నశబ్దమున బ్రాంతములలోఁ జెప్పఁబడఁగా వర్ణంబులు సహితము నకారాదే గ్రహింప నవకాశ ముండును. కాని కన్దోయి యనునది శిష్టరూపము మిగిలినవానికి సిద్ధ రూపముగా నుండుటచే సూరి దీర్ఘసాధనముకై యర్థంబులలోఁ జెప్పఁ యుండఁ దగదు. ఆ స్థలమునఁ దొలియచ్చు మీఁదివర్ణములకు లోపము రాఁగా లుప్తశేషమునకు ముక్కు. రూపవిలెఁ గానఁ బొల్లనకా రము చూపుటయు సరిగాదు. ఏ దేశ్యము నను కవృత్తి కను, చను, పెను వెం॥ వానిలో నవర్ణమునకు ప్రమత్త్వమును బ్రస్తావించుట సరి గాదు. సూరిసమ్మతమును గాదు.

ఘంటాపథవ్యాఖ్య పూర్వోక్త మెల్ల నిరసించి కొంకనము న్యాయమార్గమును జూపినది. వ్యాఖ్యాతారికి నీవ్యాఖ్యయు నుగాగమ మును జేసి నిక్కలాదిసూత్రముచే 'ను' లోపింపఁజేసినది. నుగాగమ మవునప్పుడు నకారపుఁబొల్లును జూపుటె యుక్తి వ్యాఖ్యలవారిని విమర్శించి నందుటచే నీవ్యాఖ్య నిక్కలాదిసూత్రముచే వ్యాఖ్యలవారికంటె నెక్కు వగా నుగాగమమునందు సార్థక్యము లోపము మను నన్నది. ఈ మత్వ లోపప్రసంగము కేవలము కన్ - దోయి యనురీతిగా సూరి నకారపుఁ బొల్లును జూపుటను సమర్థించుటకు మాత్రమే చేసిన దని స్పష్ట మగుచునే యున్నది. (వ్యాఖ్యవారికీ యూహ కల్గనే లేదు.) లేనిచో నిక్కలాదిసూత్రముచే నుగాగమమునందలి యుత్వమునకు లోపము చేయుటవలన నే దేని ప్రయోజన మున్నదా? ఘంటాపథ మేమియుఁ జెప్పకుండ లేదు. ఊహించుటకు నేదియుఁ గానరాదు. ఉత్వ మును విశేషముగా లోపింపఁజేయుటవలన కందోయి కన్దోయి యను రూపములే కాని కనుదోయి యనురీతిగా నుత్వసహిత మగు నకార ముండనేర దనియు సమర్థించునవలె. కాని యిట్టివి సమాసములే

యాపుటచేతను సమాసంబున ద్రుతంబునకు స్వత్వంబు లేదు గావునను 'ను' అనునాగమములోనియుత్వమునకు లోపము చేయు కున్నప్పటికిని నాయుత్వముతో నున్నకనుదోయి యనురీతిరూపము లుండుటకే యవకాశము లేదు. కాని 'కనుదోయి' యనురీతిరూపములు సైత ముండుట యవిరుద్ధము. ఉత్వలోపముఁ జేయుచున్నను కనుదోయి యను స్వత్వరూప ముండదు గదా. (ఉత్వలోపముచేఁ గన్దోయి యన్నది సంశ్లేషము కాఁగా కన్‌దోయి యన్నది స్వత్వము కావలె. కన్దోయి యనురూపము నంగీకరించి కన్‌దోయి యనురూపమును నివారించు కొనుటలోఁ బ్రయోజన మేమియు లేదనుట స్పష్టమే.) ఈపక్షమున నిట స్వత్వమును నంగీకరింపవలె నేమో. వచ్చెన్ ఋషి యనుదానివలె కనుదోయి యన్నది గూడ సంశ్లేషమే యగునా? స్వత్వ మేది? కన్‌దోయి యనురూప మున్నను నందలినువర్ణము (నుగాగము) ద్రుతము స్వత్వము గాదు. కన్నశబ్దమునందు జడ్డలోపముచే నేర్పడినయీ 'కను' అనురూపములోనినువర్ణము శబ్దగతమే యని గుర్తింపఁదగును. కాఁగా ఘం. నుగాగమమునందలియుత్వమునకు లోపము చేయుటలో నెట్టిప్రయోజనము లేదనియు నింక సూరి నకారపుఁబొల్లను జూపుటను సమన్వయించుటకయి యాశ్రయింపఁబడినమార్గమే యనియు స్పష్టమవుచున్నది. మఱి సూరికి నిట్టియభిప్రాయమే యుండియుండునా? ఉత్వలోపముచే నాతఁ డేమిప్రయోజనము నుద్దేశించెను? ప్రయోజనము లేనియిట్టిప్రక్రియాగౌరవమునకు సూరి పాల్పడె ననుట యంగీకారయోగ్యముగా లేదు.

ఘంటాపథము "సూరిమతమున నువర్ణము ద్రుతము. నుగాగమమునుచో 'న్' ఆగమ మనుట సరికాదు. అన్నచో చిగురున్ గయిదువంటివి స్వత్వము లయిపోవును" (48) అని పేర్కొన్నది. అట్టియెడల నుగాగమ మనుటవలన నువర్ణమే కాఁగా నది ద్రుతమే

యవుచుండఁగా సిక్కలాదిసూత్రముచే నుత్వమును లోపింపఁజేయు నప్పుడు ప్రయోజనవిశేష మేమి? చిగురున్గయిదువ వనురీతిని నివారింపనక్కరలేదు గాఁ నట సవర్ణమే యున్నది. ఇట సవర్ణమునందలి యుత్వమును విశేషముగా లోపింపఁజేయుటచే కన్దోయి యనురీతి స్వత్వము వారించుట ప్రయోజనము గావచ్చి యుండును. కన్దోయి యనురూపము నంగీకరించు కన్దోయి యనునది యసాధు వని నిర్ణయించుటలో యుక్తి యేమి? ఉత్వలోపము చేసినమాత్రమున సమాసంబున ప్రాప్తమునకుఁ జేసిన స్వత్వనిషేధ మెట్లు ప్రవర్తింప దనవచ్చునా?

(చిగురున్గయిదువ వనురీతి రూపములే యితరసుగాగమస్థలము లందు నివారింపవలసియుండుటవలన) సుగాగమమునం దెచ్చటను జేయనియుత్వలోపప్రసంగ మిాస్థలమునందు మాత్రమే కల్గుట కంతటి వైశిష్ట్య మేమి? ప్రయోజనవిశేష మేమి?.

కన్నుదోయి కనుదోయి యనువులలో నిబ్బంది లేదు. పదాది స్వరముతోఁ గూడిన సంధిస్థలమునందు జడ్డలోప మనుట కభ్యంతరము లేదు గదా. కనుదోయి యనువు. ద్రుతేతర నకారవర్ణముతో సీసితి కెట్టిబాధయు లేదు. 'సుగాగమమును' స్వరలోపపరహితముగ సవర్ణముగనే చూపినచో స్వత్వము సమాసమున నిషిద్ధ మగుటంజేసి కనుదోయి యనురూపము నివారింపఁబడు నను బాధయు లేదు. అయ్యది ద్రుతము కాకున్న నేమి? కనుదోయి యనురూపము పయిరీతిగా నుండ నవకాశము గలదే కద. సూర్యాంతమునఁ గనుదోయి యను రూప ముండఁగా సుగాగమద్రుతము స్వత్వము వలనఁ గనుదోయి యను రీతిస్వత్వమును నివారించుటలోఁ బ్రయోజన ముండదు.

ఇదియే యిట్లుండ సినిక్కలాదిప్రసంగముచే నేర్పడుచున్న యింకొకయిబ్బందిని సమర్థించుకొనుటకై ఘం. ఇట్లు చేర్కొన్నది.

'చిఱుత - ఎలుక' అనుచో నిక్కలాదిసూత్రముచే తద్వర్ణము లోపింపఁగా మఱల సంధి 13-1. సూత్రము ప్రవృత్తి గలదు. కావున నిట నిక్కలాదిసూత్రముచే నత్వలోపము చేసినను ప్రస్తుతసూత్రము (సంధి 19.) చే బిందుకార్యము ప్రవర్తించుటలో వైరుధ్యము లేదు.'

వైరుధ్యము లేదనుట యథార్థముగాఁ గానరాదు. 'చిఱుత - ఎలుక' అనుచో నట్లు లోప మయిన దన్నను నచ్చరకతలో కుఱ్ఱాది శబ్దములకు నిట్టికార్యము గలదు గావునఁ దద్విశేషమును ద్విరుక్తటకారమును ప్రత్యేకముగా విధించుట యుక్తమే. చిఱుగజ్జెలు ఇత్యాదిగా హల్పరకత్వమున ద్విరుక్తటకారము లేదు గదా.

ప్రస్తుతాంశమునం దట్టి వైశిష్ట్య మే మున్నదా? ఉత్వలోపముఁ జేసినచో నాగమనువర్ణము ద్రుతము గాదా? 'ను-న్' అనునవి రెండును ద్రుతములే యగునపుడు (ద్రుతనువర్ణవికృతి మగు నకారమే పైఁగా) ఉత్వలోపము చేయకున్న నష్టమేమి? దానికంటె నిక్కలాదిసూత్రముచేతనే కన్న దోయి యనుసమాసమున 'న్న' వర్ణమునకు బిందువ యగు నన్న నుగాగమము, న్నలోపము మొదలగు ననవసరగౌరవ మేల? ఇంత చేసినను న్నలోపమునకు నుత్వలోపమునకు నిక్కలాదిసూత్రాశ్రయణము తప్పినదా? నుగాగమమునం దుత్వలోపము చేయఁగా నీనకారము ద్రుతము కాఁగా బిందువును ప్రత్యేకముగా సాధింపవలయుటయు, నుడికోలిప్రాస్యమునీఁగి తప్పుటచే లోపమును వాంచుకొనవలసివచ్చుటయు ప్రక్రియాగౌరవమే కదా.

కుఱుచ-చిఱుత నడుము-నిడుద అనుశబ్దములలో నిక్కలాది సూత్రముచే నంత్యాక్షరలోపము చేసినను కుఱుగద్దియ, కుఱుమాపు, చిఱుగజ్జె, చిఱుచాప, నడునెత్తి, నడురేయి, నిడుమోము (శ. ర.) అనునీతిగా హల్పరకతయుం దుండుటయు నచ్చరకతలో కుట్టుకుఱు,

చిట్టిలుక, చట్టిల్లు, చిట్టూరుపు అనురీతిగా ద్విరుక్తటకార మవుటయు ననుతెఱఁగును స్పష్టముగా నిర్ణయింపఁబడుటకు వీలుగా నయ్యాది ప్రయోజనవంతమే యగును. (ద్విరుక్తటకారము పైతము లోప మయినప్పటికిఁ గాని రాదు.) ఇట నుగాగమముచే దుత్వలోపము చేయుటవలన నట్టిప్రయోజనము లేమి దీనికి దానితోఁ బోలిక కుదురదు.

నలుగడలు, నలువ అనుచో నాలుగునకు 'నలు' అను నాదేశము నిక్కలా సూత్రముచేత నగుఁ గాక....పరుషసరళత్వమున నుగా గమ మవుట (ఘం.) ఇది విచార్యము. ఇట నీవ్యాఖ్య నలుగడ లనుచో ఖండింపఁబడునపుడు జూపక సంధి 25 సూత్రమును గుర్తుచేయుట సరి కాదు. ఖండింపఁబడవు లేకుంట ముద్రణప్రమాదమే యనుకొను టకును వీలు లేదు. నలుగడాదులయందు నుగాగమము లేకుండుటయే సూరిమతముగా నీవ్యాఖ్య చెప్పుచున్నది (55 ఘం. బాల.) ఇంకను గసడదవాదేశ మిచ్చియుండుటంజేసి సంధి 13 సూత్రమును గుర్తించుట యుక్తము గాదన్నను. ఇట గసడదవాదేశమును ప్రత్యేకముగా విహితము కదా?

'నలువాయి' అనుచో సమాసాంతకార్యమును ప్రత్యేకముగా విహితము. ఇట్లు విశేషశాస్త్రము ప్రవర్తించునెడఁ గూడ సామాన్య విధానముచే నాకార్యమును బ్రవర్తింపఁజేయ నక్కరలేదు. ఉదా హరణమునకు సర్వనామశబ్దముల ప్రక్రియను సూరి నిరూపించుటకు బాల.లోఁ బూనుకొనలేదు. కావుననే యట్టిపట్టులయవసర మైన పట్టికను మాత్ర మిచ్చి యూరకుండెను. అయినను 'ఈధాతుయుష్మ దర్థములమీఁద' అని యత్వమున కిత్వము నిషేధించుచో యుష్మ దర్థకమును బ్రస్తావించుట విశేషమే. సర్వనామపదములప్రక్రియను జెప్పఁబూనకున్నను యుష్మదర్థకమును జేకొనెను గదా. అనఁగా

నిట్లు సామ్యమునుబట్టి యితరస్థలములందుఁ గలకార్యములే యిందునో వాని నామశాస్త్రములచేతనే సంగ్రహింపఁ బూనుట సూత్రకారునకే యుక్తము స్పష్టము సమానాంతకార్యములు విధింపఁబడఁగా దాని నీసూత్రముచే సాధించికొనవలయును. కావున వానిని సూత్రము నిక్కలాదిసూత్రముచే నేల సాధింపరా దను ప్రశ్నకుఁ దావు లేదు.

కాని ప్రస్తుతసందర్భమున నగాగమమున కుత్వలోపము చేయుటలో నట్టిసమన్వయమున కవకాశ మున్నదా! నగ్గయున్నవశము అనుచో ద్రుతమునకు బిందువు విధించెను. అది నగాగమమున కెట్లును నగును. అట్టియెడ నుత్వలోప మేల? ఉత్వలోపము వచ్చినప్పుడు మాత్రమే యాసూత్రముచే బిందు వగు నన వీలు లేదు. పావను గంధర్వుఁ డనుశబ్దమునందు నుపర్గమునే చూపియుండెను గదా సూరి.

తలఁక (పోయు) ప్రాలు అనుచో 'పోయు' మొ॥ మధ్యమ పదము నీవ్యాఖ్య నిక్కలాదిసూత్రముచేతనే లోపింపఁజేసినది. సూరి యభిప్రాయ మదేనో లేదో?

ఏది యేమైనను నిక్కలాదిసూత్రము ప్రవర్తించినను నాంతస్థలమునఁ బిందువింకే దేని లక్షణము ప్రవర్తించుట కవకాశము గలదని నిరూపించుట కష్టం. చూపినపోలికలు సమన్వయింపఁబడఁ జనవచ్చును. కాని నిక్కలాదిసూత్రముచేతనే యిట బిందువునే చెప్పి కొందో యిటునురూపము సాధించుననకాశ ముండఁగా నగాగమము (ను)నం దుత్వలోపమును మాత్రమే చేయుట యేల యనువిధానాంశమునకు మాత్ర మిడుగుం. వివరణము సమాధానము గానేరదని స్పష్టము.

అసలిట సూరి నగాగమనియే తలఁచెనా? పోనీ నగాగమ మున్నను దానిని పొల్లుగాఁ జూపవచ్చునా? కాదని ఘం. వ్యాఖ్యయే

వ్యాఖ్యలవారిని విమర్శించుట స్పష్టము చేసినది. అట్టియెడల నుగాగమమునే చేసి నిక్కలాదిసూత్రముచే నుత్వలోపము చేసి చూపె నని యీ వ్యాఖ్య పేర్కొన్నట్లు సూరి తలంచె ననుటకు నాధార మేమున్నది. కాఁగా సీఘం. సమన్వయమును సముచితము గా దని నిర్ణయింపఁదగియున్నది.

ఘం. కన్ ప్రభృతులలో శబ్దగతనకారమే ద్రుత మని కొందఱు సెల విత్తు రనియు (ఇది రమణీయాభిప్రాయము గు.) కాని 'ఉపదేశమున, కన్ లోనినకారమునకు ద్రుతత్వము సాధ్యము కా దని చెప్పినట్లయిన (48 పుట) దన్నది. అనఁగాఁ గన్ లోనినకారము నాగమనకారముగా (ద్రుతముగా) సాధించుట చేతఁగానివారే యిట్లు శబ్దగతనకారము ద్రుత మని భావింతు రని ఘం. అభిప్రాయ మున్నమాట. అనఁగా వారి కసాధ్య మైనకాన ద్రుతత్వసాధనకే యీ వ్యాఖ్య నుగాగమము చేసి నిక్కలాదిసూత్రముచే నుత్వలోపము చేసిన దని తెలియవచ్చును. కాని యందుకయి నుగాగమమునం దుత్వమునకు లోపము చేయవలయు నని యూహించుటకు నవకాశము లేదు. చిరుకునుగయిన వనచో న్వత్వము వారించుటలో సార్థక్యము ననుసరించి కన్దోయి యను రూపము నట్లు వారించినను బాధ లేదు పైఁగా నట్లని నుగాగమమునం దుత్వమునకు లోపము చేయుటవలన కన్దోయి యను రూపమనవసరముగా నిషేధింపఁబడుచున్న దని గుర్తించియు యున్నారము. కాఁగా నెట్లు చూచినను నుగాగమమునం దుత్వలోపప్రసంగము సముచితముగాఁ గానరాదు.

బాలవ్యాకరణఘుటీక 'కన్ - దోయి' (39సూత్రముచే లోప నకారాగమములు) కన్-దోయి కన్దోయి. ఇది కందోయి అనియును గావచ్చును. (48) అని పేర్కొన్నది. 'అన్యంబులకు సహిత మిక్కార్యంబులు కొండొకచోఁ గానంబడియెడి' ననుసూత్రముచేఁ దొలి

యచ్చుమీఁదివర్ణములు లోపించి నుగాగమము రాఁగా కన్నుం-దోయి కన్దోయి యని రైన ట్లీటీకయభిప్రాయము స్పష్టమే. అటఁ జెప్పఁబడి యున్ననుగాగమమును నకారాగమముగా వర్ణించుట విరుద్ధమే యనుట యింతకు ముందే స్పష్టము.

కన్నుం-దోయి యనుచోఁ బర మైనది సరళము గావునను నుగాగమము పరుషపరకత్వముననే విధింపఁబడినది గావునను నిట నుగాగమము రానేరదని రమణీయము స్పష్టము చేసినది. సూరి పరుష పరకత్వముననే నుగాగమము చెప్పినను కెంధూళి, కెంజడ లను ప్రయోగములను ప్రస్తావించుటలోఁ గవిప్రయోగములం దతిచారము సూచించె ననవచ్చును. సూరి స్పష్టము చేయకున్నను కన్దోయి కందోయి యను స్థల మట్టిదనుకొందము. పెందూళి యనురీతితిక్కనప్రయోగములను వజ్ఝలవారును స్పష్టము చేసియున్నారు.

అయినను నిందొక యనౌచిత్యము గలదు. బా.ప్రౌ.స. వ్యాఖ్య "కన్ అనురూపమును ప్రాంతాదులలో చేర్పవలయు నని కుతూహల పడుచుందురు. కాని యక్కడ సంశ్లేషరూప మంగీకార్యము కానందువలన కన్దోయి అని వచ్చుటకు వీలు లే' (107) దని పేర్కొన్నది. కాఁగా నన్యముల కయినను దొలియచ్చుమీఁదివర్ణములు లోపించుట మున్నగు ప్రాంతాదికార్యములు వచ్చుసందర్భమున వ్యవస్థితవిభాషచే సంశ్లేషము లేదు గావున 'కన్దోయి' యనురూప ముండుటకు వీలు లేక పోఁగా దానిని సూరి యుదాహరించియున్నాఁడు కూడ. తొలియచ్చు మీఁదిద్రుతమునకు లోపము లేదు గావునఁ బూర్ణబిందువు మాత్రమె యై కందోయి యని మాత్రమే యుండవలెను. కాని కన్దోయి యని (జడ్డలోపింప) నువర్ణమునందలియుత్తు లోపించుటచే మిగిలినద్రుతము కానిశబ్దగతనకారముతోడిదే కన్దోయి యనురూప మనియు ద్రుతము నకు సంశ్లేష మగుటవలన నేర్పడినరూపము కా దనియుఁ జెప్పుటకు

వీలు లేదు. సూరి నుడితొలి హ్రస్వము మీఁది ద్రుతమునకు లోపము లేదని చెప్పెను దానికి 'కన్ దోయి' అని యుదాహరించెను. అనఁగా 'కన్ దోయి' యనుచోటి నకారము (నుడితొలి హ్రస్వముమీఁద లోపింపకున్న) ద్రుతమే యని సూరి స్పష్టము చేసినట్లే కదా. ఇట్లు ప్రాఁతాను శాసనాదులు ... కావ్యములు కన్నశబ్దమున కెప్పుడును లేకుండుటం జేసి నానార్థకశబ్దము పర మైనసందర్భమున నైనను తత్కార్యము లే యున్న దని చెప్ప నవకాశము లేకుండుటంబట్టి దీని 'సత్యము'లలోఁ జేర్చుటకే యవకాశము లే దని నిర్ణయింపవలసియున్నది. కాఁగా సత్యంబులు కనుటకుఁ దాము చే సిద్ధాంతము తప్పని చెప్పుటయు సంగతము కానేరదు.

ప్రా. ప్రౌ. న. వ్యాఖ్యాతలు దీనిని ప్రాఁతాదులలోఁ జేర్పఁ గుతూహలపడుచుండు రనుట లఘుటీకను జూచి కాఁ జనవచ్చును. లఘుటీక యత్యముగాఁ గదా చెప్పినది. కావున నీయది ప్రాఁతాదులకు భిన్న మనియే లఘుటీకయభిప్రాయము. కాఁగా ప్రాఁతాదులయందుఁ జేర్పవలయు నన్నది గ్రంథస్థ మగుకుతూహలము కాకపోయియుండవచ్చును. అయినను ప్రాఁతాదులలోని దనునభిప్రాయము సరిగాదు. సరి నా దనుటకు 'కన్ దోయి' యనునదిగా సంస్కృతరూప ముండుట యొక్కటే యాధార మనుటకును వీలు లేదు. ప్రాఁతాదులలోఁ జేరిన వాని కాయాకార్యములు వాదాలుగాఁ దటమగానే యుండును. అనఁగా నేశబ్దము పర మైనను నాకార్యము ప్రసక్తి యుండును. బహుళశబ్దముచేఁ గొన్ని యెడల రాకుండ నవకాశము గలదనుమాట నిజమే. కాని కొన్ని యెడలమాత్రమె యట్టికార్యములు గలుగుననుటకే 'అత్యంబులకు సహిత మనుశాస్త్ర మారంభ మైనది. కన్న-కవ, కన్న - పోఁడిమి అనుచో కంగవ కంబోఁడిమి అని మాత్రమే రూపములుండవలె. ఇట్లీ యుక్తిఘటితస్థలములందును జన్నశబ్దము నను ...

గ్రహింపవలసియున్నది. కంగవేత్యాదిరూపము లసలే లేకపోఁగా సంశ్లిష్టరూపము లనవలసియుండు కన్నవ యనురీతి వున్నవి. ఈ సంశ్లేషము ప్రాంతాదికార్యములసందర్భమున నుండదు. కావున దీనిని ప్రాంతాదులలోఁ జేర్చుట యుక్తమ నసంగతమే యని కంగవేత్యాది రూపాభావమునుబట్టియు నిర్ణయింపఁదగి యున్నది. అదియు నట్లుండఁగా (కన్, అనున దొకటే యేల? చన్దోయి చందోయి యను రూపములు ననుసరించి 'చన్' శబ్దము నిట గ్రహింపఁదగినదే.) ప్రాంతాదులలోఁ జేర్పఁదలఁచునపుడు 'కన్' శబ్దమును జేర్ప నేల? కన్ను (చన్ను) అనునదే ప్రాంతాదులయం దుంచఁదగును గదా. ప్రాంతాదిత్వమువలనఁ దొలియచ్చుమీఁదివర్ణము లెల్ల లోపించును. అట్టియెడ 'కన్' అనుదానిం జేర్చి(అంతకుముందే స్వరలోపమును బ్రత్యేకముఁగాఁ జేసి) నకారపుఁ బొల్లొక్కటే లోపించు ననుటకంటె కన్ను అను దానినే చేర్చి 'న్ను'వర్ణ మెల్లలోపించు ననుటలో లాఘవము లేదా? సూరి చూపినది 'కన్' అని గనుక యచ్చటఁ దొలియచ్చుమీఁది వర్ణములు లోపింపఁగా నుగాగమ మయిన రూపమునే సర్వస్వవ్యాఖ్య నిర్దేశించిన దనుటకు వీలు లేదు. ప్రాంతాదులలోని దని చెప్పఁబూని నపుడు ప్రాంతాదులలో నున్నశబ్దస్వరూపమును నిర్దేశింపవలెను గాని తత్తద్వికారము లెల్ల నైనపిదపటిరూపమును బ్రాంతాదులలోనిదిగాఁ జెప్పు టెట్లు? మఱియు నపుడు నుగాగమమును నకారపుఁబొల్లుగాఁ జూపుటయు నసంగతమే యవును.

ఏది యేమైన నీయది ప్రాంతాదులలోని దనుట సరి కా దనక తప్పదు. ఇంకను నిట్టియభిప్రాయము సూరికిని లే దనుట కాధారమును గుర్తింపవచ్చును. సూరి యిటఁ గందోయి కన్దోయి యను ద్వివిధరూపములను జూపెను. వ్యవస్థితవిభాషచే నీద్రుతమునకు సంశ్లేషము లే దనుచోఁ గన్దోయి యనుచు నుండుటను స్మరింపఁడా! కెం

ధూళి, కెంజడ అనునవి విశేషప్రయోగములుగాఁ జూపినసూరి కం దోయి యనుచో బిందువును సామాన్యముగనే చూపెను. అటనుగాగ మవుట విశేషమే కదా. అట్టిదానిం గూడఁ జెప్పఁదలచినవాఁడు ఆ నంతసు ముందు చూపినకందోయి యనుస్థలమును కెంధూళికెంజడల స్థలముసఁ జూపఁడా? వీనియన్నింటికంటె ముఖ్యమైనభేదము కన్- దోయి యనుచో ద్రుతమును నకారపుఁబోల్లుగాఁ జూపుట. సంధి 25 చే గానున్న నిం కేసూత్రముచే నైనను నుగాగమమే యని సూరియు భావించినపుడు నువర్ణమును జూపక నకారము నూప్ప నేల? కాఁగా కన్న ద్రుతాదికార్యముల నెల్లే నందిన దనుటయు సూరి సమ్మతము గా దనక తప్పదు.

బా. వి. "కన్ - దోయి సమాసము. నకారము ద్రుతతుల్య" (74) మన్నది. ఈసమన్వయము వినూత్నము. సూరి ద్రుతాంతము లను, గానివానిని జేర్కొనెను, కాని ద్రుతతుల్యాంతములను గాని ద్రుతప్రకృతికతుల్యము లని (కళాతుల్యము లని) గాని పేర్కొనలేదు. అంతకు ముందు దానునేనులను ద్రుతప్రకృతికతుల్యము లని భావిం చియు బాల.లో వానిని ద్రుతప్రకృతికము లని నిర్ణయించి తెలుఁగుపద ములను కళలు ద్రుతప్రకృతు లను రెండే విధములుగా నీలక్షణము లనుబట్టి నిర్ణయించెను. మఱి ద్రుతతుల్య మేమి? ద్రుతభిన్నమును ద్రుతసదృశమునా? 'వర్గయుక్సరళంబు లనుసూత్రమున ద్రుతంబునకు నని నిర్దేశించి కన్ అనిచూపుటచే నింపలినకార మెల్లని ద్రుతమే యని స్పష్ట మగుచుండఁగా ద్రుతతుల్య మనుట సరి కాదు. ఇది సూరియభిప్రాయము మన వీలు లేదు. ఈబా.వి.కర్తయే తె.వ్యా.వి.లో కనులోనినకారము చి.సూ.యే ద్రుత మని భ్రాంతి చెందెను (373) అని పేర్కొనెను. కనులోనినకార మనఁగా 'కన్' అనుదానిలోని నకార మనియే యభిప్రాయ మగు నేమో. సూరి 'ద్రుతంబునకుఁ

బూర్ణబిందువు' ననుసరించుచు 'కన్-దోయి' యని నకారాంతముఁ బోల్చినే చూపి యుండెను. అవి భిన్నతిప్పలు గల్గుటకును గారణ మగునేమో. 'వచ్చెను-ధాత్రీపతి' అనుకృతిగా కను - దోయి యని యిచ్చిన నీచిన్న యంతమాత్రము సాగ నవకాశమే యుండెడిది గాదు. అసలు కండ్దోయి కన్దోయి యనువానిని సూరి చూపకయే యున్న నీరూపము లన్య మార్గమున సాధింప నవకాశ ముండకపోదు.

'వినా ద్వితీయం స్యాత్ పస్మదాత్మనో స్స్వతంత్రయో రపి' యనుచో 'స్వతంత్రయో రపి ద్వితీయం వినా స్యా' త్తనుటచేఁ దానునేనులు ద్రుత ప్రకృతికములే యని యంగీకరింపకయే వి.వి. ద్రుతకార్యములు చెప్పిన దేమో యని యనుమానింపవచ్చును. బహుశః సూరియు నాకృష్టి సోడనే మొదటఁ దానునేనులు ద్రుతప్రకృతికతుల్యము లని భావించె నేమో? బాల.లో నివియు ద్రుతప్రకృతికములే యని నిర్ణయించెను. వి. వి. అటనే 'నో దన్యస్యాపి సర్వం స్యా ద్బహుళం స్త్ర్యయోగత' యని చెప్పుచున్నది. కాఁగాఁ దానునేనులకు భిన్నము లైనపదముల యందును ద్రుతప్రకృతికేతరశబ్దములందలి నువర్ణమునకు బహుళముగా ద్రుతకార్యములు చెప్పినట్లయినది. దీనివలనఁ గను-దోయి కండోయి యని యగుటఁ గాఁగలదు. ద్రుతకార్యములు బహుళ మనుటచేతఁ బ్రయోగానుసారముగా శబ్దగత 'ను' వర్ణమున కాదేశబిందుద్వ్యాది కార్యములు సిద్ధించుటయు వారింపఁబడుటయు గుర్తింపవచ్చును. (ఇది పైని స్పష్టమగు.) కాఁగాఁ దానునేనుభిన్నపదములందును వి.వి. ద్రుతకార్యముల నంగీకరించుటను దృష్టియం దిడుకొనియే సూరి యి ట్లుదాహరించె నేమో. మొదటఁ దానునేనులు ద్రుతప్రకృతికము లని యెంచియు నిట బాల.లో ద్రుతప్రకృతికము లని భావించినట్లు గన్వా తులు ద్రుతప్రకృతికములు గా వని మొదట నెంచియు నిట బాల.లో ద్రుతప్రకృతికములని యెంచి యుండునవకాశ మూహింపవచ్చు.

'కృత్తోల్లోప స్తనాదిభ్యః కపానాం గబా మతాః' అని చెప్పుటలో నిందలిన కారమునకు ద్రుతత్వాంగీకారము లేమి స్పష్టము. (చన్గొండలు అస్యద్రుతత్వాభావా న్నానుస్వారః సూత్ర.) ఇంక వి. వి. అన్య న్యాపి నోః అనంగా సూరి కృత్తోల్లోపము లని యించుక సవరించి యవ్యానియందు ద్రుతత్వము నంగీకరించె నన్నమాట.

మొత్తముమీఁద నిట నుత్వాలోపానంతర మున్న నకారపుఁ బొల్లయే ద్రుత మని యంగీకరింపఁదగును. (కినొలోనినకారమును ద్రుతముగా భావించుటకు (ఇట్లనుటలో తె. వ్యా. వి. కూడ నిట నకారపుఁబొల్లయే ద్రుతతుల్య మనియు'ను' 'తుల్యము'ను గావనియుఁ దలఁచిన ట్లుంచవచ్చు.) లేఖకప్రభావము కారణముగా (373) తె. వ్యా. వి. ఊహింపవచ్చు. బిందు వెట్లేర్పడిన దనునంశమును శాబ్దికులు పరిశీలింపనక్కరలేదు. కాఁగా బిందు వేర్పడినను దత్స్థానిక మగు నకారము ద్రుతమో కాదో నిర్ణయించుటయే లక్షణకర్త కర్తవ్యము. అయ్యది ద్రుతకార్యమే యని నిర్ణయించుటలో సూరికి వి.వి. వచనము కొంతవఱకు నాధారమై యున్నది. ఇదిభ్రాంతియే యైన యప్పుడది వి. వి. నుండి యనుగత మైనదే.

ఇట్లు వ్యాఖ్యాత్రభిప్రాయముఁ బరిశీలింపఁగా ననుచితహేతువుచే నైనను చేటికే శబ్దగతనకారము ద్రుత మని భావించుటను ప్రమాణీకరింపనున్నను సముచితముగా దను. అట్లు నిర్ణయించినమతమే కొంతవఱకు సూరియభిప్రాయమున కనుగుణ మనిపించు. ఈయభిప్రాయము నే(దను. ఆధారముగా?)సర్వస్వాని వ్యాఖ్యాతృ లనుసరించినవి. అసలు సూరియభిప్రాయ మే మైయుండునో చూతము.

సూత్రాంధ్రమునందు సూరి 'విధక్త్యాగముపాఠ్యే నుద్రుతిః' అనియు, 'ఆగమశభక్తిటికాస్తుచాంత్యే నుద్రుతిః' అనియుఁ జెప్పెను. కాని యూపిపప 'చయః పచుపాః, జరే స్సంకౌః, శేషాః స్థిరాః, నో

ద్రుతః అని నకారము ద్రుత మనెను. కచటతపాః పరుషాః, గజడదబ శాస్సరళాః, వాలః పరే స్థిరాః అని యింతకుముందు చెప్పినపరుష సరళస్థిరము వివరణ మిట మాటలేదు. కాని ద్రుతస్వరూపము మాత్రే నది. ముందు నువర్ణ మని పిదప నకార మనుటలో నే దేని విశేష ముండవలయును ఆపిదప వ్రాసినశబ్దలక్షణసంగ్రహాదులలో నకారంబు ద్రుతం బని మాత్రమే చెప్పెను. (శల. సం. 1-17) బాల.లోను నకారంబు ద్రుతం బనియే కదా చెప్పెను.

ప్రత్యయము నాగమము నవ్యయము నైననువర్ణము ద్రుత మని చెప్పుటలో నిబ్బంది యేమి? నకారంబు ద్రుతం బనుసూత్రము నొద్ద లక్ష్యము లన్నింట నకారపుఁబొల్లనే చూపె. (తానునేనులు తప్ప.) ని, న్ అనునవి సైతము ద్రుతమగునువర్ణపు వికృతులే కాన నువర్ణము ద్రుత మన్నను నీవానికి ద్రుతత్వము సిద్ధించుచునే యుండ నకారంబు ద్రుతం బన నేల?

ప్రత్యయాగమచాద్యనువర్ణము ద్రుత మనునభిప్రాయమును విడిచిపుచ్చె ననఁగా ద్రుత మగునువర్ణమునుండి స్వరలోపముతో నేర్పడిననకార మెట్లును (ద్రుతము నువర్ణ మన్నను) ద్రుత మగును గావున (నకారంబు ద్రుతం బనుటచే) ద్రుతము గానినువర్ణము లేదా యితరమునందు స్వరము లోపింపఁగా మిగిలిననకారము ద్రుత మై యుండవలెను. ద్రుతము నువర్ణ మన్నచో నట నువర్ణము లేదా యితర స్వరయుతనకారము ద్రుతము గామిఁ దత్స్వరలోపముచే నేర్పడిన నకారము ద్రుతము గాకుండఁబోవును. కావున దానికిని ద్రుతత్వము సిద్ధింపఁజేయవలయు నన్న నకారంబు ద్రుతం బన్నఁబడె కునుకును.

ద్రుతము కానిను (ని) వర్ణమునందు స్వరలోపముచే మిగిలిన నకారము ద్రుత మగుట యెచ్చటఁ గల దన్నది ప్రశ్నము. నకారంబు ద్రుతం బనుసూత్రముకడఁ జూపిన వన్నియుఁ బ్రత్యయాగమావ్యయ

నువర్ణసంబంధినకారము లే. చువర్ణకంబు ద్రుతాంతం బనుచో 'చును' తెుుత్తము ప్రత్యయమే. ఇక్లో ఎడూను తెుం॥.

రమణీయము కన్యాదులలో శబ్దగతనకారము ద్రుత మగుట సూరిమతముగాఁ దోఁచుచున్నది. (193, 194 పుటలు)

సూత్రాంధ్రమున సంధిపరిచ్ఛేదమునందు 'కన్యాదిభ్యోఽత్ర లోపిభ్యః పరుషాణాం గబా మతాః కన్నెవరె ఇతి వా కన్నెదరె ఇతి వేతి సన్దేహః' అని యత్వలోపానంతరము మిగిలిననకారముపైని పరుషములు సరళము లగు నని చెప్పియును అవునా కాదా యని సందేహించెను.

పిదపఁ దద్ధితపరిచ్ఛేదాంతమున సంధివిషయములు ప్రస్తావించుచు 'కృత్లోప స్తనాదిభ్యః కపానాం గబా మతాః చన్గవ, కన్గవ, చన్గొండలు. అన్య ద్రుతత్వాభావా న్నానుస్వారః' అని యత్వలోపానంతరము పై పరుషములు సరళము లగు నని నిర్ణయించుకొనెను. కాని యత్వలోపానంతరము మిగిలిననకారము ద్రుతము గామి ననుస్వారము రా దనెను.

'ద్రుతప్రకృతికాత్పరుషాః' అని ద్రుతప్రకృతికములపైఁ బరుషములకు సరళములు చెప్పి మఱలఁ బ్రత్యేకముగాఁ గన్యాదులకుఁ బైని గబాదేశము చెప్పుటనుబట్టియు 'చన్' ప్రభృతులలోనినకారము ద్రుతము గా దనియే సూరి తలంచుట స్పష్ట మగుచున్నది.

కాఁగా సూత్రాంధ్రమునాఁటి కుల్లోపానంతరము కన్ ప్రభృతులపైఁ బరుషములకు సరళము లగు ననియు నానకారము ద్రుతము గాదు గావున బిందువు రా దనియుఁ దలఁచె నన్నమాట. ఇట బిందువు లేకుండుటకుఁ గారణము ద్రుతము కాకపోవుట. అనఁగా బిందుస్థితి యున్నచో నానకారము ద్రుత మగు ననియే నిశ్చయించెడివాఁ డనవచ్చు.

పిదప బాల.లో 'వర్గయుక్సరళౌ' సూత్రమునొద్ద కన్ - దోయి కందోయి యని యుదాహరించెను. అనఁగా నిటఁ గన్ శబ్దములో నుత్వము లోపింపఁగా మిగిలిన నకారమునకు బిందువు నైన దన్నమాట. కాఁగా ద్రుతము గాదు గాన బిందువు లేదని (ద్రుత మైనచో బిందువు రావలయును.) సూత్రాంత్యమునఁ జెప్పి యిట బిందువును జూపుట చేతను నుత్వము లోపింపఁగా మిగిలిన నకారమునే చూపుటచేతను దీనిని సూరి ద్రుత మనియే భావించె నన వీలు గలదు.

సూరియభిప్రాయమును రమణీయము పైనట్లు గుర్తించుట యుక్తము. కాని రమ. పై సూత్రముల క్రమమును మార్చి చూపినది. 'కృత్తోల్లోప స్త్వనాదిభ్యః కపానాం గబా మతాః చగ్రన. అన్నది మొదటఁ జూపుటచే ముందుగా సూరి సరళాదేశమును నిశ్చయించుట స్పష్టము. ఆపిదప 'కన్తైఢరే.కన్నెదరె ఇతి వేతి సన్దేహః' అనుదానిం జూపుటచే ముందు సరళాదేశము చెప్పి ద్రుతత్వము లేదని చూపినదప సరళాదేశమును సైతము సందేహించె ననవలసియున్నది. ఇట్లు చూడ నీనకారము ద్రుత మెంతమాత్రమును గాదను నిశ్చయము నభిముఖముగా సూరి యభిప్రాయము నడచె ననవలసియుండును. తన యభిప్రాయమును సూరియొక్క నారిగా బాల.లో మార్చుకొనె నన్నను దప్పు లేదు. కాని ఆం. సా. ప. ప్రతి ననుసరించి సూత్రాంత్యమున (ద్రుతత్వము లేదని) సరళాదేశమును సందేహించిన సూత్రము సంధిపరిచ్ఛేదమునందును సరళాదేశమును నిశ్చయించిన సూత్రము తద్ధితపరిచ్ఛేదమునందును గానవచ్చుచున్నవి. ఆలక్షణములను యథాక్రమముగా గ్రహించిన సూరియభిప్రాయమునందలి పరిణామక్రమము నిట్లు గుర్తింపవచ్చును.

1. సూత్రాంత్యమునారంభములోఁ గన్ ప్రభృతులలోని నకారమునకుఁ బై పరుషములు సరళము లగునా కాదా యని యనుమానము.

2. సూత్రాంత్యమునంతమున సరళములే యగును గాని నకారము

ద్రుతము గాని బిందువు లేదని సమన్వయము. (అనఁగా మీఁది పరుషములను సరళములను జేయుటనుబట్టి యది ద్రుత మనవలసి యున్నను నానకారమునకు బిందువు లేదు గనుక నది ద్రుతము గాదు. అనఁగా బిందు వున్నచో ద్రుత మని నిశ్చయింపఁదగు ననియే తాత్పర్య మూహింపవచ్చును.) 3. పిదప బా.ల.లో 'ద్రుతమునకుఁ' బూర్ణ బిందువు గల దని చెప్పి కన్ - దోయి కందోయి యని చూపెను. అనఁగా బిందువు వచ్చుటయుఁ గల దనియుఁ గావునఁ గన్ప్రభృతు లలోని నకారమునందు ద్రుతత్వము గల దనియు భావించె ననవచ్చును. ఇట్లు బా.ల. నాఁటికిఁ గ్రమముగా నారి కన్నాదులలో శబ్దగతనకారము ద్రుత మనునభిప్రాయమునకుఁ జేరుకొని నన్నమాట.

ఈ మూఁడు విధానములయందును నొకయంశము సమాన ముగా నుండుట గుర్తింపవచ్చు. సూత్రాంధ్రసూత్రములు రెంటఁ గన్నాదిభ్యో ఽస్త్రలోపిభ్యః, కృతో ల్లోపస్త్రనాదిభ్యః అని కన్నాదులలో నుత్వము లోపించినప్పుడే పై పరుషములు సరళము లగు ననెను. బా.ల.లో నయిత మీసూత్రమునొద్ద వాఁడెను గంధర్వుఁ డనురీతిగా నంతకు ముందటి యుత్వములయిన ద్రుతమునకు నుదాహరణముగనే చూపియు విటమాత్రము కన్-దోయి యనురీతిగా నకారపుఁబొల్లే యనఁగా నుత్వము లోపించినదానినే చూపెను.

కాఁగాఁ బై పరుషములు సరళములు గావలె నన్నను (ద్రుత మైన దానికి) బిందువు కావలె నన్నను గన్ప్రభృతులలోని నకారము లోపింపవలయును. అనఁగా నుత్వము లోపింపనిచో నది ద్రుతము గానేరదు. ఉత్వము లోపించియున్నను నది ద్రుతమే యగునో కాఁడేని - గంధర్వుఁ డనురీతిగాఁ గను - దోయి యనియే చూపి యుండును గదా.

దీనినిబట్టి కనుప్రభృతులలోని నకారము స్వరసహిత మైనపుడు ద్రుతము గానేర దనియు స్వరలోపానంతరమే ద్రుత మగు ననియు సూరి భావించె నని గుర్తింపవలసియున్నది.

బా.ప్రౌ.స.వ్యాఖ్య 'కన్ను-కను-కన్ అనువానిలోని నవర్ణమును పూర్వప్రయోగబలమునుబట్టి సూరి ద్రుతముగనె నిర్ధారించి వ్యవహరించుచున్నాఁ డనుట స్పష్ట' (107) మన్నది. నవర్ణ మనుటలో కన్ను, కనులలోని న్నా నులు కూడ ద్రుతము లనియే యీ వ్యాఖ్య తలఁచిన దనఁదగు. సూరియు నట్లే తలంచి యున్నప్పుడు కన్-దోయి యని నకారపుఁబొల్లెల చూపెను; కన్ను-దోయి యని యీకపోయిన మానె. పాడెను-గంధర్వుఁ డనుదానివలె కను-దోయి యని యైన నీవచ్చునే. దీనిప్రత్యేకత తెలియవలె నన్న నుత్వలోపము చేసి చూపవలెనా? నువర్ణము ద్రుత మైనప్పు డది యేల చూపుట సముచితము. ప్రత్యేకత యే దే నున్న స్పష్టతకై వివరించుకొన వచ్చును.

కావున నుత్వలోపము లేనపుడు వీనియుందలి నకారము ద్రుతము గాదు. పైపరుషము లట్లే యుండును. కనుపాప చనుకట్టు మొ॥. 'ను' ద్రుత మన్నచో నుడితొలిహ్రస్వము మీఁదిది గావున లోపింపకున్నను సరళాదేశాదులు రావలయును గదా. కంబాప చంగట్టు అని కావలదా? ఇట నకారముపై నేని గొన్ని యెడల నేని ద్రుతసంబంధికార్యము గానగు నేమో కాని న్నానులపై మాత్ర మెటును లేవు. (నుగాగమ మైనఁ గన్నుఁగవ.) ఇట్టి యెడల విభాగమకు వ్యవస్థ చేసి బిందువు వారింపఁదగు నేమో కాని పై పరుషములకు రావలసినసరళము లెట్లు వారింపబడును? పైఁగా 'ను' అను ద్రుత మట్లు నిలచియున్న నయ్యది స్వత్వ మగుచు. కనుదోయి యనుచో సమాసమున స్వత్వ మెట్లు? న్నా,నులు ద్రుతములు గా-

వనుట యుచితము. అందుకే సూరి సూత్రాంధ్రమున రెండుచోట్ల నల్లోపమును ప్రస్తావించుటయే కాక బాల.లో నుల్లోపము చేసియ్యె చూపెను.

కాఁగా నిట సువర్ణము ద్రుతము కాదు కానీ స్వరలోపానంతరము నకారము మాత్రము ద్రుత మయినది. సువర్ణంబు ద్రుతం బని సూత్రించిన నిట్టివి సంగ్రహింపఁబడు నవకాశ మున్నదా? వచ్చును. అనుచో సువర్ణము ద్రుతము గావున స్వరలోప మైనపిదప నకారము ద్రుతము నైనది. ఇట్లగను అనుచో సువర్ణము ద్రుతము గాదు. గావున స్వరలోప మైనపిదప నకారము ద్రుత మగుట కవకాశము లేదు. కాన నిట్టిదియు సంగ్రహింప నకారంబు ద్రుతం బనవలెను. (కిన్ మొదలగువానిని వలె ప్రశ్నార్థకములలోఁ జేర్చుకొననెంచియుండు నప్పుడు)

ఛందోయుత్యాదులనుబట్టియే సూరి యిట శబ్దగతనకారమును ద్రుత మని భావించియున్న నయ్యది సముచిత మని నిర్ణయింపఁ జాలము.

సూత్రాంధ్రమలో కన్నన, చన్నన ఇత్యాదులలో ద్రుతత్వము లేమి బిందువుగా ననెను. బాల.లో బిందువును జూపినను నట్టి గన్నన యనునట్టివానిని జూపలేదు. మఱి యిది ద్రుత మను టెట్లు! 'అరయఁ గన్నన చన్నన యనెడి రెండు - నడుమ పొల్లులు బిందుతను గని ప్రాస - సంగతి సంధిగతి మగుఁ గంగన యనఁ - జంగన యన బిందుయతి యొసంగ నెందు' నని యానందరంగరాట్ఛందములో (3-75) నథర్వణచ్ఛందమునుండి యొకపద్య మొసంగఁబడినది. ఇందుఁ గంగన చంగన యనురూపము లంగీకరింపఁబడుటయే కాక (నాగ్గనపాఠమునఁగా నున్నను) మూఁడవపాదములోఁ బ్రాసయతిస్థానమునఁ బ్రయుక్తము; దీనిబట్టి నాగ్గనపాఠమును బ్రాసయతియే యద్దిష్ట మన

వచ్చును. కాని యీయంశమునం దిది యొక్కటి దప్ప నింకొక ప్రమాణ మేదియో తెలియదు. నిఘంటువు లిట్టివి (చంగవ) చూపలేదు.

కన్దవరె కన్నెదరె యనుచో సందేహ మని యింతకు మున్న నేను. బాల.లో కన్దవరె యనియే యుండు నని నిర్ణయించెనా ? అనఁగా నల్లోపానంతరము దీనియందలి నకారమునకుఁ బైని బరుషములు సరళములే యవునా ? కన్పాప, కన్పట్టు ఇత్యాదు లెట్లు? బింద్వాదు లేని వారింప నవకాశము గలదు గాని సరళాదేశము వారింప నిట నవకాశము గానరాదు.

ఇందలి నకారము ద్రుతము కాదు గాఁబట్టి కన్గవ, చన్గొండలు అనుచో బిందువు లేదని చెప్పెను గదా. కందోయి యనుచో బిందువున్నమాట నిజమే యైనను నింతకుముందు బిందువు లేదన్న స్థలములు వేలు గదా. ఇది ద్రుతముగా నంగీకరించిన కందోయి యనుచోటవలె కన్గవ ఇత్యాదులందును బిందువయి కంగవ చంగవ చంగొండ లని కావలదా? అట బిందువు లేదని యీతఁడే చెప్పెనే. ఆబిందువు వారించు టెట్లు? ఆదేశసరళముల కనుసూత్రమునందలి విభాషాపదము వ్యవస్థితముగా నిట బిందువులు వారిత మనుకొనవలెనా? సూరి యట్లు స్పష్టము చేయకపోవు టట్లుంచి పైని సరళాదేశవారణ మెట్లు?

చన్గవేత్యాదులు సమాసములు గావున నిట ద్రుతమునకు స్వత్వ ముండరాదు. చనుఁగొండలు కనుగవ అనురీతి నుండరా దన్న మాట. అట్టియెడల చనుఁగొండ లనురీతిగా నడుమ ఖండానుస్వార ముండు ననియు నయ్యాది సంధి 25 సూ॥చే నయిన నుగాగమ ద్రుతమునకయినట్టి దనియు గ్రహింపఁదగు. ఇది యుక్తమే కాని యిట్టియెడలఁ గనుఁగవ, చనుఁగొండ లనురీతిగా నుగాగమాద్యనంతర మున్నరూపములలోనే యుత్వలోపము చేయుచో నింతకుముం దనుకొన్నట్లుగా

కర్గవ మొ॥ ఏర్పడునే కదా. పోంతి యనుచో స్వరలోపానంతరము మీఁదియనుస్వారము పోయినట్లే (సూరియే చూపిన మార్గము ననుసరించి యిటను గర్గవేత్యాదులతో స్వరలోపముతో ననుస్వారమును బోఁగా నగాగమమువలన నైనసరళాదేశ మట్లు యింటను (మత్తియను-ముత్తెము) వాలుఁగంటి వాల్గంటి యనుచో నిట్లు గదా గుర్తింపవలె. కన్దోయి యనుచో నకార మున్నది గదా యని ద్రుత మున్న వాల్గంటి యనుచో నెట్లు? ఇంక నివ్వోటికన్ ప్రభృతులలోని నకారము ద్రుతమే కాక పోవుఁబంట్టి దీనికి బిందు (లోప) ప్రసంగము లేదు. కావునఁ గంగవ (కదోయి) యనురీతిరూపము లవు నను భయమును లేదు.

కాఁగాఁ గర్గవ చన్గొంత లనురీతిస్థలములందలి సరళములను సాధించుటకై యుత్వలోపానంతరము శబ్దగతనకారము ద్రుతమే యవు నని నిర్ణయింపవలసిన యవసరము లేదని స్పష్టము.

ఇంకఁ గందోయి చందోయి యనురీతిస్థలములయందలి బిందువు విషయ మే మనవచ్చు? దీనికై యీయది ద్రుత మన్న నేర్పడు సిబ్బందులు వెక్కుడు. కనుక, కింక నెనుఁబడి వెంబడి, యనురీతిగా కనుదోయి, కందోయి యనురీతి నేర్పడినట్లు గుర్తింపవలెను. (అను ము) అంచు మున్నగుచోట్ల బిందువును ప్రత్యేకముగా విధించుటొన్నట్లుగా సిద్ధానిం గూడ విశేషముగాఁ జెప్పకొనుటయే యుక్తము.

సూరి అఁటఇఁక సూత్రమునొద్ద నుదాహరించిన 'కన్దోయి' యనుచో నుత్వలోపము తప్ప మఱి యేవిశేషమును లేదు. (అను. 194.)

కాఁగా దీనికై పేనియుండవలెను కారవుఁబోల్ల ద్రుత మని భావించుట వ్యర్థ మగుటయే కాక యనర్థకము నవుచున్నది.

పిన్ని ద్రుతత్వవిషయమున సూరియే స్పష్టము చేసి సందేహము లకు సరి యైనసమాధానము చెప్పకుండఁగనే యిచ్చటినకారము ద్రుతమే యని భావించె ననఁదగునా? అనుమానము. అట్లు భావించిన నది యనవసర మనకి తీఱను. అట్లు గాక కన్ - దోయి యనుచోఁ గొల్లనకారమును సూరి చూపుట సమర్థింపఁబడుననవకాశము లేదు. ఏది యే మైనను గన్వాదులలో (నుత్వలోపానంతరము నైనను) నకారము ద్రుతమని చెప్పుట యొప్పదు.

శబ్దగతనకారము ద్రుతముగా భావింపని వి.వి.: 'వినాద్వితీయం స్యా దస్మదాత్మనో స్స్వప్నయో రపి నో రన్య స్యాపి సత్వం స్యా ద్బహుళం స్త్రప్రయోగత' యని యిట్టి దనఁదగిననకారమునకు బహుళముగా ద్రుతకార్యములు చెప్పినది. అదే విధముగా నిచ్చోట నైత త్తట్టివిధాన మొకటి ప్రత్యేకముగాఁ జేసికొని శబ్దగతనకారమును ద్రుతముగా నంగీకరింపకుంటయే యుచితము. నిజమున కట్టివిధానము నవసరమును గానరాదు. కాని శబ్దగతనకారమును ద్రుతముగా నంగీకరింపవలసినయవసరము లేమియు నట్లు చెప్పినఁ గల్గునష్టములు వారించుటయుఁ బ్రయోజనములు గాఁగలవు' ఇంక నొకవేళఁ జెప్పఁదలఁచిన కనుదోయిత్యాదులసాధనములో లాఘవము గల్గు ననవచ్చునేమో.

ఘంటాపథవ్యాఖ్య ప్రౌఢవ్యాకరణానుబంధములో బాలప్రౌఢవ్యాకరణములమతమున నావయవికనకారము ద్రుతము కాదు కళయే యగు (295) నని చేర్కొనెను. ఆవయవికనకారము ద్రుతము గాదను టుచితమే కాని యది కళ యనుట సంగతము గాదు. ద్రుతాంతములు గానిపదములు గదా కళ లవునది. మఱి యిట నావయవికనకారము కళ యగుట యేమి? 'నన్నన' అనుచో నున్నకళ లెన్ని? ఆవయవికనకారము గాక యట్టినకార మంతమందుఁ గలది కళ యని

తద్వ్యాఖ్యాభిప్రాయము గావచ్చును. ఇట ద్రుతవిషయమునఁ జింతామణియభిప్రాయము వజ్ఝలవారు చెప్పినట్లుగనే యథాతథముగా స్వీకరించుటచే నద్దానిని మఱి ప్రస్తావింప నక్కఱ లేదు.

రమణీయవ్యాఖ్య కన్ ప్రభృతులలోఁ బొల్లనకారము సూరి మతమునను ద్రుతముగాఁ జెప్పుటను ఘం. తిరస్కరించినది. సూరిగారు సూత్రాంధ్రవ్యాకరణములో కన్గొనరె నని యుండునా లేక కన్నెదరె నని యుండునా యని యనుమానించెను. కావున శబ్దగతనకారము ద్రుతమా కాదా యని యనుమానము గల్గిన దన్నమాట. 'కన్ చెదరె' ననునది సమాసము కాదు గావున సింహళికన్ లోని నకార మావయవికమే యగును. కనుక ద్రుతకార్యమునకుఁ బ్రసక్తియే లేదు. కన్నెదరె ననియే కాని కన్గొనరె నని కాదు. ఈవిధముగా సూత్రాంధ్రవ్యాకరణమునాఁటి సందేహమునుండి బయలుపడి సూరిగారు ప్రక్రియను సమర్థనీయముగా బాలవ్యాకరణమున నడపుట ప్రశంసనీయ (296, 297 ఘం. ప్రౌఢ.) మని యీవ్యాఖ్యారమణీయాభిప్రాయమును దిసుగ వేసెను. బాలవ్యాకరణమున కన్ ప్రభృతులలో శబ్దగతనకారమునకు ద్రుతత్వము లే దని చెప్పిన ట్లీవ్యాఖ్య సిద్ధాంతము. దాని కాధారము కన్గొనరె' ననురీతి వ్యస్తరూపములను జూపకుంటయే యనవచ్చును. కన్ - దోయి యనురీతిసమాసమునే యుదాహరించినను ఘం. పేర్కొన్నట్లు బాలవ్యాకరణమునందలి ప్రక్రియ సూటిగా లేక సమర్థించుకొనవలసినదిగా నున్న దనక తప్పదు. కాని బాలవ్యాకర్త కందోయి యనురీతిసమాసప్రక్రియను ఘం. ప్రస్తావించినరీతిలోనే నడపుట యుద్దేశించి యున్న నది యెంతమాత్రము ప్రశంసనీయము గానేరదు. (సమాసేతరస్థలమున) కన్నెదరె ననియే యుండు ననియు సూరి శబ్దగతనకారము ద్రుత మగునా కాదా యనునను మానమును బాలవ్యాకరణమున విడిచిపుచ్చి ద్రుతము కా దని నిర్ణయించుట ప్రశంసనీయ మను

టంబట్టి (వ్యస్తతలో) శబ్దగతనకారమునకు ద్రుతకార్యములు లేవని యీవ్యాఖ్యయంగీకరించినట్లయినది. అంతకు ముందు చిం.,వి.వి.ల మతమున నావయనికనకారము ద్రుత మనుసందర్భమున సంహితము 'కన్గవ' యనుకృతిసమాసములనే ఘం. వ్యాఖ్య పేర్కొనియుంట గను నార్హము. కను కళ. కన్ ద్రుతప్రకృతిక మను (వజ్ఝలవారి) సిద్ధాంతమువలనఁ బ్రయోజన మేమున్న సమాసమున ద్రుతకార్యము లవుట యున్నమాట. వ్యస్తతలోఁ గాకికయంపలిబహుళపదము వారింపఁ గలుగును. కన్ ద్రుతప్రకృతికము. వ్యస్తతలో నెట్లయిన నకారమునకు ద్రుతకార్యములు లేవు. సమాస మన్న నానకారమునకు ద్రుతత్వముచే లోపము రావలసియున్నది. 'ద్రుతస్య సర్వత్ర లుక్సమాసేషు' అని రావలసినలోప మీనావయనికనకారమునకు రాకుండుటకును బహుళపదము నాశ్రయింపవచ్చు నావిషయము నీవ్యాఖ్య ప్రస్తావింపనే లేదు. పోనీ అట నేని ద్రుతకార్యము లన్నియు నున్నవా? అన్న కన్గవ అనుచో 'కంగవ' అనుకృతిబిందు పయినరూపములు లేవు. 'చన్-కట్టు' అనుచో చన్గట్టు అనుకృతిరూపమును గూడ నీవ్యాఖ్య చూపినది. కందోయి యనుచో బిందువు గలదు. అట శబ్దగతనకారము ద్రుతము గా దనుట నాగమనకారముగా సమన్వయించుచో నదియే మార్గమున కన్న-కవ కన్నను-కవ, కను-కవ మున్నగు రీతిగా సాధింపక తప్పదు. కందోయి యనుచో నున్నబిందువు 'కన్గవ' యనుచో నేల రాలేదు. 'కన్గవ' యనుచోఁ బూర్ణబిందురూపము ప్రయోగములలోఁ గనఁబడకపోవుటచే దానిని సాధింపరాదు. (పరి. ఘం. ప్రౌఢ.) అని మాత్రము చెప్పినఁ జాలునా? ఇట్టియెడలఁ గావలసినదానిని సాధించుట నక్కరలేనిదానిని వారింపఁ గల్గుచున్న వి.వి.ప్రణాళికను విడచి సూరి యీవయనికనకారము ద్రుతము గానేర దని తుదికి నిర్ణయించుట యెట్లు ప్రశంసార్హ మగును?

'పసి, లోను శబ్దములయెడ నావయవికనకారమునకు ద్రుతకార్యములు వ్యస్తతలో నుండుట నీవ్యాఖ్య ప్రస్తావించినది. అయ్యవి బాలవ్యాకరణమునం దనుక్తము లని తాత్పర్యమూ గావచ్చును. లేనిచో నట్టి దంగీకరింపనిసూరిమార్గము ప్రశంసనీయ మగుట కుదురదు గదా.

'కన్ - దోయి' యనుచో నీవ్యాఖ్య చూపినప్రక్రియావిధానము సముచితముగా లేకుండుటంజేసి యది యంగీకార్యము కాదు. అయ్యదియే సూరి యుద్దేశించినమార్గ మనుటకు నాధారము లేదు. అట్టియెడల రమణీయాదుల ననుసరించి శబ్దగతనకారము ద్రుత మనుటయే కొంతవఱకు సూరియభిప్రాయముగా సరిపడు నేమో. అట్టియెడఁ గన్వాదులందు స్వరలోపానంతరము నకారము ద్రుత మగుట నంగీకరించుచో పసి, లోను అనువానింగూడ నందుఁ జేర్చుకొను నవకాశ మున్నది. కాని యీరీతిగా నైనను నావయవికనకారము ద్రుతముగా నంగీకరింపవలసియవసరము లేమి పూర్వము స్పష్టము. పసివిషయము ప్రత్యేకముగాఁ బ్రస్తావింపఁబడుచున్నది. లోనుశబ్దముం గూర్చి పరిశీలింతము. 'లోనన్' అనుదానిలో నవర్ణము లోపించినటులు (లోన్, లోను) శ. ర. నిరూపింపఁగా నన్నయాథర్వణులపక్షమున లోను కళ కాఁగా 'లోన్' ద్రుతప్రకృతిక మని ఘం. వజ్ఝలవారివలెనె పేర్కొనుచున్నది. (స్వరలోపానంతరము నకారము ద్రుత మగుట.) ము. ల. కౌ.లో నీవ్యాఖ్యాతయే యాయంశమును సూత్రించెను గూడ. (సంజ్ఞా. 16) కానీ యీయభిప్రాయ ముచితముగా లేదు. 'లోను' అనుప్రథమాంతశబ్దములో స్వరము లోపించి యది ద్రుతప్రకృతికమే యైనను బ్రథమార్థమునకు భంగము లేదు గదా. లోను లోన్ అనఁగా శంకాభాగము మనస్సు అనురీతిగనే యర్థ ముండవలె. కాని మధంత లోఁగుండుట (అంతఃకరణమునందుఁ గుండుట) ఏఁగె లోనౌ

గులు (లోన్. అంతఃకరణమున) తలఁపై లోవెలిఁ దానె యున్కి (లోన్ - అంతర్భాగమున) లోఁ గాలుసట్లు (సూ.ని.) అనునీతి ద్రుతకార్యములు గన్పించునెల్లయెడల లో శబ్దము సప్తమ్యర్థకమై యుండుట గమనార్హమై యున్నది. కాఁగా ము.ల.కొ. చేసినలక్షణ మర్థానుగుణము గాదని నిర్ణయింపవచ్చును. లోఁబడు లోనుపడు అనుచో నయ్యవి శబ్దపల్లవము లవుటచే సంధిలివర్ణవికారములు విశేషములును సామాన్యశాస్త్రములకే కేవల మనుగుణమై యుండునవి కావు కావునను వానిం బట్టి యిట నెట్టినిర్ణయమును జేయ వీలు లేదు. అనఁగా 'లోను పడె' (వాల్మీ. 1-100) లోనుపఱుపక (వి. రా. 1-329) (సూ ని) అనునీతి ప్రయోగములు ననుసరించి లోని అని యున్నవి, వడి కళ లనియు లోఁగొను, లోఁబడు, ననునీతివానిలో ద్రుతకార్యముల ననుసరించి యుత్వలోపానంతరము పొల్లునకారాంతము ద్రుతప్రకృతిక మవు ననియు నిర్ణయింప నక్కర లేదని స్పష్టము. ఇంక నితరస్థలము లీయంశమున నిరూపకములు గావు. 'లోఁ గుంచుట' మున్నగువాని ననుసరించి చూచిన నందలిసప్తమ్యర్థము ననుసరించి 'లోనన్' అను దానిలో నవర్ణము లోపించుటచే నేర్పడినరూపముగాఁ జేర్కొన్న శ. ర. అభిప్రాయమే సమంజసమై యున్నది. కావున లోనుశబ్దము కళయే. లోనను అనుదానిలో నవర్ణము లోపించుట (దీనిని లక్షణగ్రంథమునఁ జేర్కొనవలసియున్నది.) చేత నేర్పడినలోను అను సప్తమ్యర్థక రూపము (సప్తమ్యంతము) వలన లోఁగుంచుట ఇత్యాదు లేర్పడుట గుర్తింపఁ దగును.

లోనులో నుత్వలోపము చేసినమాత్రాన నజ్ఝలవాఁ పద్ధతిలో దీనిని ద్రుతప్రకృతికముగాఁ జెప్పినఁ జెప్పవచ్చు గాని యీ ప్రథమాంత శబ్దమునకు సప్తమ్యర్థ మెట్లు? సప్తమికిఁ బ్రథమ యని చెప్పుచో నది 'లోఁగుంచుట యనునీతిస్థలములమాత్రమే యుండుట విశేషము.

అనఁగా సహజముగాఁ బ్రథమార్థకమై ప్రథమాంతమై యున్నప్పుడు ద్రుతకార్యములు లేక సప్తమ్యర్థకప్రథమాంతమై యున్నపుడే ద్రుత కార్యము లగును విశేష మున్నమాట. ఈయుక్తభేదమే సూనముచ్చయము సరిగా దని స్పష్టము చేయఁజాలుచున్నది.

నన్నయాథర్వణపక్షమున నని కళ. ఎన్ ద్రుతప్రకృతిక మని ఘం. పేర్కొన్నది (౨97.) కాని యట్లు నిర్ణయించుటకుఁ జిం., వి.వి.లం దాధారము లేదు. నన్నయప్రయోగములు నట్లు నిరూపింపఁజాలకున్న వంట స్పష్టము.

మొత్తముమీఁద నావ మసికనకారమునకు ద్రుతత్వమును జెప్ప నక్కరలే దనియు నామ్రేడితములను ప్రత్యేకలక్షణముతోఁ జేర్పఁ దగు ననియు ఘం. అభిప్రాయపడినట్లు ము.ల.కొ. అనుసరించియు నిర్ణయింపవచ్చును. కాని కందోయుక్తుల నావ్యాఖ్య సముత్థించిన తీరు సరిగా లేమింజేసియు లోను ప్రవృత్తింగూర్చి చేసిన ప్రస్తావనము సంగీకార్యము గామింజేసియు నా యభిప్రాయము యథాతథముగా స్వీకరింప వీలు లేదు. ఆవయనికనకారము ద్రుతము గా దనుటయే యుక్తము.

అయినను శా. వ్యాకరణమునకు శబ్దగతనకారమునకు ద్రుతత్వము నంగీకరింపవలయుటకుఁగూర్చి వద్దులవారు కొన్ని హేతువులను జూపిరి.

శబ్దగతనకారమును ద్రుతముగా నంగీకరింపకపోవుటచేతఁ బ్రౌఢ వ్యాకర్తలు ద్రుతద్విత్వముతోపాటు పెన్నావులతుదినకారమునకు మాటల ద్విత్వము చెప్పకొనవలసినయక్కఱ యేర్పడిన దని యది నొకలోప మనినట్లులుగాఁ జెప్పిరి. అసలు దీనికి మూల మనదగిన శా. వి. వాక్యము 'నో వా ద్విత్వ'మ్మనునది. వీరు 'దుర్గా ద్రుతేః' అను వేఁహాకకారికను సైతము పై దానికే యనుబంధము చేసి 'నో వా

ద్విత్వ' మనుదానిచేత ద్విత్వము వచ్చుసందర్భములందు ద్రుతాద్ద్రుతః అనుదానిచేత ద్రుతముపైఁ గ్వాచిత్కముగ ద్రుత మగుచున్న దనిరే. ఆ దానికంటె నీయది ప్రయోజనహీనమే యైనదా? ద్రుతద్విత్వమును పెన్వాదిద్విత్వమును వేఱుగాఁ జెప్పుటలోఁ బ్రత్యేక మైన ప్రయోజనము లుండుట స్పష్టము. (త్రి॥ శే॥) కావున నది బాధకాంశము కాదు. శబ్దగతనకారము ద్రుతమ యన్నను పెన్వాది ద్విత్వలక్షణము వేఱుగఁ జెప్పవలసినదై యుండుట యుఁ గనుంపవచ్చును.

ఏను (ఐదు) శబ్దమును బ్రస్తావించి "...నుశబ్దము ద్రుతత్వముఁ గూర్చి యేమి స్మరింపకయే ప్రౌఢవ్యాకర్త యా'ను'అనుదాని పోట బిందువును నిల్పి సరళాదేశముతో ఏఁబది ఏఁబం డ్రని యుదాహరించెను. ఇట ద్రుతత్వము లేక సరళాదేశ మెట్లు వచ్చెనో తెలియకున్న' (చిం॥వి॥ప॥ 200) దనిరి. కానీ ఏను శబ్దమునందలినువర్ణమును ద్రుతముగానే యంగీకరించినపు డింక బిందువిధాన మేల? తలంబ్రాల్వానులలోవలె ద్రుతకార్యములచేతనే యగును గదా. ద్రుతత్వము లేక సరళాదేశ మెటులు వచ్చె ననుట కేమి? ప్రౌఢవ్యాకర్త స్పష్టముగా 'ఆపరుషంబునకు సరళమును' (స॥మా॥24) అని సరళమును విధించెనే కదా. (అందు ద్రుతత్వము లేమి బిందువును మీఁదిపరుషమునకు సరళమును విధించికొనిరో.)

ఊళ్లు లేఁ జాలును, ఏ న్జాలును (ఏను జాలును) అనురీతి ప్రయోగము లుండునా? పదికంటె భిన్న మైనశబ్దము పరముగా నున్నపుడు ద్రుతకార్యములు గానరావు. కావునఁ బదిశబ్దము పరమగునపుడుమాత్రమే మీ యేనుశబ్దమునందలినువర్ణము ద్రుత మగు నన వలెనా? అది యుచితమా? అపుడును ఏఁబది యనురీతిని సమాసము లవుట నీద్రుతమునకు రావలసినలోపమును వారించుటకు దీనిని దలంబ్రాల్వాదులలోఁ జేర్చుకొనవలసియుంట యటులుండఁగా ఏన్బది,

ఏన్బంద్రు అనుకృతిరూపములు లేవు గాపున సంశ్లేషమును నిషేధించి కొనవలసియున్నదే కద. ఇంక ఏనుశబ్దమునువర్ణము ద్రుత మనుట వలనఁ బ్రయోజనము పదిశబ్దపరకతలో మాత్రమే బిందువు (సరళము) అగుట యన్నమాట. దానికి లేనిపోని ద్రుతత్వము నంగీకరించి యిచ్చటను గొన్నియు నితరస్థలములందుఁ బెక్కులును నపరూపములు సృష్టించుటకంటె ద్రుతత్వము నంగీకరింపక ఏఁబది (ఏఁబండ్రు) అను దానిని మార్గాంతరమున సాధించుకొనుట సముచితము గదా. కావున ఏనులో నువర్ణమున ద్రుతత్వము నంగీకరింపని ప్రౌఢవ్యాకర్తృవిధానము సముచితమే.

ఇంకఁ బ్రౌఢవ్యాకర్తృవిధానమును ననసరము గాదు. స్పష్టతకుఁ గావచ్చు ననవచ్చును. తొంబది యనుకృతివానివలె బాల.చేతనే ఏఁబది యనునదియు నన్యాంబుల కనుగ్రాతిముచే సిద్ధించుచున్నది. తొంబది తొంబండ్రు అనుకృతిగా నేఁబదశబ్దము నుహావర్థమున నేఁబండ్రగుట విశేషమును గాదు. కాఁగాఁ బ్రౌఢవ్యాకర్తృవిధాన మవసరము గాదు. ఏనుశబ్దమున నువర్ణము ద్రుత మనుటయు నసర్థకమే.

వజ్ఝలవా రింకను ముందేయు, చెంగల్వలను సాధించుటలో మును, చెన్నశబ్దముఁ బ్రాంతాదులలోఁ జేర్చుట మొదలగు ప్రక్రియ కృతక మనిరి. (చిం వి.ప.) కాని వీరే వ్యా.సం.స.లో ప్రాంతాది సూత్రమునకు మూల మనఁదగిన 'శబ్దానామాదిభాగేషు' అనుకారికకు చెన్న-తో వ పెను-దూళి యనువానిని (౩౧౩౧)లక్ష్యములుగాఁ జూపిరి. అటఁ 'బ్రాంతాది' ప్రక్రియను లక్ష్య మగుటలోఁ గన్పించిన యసహాజత దీనికి మూలమే యనఁదగిన 'శబ్దానా' మ్మను వి.వి.కారికకు లక్ష్య మగుటలో నే మైనది? అట సహజముగాఁ గన్పించు నప్పుడిటఁ గృతక మెట్లు! పెను-దూళి యనుకృతిగనె మును-చేయి యని చూపుటయు సహజమే యనఁదగియున్నది. కాఁగాఁ జిం.వి.ప.లోని

యభిప్రాయమును వజ్ఝలవారే వ్యా.సం.స.లో మార్చుకొని రనియు నందువలననే యట నట్లుదాహరించి రనియును దలంపవచ్చును. కాఁగా నిట్టిప్రక్రియ యసహజ మనుహేతువుచే శబ్దగతనకారమును ద్రుత మనవలసినపని లేదు.

ఏనిశబ్దము సంగతి స్థలాంతరమున స్పష్ట మగు. (ద్రుతప్రకృతి కావలోకనము)

కమ్మనితేనె చక్కనగ అనుకృతివానిలో నిగాగమనవర్ణకముల యందు నకారమునకు ద్రుతత్వము నంగీకరింపకపోవుట లోప మనుచు (చిం.వి.వ.501) 'ఇటఁ బ్రౌఢవ్యాకర్త, నిపలకు బిందుమాత్రమును విధింపఁగా సరళాదేశ మెట్లగు ననిరి 502) చక్కన యనుచో దాని పయి నుత్వాంత మగునగుధాతు వనుప్రయుక్తము గాఁగా చక్కన కాను (హ్రస్వమైన) చక్కన-కను 'ఇట సరళంబు నిత్యంబు' అని సూరి యట వివరించెను. అనఁగా గసడదవాదేశలక్షణముచేఁ గకారమున కగుగకారము నిత్య మనుట స్పష్టమే. కాఁగా నట్టిగాదేశముచేఁ జక్కనగాన్-చక్కనగన్ అని యొట్లు నవును. ఇక్కడ బిందుమాత్రము విధింపఁజాలును. సరళాదేశమును వఱల విధింపవలసినయవసరము లేదు.

కమ్మనితేనె యనుచో మాత్ర మీకృతిగా సరళ మయ్యెడునవకాశము గానరాకున్నది. కానీ వజ్ఝలవారు 'అపరాన్తే సమాసే చ' యనుకారికలోని బిందుశబ్దము సరళాదేశాదులకు నుపలక్షక మని (వ్యా.సం.స.329) పేర్కొనిరి. ఆకారికయందువలె నీసూత్రములోని బిందుశబ్దమును సరళాదేశమున కుపలక్షకము కాఁగలదు గదా. అగు ననియే వారును చెప్పిరి.

వ్యా.సం.స.లో పై(ప్రౌఢ) రెండుసూత్రములందును బిందు విధానముచేత సరళాదేశ మగు ననిరి (102) అయిన నిందుఁ జక్కంగ

తనుచోమాత్రము సరళాదేశవిధాన మనవసర మని స్పష్టము. కావునఁ గమ్యందేనే యనుస్థలమునమాత్రమె యిట్టిసమన్వయ మవసర మన వచ్చు. కాన విధింపఁబడినబిందువు ద్రుతకార్యమె యగుటంజేసి సరళాదేశ మగు తనుమాట (వ్యాం.సం.స.103) మాత్ర మబద్ధము. బిందు వెచ్చట విధించినను నయ్యది ద్రుతకార్యమె యగునా? అయిన ద్రుతమున కని యొక్కనాఁడి విధించిన సరిపోవుదానికిఁ బెక్కుచోట్లఁ జెప్ప నేల? షడ్వాదిపరకత్వమున మువర్ణమునకుఁ బూర్ణబిందువు విహితమే. మువర్ణము ద్రుతమె యగునా? బిందువు పైని బరుషము సరళ మగుచున్నదా? అనుచు, అంచు ఇత్యాదులలోఁ జింతామణియు బిందువు చెప్పినది. అట నువర్ణము లేదా నకారపుఁబొల్లు ద్రుతమా? మీఁది పరుషము సరళ మగునా? కాఁగా 'కమ్యందేనె' యను చోటఁ బ్రౌఢవ్యాకర్త సరళమును జెప్ప మఱచె ననుట యొక్కటె మార్గము. సరళము నాతఁడు స్పష్టముగా విధింపవలసియే యున్న దనక తప్పదు.

అసలు ప్రౌఢవ్యాకర్త తువాదిని జెప్పుటయే స్పష్టత కనఁ దగును. ఇట్లు నిగాగమమునకు బిందు వయినస్థలము లితరములు గానరావు. ఈవిధమున నింకను గొని యుబ్బంచులు గలవు. నిగాగమమును విధించిన (బాల.సమా.) సూత్రమునందలిబహుళపదముచే నవ్యకార్యముగా నగామము చేసికొని యిట్టిమిక్కిలియురు తయినయొకటిరెండో స్థలములు (కమ్ము-మొదలగునవి) గ్రహించుట యుచితము.

అట్లగుటంజేసి "యేని ము న్నగునవ్యయములందును తెల్లనివాఁడు మున్నగువానిలో న్యాగమునందును గలయిత్వవిశిష్టనివర్ణమెన్నఁడును ద్రుతము గానేరదనియుఁ ద్రిలింగలక్షణశేషసందర్భము వలన విశద మగుచున్నది. చింతామణివిరుద్ధ మగునిట్టిసిద్ధాంతము"

(చిం. ని. వ. 198) ఇత్యాదిగా మీరు చేసిన ప్రసంగము యుక్తము గా దనియు న్యాగమమందు ప్రమితత్వము నంగీకరింపకుంట లోపము గా దనియు నంగీకరించినచో తెల్లన్యాఁడు ఇత్యాదు లవుట 'ప' లోపము చేతనే తెల్లవాఁ డిత్యాదు లవుచుండ బహుళ మనుటయు వ్యర్థ మగుట మొ॥ ననర్థములు గల్గు ననియు గుర్తింపవలసియున్నది. (స్వరూపరూప పరకీతలో ప్రమితలోపము లేమి నట బహుళపద మనర్థ మగు నాఁ డగునా ?)

అసలీన్యాగమమును ప్రమితము గా నంగీకరింపవలెనా? కూడ దని వ్యర్థులవారే యింకొకరని విమర్శించిరి. ఈనిన్నగమును ప్రమితముగా నంగీకరించి ప్రమితకార్యములను జేసిచూపినయప్పకవిని నిరసించుచు మీరు 'ని-అనునది సమాసమున వచ్చునాగమమె కాని యది ప్రాత ప్రకృతికప్రమితము గాదు. మఱియు నిట్టిలోపము లేనిరూపములలోని ప్రమితమునకు బింద్వాదికము వచ్చి నల్లఁగ్రిమి ము న్నగు రూపములు దుర్వారము లగు' (వ్యా. సం. స. 335) ననిరి. పోనీ యిత్వవిశిష్ట మగునకారము ప్రమితము గా దన్నను నందలి యిత్వము లోపించిన (ఎట్లో ?) నకారము చిం.,వి.వి.లమతమున ప్రమిత మగునే కదా. అప్పుడు నల్లఁగ్రిమి యనురీతిరూపములు వారింపఁబడునుగా నేమి? ఈయప్పకవియనివరణవిమర్శనముఁబట్టి న్యాగమమునందు ప్రమితత్వ మంగీకార్యము కా దని స్పష్టము. కావున నంతకు ముందు న్యాగమము ప్రమితము గా దను ప్రౌఢ. అభిప్రాయమును మీరు నిరసించుట ప్రామాణికము గాదమ్మ ననివారిదే యైనవ్యా.సం.స. లోని యభిప్రాయమును బట్టి గ్రహింపవచ్చును. కాఁగాఁ గప్పఁదేనె చక్కెఁజాయ యనునిత్యాది త్కములగురూపములకయి న్యాగమము ప్రమిత మన రా దనియు న ట్లనుకున్న బాలప్రౌఢవ్యాకర్తలమత మనుచిత మనియు స్పష్టము. (చూ. పని) (చక్కఁనగ అనురీతి వానింగూర్చి పైని స్పష్ట మవు.)

కాన సూరిప్రభృతులు నయితము శబ్దగతనకారమును ద్రుతముగా నంగీకరింపవలసిన దే యనుటకు వ్యాఖ్యలవారు చూపిన హేతువు లేవియు సమంజసములు గావని వారి (వ్యా.సం.స.) అభిప్రాయము లనుబట్టియే గుర్తింపఁదగును.

కాఁగా శబ్దగతనకారమునకు ద్రుతత్వము నంగీకరింపవలసిన యవసరము లేదు. సూరి యీ సూత్రముతో ద్రుతప్రకృతికముల చివరి ద్రుతమును ప్రత్యేకముగా సాధించియున్నాఁడు. ప్రత్యయాగమాత్మకములను సూరియు నవ్యయాత్మకమును [illegible] స్పష్టము చేయుట జరిగినది. వల్లెప్రభృతులు ద్రుతప్రకృతు లనుచో వలెను, పోలెను మున్నగు నవ్యయములయందలి ద్రుతమును సూరి ప్రత్యేకముగా విధించియుండ లేదు. అయ్యును నీయవ్యయములందు సహజముగనే యుండె ననియుఁ బ్రత్యయము లేదా యాగమముగా వచ్చినవి కావనియు గుర్తింపవచ్చును. కాఁగా వల్లెప్రభృతులయందలినకారము శబ్దగతమె యైయున్నది. అనఁగా వలెనుప్రభృతులలో శబ్దగతనకారము ద్రుతమే యగును. దానిచేతనే ప్రత్యయాగమాన్యయాత్మకము లయి యుత్వవిశిష్టంబగు నకారము ద్రుత మనురీతిగా ద్రుతలక్షణమును జెప్ప మాని యుండును. (కాఁగా సూరిప్రభృతులమతమున శబ్దగతనకారము ద్రుతము కానేర దని నిర్ణయింప వీలు లేదు. వల్లెప్రభృతుల నవును గదా.)

అందు, ఇందు, ఎందు, అనువాని నీవల్లెప్రభృతులతోఁ జేర్పఁదగు నని తోఁచుచున్నది. ద్రుతప్రకృతికము లని నిర్ణయించిన వ్యాఖ్యలవారు దానికిఁ గారణ మీయవి సప్తమ్యర్థకము లగుట యని (90 వ్యా. సం. స.) పేర్కొనిరి. సప్తమ్యర్థకము లైనంతమాత్ర మునఁ జివర ద్రుత మెట్లు చేరు. తృతీయాద్యంతమైనఁ గదా. సప్తమ్యర్థమున నిట నేవిభక్తి యైనది? ఇట సప్తమీప్రత్యయ మేదో

లేదా తదర్థక మైన ప్రత్యయ మేదో ప్రాతిపదిక మేదో నిరూపింప నవకాశము చాలకున్నది. అందులకు, అందుకొఱకు, అందులో, ఇత్యాదిగా నితరవిభక్త్యంతరూపము లుండుటంజేసి యివి యవ్యయములుగా వని వజ్ఝలవా రందురు. (బా॥ సూ॥) 'అందు' తదర్థక ప్రాతిపదికము కాఁగా సప్తమ్యర్థమున ద్వితీయ యైన దనుటకు నీయుదంతమున కవకాశము చాలకున్నది. స్పష్ట మైన యాధారము లభించునంతవఱకు శ.ర, సూ.ని.లు ద్రుతాంతము లైనయవ్యయములుగాఁ జేర్చియుంట ననుసరించి యివి (సప్తమ్యర్థకములై యైనను) ద్రుతాంతావ్యయము లనియు వల్ప్రభృతులలోఁ జేర్పఁదగు నవియు గ్రహింపఁదగును.

ఏదే మైనను వల్ప్రభృతులలో శబ్దగతనకారము ద్రుతమగుట యంగీకరింపఁబడుచునే యున్నది కదా. కావున కిన్ప్రభృతులలో మాత్ర మట్లేల యంగీకరింపరా దనుసందేహము గల్గవచ్చును కానీ వీనికిఁ గొంత భేదము గలదు. వల్ప్రభృతులలో నున్న మొల్ల మొదల ద్రుతమే. కాని కిన్నాదులలో మాత్రము స్వరము లోపింపఁగా మిగిలిన నకారమే ద్రుత మనియు నట్లు లోపింపకున్నఁ గను మొదలగు శబ్దములు కలతే యనియుఁ జెప్పవలసియున్నది. వల్ప్రభృతులతో కిన్ప్రభృతులను గలుపు టుచితమా? అంతే గాక కిన్ప్రభృతుల లోనిపొల్లనకారమునకు ద్రుతత్వ మంగీకరించినను ద్రుతకార్యము లెల్లయెడలఁ గానరావు. అందుకే కదా బా॥వ్యా॥కర్త ద్రుతప్రకృతికత్వము నంగీకరింపకయు 'నవ్యాప్యపి నోః' అని ద్రుతకార్యములు బహుళముగా నగు నని చెప్పెను. సూరి విభాషాపదమునకు వ్యవస్థ చేసి (లుప్తశేషములకుఁ బైని నుగాగమమునకు సంశ్లేషమును వలె) నిట ద్రుతకార్యము లాయావానిని లక్ష్యానుగుణముగా నివారించుకొనఁ దలఁచె నన్నను - తాను, నేనుపదముఁ ద్రుతమునకు సంశ్లేషమును

పాటించినట్లుగా నిద్రుతకార్యాభావాంశమును ప్రసిద్ధి, ప్రాచుర్యము ననుసరించి ప్రత్యేకముగఁ జెప్పుకొనుటయే యుక్తము. అంతే గాక కొన్ని యెడల సరళాదేశము లేకపోఁగా నద్దానిని పాటించుటకు విభాషాపదము సమర్థము కాకుంటయు గమనార్హమె కదా. (చూ. పని) (వల్లెప్రభృతుల నవ్యయేతరము చేర్పఁదగునా యన్నదియుఁ బరిశీలనార్హము.)

కావుననే వల్లెప్రభృతులలో శబ్దగతనకారము ద్రుతమైనను కన్ప్రభృతులలో సంగీకరించుట సముచితము గాదనియే నిర్ణయింపఁ దగియున్నది.

చిం., వి. వి మతము

చింతామణివికృతివివేకములమతమున శబ్దగత మగునకారము ద్రుత మగునా? అన్నది యిఁకఁ బరిశీలింపవలసియున్నది. అప్పక వ్యాదులమతము నట నటఁ బ్రసంగానుగుణముగఁ బరిశీలింతము.

వజ్ఝల వారి కీవ్యాకరణములమతమున శబ్దగతనకారము ద్రుతమే యని నిర్ణయము చేసి యుండిరి. 'కళాపదములతుది నున్న యచ్చులు లోపించునప్పుడు పరిశిష్ట మగునకారము నయితము ద్రుతమే యని చింతామణియాశయము' (వ్యా.సం.స. 99) గా వారు స్పష్టము చేసిరి. చిం.,వి.వి.లమతమునఁ బొల్లనకారమే ద్రుత మని భావించి యుండుటంజేసి యిచ్చట స్వరలోపానంతరము నకారము ద్రుత మని చెప్పిరనవచ్చును. లేనిచోఁ దాను, నేను, పని మున్నగుచోట్ల స్వర సహిత మగునకారమే ద్రుత మని నిర్ణయించెడునవకాశము గల్గెడిది. అయినఁ జిం.వి.వి.లమతమున శబ్దగతనకారము ద్రుతమే యని సిద్ధాంతీకరించుట గ్రంథమువలె కాక వానికి వజ్ఝలవారు చేసినవివరణము నయితము దోహదపడునదిగాఁ గానరాకున్నది. అది క్రమముగా గమనింతము.

1. చింతామణిమతమునఁ బొల్లనకారము ద్రుతము. తదంత మేదియైన ద్రుతప్రకృతికమె. రాముచేతన్ ఇత్యాదులవలె స్వర లోప మయినపిదప కన్ మున్నగునవి సంయుతము ద్రుతప్రకృతికములె. అనఁగా సహజ మగునకారమె యైనను లేదా స్వరము లోపించుటచే నేర్పడియున్ననకారమె యైనను నయ్యది ద్రుతమె. తదంతము ద్రుతప్రకృతికమె. అట్టియెడలఁ దత్కర్తృ కళలపట్టికి నేల యిచ్చెను? తిఙ్మధ్య శేషషష్ఠీ మున్నగు సూత్రము వ్యర్థమే యనవలసియున్నది. దీనివలన సారాంశముగాఁ దేలిన దేమి? నకారాంత మెల్ల ద్రుత ప్రకృతికమె. కాని దెల్లఁ గళయే. అట్టియెడలఁ గళాద్రుతప్రకృతి కత్వములకు నిర్ణాయక మగునంశము చివరనకారము లేకుండుటయు నుండుటయు మాత్రమే. ఆనకారము గూడ నెట్టిదైనను నిబ్బంది లేదు. కావున నకారాంతము ద్రుతము తదితరము కళ (పోనీ నకార మంతమున లేనిది కళ. తదితరము ద్రుతప్రకృతికము అనురీతిగా మిక్కిలి సులువుగా నిర్ణయించి చెప్పఁ జాలునే. ద్రుతో న ఏషాం స్యాత్ అన్యే ద్రుతప్రకృతయః యే స్యుర్హ్యనుజీవితద్రుతాః నిత్యమ్మను లక్షణ ములచేతనే చివరనకారము లేనివి కళ లని స్పష్ట మవుచుండఁగా తిఙ్మధ్య శేషషష్ఠీ మున్నగా నాసూత్ర మంతయు నేల? స్పష్టతకు మాత్రమే చెప్పఁబడిన దనవలయునా? ద్రుతప్రకృతికముల లక్షణ మును జెప్పినచిన్నయయును నట్టిద్రుతాంతములపట్టిక యిచ్చెను. ఆతనిమతమున 'న' వర్ణాంతము లెల్ల ద్రుతప్రకృతికములు. కావున (చేను పేను మొ॥) నువర్ణాంతము లేయవి ద్రుతప్రకృతికములో నిర యించుటకే యాతఁ డట్లు ప్రత్యేకముగాఁ జూపె నని యంగీకరించు పక్షమునఁ జింతామణియందును 'తిఙ్మధ్య శేషషష్ఠీ' మున్నగు లక్ష ణము నట్టిద యని గుర్తింపవచ్చును. అనఁగా నకారాంతము లెల్ల ద్రుతప్రకృతికములే యవుచో నంతమున నకారము లేనివి కళ లగుట

స్పష్టమే యగుచుండఁగా నేయవి కళలలోఁ జేర్కొనఁబడుచున్నా వనఁగాఁ చివర నకారము గల్గిన వెల్ల ద్రుతప్రకృతికము లని సాధారణముగా నిర్ణయింప వీలు లేదన్నమాటయే కదా. నకారాంతములై నైనను కళ లగుశబ్దము లున్న వన్నమాట. మన్ అనునది వానిని సంగ్రహింపఁ జాలుచున్నది. కాఁగాఁ 'దిఙ్మధ్య' సూత్రము ననుసరించియే నకార మెల్లెడ ద్రుతము గా దని గుర్తింపవచ్చును. ఇంక రాములు రాముల్ అనుచోఁ బ్రథమాంతత్వ మెట్లున్నదో యట్లే కను, కన్ అని యైనను బ్రథమాంతత్వ ముండును. కాఁగా సుపంతతచే రాముల్ అనుదానివలె కన్ అనునది నియతము కళయే యగును. అయిన నిందు సుపంతతతో పాటు నాంతత యనువిశేషలక్షణమును గలదు గావున నకారము ద్రుతము గావున నీయది ద్రుతప్రకృతికము నగు ననవలె నని యనుమానింపరాదు. 'దిఙ్మధ్య'మున్న సూక్తిగాఁ కళ లేయవియో నిర్ణయించులక్షణమునుబట్టియే నకారాంతము లెల్ల ద్రుతప్రకృతికములు గా వని స్పష్ట మగుటం జేసి యింకఁ బైఁ జెప్పఁబడినశబ్దము లో కేవల నాంతములు ఐనను ద్రుతప్రకృతికములు గా వని గుర్తింపఁదగియుండె. ఇట్లు స్వాంతము లైనశబ్దములు నాంతములు ఐనను ద్రుతప్రకృతికములు గా వని చింతామణి కనుగుణముగా వి.వి. నియతము భావించి యుండుటచేతనే 'వినా ద్వితీయం స్యాదస్మదాత్మనో స్స్వాన్తయో రపి' యనుచో 'స్వాంతయో రపి' యని ప్రత్యేకముగాఁ జేర్కొనుట జరిగిన దని గ్రహింపఁదగును. కాకున్న నట్లు చేర్కొనవలసినయవసరమే లేదు.

2. తాను నేను అన్నవి కళ లనియు స్వరలోపముచే నకారము ద్రుత మయి తాన్, నేన్ అనునవి ద్రుతప్రకృతికము లగు ననియు వజ్ఝలవారి విశ్వాసము. అందులకు 'వినా ద్వితీయ' మ్మనుపై వి.వి. వచనములో నత్వలోపానంతర మున్ననకారమె యని వివరించిరి.

‘అన్యస్యాపి నోః’ అనుదాని ననుసరించి తాను నేనులయందలి (నోః) నువర్ణమునకు ననుకీలిగాఁ జెప్పుటయే తత్కర్తకభిమత మని విజ్ఞయింప వలసియుండె. అయినను వారు చెప్పినట్లే తాన్నెన్నను గ్రహింతము. స్వరలోపానంతరము మిగిలిన నకారముతోఁ గళలు ద్రుతప్రకృతికము లే యగు నని కదా వీరిసిద్ధాంతము. అట్టియెడఁ దాన్నెన్నను రెంటికే మతేల ద్రుతకార్యములు చెప్ప రేఁ? అహోబలునికిని స్వరలోపానంతరము నకారము ద్రుతమే యగు ననుభావ మున్న దని యీసశబ్దవివరణమునను (తాను నేనుఁ విషయమునను గ్రహింపవచ్చును. అహోబలుఁ డిట ‘యద్వా లుగ్వేతిసూత్రేణ వాలుకః ప్రాప్తా వప’ (కవిశి. ౩౩౧) అని ప్రారంభించెను. అసలు లుగ్వా యనుసూత్రముచే వైకల్పికలోప మెట్లు వచ్చును? లుగ్వా ద్రుతప్రకృతికాత్తనుసూత్రము ద్రుతప్రకృతికములనుత్రమునకుఁ గదా లోపము చెప్పినది. స్వాంతమైన ‘తాన్’ ద్రుతప్రకృతిక మెట్లయినది? ‘సతోలోశ్చేతి చకారేణ ఉత్వలోపే కృతేఽవశిష్టస్య ద్రుత స్యాత్ర గ్రహణ’మ్మనుటలో (౩౩౧) తానులో నుత్వము లోపించినపిదప నకారము ద్రుత మై తాన్ అనునది ద్రుతప్రకృతిక మగు ననియే యహోబలుఁ డెంచె నన్నమాట. సలోలోశ్చ యనుసూత్రమునొన్న నుత్వలోపము వికల్ప మయినచో తాను సెప్పనని కావలయు నని శంకించెను. (కవిశి. 479) దీనింబట్టి యుత్వలోపము లేనప్పు డిది ద్రుతప్రకృతికము గా దని యెంచె ననవలె. ఉత్వలోప మైన గసడదవాదేశము లే దనునుద్దేశముతో నే వ్యవస్థితవిభాషచే లోపము నిత్య మని సమర్థించెను. అనఁగా నుత్వలోప మైనపిదప గసడదవాదేశము రా దనఁగా సరళాదేశ మవు ననియు ననఁగా తాన్నెన్న ద్రుతప్రకృతికము లనియు స్పష్టము. అనఁగా నహోబలుఁడును వృద్ధులవారివలెనే (తాను నేనుల్ ద్రుతప్రకృతులు గావనియు నుత్వలోపానంతరము ద్రుతప్రకృతు లవు ననియు, భావించె

నున్నవారు. అభిశబ్దార్థస్మృత యను హరికారికావివరణసందర్భమునను నహోబలపతి కిట్టియభిప్రాయ మున్నట్లు గుర్తింపవచ్చు.

అనఁగా స్ఫుటముగా స్వరలోపానంతరము శబ్దగతకారకము ప్రత్యయ మగు ననియే యహోబలుండు భావించె ననవచ్చు. (అహోబలుని యీయభిప్రాయమున కప్పకవి యనుమానమున కాధారము గానరాదు. బాలసరస్వతియు నిట్లు చెప్పినట్లు లేదు) అందుచేతనే యిచట 'లుగ్వా' యనుసూత్రముచే కాన్వన్నలోపకారకమునకు వైకల్పికలోపమును శంకించియున్నాఁడు. తానుసేసిన కళ యను తాన్నన్న ప్రత్యపకృతు లగుటంతేమునఁ బరయభిప్రాయ మహోబలునికిఁ గల దని గుర్తించిన వజ్ఝలవారు క్రమతకార్యమునకు ప్రాప్తిగూర్చి విశేషముగా నేల చెప్పిరో స్పష్టము చేయ రైరి. అహోబలుండు 'వాత్స్యాయనో' అను ప్రారంభముచే లుగ్వా సూత్రముచే లోపము గాఁ డను అలుకిచ యను సూత్రముచే రావలసిన సంశ్లేషమును నిషేధించుట ప్రయోజనముగా నెన్నెను. వినా ద్వితీయ వ్యాసుని.వి. వచనము నిదియే చెప్పుచున్నది. కానీ వజ్ఝలవారి కట్టి యభిప్రాయమున్నట్లు గానరాదు. 'ఇట్టిచోటుల వినాద్వితీయ వ్యాసనసంశ్లేషనిషేధము గల్పింప నక్కరలేదే' (వ్యా సం.ప. 247,-17) యని పేరు చెప్పిరి. దీనితో వినా ద్వితీయ వ్యాసుని.వి. వచనము వ్యర్థ మగుటయే కాక యీయర్థమును వాత్స్యాయనసూత్రముచే జ్ఞాపకము చేసికొనవలసినయవసరము తప్పినది. కావున నహోబలుండు పేర్కొన్న వైయర్థ్యదోష మట నిలిచియున్నది వజ్ఝలవారిమతమున తానుసేసిన కళ లవుటవలన నహోబలునికిఁ బరయభిప్రాయము గల దన్నచో రాపినఁ దదభిప్రాయమును గుణముగా వాత్స్యాయనసూత్రవిధానము సార్థక్యమును దమమతములో నిర్ణయింపవలదా? కాఁగా నిది వ్యర్థము.

“నను తానుశబ్దములతుదిస్వరము కవిభల్లటసూత్రముచే లోపించుటచే నేర్పడినదేన్, తాన్ అనునవి ప్రత్యపకృతికము లనుటం

చేసియు నవి ప్రథమాంతములైన వానిమీఁది పరుషములకు గసడదవా వాదేశము రాదని యర్థము. ఇఁక వానిపై గజడదబాదేశాది ద్రుత సంధికార్యములె వచ్చునని యెఱుంగునది" (వ్యా. సం. స. 260) అన్నారు. స్వరలోపానంతరము నాంతము ద్రుతప్రకృతికమే కాఁగా వీరిమతమున ద్రుతకార్యము గలుగ కవరోధ మేమి? ప్రథమాంతత్వ మక్షతమై (కళాత్వమునుబట్టి?) గసడదవాదేశనిషేధ మవసరమా? అట్లయిన స్వరలోపానంతరము నాంతములై శబ్దములు ద్రుతప్రకృతికములే యయినను ప్రథమాంతతనుబట్టి గసడదవాదేశము ప్రాప్తించుచుండఁగా తాన్నెన్నను రెంటికే గసడదవాదేశనిషేధము చెప్పఁబడి సరళాదేశము సాధింపఁబడిన దగుఁగా తాన్నెన్నను భిన్నమైనయిట్టివానికిట్లు ప్రత్యేకముగా గసడదవాదేశనిషేధము లేదు గావున (నవి చింతామణిమతమున నిత్యమును.) నాగసడదవలే రావలె. సరళాదేశము సూచనామాత్రముగ నైన నట్టితాన్నెన్నభిన్నములకు లేదన్నమాట. అట్టియెడల స్వరలోప మొకకన్ ప్రభృతులలో నకారము ద్రుత మైనను తదంతము ద్రుతప్రకృతికమే యయినను దానిపైఁ బరుషములకు సరళాదేశము లేదన్నమాట. అట్టియెడల స్వాంతములైనయాశబ్దములయందు స్వరలోపానంతరము నకారము ద్రుతమును దదంతము ద్రుతప్రకృతికము నవుటవలనఁ బ్రయోజన మేమి? (అట్టి నకారము ద్రుతము కాదనియు) అవి ద్రుతప్రకృతికములు గానేరవనియుఁ జెప్పవచ్చునే. ద్రుతప్రకృతికములైనను మీఁదిపరుషములకు సరళాదేశము రాదని చిం.లక్షణవిరుద్ధముగాఁ జెప్పుటకంటె నట్టివి ద్రుతప్రకృతికములు గావనుటయే సముచితము. కాఁగా 'ఆత్మా స్మదోర్విన్నైవైతే'యని తాన్నెన్నలకుఁ జిం. చేసినయీగసడదవాదేశనిషేధము వజ్ఝలవారివివరణము ననుసరించి యితరస్థలములందు స్వరలోప మైన నాంతములకుఁ బైని గసడదవాదేశమునే జ్ఞాపితము చేయుచు నయ్యది

ద్రుతప్రకృతికములు గా వనియుఁ గళలే యగు నవియు స్పష్టము చేయు మన్న దని గ్రహింపనగును. కాఁగా ఆనిషేధమువలనఁ దాన్నె న్నిన్నములు స్వాంతములు కళలే యని స్పష్టము చేయుచున్న దని నిశ్చయింపనగును.

ఇంక నట్లు గాక స్వరలోపానంతరము నాంతము ద్రుతప్రకృతికమే యగు నని చిం. ఆత్రేయముగా విష్ణుభట్లవారు చెప్పినయంశము యథార్థము గావలయు నన్న నొకమార్గము తానుసేనుల నుత్వవిశిష్టములనే గ్రహించుట. స్వరలోపానంతరము నెల్లయెడల ద్రుతప్రకృతికములై సరళాదేశాది ద్రుతకార్యములు లై స్వరలోపము లేనప్పుడు కళలై గసడదవ లగుచుండ దానుసేనులకు మాత్ర మట్లు స్వరలోపము గాకయే ద్రుతకార్యము లగు ననువిలక్షణతకుఁబట్టి గసడదవాదేశము నిషిద్ధమైన దని చెప్పవలెను. అట్లు తానుసేనులకు భిన్నస్థలములలో స్వరలోపము కాని ద్రుతకారాంతములు కళలే యగు నవియు వానిపై గసడదవలే యగు నవియు నంగీకరింపఁగలము. కాని విష్ణుభట్లవారి ట్లనుచు చేయుదు. చేసినయెడల దానుసేను అను రెండింటనైనను నన్నయాథర్వణులనాటను నద్రుతము పోల్లనకారము గాకుండ నుత్వవిశిష్టముగాఁ జెప్పవలసివచ్చును. అయ్యది చిం. ఆత్రేయముగా విష్ణుభట్లవారి కంగీకారయోగ్యము గాదు. పైగాఁ దానుసేనులు కళ అనుసిద్ధాంతముచే వారు సాధించిన 'పనుపడుప' అనునది సాధింపలేదు కూడ. ఆసిద్ధాంతమును వదలుకొనఁజాలరు. పైవివరణము ననుసరించి స్వరలోపానంతరము నకార మెల్లయెడల ద్రుతమే యనియు 'కన్' ప్రభృతులు ద్రుతప్రకృతులే యనియు విష్ణుభట్లవారు చేసిన యింకొకసిద్ధాంతము చిం. విరుద్ధము. కావున వా రేదో యొకటి మానుకొనకతప్పదు.

అట్టియెడల నుత్వవిశిష్టములగు తానుసేనులనే గ్రహించి (ఇట్లు గ్రహింపవలె.) 'కన్' ప్రభృతులు ద్రుతప్రకృతు లని యంగీకరింప

రాదా యనవచ్చును. కాని దానికి నవకాశము గానరాదు. 'ఆత్మాస్మదోః' అనుస్థలమునఁ దానునేనులనే గ్రహింపవలె నని స్పష్టము. (ద్రుతప్రకృతికావలోకనము) అట్లుగాఁగాఁ జిం. మతమునఁ దానునేనులకు భిన్నము లయిన ప్రథమాంతములకు నాంతములకు ద్రుతకార్యములు లేవు. అనఁగా నయ్యవి ద్రుతప్రకృతికములు గావు. తిఙ్మధ్యశేషషష్ఠీషుస్ అనుసూత్రముచే నయ్యవి కళలే యగును.

అందుకే వి. వి. అసివవ 'వినా ద్వితీయం స్యా దస్మదాత్మనోస్స్వన్తయో రపి నో రన్యస్యాపి సర్వం స్యా ద్బహుళం సత్ర్వయోగతి' యున్నది. స్వన్తయోః అస్మదాత్మనోః (నోః) అనుటచేఁ జిం.తో సాత్వపిశిష్టము అగు తానునేనులనే గ్రహింపవలయు ననుట స్పష్టము. ఇంతటియుత్తరార్థము తానునేనులకు భిన్నమైన (ప్రథమాంతములైన) శబ్దములయందలినువర్ణమునకు సైతము బహుళముగా నన్ని ద్రుతకార్యములు నగుచున్న ననుచున్నది. కాఁగాఁ దానునేనులు రెంటియందే చిం. చెప్పియుండుటఁ దానునేనభిన్నములకు ద్రుతకార్యములు సిద్ధింపవు. (అనఁగా నయ్యవి ద్రుతప్రకృతికములు గాక కళలే యగుచున్నవి.) కావునఁ జిం.చేఁ బ్రాప్తింపమి నీకారికయుట్లు విధించిన దని స్పష్టము.

వి. వి. ఇట బహుళ మనుటచేఁ జిం. వలన ద్రుతకార్యములు నిత్యముగా రావలసియుండఁగా బహుళ మని సవరించిన దని చెప్పవచ్చును గదా యనరాదు. శబ్దగతనకారమునకు ద్రుతకార్యములు గాన రాకుండుటం జేసి (కందోయి యనునీరూపములు వన్నెయాదులు ప్రయోగించియుండమింజేసియు) యట్టియెడల నిత్యముగా ద్రుతకార్యము లంగీకరించె ననుట సంగతము గాదు. కన్పట్టు ఇత్యాదిగా నయ్యవి లేమియే ప్రసిద్ధము. (కిన్క - కన్పట్టు అనురీతిచేసినస్వరలోపము ద్రుతకార్యముగాఁ జెప్ప నక్కర లేదు. వజ్జలవా రట్లు

చెప్పను గూడ.) ఇంకను దానిని నేను ప్రత్యేకవిధానములను గమనించి యుంటిమి గదా. కాగా బిం.చే తానిచ్చినవి భిన్నము లగునట్టి శబ్దముల (కళా) యన్నన్నమున కేకార్యము అప్రాప్తము అవుటం జేసియే వి.వి. బహుళ మని చెప్పిన దనుట యుచితము.

అయినను దాని నేనను భిన్నములో నవర్ణమునకుం గదా వి.వి. బహుళ మనుచున్నది. కావున స్వరలోపానంతరను నకారమును గూర్చి యిట నీపకేమునను బిం.,వి.వి.లోం ప్రస్తావనమే లేకుండుటం జేసి యయ్యది ప్రాతిప్రకృతికము అనుటలో బాధ లేదు గదా యన ననుమాన మున్నది. కాని యదియు సరి గాదు. నవర్ణమునకే ప్రాతి కార్యములు బహుళ మనుచుండగా స్వరలోపానంతరమగు నకారము ప్రాతి యను చెప్పుట? స్వరలోపానంతరము ప్రాతి యై ప్రాతికార్యములు సిద్ధించును. మరిగా 'నత్వస్యాపి నోః' అని నవర్ణమునకు మరల ప్రాతి కార్యములు విధించుట వ్యర్థమే గదా. పైగా నవర్ణమునకు బహుళ మనుటం జేసి యిట ప్రాతికార్యములు నియతము గా వనుట స్పష్టము. ఇట్టియెడల స్వరము లోపించిననకారము ప్రాతిమే యైన దానికి ప్రాతికార్యములు నిత్యమే యగవలె. కనుక్కోయి అనుచో బహుళమును కనుక్కోయి అనుచో నిత్యమును నని చెప్పుట సమంజసము గాదు గదా. నకారముగా నున్నవి దానికార్యములు నిత్యమే యైన నెడల (స్వరలోపము చెప్పకొనుటయేని గొంతివఱకుం ప్రయోజనవంతము కాంగల దేమో) గాని నవర్ణమునకు బహుళ మనుట విరుద్ధము గాదా?

అందుకే వ్యాఖ్యాతా రిచ్చట సమ్మతము స్వరలోప మైయున్న నిపతితకారమే గ్రహించి దానికే ప్రాతికార్యములు బహుళ మనిరి. కాని 'అన్యస్యాపి నోః' అనుటచే స్వరలోపానంతరనకారగ్రహణము నకు లక్షణమునం దాధారము లే దనక తప్పదు.

అవుఁ గాక. మీరు చెప్పిన ట్లన్నే గ్రహింతము. అట్టియెడలఁ దాన్నెన్నఁటఁ జిం, అంగీకరింపఁగాఁ దదితరములకు వి. వి. చెప్పినది. అనఁగాఁ వాక్యాన్నను భిన్నస్థలములలో స్వాంతములందు ద్రుతకార్యములు (అనఁగా ద్రుతత్వము) చిం. సమ్మతము గా దన్నమాట. అట్టియెడలఁ జిం. ఆశయమున (తానుసేనులఁ దప్ప) శబ్దగతనకారము ద్రుతము గాదు. (తానుసేనులం దిది ప్రత్యయ మైనను శబ్దములు స్వాంతములు) అట్టియెడ వి.వి. వీనికి ద్రుతకార్యములు బహుళముగాఁ జెప్పిన దనఁగా వీనియందుఁ జిం. సమ్మతము గాని ద్రుతప్రకృతికత్వము నంగీకరించిన దన్నమాట. ఇంతకంటె నీయవి ద్రుతాంతములు గావు వీనియందలి నకారము ద్రుతము గాదు, ద్రుతకార్యములను బ్రయోగానుసారముగా బహుళముగా విధించిన దని చెప్ప నొప్పును గదా. (తానుసేనులు సూరి పూర్వంభమున ద్రుతప్రకృతికతుల్యములు అనుట గమనార్హము.)

కాఁగా స్వాంతములయందు నువర్ణమే కాక స్వరలోపానంతరమున్న పొల్లనకారము సయితము ద్రుతము గా దనియే యాంధ్ర,వి.వి. లభిధానములవలనను వ్యుత్పత్తివివరణసారముబట్టియు స్పష్టము గా గుర్తింపఁదగియున్నది.

ఇట్టిదే యనఁదగిన యింకొక విషయము చింతామణియం దిట్లు గుర్తింపఁదగియున్నది. 'అపి శబ్దార్థస్యాత్' యను సూత్రమున నిమిత్తముఁ జెప్పకపోవుటచే నద్ధ్వ్యర్థకత్వమున (అవసానమున?) నిత్యము లోపించు ననియు వాల్పదకత్వమున ద్రుతకార్యములు జరుగు ననియు వీరు వ్యాఖ్యానించిరి. స్వరలోపానంతరము నాంతములు ద్రుతప్రకృతికములు గదా. ఇకార మనుస్వరమునకు నద్ధ్యల్పకత్వమున లోపము చెప్పినది కేవలము 'వని' శబ్దమునకే కదా. అనఁగా నితరములలోని యికారమునకు లోపము కాదా? ఒకవేళ నేనితరములయందలి

యిత్వమునకు నితరబాధకముచే లోపము రాఁగా నయ్యవి ద్రుతాంతములైన వనుకొందము. ఆ యితరశబ్దములం దిత్వమునకు లోపము చెప్పు లక్షణముచే నేనిశబ్దమునందుమాత్ర మిత్వలోపము రాదా? ఏనీతరములకుమాత్రమే యని లోపము చెప్పుచున్నదా? అట్టిది యేని శబ్దమునందును గలుగుచున్నను ఏనీతరములను వేఱుగను ఏనిశబ్దమునకు వేఱుగను నిత్వలోపము చెప్పవలసినయవసర మేమి? ఏనీతరములకు హల్పరకత్వమునుమాత్రమే చెప్పుచుండ నేని కచ్పరకత్వమును నగుట విశేష మనినచో. అయిన నిట నేని కచ్పరకత్వమునుమాత్రమే యేల చేయరాదు. అన లింతకును నేనీతరములందుం దిత్వలోపమును వచ్చు ననియు హల్పరకత్వమునుమాత్రమే యును ననియుఁ జెప్పుచున్న లక్షణ మేది!

అట్టిచో మొదల నేనిశబ్దమునం దిత్వలోపము చెప్పుటను వివరించుచున్న వ్యాఖ్యలవారి మతములోఁ బ్రత్యేయోజనము ననుసరించి యేని శబ్దమునందుమాత్రమే యిత్వలోపాంతరము ద్రుతప్రకృతికత్వము చెప్పినట్లయినది. అపిశబ్దార్థస్యేతి యను విధానమునుబలిమి ననుసరించి. ఇంక నితరము లగుచోట్ల నిత్వలోప మెట్లు? ఆ నకారమునకు ద్రుతత్వ మెట్లు!

ఏనిశబ్దసందర్భమున వ్యాఖ్యలవారియూవివరణమునకు మూల మహోబలపతివ్యాఖ్యాన మగవచ్చును. అహోబలపతి 'అపిశబ్దార్థస్యేతి' యనుసూత్రమునొద్ద 'రాముఁడే సీతయే గొల్తు నిత్యాత్యర్థ మిదం సూత్రి' మ్మని హల్పరకత్వమునను ఏనీకారలోపమును, ద్రుతకార్యములను జూపెను. ఆతఁ డిట్లే తానునేనులసందర్భమునను నుత్వలోపముచే ద్రుతకార్యములను సాధించెను. కాఁగా అహోబలపతిమతమున 'తానునేనుఏ' అనుసూఁదుస్థలములందుమాత్రమే శబ్దగతేనకారమునకు ద్రుతత్వము నంగీకరించినట్లగు ననుటకును వీలు గలదు. (అట్టి

యెడఁ బ్రత్యేకవిధానము లొకింత హేతువులు గాకపోవు) ఇంక వ్యాఖ్యలవా రెల్లయెడల నంగీకరించుచుండిరే. అహోబలపతియుఁ గళలకు ద్రుతప్రకృతికత్వము నూహింపకపోలేదు. 'కళాసంజ్ఞకానాముకారాంతానాం విశేష్యత్వే విహితేన సువర్ణకేన ద్రుతప్రకృతికత్వం సిద్ధమ్. అత ఏతాం యువర్ణాన్తత్వ మేవ. తదుపరి సువర్ణక ఇతి వివేకః' అనుమాం లనుబట్టి విశేష్యార్థమునం దనుసువర్ణముచేఁ గళలు ద్రుతప్రకృతికము లగు నన్నాఁడు. సువర్ణము చేయుచున్న వన్నియు ద్రుతప్రకృతికములు గా నన్నమాటయే కదా. అయిన నాత్మన్వేషుత్తమునొద్ద 'యద్వా లుగ్వేతి వాలుకిః ప్రాప్త నపి' యని ద్రుతకార్యములు ప్రాప్తి నాకాంకించుటంబట్టి స్వరలోపానంతరము (నకారము ద్రుత మై) నామములు ద్రుతప్రకృతికము లగు నని యాతఁడును భావించెను గదా యనవలెను. కాని యట్టి ద్రుతకార్యవిధానము ననుసరించి యాతఁడు స్వరలోపము చేసె నని తోఁచుచున్నది. నిజమున కాతఁ డట్లని స్పష్టముగాఁ జెప్పక యున్నది. అయినను పరిశబ్దమునం దిత్వలోపసందర్భమున 'రామునే సీతనేఁ గొల్తు' నను కీతి ద్రుతకార్యములకై యనఁగా ద్రుతత్వమునకై యట్టి నిత్వలోపము హ్రస్వరకేతలోఁ జేయనే ... క్రమము స్వీకృతము కాకుండు నని తెలుపుటంజేసియు నట్టిస్వరలోపవిధానమిరికరముండుట తే సంస్కృతము ననుసరించి నూతన నిత్యాలములందు శబ్దగతనకారము నకు నాతఁడు ద్రుతత్వము నంగీకరింప లే దని గుర్తింపవచ్చును. పరిశబ్దమున కికారలోపవిధానము ననుసరించి ద్రుతప్రకృతికత్వమును, తాను నేనులకు విధించిన ద్రుతకార్యము ననుసరించి స్వరలోపము నెట్లో సాధించియు, నహోబలుఁడు 'పరి, తాను, నేను' అను మూఁడింటి యెడల మాత్రమే శబ్దగతనకారమునకు ద్రుతత్వమును వివరించెను. మఱి యేతద్భిన్నములకు ద్రుతకార్యములు చేయవలయు నన్న స్వరలోప మెట్లు? స్వరలోపముచే ద్రుతకార్యములు నిర్వహించుటనుబట్టి

ప్లుతత్వము నకారమునందే యని సూత్రవిమతము గ్రహింపవచ్చు. కాఁగాఁ దదనుసారముగా నెల్లెడల స్వరలోపముచే ప్లుతకార్యములు సిద్ధించుఁగాక. ఎల్లెడల స్వరలోపము లేదనియు నచ్చో ప్లుతప్రకృతికత్వమును లేదనియు ననవలెను. లేనిచో 'అపిశబ్దాన్త్య' సూత్రముచే హల్పరకత్వమున నిత్యలోపము చేయనిదే సూత్రము వ్యర్థమగు ననుట యెట్లు పొసఁగును? కావున నిమూఁడింటి ప్రసంగము ననుసరించి (తానుజేసినవి) యీతదితరములకు ప్లుతప్రకృతికత్వము లేదని యహోబలునిమత మొప్పఁదగియున్నది.

ఇంకను స్వరలోపానంతరము నాంతముల కెల్ల ప్లుతప్రకృతికత్వమే యిష్టమయియున్న యెడల 'క్వచిత్ప్రవేత్సమాసేఽపి' యను కారికచే నాతఁడు 'కన్దోయి' సాధించుట కవకాశము లేదవచ్చును. స్వరలోపము నాకారిక సిద్ధించినది. సమాసమునందు స్వరలోపము సిద్ధింపఁగా కన్ దోయి యనుచో నకారము ప్లుతమే నైన నయ్యది నిత్యముగా లోపింపవలయును గదా. దానిని వారించు ప్రయత్న మహోబలుఁడు చేయలేదు. ప్లుత మని భావించిన నట్లు చేయకుండునా? 'సమాసే తు కన్దోయి చన్దోయి ఇత్యాది రూప మిష్యతే' యని స్పష్టముగాఁ జెప్పియున్నాఁడు. పైఁగా వజ్ఝలవారు స్వీకరించిన పాఠాంతరమగునట్టు లోపశ్చ నేష్యతే యన్న దహోబలుఁ డెఱుఁగునో లేదో. ఆతఁడు వ్యాఖ్యానింపలేదు. 'నైకృతేఽత్ర కదాపి చ' యన్నది యటుఁ గానవ్వు. అట్టియెడల నిట ప్లుతము లోపింపవలసినదే గద.

ఏవిశబ్దముపైఁ యున న నహోబలునిసిద్ధాంతమే సముచితముగాఁ గానవచ్చుట లేదు. 'అపిశబ్దాన్త్యతః.' అనుచో నిత్యలోపముచే నకారము ప్లుతమయి ప్లుతకార్యము లగు నని యాతఁడు చెప్పెను. చిం. తాం. మ. శే. కట్టియభిప్రాయ మున్న దని నిశ్చయముగాఁ జెప్పజాలము.

అసలు తానునేనుతే ద్రుతప్రకృతికములుగాఁ జింతామణి భావించె ననుట యెట్లు? తాన్నేన్లయినను లేదా తానునేను లయినను ద్రుతప్రకృతికము లని చింతామణి భావించియున్నచో గసడదవాదేశ నిషేధ మేల? ద్రుతకార్యములు సాధారణముగనే సిద్ధించును గదా. అహోబలుఁడైనను వాత్మాస్మత్సూత్రమునందు లుగాగమసూత్రముచే వైకల్పికలోపము సిద్ధించుచుండఁగా బునరారంభము చే సంశ్లేషమును వారించుట ప్రయోజన మన్నాఁడు. అనఁగా నాతని తాను నేనుల యం దుత్వము లోపింప మిగిలిన నకారము ద్రుత మనేఁ గదా. వాత్మాస్మత్సూత్రమునను సంశ్లేషనిషేధము ప్రయోజన మైన 'ఆత్మాస్మదోస్త్వినా' అనుసూత్రముభాగ మునఁ ప్రయోజన మేమి? సరళస్థిరపరకత్వమున 'లుగ్వా' సూత్రముచే లోపసంశ్లేషము లెట్లు ప్రాప్తించుచున్నవో యట్లె పరుషపరకత్వమున 'పరుషా ద్రుతప్రకృతికాత్సరళాః స్యుః' అని సరళములే ప్రాప్తించును గదా. అట్టియెడల గసడదవలకు నిషేధము చేయు నేల? గసడదవలను నిషేధించుటచే సరళములు ప్రాప్తించు నని వ్యాఖ్యానింప నక్కర లేదు. ద్రుతప్రకృతికత్వముకుబట్టి యెట్లును సరళములే యగును. ఇంక నట్లు గాక ప్రథమాంతములు నగుటచే గసడదవలును ద్రుతప్రకృతికము లగుటచే సరళములును ప్రాప్తించుచున్న వనియు నందువలన గసడదవలు నిషేధింపవలసివచ్చె ననియు దీనివలన సరళము లగుచున్న వనియుఁ జెప్పవలసినపనియు లేదు. వలెన్, పోలెన్ మున్నగు నవ్యయములపై గసడదవాదేశనిషేధ మక్కర లేకయే సరళము లెట్లు ప్రాప్తించుచున్నవి. రాముడును, కవిని, భర్తుఁడను ఇత్యాదులపై సరళాదేశమే కదా యగుచున్నది పరుషములకు. ఏవిధ త్వ్యంతము లైనను ద్రుతప్రకృతికములైన సరళములు రాక తప్పదు.

తానుసేను పదంబులు ప్లుతప్రకృతికము లని చెప్పినచిన్నయయును ప్రథమమీఁది పరుషములకనియే గసడదవలు విధించె నైనను తానుసేనులకు గసడదవలు నిషేధింపలేదే.

కాఁగా నుత్వము లోపించుటో లోపింపకుండుటయో యనవసరము కాని తానుసేనులు స్వాంతము లగుట ననుసరించి 'త్యజ్నన్త' సూత్రము ననుసరించి కళలే యగుచున్నవి. 'ప్లుతో న వహిం స్యా త్తను' వానిచే నింవలి నకారము ప్లుత మగునా? ప్లుతము లేనప్పుడే కళలు. కాని యందు నువర్ణము ప్లుతము గదా. కావున నిది కళ గాదు. ప్లుతప్రకృతికము లవు. అది ప్లుతము గా నని తెలియు టెట్లు? అనఁగా నిట "వాత్మాస్మదోర్వి నై వై తే" అనుగసడదవాదేశనిషేధము వలని ప్రయోజనము దానికి ప్లుతప్రకృతికత్వము జ్ఞాపకము చేయుట యని గ్రహింపఁదగును. ఇట్టిది స్వాంత మ ద్యు్యను ప్లుతప్రకృతికము. అనఁగా నింవలినువర్ణము ప్లుతము. ప్లుత మంతమందుఁ గలిగి యుంట 'ప్లుతో న వహిం స్యా' త్తనులక్షణమున కనుగుణముగాఁ గళాభిన్నములగుటయు (నట్లు ప్లుతప్రకృతికత్వ మిచ్చట సిద్ధించుటయు) జరుగుచున్న దని తోఁచుచున్నది. వలె ప్రభృతులసంగతి యేమి? అన నీయుపి వలె ప్రభృతులకంటె భిన్నము లై మన్స్థానమున విధింపఁబడి నువర్ణకము గల వగుట భేదముగా నూహింపఁ దగును. ఏది యేమైనను నిప ప్లుతప్రకృతికము లవుట విశేషముగా గుర్తింపఁదగినందువలననే 'ఆత్మాస్మదోర్వనా' యను గసడదవాదేశనిషేధము ప్రసక్త మయిం దని గుర్తింపఁదగియున్నది.

ఇట్లు ప్లుతప్రకృతికత్వము ప్రత్యేకముగా జ్ఞాపిత మవుటం జేసి యవి ప్లుతప్రకృతికము లవును. (అంతే గాని స్వరలోపముచే నెల్ల చోటుల నకారము ప్లుత మనుకొని గాదు. పైఁగాఁ దానుసేను లుత్వవిశిష్టము లే యుట గ్రాహ్యములు) మఱి యేనిశబ్దము ప్లుతప్రకృతిక

మగుట యెట్లు? అనోఽబలాదుః పఙ్క్తిలో తాన్‌నేన్లు ద్రుతప్రకృతి కము లనురీతిగా సమన్వయించుచో (స్వరలోపానంతరము నకారము ద్రుతమే యని) అచ్చట తాన్నేన్లపై గసడదవలు నిషేధించుట వ్యర్థ మనుకొంటిమి. 'ఏన్' లోఁ గూడ నకార మట్టి ద్రుత మని భావించు నెడల తాన్నేన్లపైవలె ఏన్ పయి మాత్రము గసడదవలు నిషేధింప నక్కఱ లేదా. లేక యీయవ్యయము వలె ప్రభృతులంటిది గావున ద్రుతప్రకృతికమే యని సాధారణముగాఁ (న తెను ద్రు. ప్రి. ఏం ద్రు. ప్రి.) నంగీకరించుచో నిస్వరలోపవిధానమునకును దానిద్రుత ప్రకృతికత్వమునకును సంబంధము లే దనియే నిశ్చయింపఁదగును. (చూ. ఏం) ఏది యేమైనను అవిశబ్దార్థస్యైత యనుదానిచే నజ్ఝల్పర కత్వమున నిత్వలోపమగు ననురీతిగా వ్యాఖ్యానించి సాంకర్యమును గల్పింప నవసరము లేదు. స్వరపరకత్వమున లోపమును జెప్పినదిగా భావించుట యసమంజసము గాదు. తదాదులకును (తద్వాత్తదాదిజస్య) ఏమ్యాదులకును (ప్రాయస్తు స్యాత్కిమాదేక స్త్యేతః) వేర్వేఱుగా సంధి చెప్పినచింతామణి ఏనిశబ్దమువిషయమై యిట్లు నొడివిన దనుటలోఁ దప్పు లేదు. స్పష్టతయే ప్రయోజనము. తదాదిసంధికిని గిమాదిసంధికిని వైకల్పికప్రయోగభేదము గల దని వజ్ఝలవా రందురు. అట్టిభేదము లే దనుట నభిప్రాయ ముచిత మని స్థలాంతరమున స్పష్ట మగును.

కాఁగాఁ డిక్మధ్వశేషస్థిసుస్ అన్న చింతామణిమతమునందును సూరిపక్షమునను శబ్దగతనకారమునకు ద్రుతత్వాంగీకారము లే దని గుర్తింపఁదగును.

ఏ.వి. కూడ శబ్దగతనకారమును ద్రుతముగా నంగీకరింపకయే బహుళముగా ద్రుతకార్యముల విధించెను. ప్రౌఢవ్యాకర్త ప్రత్య యాగమాన్యదేశాత్మక మయి యత్వవిశిష్టంబ గునకారము ద్రుత

మాటలలో శబ్దగతనకారము ద్రుతము గాదనియే స్పష్టము చేసిన ట్లయినది. కావున నేనులంతటి సువర్ణమును చింతామణివలెఁ జిన్నయయును సుస్థానమున నైనదిగానే తత్తద్గ్రంథములందు నిర్ణయించుటచే నాయువి ప్రత్యయాత్మకము లైనవి. (వతెను ప్రభృతులలో ద్రుతము శబ్దావయవ మని తలచుటచేఁ గాఁబోలును సూరి 'విభక్త్యాగమప్రత్యయార్థ నుద్రుతి' యనుతద్లక్షణము నుపేక్షించె. ప్రౌఢ. చింతామణిలో వతెను ప్రభృతులలోఁ గూడ నాగమ మని తలంచియుండవచ్చు. కన్-దోయి అని యుదాహరించుటలో సూరివివక్షానుసృష్టి యేదో స్పష్టమగుటలేదు. గాని యూతనిమతమున శబ్దగతనకార మెప్పుడును ద్రుతము గాదని నిర్ణయింపరాదు.

వి. వి. 'అన్యస్యాపినో:' అనుదానిచేత ద్రుతకార్యముల నంగీకరించుచున్నది గదా యని శబ్దగతనకారమును ద్రుతముగానే యితర స్థలములందును దత్కర్త భావించె నని చెప్ప నక్కర లేదు. ద్రుతము కార్యము లవుచున్నను నయ్యది ద్రుతమే కా నక్కర లేదు. చిన్నయ ప్రాంతాదులకుఁ బోలిచుచ్చుమీఁదివర్ణములకు లోపము సుగాగమమును గ్రొత్తయొకలోపనుగాగ ద్విత్వములును జెప్పి పిదప నన్యంబులకు సహాలె మట్టికార్యము లవుటను జేర్కొన్నాఁడు. తోంబడ మొదలగువానిలో నాయుయికార్యము లున్నను నయ్యది యన్యము లని పేర్కొనియుండుటంజేసి ప్రాంతాదులలోనివిగాఁ బరిగణింప వీలు లేదు గదా. ప్రాంతాదులలో లేని వైనప్పటికిఁ బ్రత్యేకవిధానము ననుసరించి ప్రాంతాదులయెడ నగుకార్యములను బొందుచున్నవే కద. అదే విధముగా నాయుయివోలె నున్న 'ను' వర్ణమును ద్రుతముగాఁ జెప్పకయే (తదంతము ద్రుతప్రకృతికమును గాదు.) ద్రుతకార్యవిధానము ననుసరించి తత్కార్యముల నందు నని చెప్పుట యొప్పునే కద.

అన్యంబుల కనుశాల. లక్షణములో తొమ్మిదిము న్నాను నామా శబ్దముల కాదేశబ్దములు పర మగునప్పు డాయుకార్యములు చెప్పఁ బడినవి. కాని అట్టివాని కెల్ల నెల్లయెడల నాకార్యములు కాన్పింపవు. కావునసే సూరి వానిని భ్రాంతానులతోఁ జేర్పక 'యన్యములు'గానే యుంచెను. ఇటఁ గూడ నట్లే గ్రహింపఁదగు నుదాహరణము నకుఁ 'గను' శబ్దమునే గ్రహించిన యందలి కారమున కెల్లయెడల ద్రుత కార్యము లున్నవా? కనుపట్టు కన్పట్టు ఇత్యాదులలో నసలు లేవు. కను - దోయి 'కందోయి' యనుచో బిందు వున్నది. కను-కవ కన్గవ యనుచో సరళాదేశమును సంశ్లేషము నైనది. లోప మసలు లేదు ఇట్లు మిగిలిన ద్రుతప్రకృతికములవలె నిట ద్రుతకార్యము లెల్లయెడలఁ గానరావు గావున వీనిని ద్రుతప్రకృతికములుగాను నిందలియన్నమును ద్రుతముగాను నంగీకరింపకయే ద్రుతకార్యములను సిద్ధించుటయు సముచితమే యవుచున్నది. ఇట్లే కన్దోయి చె నని యవుటయుఁ గందోయిచె నని కాకుంటయు ము న్నగుకొలితాలములను సాధించుటకయి యింవలి బహులిపద మెట్లును ప్రయోజనవంత మయి యున్నది.

ఇట నసాలబలుండు 'అన్యస్యాపి నోః' అనుదానిచేత శబ్దగత నకారమునే ప్రస్తావింపకుంట గమనార్హ మయియున్నది. ఇచ్చట 'నోః' అనుదానిచేత విశేషార్థకనుపక్షకమునే గ్రహింపవలయు నని యాతఁడు భావించే నేమో యనియు సందేహింపఁదగియున్నది. 'నో రన్యస్యాపి' యనుకారికకు వివరణముగా 'కిఞ్చ నువర్ణకేవల్యలోపే మ)ఇ(ప్రకృతి కత్వం సిద్ధ్య తీతి చెడు నిహాముంబరిం'బని మొదలు నెట్టి తుదివఱకు నిట్టివి విశేషార్థకనుప్రత్యయమునే యుదాహరించెను. కానికయందలి యుత్తరార్థముచే నిది యొక్కటియ గ్రహింపఁదగు నని యాతనియభి ప్రాయ మేమో. అయినను నిట నీతఁడు 'నువర్ణకేవల్యలోపే' యనుటచే వ్యాఖ్యలవారివలెనే స్వరలోపము చేసియే గ్రహించె నని స్పష్టము.

'అన్యస్యాపి నోః' అని నవర్ణమునకని కారిక చెప్పుచుండఁగా సంగుల్లోపము ప్రసంగము చేయుటేలో యర్థము గాకున్నది. తానునేను ప్రభృతులందును స్వరలోపము చేసియుండుటంబట్టి పొల్లునకారమే ద్రుత మనునభిప్రాయమే యాప్రయత్నమునకుఁ గారణ మని యూహింపవచ్చును. ద్రుతాన్వితమను కారికయొక్క ద్రుతశబ్దము నవర్ణమును గూడ బోధించు నని యభిప్రాయము స్పష్టము చేసియున్నాఁడు. ఆవివరణమునకు మూలమైన శ్లోకములో 'సత్కృతియును, ప్రజయును నానందన—అని మాత్రము గ్రహింపవచ్చును. అట్టి యున్న దీనవర్ణకమే. (అనుతాం యువర్ణాన్తస్య మేవ. తదుపరి నవర్ణక ఇతి వివేకః' అని యిటుఁ జెప్పఁబడ గుర్తింపఁదగును.) అట్టియెడలఁ బ్రస్తుతశ్లోకమున నల్లోపప్రసంగము చేయుచున్న యది యింకను నాతనివ్యాఖ్యానపద్ధతికి బాగుగా సరిపడియుండెడి. అన్నను నధునాత - అనునది యిట్టిది గాదు. అట్టి లక్ష్యముగా నతఁడు చూపెను. అయినను సత్కృతియును సత్యాంత. అనుకీర్తనములలో విశేష్యానువర్తకమునందు ద్రుతాంత్యాంగీకారము స్పష్టమే కద. 'నోః' అనునది యెంతయు దానికి సరిపడుచున్నది.

'స్వార్థమోఽపి' యని పూర్వార్థమునఁ జెప్పఁబడు నియమములు 'సుస్యేవ' యని ప్రథమమునందే యుపుటయుఁ గొంచెము సంబంధము గల్గినవిగాఁ దోఁచుచున్నవి. ఈయహోబలునివ్యాఖ్య ననుసరించి యిట్టి నవర్ణకము మాత్రమే గ్రహించిన బాగుగనే యుండును. కాని కారిక యంతటి బహుళపదము ప్రయోజనవంత మగునా? దానికి ద్రుతకార్యము లెల్లయెడల నెట్లు నప్పుచునే యుండును గదా. 'ఉత్వే యుతో వకారో స్యాత్'మ్మను చోట నవర్ణకమునందు వలెనే నవర్ణకమునందు ద్రుతత్వమును గుర్తింపవచ్చునా? సందేహము లేకుండుటకై ద్రుతకార్యములు విధింపఁదగును. నుసంతమునుపై నవునది యుపుటచే దీనికి ద్రుతకార్యములు ప్రత్యేకముగా విధింపఁదగు ననవచ్చును.

కాని ఉల్లోపే ద్రుతప్రకృతికత్వం సిద్ధ మ్మనుచు హలోపమును ననవసరమే యగు

శబ్దగతనకారము ద్రుత మనుట నిరాధారము :

'అత్వసార్వ్యపి నోః' అనుచో శబ్దగతనకారము గ్రహింపవలసిన యవసర మున్నదా యన్నవిషయము పరిశీలనార్హము. దీనియర్థము చూతము. తజ్ఞులైనవారిట 'ప్రాను-పను మున్నగువానితుదిఉకారము కవిభల్లట' చేతను పనిఅనుదానిలోనితుదిఇకారము అపిశబ్దాన్నేతః అనుసూత్రముచేతను లోపింపగా' అని చెప్పిరి. (వ్యా.సం.స. 297.)

1. ప్రాన్పడు అనుచో సరళాదేశము రాకపోవుటను బహుళశబ్దమే సాధక మనిరి. (297) (ప్రాన్పడు అని కాక ప్రాన్బడు అని యీయవలెను వచ్చెన్ గొడు కని యున్న సరళాదేశము నేరక కదా వీరిమతము.) ఇట నైనది యుత్వలోపము. అదియు నీకారికచే నైనది గాదు. కవిభల్లటసూత్రముచే. ఇంక దానికి ద్రుతకార్యము లేనేయు లేవు. దీనికి ద్రుతత్వము నంగీకరింప నేల? బహుళపదముచే గా దన నేల? అనవసరము. 'ప్రాంగన్న' అనుచో ద్రుతకార్యములు గలవు వానికయి యిది ద్రుత మనవలయునా గోత్రాదిత్వమున వి.వి.లోను అన్యులకనుదానిచే బాలవ్యాకరణములోను సాధింపబడియున్నది. ప్రాగన్న అనురీతిరూపములు లేకుండుటకు నిది గమనార్హమైయున్నది. (వజ్ఞులవారు దీనిని నిటుల బ్రస్తావింపలేదు.)

2. పను + పడి. పంబడి యనుచో సరళాదేశాభావము గలదు. కాని యిదియు గోత్రాదిత్వము అనురీతిపై విధానమువలనను సాధ్యము. పను ద్రుతప్రకృతిక మనరాకుండుట పూర్వము క్తము.

3. కన్గవ, కన్గోలు అనువానివిషయము మింతకు ముందు క్తము. (కనుంగవ కన్గవ, కనుంగోనలు, కన్గొనలు అనునవి వాలుగంటి, వాగ్గంటి

యనునీతిని సిద్ధింపఁగలవు. కావున వీనికయి కన్ (ను) శబ్దము నిట సంగ్రహింపను నవసరము లేదు. ద్రుతత్వాంగీకారము లేమింజేసి కన్పట్టు ముష్ణసుచోట్ల ద్రుతకార్యప్రసక్తియు నుండదు. అట్లే చంగ వేతన్నిప్రసక్తియు లేదు. (బహుళపదముచే సమన్వయింప నేల?) 'కన్ శబ్దమునొప్ప శ.ర. కన్గలిగి యని చూపుట నట శబ్దగతనకారము ద్రుతత్వము నిరూపింపఁబడిన ట్లెంచరాదు. ప్రథమాంత మగుట (కన్) పైనకారము గసడదవాదేశసంబంధి యని గుర్తింపఁదగును.

4. ఇంక 'పని.' దీని నిట నెట్లు చేర్చిరో. అన్యస్యాపి నో: అనుచుండఁగా నువర్ణమును గ్రహింపక నకారమును గ్రహించుటయే యుచితముగా లేదు. పైఁగా నివర్ణము (నంతలిఙ్త్వలోపానంతరనకారము) గ్రహించు టెట్లు? అపిశబ్దార్థస్యేత యనుసూత్రము సార్థక మగుటకై హల్పరకత్వమునను దానిచే నిత్యలోప మగు ననియు రాముసే సీతనేఁ గొల్తు నని యవు ననియు నహోబలుఁడు చెప్పినదానిని వీ రంగీకరించిరి. కాఁగా హల్పరకతలో స్వరలోపవిధానముచేత ద్రుతకార్యములు చింతామణియందే సాధించియున్న వీరు దానిని 'నో:'అని చెప్పిన కారికయొద్దకుఁ దే నేల? చింతామణిమతమున ద్రుతకార్యములు నిత్యము గానలయుటంజేసి యట్లు గాదు బాహుళిక మని నవరించుటకా? బాహుళికఽతుఁణ మిం దున్నదా!

వజ్ఝలవారే "పనిశబ్దము లుప్తాచ్క మగునప్పుడు అంపలి ద్రుతము మీఁదిపరుషములకు సరళాదేశాదికము కాకుండుటకు(అనఁగా పరుషమునకు సరళమును ద్రుతమునకు బిందువాదు లని యర్థము పరుషములకు సరళాదేశాదికము గాదు.) కాకుండుటకుఁ బ్రాచీన ప్రామాణికప్రయోగములు గన్పట్టుట లే (వ్యా. సం. స. 287) దనిరే కదా.'ఎంతే కృప'యను దశా ప్రయోగము నిటఁ జూపుటంబట్టి యిది సాధించనుద్దేశముతో బాహుళికవిధిలోనికిఁ దెచ్చిరేమో.

(ఈయూహకునిక ప్రయోగప్రవర్తనమునుబట్టి ప్రాచీనప్రయోగప్రామా ణికమును వీరికి లభింపలేదేమో.) ఈప్రయోగమునకై యుధర్వణుఁడు ఫలానుమేయముగా 'నోః' అని ప్రారంభించి 'ఏని'లోనినర్థమునకు సాధించె ననుట నమ్మశక్యము గాకున్నది. ఎంతే కృప అనుచో నేని శబ్దముగాఁ గాక ఏకార మర్థవిశేషమున నైనస్వరముగా (అన్వయమే) సమన్వయించుచో నీకొంచె మిబ్బందియు నుండదు. కాఁగా ఏనిశబ్ద మున ద్రుతకార్యములు నియతములుగానే కన్పించుచున్న వని యంగీ కరింపఁదగును. అట్టియెడల 'అపిశబ్దార్థస్యాత' యనుసూత్రసందర్భమునఁ జింతామణియందే యీయంశము స్పష్టపడుచుండఁగా నీబాహుళకవిధి లోనికిఁ దెచ్చుట యనవసరము. 'అన్యస్యాపినోః' అనుదాని కనుగుణ మును గాదు.) ఆత్మస్వచ్ఛబ్దములవిషయమునఁ జింతామణి యూహై యంశము లు ఏరొక్కన్నను సంశ్లేషనిషేధ మనునది జ్ఞాపిత మయినదే గాని స్పష్టము చేయఁబడలేదు గావున నందుఁ జిం. అభిప్రాయమును స్పష్టము చేయునదిగా వినాద్వితీయ మిత్యాదిపూర్వార్థము నార్థ క్యము గుర్తింపవచ్చును. కాఁగా నేనిశబ్దవిషయ మీకారికయొద్ద ననవసరము.

ఇంక 'ఏమేఁ గర్మము ఎక్కడేఁ జనుము (వ్యా.సం.న. 101) అనురీతిగా నిందు ద్రుతకార్యము లున్నవి. (ఎం దేని నొకని అట్ల యేని నిభంబు అనుచో ద్రుతమో మీఁదవి శేషార్థకనుశబ్దమో చేరిక డనక తప్పదు గదా.) ఏనిని వలెపఱిభృతులలోనిదిగా నెన్నఁదగి యున్నటులు తోఁచుచున్నది. ఏది యే మైనను 'అన్యస్యాపి నోః' అనుస్థలమున ఏనిని గ్రహింప నక్కర లేదనుట స్పష్టమే.

5. వీను స్థలాంతరమున ద్రుమాన్పడు కన్పట్టు (ఇక్కడ ద్రుత కార్యములే లేవు గాన ద్రుతత్వాంగీకారమే యనవసర మనుట స్పష్టమే.) అనువానియందును 'మిన్నాడు' అనుచో గసడదవాదేశ

లోపములను నీకారికచేతనే సాధించిరి. బహుళశబ్ద మున్నది గదా. (వ్యా. సం. స. 98) అదియు ననవసరము. శబ్దగతనకార మిది ద్రుత మననేల? బహుళము గావున (సరళములు గాక) గసడదవ లైన వని సమర్థింపనేల? ఇది ద్రుతమే కాదన్న వాదేశము నకు (ప్రకృత్యాంతతచేతను) బాధ లేదు గదా. ద్రుతంబదు మింబడు కింబట్టి అనుకృతి వాని కనవసరప్రసక్తి కల్పింప నేల? ఇవ్వివి ప్రాసాది గతము లయినయే కాదు (94) మఱి యొచ్చులను గానరావు. కాఁగా మిన్నశబ్దమునందలినకారము సయితము ద్రుతముగా నంగీకరింపవలసిన యావసరము లేదు.

'నో తన్యస్యాపి' యనుచోటినుశబ్దము ని-న-మున్నగువానికిని నుపలక్షణ మగుచున్నది. చక్కన - కన్ - చక్కఁగన్ రాముఁడేని కృష్ణుఁడేని రాముఁడేఁ గృష్ణుడేని మొ॥ కాఁగా 'ఏవ' శబ్దమునం దుపలక్షణమార్గముచే నిట్టిసమన్వయము చేసి రన్నమాట. ని,న-మున్నగునవి యనిరి. ఆమున్నగునవి యేవి; నె,నొ,నా,నినూ-అనుకృతిగా నితరస్వరములతోఁ గూడిన వెల్లను గాను గదా. అయినను వ్యాఖ్యలవా రట్టివి యుదాహరింపలేదు. పైఁగా 'నూనె - కేలను అనుచో నూఁ గలదు మున్నగుకృతిగా నపహాపము లగు నేమో యనుభయము లేదు. బహుళశబ్ద మున్నది గదా కన్న-మాచె. కంజూచె ఇత్యాదిగాఁ గా వని వారింపఁగలదు.

ఏది యే మైనను గారిక చెప్పుచున్నను వ్యాఖ్యలవారు గ్రహించిన ని-నలు పోఁగా నితరస్వరములు గలనకారస్థలములందు కన్నె మొ॥ ద్రుతత్వప్రసక్తియు లే దని నిర్ణయింపనగును. అయిన నిట్టియెడల వారిమతము ననుసరించి ద్రుతత్వము గలుగవలయు నన్న స్వరలోపము గావలయును గదా. గోనె, కన్నె మున్నగుస్థలములలో స్వరలోపమునకే (మనసీతరవర్ణములందు) అవకాశము లేదు గావున

ప్లుతత్వము లే దనియే చెప్పవచ్చును, అట్టియెడల వ్యాఖ్యలవా రిట 'సినమున్నగు వానికి' అని మున్నగుశబ్దము ప్రయోగింపఁ బ్రయోజన మేమి ?

ఇంక 'సుసిన'లు మూఁడు మాత్రమే మిగిలినవి. సువర్ణము కారికోక్తమే. సినలు విశేషము. వీరి మతమున స్వరలోపము లేనిదే సినల యుండలిన కారమునకును ప్లుతత్వము లేదు గదా. అట్టియెడల సేని శబ్దమువందలి యిత్వము మాత్రము 'అపిశబ్దార్థస్యైతః' అని లోపించుట చెప్పఁబడుటం జేసి చక్కని (చాయ) మున్నగుచోట్ల సివర్ణమునం దిత్వమునకు లోప మెట్లు? అట్లే ఏరియం దేల రాదు? ఇట్లే నవర్ణమునం దత్వలోపమున కాధార మేమి!?

'సిఁ'యందు దీర్ఘస్థితి సంగీకరించి వ్యాఖ్యలవారు సాధించినది కమ్మందేని, చక్కంగ అనుకృతిరూపములని గ్రహింపవచ్చును. సినలనకారము ద్రుతముగా నంగీకరింపకపోవుటచేతనె ప్రౌఢ. నిగాగమమునకు బిందువు (సమా. 13) గుణవాచకనవర్ణకమునకు బిందువు (సమా. 14) చెప్పకొనవలసివచ్చిన దన్నారు వీరు. (వ్యా. సం. స. 103) ఇతరస్థలముల నాతఁడు విధింపలేదు. అట ప్లుతత్వము లేకున్నను నిబ్బంది లేదని వ్యాఖ్యలవారి యుత్తరమన్నవచ్చు. కాఁగా నిందు సినవర్ణమునకు ద్రుతత్వమునకుఁ బ్రయోజనము కమ్మందేని, చక్కంగ.

ఇందుఁ గమ్మందేనే యనురూపసాధనమునకై నిగాగమమున ద్రుతత్వమును ప్రౌఢ. అంగీకరింపలేదు. బిందువును విధించుట స్పష్టతకని యట గమనించితిమి. 'సివర్ణకే స్యాద్బహులే మతస్యా' త్తని. వి.వి. కూడ సివర్ణకము బహుళమని చెప్పుట గమనార్హము. కావున బాహుళకముచే నుగాగమము చెప్పకొనుట యుచితము. ఈ 'సి' తో ద్రుతత్వ మంగీకరించుట సరి కాదని వీరే చెప్పుట యుట గమనించితిమి.

ఇంక సవర్ణకము కొంచెము మున్నది. దీని చిం.,వి.వి.లు విధింప లేదు. 'అన్యేచ' యనుదానిచే సాధింపఁదగును. సవర్ణకమున స్వర లోప మెట్లున్న ప్రశ్న మట్లె యుండఁగా (పైవిసర్గకమునువలె) ఇది యెల్లయెడల ద్రుత మగుచున్నదా? నల్లన చూచి యనుచో నల్లఁ జూచి నల్లం జూచి యని యీపక్షమున నుండును. దిక్కు తెల్ల (తెల్లన-కాఁగా) తెల్లంగా తెల్ల న్గాఁగ అనురీతి నుండునా? ఒక్కొక పదముచే ద్రుతకార్యములను వారించుకొనవలసినయవసరమే యేర్పడు నపుడసలు ద్రుతత్వాంగీకార మనవసరమే యనవచ్చును. వ్యాఖ్యాతల వారు 'చక్కఁబడు' అనునదియుఁ జూపిరి (1-70) చక్కంబడు చక్కం బఱచు చక్కంబెట్టు మొదలగునవి శబ్దపల్లవములు. అట్టియెడల నున్నబిందుసరళములు ద్రుతకార్యములే కాని యయ్యవి సవర్ణము నందలి ద్రుతత్వముచే నైనవని చెప్పవీలు లేదు. వి.వి. చెప్పిన 'కేచిచ్ఛబ్దవిశేషా స్స్యుః క్రియాయోగే ద్రుతాన్వితాః' అనుకారిక ననుసరించి చక్క-పడు, చక్క-పెట్టు అనుచో ద్రుత మాగమ మైన దని గ్రహింపఁదగును. చక్కఁబడు అనుదాని ప్రేరణరూపమే చక్కఁ బఱచు అనునది. వ్యాఖ్యాతవారు సహోబలునివ్యాఖ్యానము నే యీ కారికయెడ సంగీకరించి వెల్లఁబాఱు ననురీతివాని నుదాహరించిరి. (వ్యా.సం.స.1569) వెల్లన్బాఱు ననురీతిగనె చక్కన్బడు ననురీతి సంశ్లేష (స్వత్వ?) రూపములు లేకుండుట గమనింపవచ్చు. (పూజ్యత్వే స్ప్రుతః గారు: అనుచో మాత్రము అయ్యగారు ననురీతి ద్రుతకార్యము లున్నవా?) విలక్షణార్థాభిధాయకము లగునిట్టిపల్లవములు మార్గాంతరసిద్ధము లగుటచే సవర్ణకనకారమున ద్రుతత్వము నంగీకరింపఁ బని లేదు. చక్కంబడు ననురీతిని ప్రత్యేకముగ నైన ద్రుతముచే సిద్ధించునవి. నిజమునకు వ్యాఖ్యాతలవారన్నట్లు సవర్ణకసంబంధియే యన్న స్వరలోప మెట్లుండఁగదా వారిమతమున ద్రుత మగునది. స్వరలోపము లేనపుడు

ద్రుతత్వమును లేదు గావున చక్కన-పడు, చక్కనవడు, చక్కనవెట్టు ననురీతి రూపము లుండవలదా? సవర్ణకము తోడి రూపము లట్టి వున్నవా? సవర్ణకమునం దిట స్వరలోపము నిత్య మనవలెనా? దానికే మాధారము. కాఁగా తెల్లఁబడు, పల్లఁబడు మొ॥ నిచ్చోట్ల ద్రుతము సవర్ణకసంబంధి గాదనియే నిర్ణయింపఁదగియున్నది.

ఇంకఁ బ్రౌఢవ్యాకర్త పేర్కొన్న 'చక్కఁగ' ననురీతిస్థలములందు ద్రుత మనవలెనా? ఇట ద్రుతకార్య మున్న బిందువును మీఁద సరళమును. గసడదవాదేశమువలన సరళ మెట్లును సిద్ధమైనది. ఇంక బిందువే విశేషము. అందుకే ప్రౌఢ. బిందుమాత్రము విధించినది.

సువర్ణకమువిషయమున నిట్లు సామాన్యముగా నిర్ణయింపఁగా తెల్లన-కన్, తెల్లంగన్, నల్లంగన్ అనురీతిగాను రూపము లేర్పడవలసియున్నవి. ఇట్టివానింగూర్చి వజ్ఝలవారే యొక్కచోఁ దెల్లాది విశేషణములు ద్రుతప్రకృతికము లన్న "తెల్లన్-కన్ తెల్లఁగన్. తెల్లంగన్ మున్నగు ననిష్టరూపములను శంకించి యట విశేష్యముందు ననిరి. 1270 పుటలోఁ గూడ నిట్ల సమన్వయించిరి. కాని యిట నొక యనుమానము. తెల్లఁగన్ తెల్లంగన్ అనునవి యనిష్టము లని వారే యంగీకరించిరి గదా. విశేషణములు ద్రుతప్రకృతికము లనిరి. కావున విశేష్యములకుఁ గళాత్వము గల్పించి యట్టిరూపములను వారించిరి. ఏమైనను విశేష్యములపైఁ గాను వచ్చు ననుట స్పష్టము. చల్లన-కాను అనుచో విశేష్యముపై నైనదా? విశేషణముపై నైనదా? ఈసవర్ణకాంతములు విశేష్యములె యనఁగా ధర్మవాచకములె (వ్యా.సం.స.1271) అనిరి గదా. చక్కన అనువిశేష్యముపైని వలె తెల్లన అను విశేష్యముపైనే కాను నిల్వఁగా చక్కంగావలె తెల్లంగా వని యనిష్టరూపము తప్పునా? ద్రుతప్రకృతికత్వమూ సహజనాంతత వలన విశేషణములకుఁ గల్గనవర్ణకములో స్వరలోపముచే విశేష్యము

లకుఁ గల్గినది. ఇంక విశేషణమును స్వీకరింప నేమి? విశేష్యము స్వీకరింప నేమి! విశేష్యస్వీకరణమువలన తెల్లఁగన్ తెల్ల(న)ంగన్ అను రెండురూపములు అగుట విశేష మనఁదగు. విశేషణములు ద్రు.ప్ర. అని వీరియభిప్రాయము అయినను (చక్కఁగ అనుచో) విశేషణము నిల్చిన తెల్లంగ అవును గదా. కాని విశేష్యము నిల్చినను జక్కంగ అనుదానివలెనే తెల్లంగ అనురూపము సైతము కాక తప్పలేదు.

అయినఁ బ్రస్తుతకారికలో బహుళపద మొకఁ డున్నది. కావునఁ జక్కఁగ అనుచో ద్రుతకార్య మంటయుఁ దెల్లగ అనుచో లేకుంకుటయు సూచింతమా! వీరు పైఁ బరుషము ద్రుతమునకుఁ బరమగుటచే నైన దని తలఁచిరి. అట్టియెడ మీఁది పరుషము సరళ మైన పిదప ద్రుత మే మవు. 'అశ్రుతచర మగునిట్టిస్థితి నిటుఁ జెప్ప నొప్పదు. అట్లు గాక గసడదవాదేశముగా ననువర్తించునెడల సరళపరకతలో ద్రుతలోప మయి చక్కఁగ ననియు నగును. బిందుం ప్రిపద స్తితం క్వచి త్క్వచి త్తని యున్నది. కావున నాఁడు పూర్ణబిందువుమాత్రము యయి చక్కంగ ననియే యగు. మఱి ఖండబిందు వెట్లు! చక్కన-కన్ చక్కఁగన్ (౯౯) అని వ్యాఖ్యలవారు ఖండబిందువును గుర్తించి యున్నారు. ఏమైనను జక్కన్గన్ అనురీతి సంశ్లేష (స్వత్వ) రూపములు గానరావు. అందుకే వ్యాఖ్యలవారిమతాన సరళమును ద్రుతకార్యముగాఁ జెప్పకతప్పదు. పైఁగా నిట్టి స్వరలోపానంతరము ద్రుతప్రకృతికము గాఁబోవుచున్నది. కావున గాదేశము చేయుటకు నంత వలె కాగవలయును.

అయిన నీచక్కఁగ, చక్కంగ అనురూపములకయి మాత్రమే సవర్ణమున నకారమునను ద్రుతత్వము నంగీకరింపవలయునా! వ్యాఖ్యలవారి మతముననే యవసర మనిపించుట లేదు.

తెల్లఁగ, తెల్లంగ మున్నగు ననిష్టరూపములు సాధించుటకై యట వీరు కానువిశేషణముపైఁ గాక విశేష్యముపై నిల్పి ననిరి. చక్కశబ్దము నెడల నట్లే కావచ్చును. కాని తెల్లాదులు విశేష్యములుగ నుంట యరుదుగఁ గానవచ్చు. కావున విశేష్యముగా వివక్షింప నవుఁగాక. కాని 'చక్క' అనునది విశేష్యముగాఁ గానరాదు. దాని యెడల విశేష్యతావివక్ష యెట్లు? చక్కంగ ననురీతిరూపములును గావు గావునఁ బ్రయోగానుసారముగా చక్కఁగ అనురీతిరూపములకై విశేష్యముగా వివక్షించుకొనకతప్ప దనఁ బని లేదు. (వచ్చినవాఁడు మొ॥ 'సమాసముల' సిద్ధికై గదా వీరట్టివానిని స్త్రీసమములు చేసిరి) సూ॥ని॥ చక్కన్ తెక్కుచు చక్క నెమట ననురీతిగా నీయది క్రియా విశేషణ మవునపుడు ద్రుతాంత మగు నని పేర్కొన్నది. ఇది యొక మార్గమే. శ॥ర॥ ఇట్లన లేదు.

కాని కాను విశేషణరూపములపై రాదనుట కాధార మేమి? న్యాయము విశేష్యము. న్యాయ్యము విశేషణము. (వ్యా.సం.స. 1677) లెస్సగా న్యాయ్యముగా అను పదములు క్రియావిశేషణము లనఁబడు (1676) బా॥సా॥పే॥ న్యాయ్యముగా అనియె యుండవలయు నని నియమించుటను వీరు నిరాకరించిరి. అట్లయ్యును న్యాయ్యముగా ననురీతిగా విశేషణముపై రావచ్చు నన్నంతవఱకే నంగీకరించిరే కదా. అట్లే చక్కన్ అనువిశేషణముపైఁ జేయునవకాశ ముండనే యున్నది. విశేషణములు ద్రుతప్రకృతికములే (కావు.) యని భావించువీరి పక్షమునఁ బైరూపములు గాకుంట విశేషమే.

వజ్ఝలవారు చెప్పినట్లుగనే చక్కన - కాన్ అనుదానినుండియే చక్కంగ ననురూపము సాధించుటలో నొకకొంత యిబ్బందియు నున్నది. సవర్ణమునందు స్వరము లోపించునపుడు గదా దానికి ద్రుతత్వము సిద్ధించునది. చక్కన్గ ననురీతిసంశ్లిష్ట (స్వత్వ) రూపమును బావాళ

కము గాన భావింతురు. కాని యసలు స్వరలోపమే చేయకున్న నేమగు? చక్కఁగాన్ (తెల్లనగాన్) నున్న రీతిగా రూప ముండవలదా? ఇం.వి. ఒక రూపునిప్రయోగము చూపినది. కాఁగా చక్కనగా అను రీతిరూపములు ప్రాచీనములు గామింజేసి (ఆధునికములును) యుక్తిపి వాదించునట్టి యన్న సవర్ణమునందు స్వరమునకు నిత్యముగా లోపము గు నట్లె. నింతకంటె ఏమి తమని శేషణ రూపమునే యిట నిల్పుకొన్న నది పొరపాటది. చక్క శబ్దమునకే కాక తెల్ల మున్నగు కొన్నింటికిని నిఘంటువులు ఏ శేష్యతను జూపియుండలేదు. అట్టియెడల వీనికి విశేష్యతాధనకము బ్రథమాంతతయు మున్నగు రీతిసమన్వయము సరి కాదు. ఏమైనను సవర్ణకమునందు స్వరలోపముఁ జేయు రీతి ప్రక్రియలోఁ బెక్కు చిక్కులు తేల్పడుచున్నవి. కావుననే ప్రౌఢవ్యాకర్త సవర్ణకమునందు ద్రుతత్వము నంగీకరింపక (గసడదవాదేశమువలన గకారము రా) బిందుమాత్రమును జెప్పినపద్ధతి యుచితమే. కాని మాతృదను తెల్లంగ మున్నగువానికిఁ బ్రసక్తి గల్పించుట యుచితముగా లేదు.

అని లిచ్చట ద్రుతత్వము సిద్ధించుటకు వీలుగా సవర్ణమునందు స్వరలోప మెట్లో వివరింపలేదు వీరు. 'అన్యస్యాపి నో:' అను కారికా వ్యాఖ్యానమునఁ బ్రధానస్థలమున సవర్ణకము ప్రసక్తియే గానరాదు. పునరుక్తి వారించిరి. ఇటఁ బ్రస్తావించిన యేనిలోని యికారమునకు 'నపి శబ్దార్థస్యతః' అన్నది లోపముఁ జెప్పుచున్నది. దీని కాధార మేది? వెల్లాల (811) మొదలగువానివలె నియ్యదియు 'వస్త్యహాస్య ప్రయోగమహితానా'మ్మను సూత్రముచే సాధింపఁ దగు నని యభిప్రాయపడిరేమో స్పష్టము చేయలేదు. అట్లయిన వెల్లాలవలె చక్కన్ - కను అని యేనల్లో వెల్వడియు (811) అన్నట్లుగనే ఏని లోనియికారము సైత మీసూత్రముచేతనే లోపించు నన్న 'అపి

శబ్దార్థాన్వయిత యన్నది వ్యర్థమగు నేమో కదా. అట్లది వ్యర్థ మగుఁ గావున 'అన్యేషాఞ్చ' సూత్రముచే రాను. ఇట నింకొక యాకారము లేను గాన నిల్లు నవ్వు ననవలె నని యభిప్రాయపడి రనవచ్చును.

ఏమైనను నవర్ణకమున స్వరలోపముచే ద్రుతత్వము నంగీకరించుట యవశ్యక మని తేలినది. (విశేషణములు ద్రుతప్రకృతికములును గావు. అట్టియెడలఁ జక్కంగ ననురూప మెట్లు?

చక్కంగ నను శ్రీనాథప్రయోగమును బాల. చూపినది. తజ్జ్ఞులవారు ననియే యిచ్చిరి. తిక్కనాదులు ప్రయోగించిన చక్కంబడు చక్కంబెట్టు నన్నవి మార్గాంతరసిద్ధములు. చక్కంగ అన్నదాక్కలే విశేషము. దానినే ప్రౌఢవ్యాకర్త పేర్కొనియున్నాఁడు. ఇది చిం.వి.వి. సమ్మత మని నిరూపించుటకు వీలుగా తజ్జ్ఞులవారి సిద్ధాంతము ననుసరించి నన్న యాదవ్యాణులకాలమునందలి యట్టిప్రయోగము చూపవలసియుండును. అయినను సాధింపఁజాలుట విశేషమే. చక్కఁగా (కేయూ 28) అనుతిక్కప్రయోగము సూ. వి. ఇది చూపినది.

సూ॥ వి॥ చక్కశబ్దము క్రియావిశేషణ మగునప్పుడు ద్రుతాంతమగు నని పేర్కొనుచున్నది. చక్కన్ జేయుచు చక్క నెదుట నిలువ ననుకితివానికిఁ జూఁటు చక్కఁగా, చక్కంగ అనువాని నిట్లుఁ జూపుట యట గమనార్హము. చక్కన + చేయుచు చక్కన్ జేయుచు నని నవర్ణముపకారమునకు ద్రుతత్వముచే సాధింపఁగలము. చక్క నెదుట ననుచో చక్కన+ఎదుట సంధి జరిగి చక్క నెదుట నని యైనన్న సంధ్యభావపక్షమునఁ జక్కన యెదుట నని యుండవలె నట్టిది గలదా? అయినఁ గ్రియావిశేషణపక్షమున ద్రుతకార్యములకు ద్రుతమెట్లన్నది ప్రశ్నము. 'క్రియాయోగే ద్రుతాన్వితా' యనుదాని ననుసరించి ద్రుత మైన దనుకొనవలె. నవర్ణకమునకు బిందువు విధించిన ప్రౌఢ

వ్యాకర్తృమతమున 'చక్క నెదుట నిలున' నను కీతివి విశేషములు. ఏ మైన సీయది విశేషము.

ఇట్లు పరిశీలింపఁగా శబ్దగతనకారము ప్రుతమే యనుటకుఁ దగిన ప్రబల మైన ప్రమాణము నిశ్చయింపరాదు. ప్రయోగములు ప్రబలాధారములు గాకుండఁగా లక్షణమునను నాధారమే కానరాదు.

కాఁగా 'నన్యస్యాపినోః' అనుచో శబ్దగత 'ను' వర్ణమును గ్రహించుట యవసర మని ప్రయోగములు నిరూపింపఁజాలకున్నవి. 'నో రన్యస్యాపి సర్వం స్యా'త్తనుటచే నీచోటఁ జెప్పఁబడిన కార్యములు సాధారణము లనవచ్చును. అనఁగా వ్యస్తస్థలముసందే కాక సమస్తస్థలములయందును బ్రవర్తింపఁజేయు నవకాశము లేకపోలేదు. బహుశః అందుకే నన్నయలవారు కన్దోయి యనుకీతిఁ గూడ దీనికి లక్ష్యములుగా భావించియుందు రనవచ్చును. అయ్యవి సమాసస్థలముల యందును వర్తించుట విశేషమ యనవచ్చును. 'సృత్వం ప్రక్లేషతా బిన్దు స్సమానేన ప్రయోగతః' అనియు 'అత్యత్ర్యతీపా తునయుక్తౌ శబ్దవిస్మృతే' యని యింకొకసారియు సమాసమున లోపమునుమాత్రము వి. వి. స్పష్టము చేసినది. అట్టి వి. వి. ఇట సర్వం స్యా త్తనుట కుదురునా ? అనఁగా వ్యస్తస్థలములయం దిట్టిదాని కవకాశము కలిమి చెప్పినఁ జెప్పవచ్చు. సమస్తస్థలములం దెట్లు? 'నో రన్యస్యాపి' యను విశేషారంభముచేఁ గన్దోయి, కన్గవ యనుకీతిసమాసము లిట సాధ్యము లే యను ననఁదగునా ?

కన్ ప్రభృతులలోనినకారము ప్రుత మనుటచేత 'కన్దోయి' యనుకీతిసమాసములందు 'ప్రుతస్య సర్వత్ర లుక్సమాసేషు' అను సూత్రముచే లోపము రాక తప్పదు. అంతకుముందు వి. వి. కూడ సమాసస్థలములలో లోపమునే యంగీకరించియుంట స్పష్టము. ఇట ప్రుతము లోపింపకుండుట యేమి ? ఈ వి.వి. వచనము కేవలము సమస్త

విషయకమే యన వీలు లేదు. వజ్ఝలవారును రామునే సీతనే గొల్తు ననురీతి నిట లక్ష్యములుగా స్వీకరించియున్నారు. కాఁగా వ్యస్త స్థితిలో సంధి సార్థకమే యవుటచే విధాయకసామర్థ్యము నాశ్రయించి ద్రుతలోపము ఘటింప నవకాశము లేదు. అందుకే వజ్ఝలవారు నయితము "సమాసమునందు విధింపఁబడినయాగమద్రుతములకు విధాయక సామర్థ్యమున లోపము గలుగదు. 'క్వచిద్భవే'త్తను చెప్పిన నావ యవికనకారమునకు లోపము రా (వ్యా.సం.స.329) దనిరి. కాఁగా నిట ద్రుతలోపమును ఘటించునది క్వచిద్భవేత్తనుకారిక. అయ్యది యందులకు సమర్థము కాదను పైని స్పష్టమగును. (చూ. అను. 2)

దానిబట్టి వజ్ఝలవారు కన్ - కవ అనుచోట్లయందలి ద్రుత మునుకొన్నశబ్దగతనకారమునకు 'నస్య లోపస్స్యాత్' యనుదాని ననుసరించి లోపమును ఘటించికొని రనియు నందునను నయ్యది యహో బలపతి వ్యాఖ్యానించియుండమింజేసియుఁ గవిజనమునకు సందియమున్నను నందుఁ గొన్నియహోబలపండితీయముకంటె భిన్నముగా నుండుట స్పష్టమే గావునను నాపాఠ మహోబలపతిచేత వ్రాయఁబడిన దని నిర్ణయించుట కవ కాశము చాలదనియుఁ దత్స్థానమున నున్న 'వైకృతేష్వత్ర కదాపి చ' యన్నదే ప్రమాణముగా నెంచఁదగియున్న దనియు స్పష్టము. కావున వజ్ఝలవారి ప్రక్రియ పొసఁగకున్నది.

అట్టియెడల 'క్వచిద్భవే'త్తనుదానిచే 'నస్య లోపస్స్యా' త్తనురీతి యర్థము గ్రహించి యందువిశేషప్రయోజనము గల దనరాదా యన వచ్చును. 'నస్య లోపస్స్యా' త్తనుపాఠమును (ఎందుఁగనఁ) వ్యాఖ్యా నింపనియహోబలుఁడీకారికకు కారికగా నర్థము చెప్పియుండ లేదు. దీనికి మూలమనఁదగినయప్పకవీయము ననుసరించియు నట్లు చెప్ప వీలు లేదు. కన్గోయి, చన్గోయి యనురీతి నుదాహరించినయహోబలుఁడు 'ప్రాణిమాత్రస్య సంగ్రహః' (వజ్ఝలవారు సంస్థితి యన్నను సంతే

గద) అనఁగా పొల్లుమాత్రమే మిగులున దను ననియు ననఁగా నచ్చు లోపించు ననియుఁ జెప్పుట స్పష్టమే. ప్రాణిమాత్రస్య అనునది కేవలము ద్రుతముచే బోధించు ననుటమాత్రె పొల్లు? (వ్యాప్తి) ఇంకను పిని మతము ద్రుతము పొల్లునకారమె యనుటంజేసి ప్రాణిమాత్రప్రకృతి యున్నను స్థితియన్నను లోపాభావముతో పాటు బిందుపూర్ణకారములు లేమియుఁ జెప్పుకొనవలె. అనంతరం బనుకృతిగా సంధులముల్లో మీఁదిపరుషములకు సరళము లగును గావు. అట్టియెడల దానికి ద్రుత కార్యము లేవియు రానందునఁగా ద్రుతత్వాంగీకారము నిరసనము కదా. కెంజడ అనుకృతిసంధులముండదే యుండదు గదా. అట్టియెడల కెంజడ అనుకృతిరూప ముండనేరదు. ద్రుతము బిందుపూర్ణకారము నందుచునే యున్నది గదా. ప్రాణిమాత్రప్రకృతి లేదా స్థితి యను చోట్ల లోపము లేదని మాత్రము చెప్పిన లోపించనిమాత్రమున యథాసంభవముగా ద్రుతకార్యముల నంది చరితార్థము కాఁగలదు. నకార మెట్లు ద్రుత కార్యములఁ బొందక యట్టు నిలిచియుండు ననుటవలన నది ద్రుతము గా దన్న నేమి? కెంజడ అనుకృతివాని కెల్ల నది సాధకము గా లేదు: వ్యక్తిగా రీతిని చూపలేదు. నాటి సాహితీవేత్త లను కృతిసంధులను నిల్పెదరు ననిగా నని వారి వ్యాఖ్యానశక్తియే స్పష్టము. అనంతరం బనుకృతి యగుచు రెండు డిట లక్ష్యము లన్న వారు కన్నన అనుకృతివాని నిటఁ జూపనే లేదు. కన్నడేతివృత్తములు మార్గాంతరసిద్ధ ములు గాన వానికై యీయుక్తి సాధనము అప్పకవి చెప్పినట్లుగాఁ గనుగవ యనుసమాసము లో నిత్యలోపము చే గన్గవ యని యైన దంతియు. కాని కను - కవ. అని యుండస్వరలోపము చే యది ద్రుత మయ ద్రుతకార్యముల నందుటవలనఁ గన్గవ యని యైన దను కీర్తిఁ జెప్పరాదు. చెప్పి యీయాకారికకు లక్ష్యము లన్న అన్పరంబు వలె కన్కవ యని యుపరూపము గావలె. కాఁగా నీ 'ప్రాణిమాత్రస్య'

యను కారిక సామాసికద్రుతలోపాభావమునుగూర్చి ప్రస్తావించునదిగాఁ గాక స్వరలోపముతో వ్యంజనమాత్రము మిగిలియుండుటను జెప్పునది యనుటయే సమంజసము. అట్టిలోపాభావమును జెప్పవలసినయవసరమును గానరాదు. కెంజడ లనుకీతి నొందు రెండుస్థలములయెడ 'లుగ్వా' సూత్రమున వాశబ్దమునకు వ్యవస్థచేసి సాధించుకొనవగును. ఇప్పుడు అన్ఫురం బనుకీతిస్థలములును నుత్వలోపము ననుసరించి 'ప్రాణిమాత్రస్య' యనునీకారికకును లక్ష్యములై కావచ్చును. ఈకారిక కవిభల్లటసూత్రవివరణమే యవుటచే కవిభల్లటసూత్రముచేతను నిట్టివి సిద్ధించు ననుట నిర్దుష్టము. (బాల. ప్రకీ. 16)

వజ్ఝలవారిమతమును బరిశీలింపఁ గన్దోయీత్యాదులు 'నోరన్యస్యాపి' యనుదానికిని అన్ఫురంబు అనుకీతివి ప్రాణిమాత్రస్య యనుదానికిని లక్ష్యము లవుటలోఁ బ్రయోజనము లేదనియు, (వారిమతము ననుసరించి ప్రాణిమాత్రస్య యనున దెట్లును వ్యర్థమే.) స్వరలోపానంతర మెల్లయెడల ద్రుతమే యవుటంజేసి యివ్వియు 'నోరన్యస్యాపి' యనుదానికే లక్ష్యము లనియు నెంచనవు. అట్లు నా రొకచోఁ జెప్పుటయు వెనుక స్పష్టము. తలఁబ్రాల్వాదుల కటనే కాక 'నోరన్యస్యాపి' యనునిటను బ్రసక్తి లేదు. (అనవసరమును) అట్లయ్యెను నిందివి ద్రుతకార్యము లని స్పష్టముగా నిర్ణయింపరాదు. 'అన్ఫురంబు' అనుచో స్వరలోపము తప్ప విశేషము లేదు గద. కిన్క వెన్క అనుచోఁ బదమధ్యమున లోపింపఁగా నిందుఁ బదాంతమున లోపించినది. అనఁగా సరళాదేశాదిద్రుతకార్యము లేవియు లేమి నిది ద్రుత మనుట యసంగతమే. కన్దోయిత్యాదులవిషయము పూర్వము స్పష్టము. ఇంకఁ గందోయి, చందోయి యను రెండుచోట్లఁ బూర్ణబిందువు గలదు. ఆబిందువునుబట్టి శబ్దగతనకారము ద్రుత మనవలెనా. అనుచు అన్చు అంచు అనుచో బిందు వున్నను నకారము ద్రుత మనలేదే.

అందు శబ్దమధ్యమునం దున్ననకారమునకుఁ జెం బిందువు చెప్పఁగా నిందు శబ్దాంతమునం దున్ననకారమునకు 'సమానే చ శబ్దే నో బిన్దు రిష్యతే' యను వి. వి. వచనము బిందువును విధించుచున్నది. ఇట్టిబిందువు కినుక కిన్క కింక వెనుబడు వెన్బడు వెంబడు అనురీతిగా నింకను నొండురెండుస్థలములఁ గానవచ్చు. బిందు వవుటంబట్టి యవి యెల్ల ద్రుతము లవుచున్నవా !

కాఁగాఁ బై విచారణమునుబట్టి శబ్దగతనకారమును ద్రుతముగా నంగీకరింపవలసినయవసరము లేదని (వలె మొ॥ నేనుతానుతప్ప) స్పష్టమవుచున్నది. అనఁగా 'నస్యస్యాపి నోః' అనుదానిచే శబ్దగతనకారమునకు ద్రుతకార్యములు చేయవలసినస్థితి కానరాదు. కన్గవ కందోయి యనురీతి నొండురెండుస్థలములకై యట్లు చెప్పఁబూనినఁ బెక్కుచోట్ల నప్రవృత్తినే గుర్తింపవలసివచ్చుచున్నది. బహుశః అహోబలుఁ డందులకే విశేషార్థకనువర్ణము నొక్కదానినే యిట 'నోరన్యస్యాపి' యను దానికి లక్ష్యముగా వ్యాఖ్యానించియుండును. అహోబలపతియే కారికకుఁ గర్త యని చెప్ప నాధారము లభించుచో 'అన్యస్యాపి నోః' అనుదానిచే విశేషార్థకనువర్ణక మొక్కటియే గ్రహింపవలె నని వ్యాఖ్యనుబట్టి గ్రహింపఁదగును. కర్త యహోబలుఁడు గాకున్నను గారికాభిప్రాయ మహోబలోక్తము కావకాశము లేక పోలేదు. అహోబలపతి కితరుఁడై యైనఁ గన్గవేత్యాములు 'నోరన్యస్యాపి' యనువానిచేతనే సాధించుకొనఁ దగు నని పై లున్నది.

'నోరన్యస్యాపి' యనుచోటి 'అపి' శబ్దము ననుసరించి యీ నువర్ణము ద్రుతము గా దని గుర్తింపవచ్చును. ద్రుతము కా నప్పటికి నువర్ణమునకు ద్రుతకార్యము లెల్ల బహుళముగా వచ్చును. కను-కవ అనుచో సరళాదేశమును సంశ్లేషమును కన్గవ అనురీతిగా సమన్వయించుకొనవచ్చును. ఇటుఁ గనులోనినువర్ణమును ద్రుతముగాఁ

శేష్యమింజేసి సామాసికద్రుతలోపాదికార్యములు సామాన్య విధానముల కనుగుణముగాఁ బ్రవర్తిల్లవచ్చును. బహుళ మనెం గదా. ద్రుతము గాకయు ద్రుతకార్యముల నందుటలోన అందు వని చెప్పుటలోను దోసము లే దని యిందు తెలుపుచున్న స్పష్టము.

'కను' మొదలగు (వానిలోనున్నను లేదా నకారము ద్రుతము గా దనియు) నవి ద్రుతప్రకృతికములు గా వనియుఁ గన్నోయీత్యాదులలో స్వరలోపము (సమాసములం దగును) మాత్రమే విశేష మనియు నహోబలుండును భావించె ననుట చెప్పవలెను. దీని కప్పకవివచనము లాధారము లనఁదగియున్నవి.

నకారము ద్రుత మని సాధారణముగ నెల్లయెడల నకారమును ద్రుతముగనే వ్యవహరించినయప్పకవి ద్రుతప్రకృతిక సంజ్ఞనుమాత్రము ద్రుతాంతముల కెల్ల నని సామాన్యముగాఁ జెప్పక కొన్ని విశేష నియమములు చేసెను. అట్టిచో గూను నెవ్వెను, మెడనాను, నీను, పేను, ప్రూను, వరిచేను, ఇలిబోను, మఱి యివి నకారంబుతోఁ గూడఁ బుట్టుశబ్దములు ద్రుతప్రకృతులు గా (5-25) వనెను. గూను ఇత్యాదిగా సువర్ణమును జూపుచు నకారముతోఁ బుట్టుశబ్దము లనుటలో నకారము నువర్ణమునకు గ్రాహక మని యప్పకవియభిప్రాయము స్పష్టమే. కాఁగా 'గూను' ఇత్యాదిగా శబ్దముతోఁ బుట్టినవి అనఁగా శబ్దమునందు సహజముగా నకార మున్నఁ దదంతము ద్రుతప్రకృతికము కా దన్నమాట. శబ్దమునం దేర్చుట నున్నను నకారము అను దానికి (స్థిరమువలె) ద్రుత మనుసంజ్ఞ కల దని యప్పకవి యట్లు వ్యవహరించియుండె. ఇట్టివి ద్రుతాంతములె యగు. కాని ద్రుతప్రకృతికములు కా వనవలె. ద్రుతాంతము లగుట నప్పకవి స్పష్టముగాఁ జెప్పలేదు. ఏదేమైన శబ్దమునందు సహజసిద్ధమైననకార మంతమందుఁ గలవి ద్రుతప్రకృతులు గా వనుట మాత్రము స్పష్టము. ద్రుత మను

పదార్థమునె నిరూపించి ద్రుతాంతములైనపదములెల్ల ద్రుతప్రకృతికములే యని భావింపఁదగును. కావునఁ దదనుగుణముగ సహజనకారాంతములు ద్రుతప్రకృతికములు గావు. అనఁగా ద్రుతాంతములు గావు. అనఁగాఁ జివరినకారము ద్రుతము గాదు. కాఁగా శబ్దముతోఁ బుట్టిన నకారము ఆవయవిక మగు నకారము ద్రుతము కానేరదని యప్పకవి సిద్ధాంతముల ననుసరించి గ్రహింపఁదగియున్నది. అందుకే 'కన్గవ' యనువాఁ 'గనుగవ' లో నుత్వలోప మవుటను మాత్రము యప్పకవి సాధించెను. కాని ద్రుతకార్యమునుగూర్చి కాని అందలి నకారము ద్రుతత్వమునుగూర్చి కాని ప్రస్తావింపలేదు. అహోబిలుఁడు దీని ననుసరించియుండు నవకాశము లేకపోలేదు.

తాను నేనులు ద్రుతప్రకృతు లని యప్పకవియు స్పష్టము గానే చెప్పెను. ఇందలి నకారము శబ్దగతము కాదు గదా. 'దేశ్యాస్త్రయస్తు ప్రచ్ఛన్నాత్' మున్నగుసిద్ధిచే సుస్థానమున నైన దీనుపూర్ణము. ఇట్లది శబ్దముతోఁ బుట్టినది గాదు గావున నే తానునేనులు ద్రుతప్రకృతికములు యని భావించియుండుట యుక్తమే. (అనుచితమైన నద్విత్వసంపర్కమునుబట్టియైన తన్ను నన్ను అనురీతిని ద్రుతప్రకృతికములు గా నగుటతోఁ బ్రథమాంతము లగు తాను నేనులు ద్రుతప్రకృతికము లని తాను పైవిస్పష్టముగాఁ జెప్పుట కనుగుణముగ నవి ద్రుతప్రకృతికము లగుట యూహింపవచ్చును.

ఆవయవికనకారము ద్రుతము గాదని సామాన్యముగా నప్పకవియసిద్ధాంతమునుబట్టి నిర్ణయించుచో వత్రప్రభృతులలోని నకారమెట్టిది? ప్రౌఢవ్యాకర్త 'ప్రత్యయాగమాన్వయాత్మక మైన యుత్వవిశిష్టం బయిననకారము ద్రుత మని చెప్పి యయ్యది యే చింతామణి యభిప్రాయము నని చెప్పెను. వత్రప్రభృతులలోనియీనకార మాగమమె యని యూహించెనా? కాని యట్లు చెప్పుట యొప్పునా?

అవ్యయమునకు నుశబ్దముతో పాటు వలెను మొదలగు వానిని గ్రహించుట కాయవకాశము లేదు. ఆగమాత్మకస్థలమున నిట్టియవ్యయ మొక్క దానిని ప్రౌఢవ్యాకర్త చూపలేదు. ఇట్టియవ్యయములందలి నకారము సహజసిద్ధమే యను టుచిత మని తోఁచుచున్నది. కాఁగా వలెప్రభృతులం దప్ప శబ్దమునందు సహజసిద్ధ మయిన నకారము ద్రుతము గానేర దని నిశ్చయించుట యుచిత మగుచున్నది. ఇప్పుడు తానునేనులు దప్ప ననుకీలిగా గ్రహింపవలసినయక్కరయు లేదు.

కాఁగా శబ్దమున సహజముగా నున్న నకారమునకు ద్రుతత్వము నంగీకరించుటకుఁ జింతామణ్యాదులం దాధారము లేమి 'ఆత్మాస్మదోర్ద్వినా' మున్నగు వానిచే నయ్యది ద్రుతము కానేర దనియే సిద్ధాంతీకరింపఁ బడుచుండుటలంబట్టి శబ్దసిద్ధనకారము ద్రుతము గాదు. విశేషముగా నద్దానిని ద్రుత మనుటవలన లాభములు లేక పోఁగా నష్టము లే యధికము. (నో రత్యస్యాపి యను నో ద్రుతత్వము నంగీకరింపకయే ద్రుతకార్యములు చేసిరిఁ జేయవచ్చు నొకపక్షమున.) కాఁగా నీవ్యాకరణములమతాన ను శబ్దమున సహజసిద్ధ మగు (అవయవిక) నకారము ద్రుతము కానేర దని గ్రహింపఁదగును.



అనుబంధము - 1

ఉల్లోపము

పదములతుదియుకారమునకుఁ జింతామణియందు లోపమును జెప్పె శాస్త్రము 'కవిభిర్లుప్యేత క్రియాణాం నామ్నాం చోల్లోప ఇష్యతే హేస్యషు, ప్రథమైకవచనమాత్రే నాన్తాతయోఽపి కథ్యతే' యనునది. దీని తర్థమును వ్రాయుచు వజ్ఝలవారు క్రియాణాం నామ్నా మనుచోఁ 'తిఙంతములయొక్కయు, సుబంతములయొక్కయు, నుత్త్వమునకు లోప మగు ననిరి. అది యట్లు చెప్పక తప్పను. కాని పిదపఁ జెం. ప్రథమైకవచనమాత్రే నాన్తాతయోఽపి కథ్యతే యనుచున్నది. ఈ ప్రథమైకవచనాంతము లింతకు ముందు ప్రస్తావించినతిఙ్సుబంతముల కంటె వేఱైనవా? ఆచ్ఛికములందుమాత్రము ప్రథమైకవచనసలములందే యుల్లోప మగు ననియుఁ దదితరములం దనఁగా సంస్కృతసమములం దన్న సుప్తిఙంతముల నెల్లయెడలఁ గల దనవలయునా? రాముల్ అనుట చెప్పను తమ్ముల్ అనుట దప్పను నగునా? ఇట వజ్ఝలవారు "ప్రథమైకవచనమాత్రే - ప్రథమైకవచనసామాన్యమందు ప్రథమైకవచనసదృశములు మున్నగు వివిధప్రథమైకవచనములందనియర్థము. నాన్తాదయోఽపి-నకారాంతప్రభృతులే కథ్యన్తే — అని వివరించిరి. (వ్యా. సం. స. 787) ఎన్నిపదములఁ బ్రథమైకవచనాంతము లైనట్టి వైనను సుబంతములలో (ప్రథమపురుషైకవచనాంతములు నని యెం చుచోఁ దిఙంతములలోనో) చేరకుండఁబోవునా? అట్టియెడలఁ బూర్వార్థ మందలినామ్నా మనుపదముచేతనే యుల్లోప మవుచున్నది గదా. మఱి ప్రత్యేకముగా విధింపవలసినయవసర మేమి? పైఁగా పఘు-విక్రుతౌ-ప్రథమైకవచనమాత్రే-యనుటచే నింతకు ముందు సుప్తిఙంతములలోఁ

జెప్పిన యుల్లోప మచ్చ తెనుఁగుశబ్దములలోఁ బ్రథమైకవచనమునందు మాత్రమే యవు నని చెప్పుటచే విభక్తియం దితరస్థలముల సుప్తింత ములందు నుత్వలోపము రాదని స్పష్టమైనది. అనఁగాఁ జూచెదను లిత్యాదు లసాధువులే యగునని తెలియు. నన్నయగారిట సాధించు 'చేయుదున్' అను రీతిరూపములకు సైతము నవకాశము లే దనవలసియున్నది. అందులకే యయి యుండవచ్చును. నాకు 'ప్రథమైకవచనరూపవకారాంతాదుల మీఁది ఉకారమునకే పాక్షికలోపము ప్రాయికమనియుఁ దక్కిన చోట్లను బహుళత్వమునను నుల్లోపము గల దనియు తాత్పర్య' (వ్యా. సం.సూ. 787) యని చెప్పినారు. కాని యీయర్థ మెట్లు లభించినదో స్పష్టము గాకున్నది. ఏమన- ఈలోపప్రదేశములలో - విభక్తియందుఁ బ్రథమైకవచనమాత్రమున కని సూత్రముచెప్పుచుండఁగా నిటఁ బ్రాయిక మనియు నితరస్థలములందుఁ గల దనియు నర్థ మెట్లు లభించినది? నాన్య తరయోఽపి యను చోటి యపిశబ్దమును విశేషార్థకముగా వ్యాఖ్యానించి యుండుటం జేసియుఁ బైకొక్క ప్రయోజనము నన్నయగారి విచారణపక్షము నను సిద్ధింపనేరదు.

ఇది యిట్లుండఁగా వీరు 'చెంపలుచూచికొని, సీతాదేవి' నశబ్దముల నుపంతరూపములను సాధించి వెంటనే యాకారికను వఠించుటచేతను నాస్త్రాపనుః అనుటవలనను ముఖ్యముగా నేనుతానుశబ్దములయుత్వ లోపమే సూత్రానికిఁ బ్రథమోద్దిష్ట మనఁబడి (787) యున్నట్లు చెప్పినారి. ఇది సమ్మతమైనదిగా లేదు. నేనుతానుశబ్దములు ప్రథమైకవచన సదృశములలో మతి యస్త్రీనో యని యనుమానింపవలసినయవసరము లేదు. ఇంతవరకున్న సుప్తింత వివరణ మిట్లుండుటచే నీయుప ప్రథమైకవచనాంతము లగుట విస్పష్టమే. 'ఏమ విభక్తౌ'యున్నదను లక్షణభాగము లేకున్నమాత్రమున సూత్రప్రాధాన్యముచేతనే యిట నుత్వలోపము రాదా?

అని లింగ ప్రథమైకవచనమాత్రే యనుచోటి మాత్రశబ్దమున కేదియో విశేషప్రయోజన మున్నదనుటకును నాధారము చాలకున్నది. ఈమాత్రశబ్దము ప్రాతిపదికార్థమైన నిత్యాదిరూపసిద్ధికయి ప్రయుక్తమయినదా? ప్రథమైకవచన మునందంతమే కాని ప్రథమైకవచన ప్రత్యయమే యని కాదు గదా యనుట స్పష్టము. 'ప్రాన్తావసు' యనుట చేతను ప్రథమైకవచనశబ్దము ప్రథమైకవచనాంతము నుపలక్షించుచుంట స్పష్టమే. అట్టియెడల ప్రాతు అనుచోటినున్నను గేసుదానులందువలెఁ బ్రథమైకవచనప్రత్యయము కాదు గాని మాత్రశబ్దము ప్రథమైకవచనాంతమె కదా. అట్టి ప్రథమైకవచనము లోపించు వారికియు నైనను మాత్రశబ్ద మవసరమా? 'లక్షణవాక్యః ప్రథమా మాత్రేఽస్తి' యనుచోఁ గూడఁ జిం. మాత్రశబ్దమును బ్రయోగించిరి. ఇట వజ్ఝలవారు 'ప్రథమామాత్రాత్' అనెడి మాత్రశబ్దముచేఁ బ్రథమాప్రత్యయము లగు మువులు ఉన్ననైయున్నను లోపించినను నట్టి ప్రథమాంతము తప్పక యైనను నాస్తికమైనను బ్రథమ యైనఁ జాలు ననెడి యర్థము సైతము లభించు - (వ్యా. సం. సూ. 265) నవిరి. 'ముమువులు' లోపించినమాత్రమున నవి ప్రథమాంతములు కావా? మాత్రశబ్దము లేకున్నఁ బ్రథమాంతము లగు స్త్రీసమానులపై ని బరుపములకు గసడదవలు రావా? 'ప్రథమమీఁది పరుషంబుల' కని మాత్రశబ్దము లేకయె సూత్రించినసూరి 'అతఁడు గని యె'నని యుదాహరించుట గమనార్హము. కాఁగా మాత్రశబ్దము లేనంతమాత్రమున అతఁడు మున్నగు ప్రథమైకవచనము లోపించినవానిపై గసడదవలు రావన వీలు లేదు. వజ్ఝలవారు మువులు అని బహువచనమును గూడఁ జూపిరి. ప్రథమాబహువచనము లోపించుటయు లెట నేనున్న వేమో పరిశీలింపవలసియున్నది. అన్ని యెడలఁ జోట్ల బహువచనమున కేకవచనమగుటయే కాని బహువచనము లోపించుట లేదు. కాఁగా సూరి లక్షణము

ననుసరించిన మాత్రశబ్దమునకట వజ్ఝలవారు చేసినవివరణము ప్రయోజనవంతము గానేరదని గుర్తింపఁదగును. అహోబలుఁ డొక్కచో 'మాత్రశబ్దస్య అప్పుడు దా వచ్చె ఘటింపుచున్నాఁడు గదా ఇత్యాదివిషయత్వేన క్లిష్టత్వా'త్తన్నను (కవిశి.292) ప్రస్తుతస్థలమున మాత్రము తేఁ ఘటియింపుచున్నాఁడు గదా ఇత్యాదిరూపం సిధ్యతి' యని చెప్పి, అప్పుడు సనియె, ఇపుడు దా వచ్చెన్ ఇత్యాదీనా మధికరణార్థకత్వేఽపి సర్వస్య స్త్రీసమస్య సులోప ఇతి సులోపే ప్రథమాసమత్వ మత్ర' (కవిశి.303) మ్మనుటలో అపు డిత్యాది స్త్రీసమములను గ్రహించుట మాత్రశబ్దప్రయోజనముగా నెంచలే దనవచ్చును. ఘటియింపుచున్నాఁడు గదా అనురీతి క్రియాపదముల గ్రహణము నహోబలుఁడు మాత్రశబ్దముచేఁ గలిగిన ప్రయోజనముగా నెన్నుట నిశ్చయము. దీని ననుసరించి సూరి కళ లగు క్రియాపదములపై నికార్యము కానంబడుటను వివరించుటకు వజ్ఝలవా రంగీకరించినట్లు గానరాదు. (వ్యా. సం. స. 264. అట్టి క్రియాపదములను సైత మేదో యొకరీతిని ప్రథమాంతములుగాఁ జెప్పప్రయత్నము గానవచ్చు.) అటనట్టి ప్రథమపురుషైకవచనాంత క్రియాపదములను (ఘటింపుచున్నాఁ డను రీతివాని) గ్రహించుట వారికి సమ్మతము యన్నను దదనుగుణముగా నీ సుల్లోపసందర్భమునఁ బ్రథమైకవచనమాత్రశబ్దముచేఁ బ్రథమ పురుషైకవచనాంతము లగు క్రియాపదములు గ్రహింపఁబడు ననుటకు వీలు లేదు. అట్టివి నాంతము లవునవి వచ్చెన్, నచ్చెన్ అనురీతిని వీరిమతము ననుసరించి పొల్లనకారాంతముల యైయుండును. కావున నట సుల్లోపప్రసక్తి లేదు. డుజ్ఞువం (సుల్లోప మెట్లును లేదు గదా.) కాఁగా నిచ్చోటిమాత్రశబ్దముచే డుముపు (లు) అనునవి లోపించినవియు గ్రహించుటయే ప్రయోజనముగా గనఁబడ దవాదేశవిధానస్థలము నంతటిమాత్రశబ్దమునకు వజ్ఝలవారు చేసినవివరణము ననుసరించి

గ్రహింపవలసియున్నది. అది అట్లు ప్రయోజనవంతము గా దని స్పష్టము. ప్రథమమీఁది యనుసూరిసూత్రస్థలమున 'నప్పుడు' ఇత్యాదు లెట్లు ప్రథమాంతములుగా సంగ్రహింపఁబడుచున్నవో యట్లే యిచ్చోటి ప్రథమైకవచనశబ్దము చేత (నేను దానులవలె) (ప్రాను-అను రీతి ప్రథమైకవచనాంతశబ్దములును సామాన్యముగనే సంగ్రహింపఁ బడును. కావున నిట్టివానికయి సూత్రమున మాత్రశబ్దమును వివిధప్రథ మాంతములు గ్రహింపఁబడుట యనువివరణమును ననవసరము లని స్పష్ట మగుచున్నది.

న వికృతిశబ్దా త్తనుసూత్రసందర్భమున వికృతిశబ్దమున కచ్చ తెనుఁ గని యర్థము చేయరా దన్నవ్యాఖ్యలవారే యాస్థలముల 'వికృతౌ' యనుదానికి నాచ్ఛికశబ్దములం దనియే యర్థము చేసి యున్నారు. వికృతౌ ప్రథమైకవచనమాత్రే యనఁగా నంతకు ముందు కవిభల్లటైః క్రియాణాం నామ్నా మనునది సంస్కృతసమము లందె యుల్లోపమును ప్రస్తావించుచున్న దనవలె. అచ్చ తెనుఁగులందు లేక సంస్కృతసమములందే యిట్టి యుల్లోపము గలదా లేదియు లే దని నిస్సంశయముగనే చెప్పవచ్చును. అట్టియెడ సంస్కృతసమ ములందు సాధారణముగ నుల్లోపము నంగీకరించి యాచ్ఛికములకు మాత్రము ప్రథమైకవచనములందే యని నియమించుట ప్రయో జనానుగుణ మగు టెట్లు?

ప్రథమైకవచనమున నాంతాదుల నుత్వలోపసాక్షికత ప్రాయికమనియు నితరత్ర కల దనియు వ్యాఖ్యలవా రుద్దేశించినయర్థ మునే చెప్పఁదలఁచుచో సూత్రమును జెప్పవలసినతీరిది గా దని గుర్తింపవచ్చును. 'కవిభల్లటైః' అనుభాగము సామాన్యముగా నుల్లో పము నంగీకరించినది. నాంతాదితరస్థలముల నాచ్ఛికములయెడ నట్టిదే యిష్టము. కాఁగా నాచ్ఛికములయెడ విశేష మే మనఁగా నాంతాదుల

యం దుత్వము పాక్షికముగా లోపించుట ప్రాయికమగుటయే కదా. అట్టియెడ నాయంశమునే స్పష్టముగాఁ జెప్పవచ్చునే. 'పక్షు - నాన్తాదయోఽపి కథ్యన్తే' యని వానితో సమముగాఁ జెప్ప నేల?

ఇంక లక్ష్యములంబట్టి యుల్లోపము నిట్లు గుర్తింపవచ్చును. (కళలలో) సుబంతములలో (ప్రథమేతరవిభక్త్యంతపదములలో) నుల్లోపము ప్రసక్తి లేదు. తిఙంతములందును ప్రథమపురుష (బహువచన) స్థలములం దప్ప నితరత్ర యుల్లోపప్రసక్తి లేదనవచ్చును. ఇట్టియెడఁ బహ్వంతమున స్వరలోపమనఁగా ప్రమత్తమునందే జరుగును. అట్టి ప్రమత్తమును జిం., వి.వి.ల పక్షమునఁ బోల్లనకారముగనే నిశ్చయించిన కారణముచే పీఠికతమున నిఁక ప్రథమేతరస్థలములం దెచ్చటను నుల్లోపము లేదనియే చెప్పఁదగియున్నది. కాని (తిఙంతములలో) ఉత్తమపురుషైకవచనముగా నువర్ణము విహితము. అందు నుల్లోపమయి అల్గనోడుదున్ ఇత్యాదిరూపము లుండుట ప్రసిద్ధమే. కాని యట్టిలోపము నటఁ జిం. ఉద్దేశించినదా? చేయుదును అనుకృతి 'ను'వర్ణస్థలమున నుల్లోపమును బ్రస్తావించినవాఁడు 'చేసితిని' అనుకృతిస్థలమునందలి యిత్తునకును లోప మగుట నేల ప్రస్తావింపలేదు. 'చేసితిన్' అనుకృతి యసాధువులా?

కొలిచితిని అనుకృతి నుత్తమపురుషైకవచనస్థలమునందలి నివర్ణము నిత్తునకు లోపమునుగూర్చి వ్యాఖ్యలవారిట్లు వివరించియున్నారు. ఇచ్చోట నువర్ణమునందలి యుత్వమునకు భూతానుతాం పదేషామిత్యని యుత్వము చెప్పుట ద్వారాన నివర్ణము సాధింపఁబడినది. కాఁగా నివర్ణము నువర్ణస్థానికము గాన నుత్వమునకుఁ జెప్పినలోపము నివర్ణమునందును బ్రవర్తించు నన్నారు. కాని యిమార్గము సరి కాదనుట స్పష్టము. ప్రథమపురుషబహువచనస్థలములందు వత్తురు, సహింతుర్ అనుకృతిగా నుత్తునకు లోపమగుచున్నది. వచ్చిరి, సహిం

చివరి ద్విత్వములలోని రివర్ణము సైతము సవర్ణస్థానికమె కావున నకార్యము నిత్యముగానుండును ప్రవర్తింపవలెను. అట్లైయెడల వచ్చి ర్వారు వచ్చిరి ... రూపము లుండును. అవి యాద్యానుగుణమా? ఇట్టి కార్యము సార్వత్రికము గాదు గావున నుత్వలోప మొక్కటే సాంతము గాన నిట నిత్తునకు లోప ముగు నని యనుసరించు సక్కర లే దన రాదు. ఉత్వస్థానికమైన ... యము నకు నీ సంధ్యక్షరములు ... లోపము లేదు. కాని యట నే యున్న యుత్తునకు లోప మున్నదే. కాన నిత్వ ముత్వస్థానికము కావున నుత్తునకుఁ జెప్పు కార్య మిత్తున కగు ననుటయే సరి గా నుండుట యుచితము. వ్యాఖ్యలవా రిక్కడ ప్రకృతి సంధిసందర్భమునందును సమర్థించిరి. అందలి యు రామానుజసూత్రము గ్రంథాంతరమున స్పష్ట మగు.

కాని యిట్లయినను సమర్థింపరాని స్థల మొకటి యున్నది. ఇకాంత మగునన్నది విశేషణమునకుఁ జెం. 'అస్మ ... ద్యా ... దేశస్య ఇత్ నిపి' అని నిషేధమును ప్రత్యేకముగా నిషేధించినది. ఇం నియమని ... యముల కిత్వము చెప్పుటచే నైన కాదు గావున నివర్ణము సవర్ణస్థానిక మనుటకు వీలు లేదు. ఇట నిల్లోప మెట్లు? 'ఉపకర్త ...' యని యనిశబ్దమునిత్తునకు నిచట ప్రత్యేకముగా నిల్లోపము చెప్పబడలేదు. వ్యాఖ్యలవారు పొల్లనకారమే ప్రకృతి యని నిశ్చయించుచుండుటచే నిది అని యున్నచో సంధ్యాదికళ యగును గావున దానిపైని బహువచనముల గనపడవ లవును. స్వరము పర మగునప్పు డాస్వరమునకు యడాగతియు వచ్చును. ఇట్టి ప్రయోగములను నాకు ప్రదర్శింపలేను. కాని వ్యాఖ్యలవారిసిద్ధాంతము ననుసరించి ప్రయోగము లట్లు లేకపోయినను జెం. అభిప్రాయ మది గాక తప్పదు. ఏ మైనను నిట స్వరలోప మైకవిన్ అని యైనఁ గాని యది వారిమతము న ద్రుతప్రకృతికము గాదు. కాని యీయుత్వలోపమునకే యవకాశము

లేమి నది కళ గానే యుండి పోవలసె. ఇంక 'నన్యేషాశ్చ ప్రయోగ మహితానా' మ్మనుదానిచే నిత్యలోపము చేయవలె. అట్టియెడ నదియే మార్గమునఁ 'గోలిచితివి' ఇత్యాదులందును నిత్యలోపము చేయఁదగును గదా. ఇట నికార ముకారస్థానికము గాన లోపించు నని సమర్థింప నేల? ఇకార ముకారస్థానికము లైనను (ఇత్తునెడ) నుత్వలోపము చేయుటయు విశేషమే.

ఇది యంతయు నట్లుండఁ 'ప్రథమైకవచనమాత్రే' యనుస్థలమున నుత్తమపురుషక్రియ గ్రహింపఁబడుట యెట్లు? ప్రథమైకవచన శబ్దముచేఁ దికాంతములందైనను ప్రథమపురుషబహువచనస్థానముం జేసి సంగ్రహించుకొన నవకాశము లేదనఁదగును. కావున వజ్ఝలవారల సారాంశముగా 'మధ్యమపురుషమువఁబట్టి నుప్తింతములకును నున్న నకారముమీఁది ఉకారమునకు వైకల్పికలోపము ప్రాయికమనియు మొదలగునెడ చేర్చినట యుచితము గా నని నిశ్చయింపఁ దగియున్నది.

ఈవివరణము లక్షణానుగుణ మనరాకుండుట యట్లుండఁగా లక్ష్యానుగుణము మాత్రమైనదా? వజ్ఝలవారి వివరణము ననుసరించి నాంతాదులయందు నుత్వలోపసాక్షికత యాచ్ఛికశబ్దములందుఁ బ్రాయిక. మనియు నితరత్ర కల దనియుఁ జెప్పవలె. అనఁగా ప్రమాన్పదు అను రీతివానికంటెఁ జేయుదున్ అనుకృతిరూపము లరు దని చెప్పవలె. 'కవిభల్లకైః' అనుదానిచే సంస్కృతసమస్థలమున లోపమున కవకాశ మెట్లును గలదు. కాని ఘటింతును ఇత్యాదులం దుల్లోపము సాధారణము. ఘటింతున్ అనుకృతిరూపములు నధికముగనే యుండును గాని చేయుదున్ అనుకృతిరూపములు విరళము లని నిర్ణయింపవలెనా? నులురుల నుల్లోపసాక్షికత ప్రాయికము గాఁగా నుత్తమైకవచనస్థలము లందుమాత్ర మట్లు గా దని నిర్ణయించు టొప్పునా?

ప్రథమైకవచనమాత్రే 'వికృతౌ' యనునీతి ప్రారంభముతో సూత్రకర్త తాత్పర్యము భిన్నమైయున్నట్లు గుర్తింపఁదగును. అనఁగా బలపతి ప్రభృతుల వివరణము లాధారముగా దీని యర్థ మిట్లూహింపవచ్చును.

'ప్రథమైకవచనమాత్రే నాన్తాతయ' యనుటలో నాంతాదిశబ్దమున నకారాదులు శబ్దావయవము లై యుండవలయు నని గ్రహింపఁదగును. ప్రథమైకవచనస్థలమున నాంత మగుట యన్నది సూచ్ఛికశబ్దములలో సమన్వయింపఁగా నానువర్ణము శబ్దావయవమే యనుట స్పష్టము. నేను, తాను అను రెండుశబ్దములం దనుమాత్రమే యన్వర్ణము ప్రత్యయమైయున్నది.

ప్రథమైకవచనమం దవు 'డుముపు'లలో వువర్ణమాచ్ఛికములకు కాదు. ('క్వా ప్యాచ్ఛికస్య వుః' అని సూరి సూత్రాంతరమునఁ జెప్పెను. కాని బాలలోఁ బ్రస్తావింపలేదు.) డుముప్రత్యయములం దుత్వలోపము లేదు. అదియుం గాక యాంధ్రభాషాసాధారణముగా గ్రహించినను ప్రథమైకవచనం డువుడుముపులలో నుల్లోపము సంస్కృతసమాచ్ఛికములం దెందును లేదు. ప్రథమైకవచనము గాఁ బ్రత్యయముగాఁ జెప్పుట తాను నేనులందే. ఆదిశబ్దముచే గ్రహింపఁదగిన లాఘవాదులు కేవలము శబ్దావయవములె. కాఁగా ప్రథమైకవచనస్థలమున నాంతాదు లనఁగాఁ దాను నేనుల నట్టుంచిన నులాఘవాదులు ప్రకృత్యవయవములే యని గ్రహింపక తప్పదు. అయిన నీనాంతాదు లనుచో నయ్యవి శబ్దావయవములా కాదా యనువినతు యేల? ప్రత్యయముచే నాంతాదు లయినను గ్రహింప వీలు కలదే గదా యనవచ్చును. అట్లయ్యుఁ బ్రథమైకవచనశబ్దముచే అన్నలు-అన్నల్, అనునీతి విటఁబడి గ్రహింప వీలు లేమిఁ దాను నేనులు గ్రహింపఁబడుట యొక్కటి విశేషము గాఁగలదు. సంస్కృతసమములం దట్టిది యొచ్చటను లేదు

గదా. వికృతిశబ్దముచే నాంధ్రభాష యెల్ల గ్రహింపఁబడుచున్న కారణమున భూతార్థక ద్రుతాంతములు సనాథములే యనవలసివచ్చు. కాఁగా నావయవికి మైనసమస్తమునందలియు ల్లోపమునే యుత్తరార్ధమున గుర్తింపఁదగును. కవిభల్లకైః అనుచున్న యీ మొదటియర్థము సామాన్యముగా నల్లోపము చెప్పుచుండఁగా నీతరువాతిభాగము శబ్దానవము వమునైనను ల్లోపమునందే యుల్లోపమును జెప్పుచున్నట్లు గ్రహించుచో నిర్బంధము లుండదు.

'కవిభల్లకైః' అనిసూత్రమునందుఁ జెప్పఁబడిన యుత్వలోపము ప్రథమాను విలు ద్రుతాంతములలోఁ బ్రవర్తించుటలో బాధ లేదు. ప్రథమైక వచనాంతములే గదా యవి. ఇట్టి ద్రుతాంతములు శబ్దసిద్ధము యగు నుల్లోపము నందుట నిశేష మని 'వష్ఠీ వికృతౌ' యను ప్రాతిపదిక సూత్ర మెప్పు డని గ్రహింపఁదగును. ఇంకను 'కవిభల్లకైః' యను సూత్రము ననుసరించియే (సంస్కృతపదమాధ్యికసాధారణము ?) నుల్లోపము ప్రాప్తించుచుండఁగా 'వష్ఠీ వికృతౌ' యను విధి నారంభించుటను బట్టి యట్టిలోపము (వికృతీతద్భవము లైన) సంస్కృత సమశబ్దములందుఁ బ్రథమైకవచనస్థలముసఁ బ్రవర్తింపనేర దనునియమము మున కవకాశము గలదు. ప్రథమాతత్సమశబ్దములలోఁ గయువర్ణాంతాక్షరముల యందును స్వరిలోపము లేకున్నను నట్టిసూత్రే లేదు గావునఁ బ్రథమైకవచనస్థలములయందే లోపము లేదనునియమమువలన బాధ లేదని గుర్తింపవచ్చును.

ఇట్టియారంభమువలన 'వష్ఠీ వికృతౌ' యనుస్థలమునఁ బ్రథమైక వచనమాత్రే నాస్త్యుదయ యనుటకు నుదహరణములు శబ్దానుశాసనము లయియుండవలయు నని చెప్పఁదగును. నాంతాదు లనుచోటియాది శబ్దముచేత 'లు-రు' అనువానికి లగునవి గ్రహింపఁబడును. కనుకటు కన్పట్టు, పిలు పూను — పిలూ్పను, కాలుకొను - కాల్కొను.

(కీడ్వాటీల్లు) మొ॥ 'నలడాదేరన్త రుతశ్చ' యను సూత్రము పదమధ్యమున నుల్లోపము చెప్పుచుండగా 'పఘు' మొదలగు సూత్రము పదాంతిమస్థలమున నుల్లోపమును జెప్పుచున్నట్లు గ్రహింపవచ్చును. (బాల. ప్రకీ. 17-18) నిక్కతౌ నాన్తాదయః అపి (శబ్దాః) అనగా నానువర్ణాదులు శబ్దాంతములు నై యుండవలె ననుట విరుద్ధము గాదు. ప్రత్యయాదులచే నుల్లాదివర్ణాంత మగుట కాక సహజముగనే శబ్దము నుల్లాదివర్ణాంతము కానేరదు అని యభిప్రాయము.

అంగోపాంగ పతి ప్రథమైకవచన పవ యని (కౌ. 538) యని సూత్రశబ్దమున కేవాదమును జెప్పి ప్రథమైకవచనాదన్యత్ర బహువచనాదివిభక్తుల సర్వత్ర కన్నులు, కన్నులచేత, గోరులు ఇత్యాద్యుదాహరణ' (కౌ. 539) చ్చూచెను. ఇట్లు ప్రథమైకవచనేతరస్థలములు [illegible] నుల్లోపము లేకున్నను కన్నులు - కన్నుల్ అనునట్టి యుదాహరణములు నుల్లోపము 'కవిసమ్మతము' అగుటచే [illegible] ప్రథమైకవచనే పవ యనుట గుమురను గదా. కావున మాత్రశబ్దమునకు నేవాదము చెప్పుట గాక [illegible] ప్రథమమాత్రం [illegible] చెప్పినట్లైనా సూత్రశబ్దము నిచ్చుట [illegible] స్థలాంతరమున ప్రయోజనము [illegible] ఏ లున్నది.

కన్ను [illegible] కన్నుదోయి (కనుదోయి) కన్దోయి యనునవి సమాసములు గనుక ప్రథమైకవచనాంతము కాదు. కాని విభక్తిలోపముచే కనుదోయి యని యున్నప్పుడు 'కను' అనునది ప్రథమైకవచనాంతము నని చెప్పవచ్చును. ప్రథమాంతము కాదు గదా. కాగా స్థలములందు సూత్రశబ్దమునకు ప్రయోజనము [illegible] నేమో యనిపించును.

ప్రథమైకవచనేతరస్థలములందు నీను ల్లోపము సమాసములందు మాత్రమే కన్పించుచున్నది. (ఇట్లు నాహ విభక్తిలోపా

నంతరము ప్రాతిపదికమై నిలువఁగా నిట నుత్వాదులు శబ్దావయవము లై యంతమున నుండవలయు నన్న నయ్యవి స్త్రీసమములు గావలయును గావున నట మిగిలినరూపము ప్రథమైకవచనాంతముగాఁ గన్పించుట స్పష్టమే. కావున నవ్వానిని మాత్రశబ్దముచే గుర్తించుటలో దోసము లే దనవచ్చును.) 'క్వచి న్న భవేత్సమాసేఽపి ప్రాణిమాత్రస్య సంశ్రుతిః' అను వి. వి. వచనము స్పష్టముగాఁ జెప్పుచున్నది.

సరిగా నిట్టిలోపమే తిఙంతములయందు నవుట గమనింపవచ్చును. నాలు వేడఁ జన్ వరములు, చాల్మకు (వ్యా. సం. స. 790) అనుచోఁ బ్రథమైకవచనస్థలమున ధాత్వవయవము లైనను లున్నములంతలియుకారములకు నీకారత్వము గలదు గదా. ప్రథమైకవచనమాత్రే యనుచోటఁ బ్రథమపురుషైకవచనములును గ్రహింపఁదగును. (ఘటింపఁ చున్నాఁడు గదా.) విన్ భరనభారలగంబుల ననుచో మధ్యమపురుషైకవచనమునందును నువర్ణోత్వలోప మగుట కలదు. వినుము-విను అనునది చనున్-చను అను ప్రథమపురుషైకవచనాంత క్రియవలెఁ గన్పట్టుట ననుసరించి ప్రథమైకవచనమాత్రే యనుచోట మాత్రశబ్దముచే నిదియు గ్రహింపఁబడునవకాశము లేకపోలేదు. 'వింశతివృత్తికి' ననుచో నీశబ్దగతనకారమునకు బిందు వుంట యిం కెచ్చటను గానరాని విశేషము.

ఇట్టిశబ్దావయవము లైనను ల్వాదివర్ణములందు నుత్వమునకు లోప మగుట సంస్కృతసమములం దెచ్చటను గానరాదు. కావున 'వికృతౌ' యని యాచ్ఛికములందే చెప్పుట సముచితముగా నమన్వయింపఁబడుచున్నది.

కవిభల్లటః క్రియాణాం నామ్నా మనుచో క్రియా ధాతుః ప్రాతిపదికం హి నామ యనులక్షణముల ననుసరించి ధాత్వవయవమును బ్రాతిపదికావయవమును నైనయుత్వమునకే పూర్వార్థము సంయితమం

లోపమును జెప్పుచున్న ట్లూహింప నవకాశ మున్నది. (అట్టియెడల నుత్తరార్థమునందలివికృతిశబ్దముచే నాంధ్రభాష యెల్ల సామాన్యముగా గ్రహింపనగునేమో.) కవిభల్లటుఁడు ప్రకృత్యవయవ మైన యుకారమునకు లోపమును సాధారణముగాఁ బ్రస్తావింపఁగా (ఇది యాంధ్రభాషాసంబంధికము కాదే?) నట్టిలోపము ప్రకృతియందే యైనను బ్రథమైకవచనమాత్రమునందే తెలుఁగున నగు నని యుత్తరార్థముచే గ్రహింపవలసియుండును. కాని వికృతిశబ్దమునకు సామాన్యముగా నాంధ్రభాష యనునర్థముచేఁ బ్రకృతిగత మైన (తుది) యుకారము లోపించుట సంస్కృతసమములందుఁ గానరాదు. శబ్దావయవము లై యంతమున నులురు లుండుటయు (దన్నాలమున నుత్వలోప మగుటకు నవకాశము) సంస్కృతసమములందు మిక్కిలియరుదే కావచ్చు నయినను లేకుండుట స్పష్టమే. కావున నాచ్ఛికములందే యీలోప మంగీకరింపఁదగియున్నది.

పదాంతంబు లయి యసంయుక్తంబు లగునునులురులయుత్వంబునకు లోపంబు బహుళంబుగా నగు నను సూరిలక్షణమున నాచ్ఛికములందే యనునియమము లేకుండుట గమనార్హము. రాములు - రాముల్ అనురీతిగాఁ బ్రత్యయాదులయందలి యుత్వమునకు నామాత్రమున లోపము చెప్పిన పనుపుచేతను నయ్యది సంస్కృతసమాచ్ఛికసాధారణమై యుండుట నది యనవసరము గాదు. ఇది నన్న శబ్దావయవము గు నులాంతములం దుత్వమునకు లోపము చెప్పుటచే నాచ్ఛికములం దని స్పష్టముగాఁ జెప్పుట కానఁబడదు.

నాన్త్యాదయోఽపి - నకారాంతప్రభృతులే (వ్యా.సం.సూ. 787) యనుచో వ్యాఖ్యలవా రపిశబ్దమున కేవార్థమును జెప్పి రనుట స్పష్టము. దీనివలన నాచ్ఛికభాషయం దన్నఁ బ్రథమైకవచనమాత్రమునం దగు లోపము నకారాంతప్రభృతులకే కాని సంస్కృతసమములం దన్న

దన్న నెల్లవానికి (విభాషగా?) నవు నని యర్థమై రాముఁ డిత్యాది స్థలములందు నుల్లోపప్రసక్తి కల్గును. ప్రథమైకవచనస్థలమున నుల్లోప మగునని ప్రాచ్ఛికములందే కాని సంస్కృతసమములం దనలే లేదు గదా. ఆచ్ఛికశబ్దములందు నాంతాదులకే యన్న నిష్టార్థము కలుగక తప్పదు. ఈపక్షమున పేరు వికృతిశబ్దమున కాంట్రన మని యర్థము చేసినను నిబ్బంది తప్పదు. (కవిభల్లటులకును మాగ్రేతరభాషాసంబంధి యగుటయు) రాముల్, అన్నల్ అనుకృతిరూపములు కవకాశము లేకుంటయు నాపక్షమున ననర్థములే కద.

కాఁగా నపిశబ్దము నేవార్థకముగా గ్రహించు టొప్పదు. నాంతాదులకుఁ గూడ నని యర్థము గ్రహింపఁగా నాంతేతరశబ్దములకు, రాముఁడు మగఁడు ఇత్యాదిస్థలముల నెల్ల నుల్లోపము లేనే లేదని యీవిధానారంభమునుబట్టి స్పష్టము.

నాన్తాదయః, అపి ప్రథమైకవచనమాత్రే యనుటలో శబ్దములు నాంతాదులు గావలయు నన్న నుపాన్వయము ప్రకృత్యంతమునకుండి ప్రకృత్యవయవములే కావలయు ననుట స్పష్టము. తాను నేను అనువాఁ ప్రథమైకవచనమునఁ జివర నువర్ణమున్నను నాత్మార్థస్థకములు(తా.నా.) నాంతములైన శబ్దము లనఁబడునా? 'నాన్తాదయః' అనుటలోఁ దాను నేనుల నుల్లోపము సాధించుటే ప్రధానముగా నుద్దేశింపఁబడిన ట్లూహించుట యొప్పునా? తాను నేనులు గళ లనియు నుల్లోపము చేసిననే ద్రు. ప్ర. లవు నవియు నెంచుటవలననే పీనికిఁ బ్రాధాన్యము గావలసి వచ్చిన దేమో. తాను నేనులు ద్రు.ప్ర. లన్న పక్షమున నవసానముననే స్వరలోపము చెప్పవలసియుండు. పద్యాంతమున (పోసి గద్య) నేన్, తాన్ అనుకృతిప్రయోగము లెంతగాఁ బ్రచురము లై యున్నవో యుల్లోపమునఁ బ్రాధాన్య మిచ్చుటకు. (పష్ట ప్రథమైకవచనమాత్రే యన్నది శబ్దావయవమగు నువర్ణమునందే

యీ లోపమును జెప్పెన దని భావించుటచేతనే యుల్లోపబలముచే నేను దానికి సన్నోపమునకై 'లోలోప్య' యను సూత్రమును వ్రాయించె నని(యెను.)

కాఁగా 'నాన్తాదయః' అనుసీయ స్త్రీప్రత్యయము శబ్దానుశాసనము సంబంధ నల్పాదులయందే యుల్లోపమును జెప్పుచున్న దని స్పష్టము.

ప్రథమైకవచనాంతములందు సాంతము లన్నఁ దానినే సమాలు స్పష్టముగా గ్రహింపఁబడును. ఇవి రెండు నప్పు సిద్ధాంత శబ్దానుశాసన ములే యవుటయు స్పష్టమే. కావున శబ్దానుశాసనము ప్రత్యయా దుల యందు ననుసరించును ఫలిత మన్నది తేలుచున్నది.

అవిశబ్దసామర్థ్యము ననుసరించి యుల్లోపము వైకల్పికత్వము మాత్రమే యగుట గుర్తింపఁదగును. కవిభల్లటులచే ప్రయోగము సిద్ధి నియమ మక్కర లేదు. అప్పరకత్వము (నిత్య) సంధి ననుసరించి యుల్లోపప్రసక్తి రాకపోటను లేదు. ఇంక మిగిలినది వాలమనము. ఉదా. 'సవిభక్తికైః' అను యుత్వలోప మవుట రావచ్చును. భూపాలు ర్వాయం బలగన్ సహింతుకొ వెం॥. ప్రథమైకవచన మాత్రే ఇత్యాదిగాఁ జెప్పినయా సూత్రము సమాత్ర మనిశబ్దమునకుఁ బట్టి యనవసర మనఁ లేక వైకల్పికత్వము మాత్రమే యవును. శబ్దానుశాసనము గుణుబుద్ధి ప్రథమసంతో నల్లోప మవసానమునఁ గానరాకున్నది గదా.

ఇంకఁ 'సవిభక్తికైః' అను పూర్వభాగమున్న దేమి? క్రియాణాం, నామ్నాం ననుచుఁ గ్రియావిభక్త్యంతములకును నామ విభక్త్యంతములకును నని యోగ్యమును గ్రహింపకతప్పదు. కాఁగా (సుప్తిఙంతములకు) పదములందు నున్న యుకారమునకు క్రియాప్రత్యయము సాధారణముగా లోపము చెప్పుచున్నది. 'పశ్చ ప్రథమైకవచన మాత్రే' యనుతరువాతి భాగము ననుసరించి యుట నగులోపము ప్రథమైకవచనమునందు లే దని స్పష్ట మగుచున్నది గదా

ప్రథమాబహువచనాదిస్థలములనే యీలోప మగు నన్నమాట. అట్టి తెలుఁగున ఉవర్ణాంతములు పెక్కు లుండును. ఇట్టిచోట్లఁ జివరియుకారము ప్రత్యయాగమాంశములఁ జెందియే యుండుఁ గాని శబ్దావయవ మయి (ప్రకృతిగతమయి) యుండ నేరదు గదా. అనఁగాఁ 'గవిభల్లకైః' అను భాగముచే నగు నల్లోపము సుప్తిఙంతములందుఁ బ్రత్యయాంశమునందే యగు నని విశేషించుచున్నాఁడు. వికృతిశబ్దములందు బ్రథమైకవచన మాత్రస్థలములలోఁ దప్పిన (శబ్దావయవము లగు) ఉవర్ణముల యుల్లోపము చెప్పుట ననుసరించి (యపిశబ్దమునుబట్టియే) అన్యాది పూర్వసిద్ధము గా దనియు నందువలనఁ 'గవిభల్లకైః' అనునది సుప్తిఙంతములందుఁ బ్రత్యయాంశమందలి యుకారమునకే లోపము చెప్పుచున్న దనియు గ్రహించుట లక్షణానుగుణము నైయున్నదని వచ్చును. కాఁగా రాములు రాముల్, మాతును మాతున్ అనురీతిగా నీలోపము సంస్కృతసమాచ్ఛికసాధారణముగాఁ 'గవిభల్లకైః' అనుదానిచే సిద్ధించుచున్నది. తాను, నేను రాముఁడను, భక్తుఁడను అనుచోట్ల నీయుల్లోపము కలదు.

శబ్దావయవస్థలమున సల్లాదులందుత్వలోపము హల్ప్రకృతి యందు మాత్రమె యుండుటచే నీ 'ఉను' వర్ణకాంతములయందలి యుత్తునకు లోపము హ్రస్వాంశములు రెండు నవుట గుర్తింపవచ్చును. ఈ విశేషము ననుసరించియే పదాంతము లయి... మున్న గుకారిసూత్రమును జూపియుఁ బ్రౌఢవ్యాకర్త హాలవఘాంబులు పరంబు లగు నప్పుడు ఉరువర్ణకములం దుత్వలోప మగుటను సూత్రించియుండెను. అయ్యును సూత్రప్రణాళిక ననుసరించి యాయర్థమును బ్రౌఢవ్యాకర్త సూత్రించుట స్పష్టతకే యనఁదగియున్నది.

కాఁగాఁ గవిభల్లకైః అను సూత్రముచే నుల్లోప మగుతావు లైన వనమును-వనమున్, వనములు-వనముల్, వత్తురు-వత్తుర్ అనురీతి

వాని ననుసరించి ప్రత్యయాదులం దగులోపము నులుక వర్ణములయందే యని ప్రాయికత్వమును బట్టి సాధారణముగా చిన్నయ యుపన్యసించెను. అందుకే సూరి శబ్దాంతమునకు ప్రత్యయాదిసంబంధము యనుకేతివివక్ష చేయక 'పదాంతంబు లగు... నులుడులు' — అని సూత్రించె నని గ్రహింప వచ్చును. చింతామణి నులుక లిత్యాదిగా స్పష్టము చేయక ప్రవృత్తి భేదము ననుసరించి (సూరి బహుళశబ్దముతో ననుసర న్యాయ ముక్తి యర్థమును సాధించెను.) శబ్దావయవములను విభిన్నములుగా వేఱుచేసి ననఁదగును.

ఉకారవర్ణములకంటె నవర్ణమున నుల్లోపము ప్రచుర మగునేమో. (నాన్తాదయః అని చిం. సువర్ణమునకుఁ బ్రాముఖ్యము నిచ్చుట గమనార్హమే) సుబంతములయందును తిఙంతములయందును పదాంతమున నువర్ణమున నుల్లోపము ప్రచురమే చేయుచున్న, చిన్నయ ఇత్యాదులందుఁ బ్రత్యయము నాగమము నైన వర్ణమునం దుత్వము లోపించు అనఁగా ప్రకృతమునం దుల్లోప మూహకుఁడగుచు ('కపిధల్లకైః') సాధింపఁదగియున్నట్లు స్పష్టము. సంబంధభిన్నమగు పదాంతమున ప్రకృతమునం దుకారమును ఇకారము నను స్వరములు లోపించుట కలదు. అందుకే సూరి పదాంతంబుల నులుడుల నుత్వమునకు లోపము చెప్పి ప్రకృతిస్వరలోపమును వేఱుగా సూత్రించెను. చింతామణియం దట్లు గాక ఉకారవర్ణములందువలె ప్రకృతము కానిదియును ప్రకృతి యయినదియును నైన వర్ణములందలి యుత్వమునకు 'కపిధల్లకైః' అనుదానిచేతనే లోపము విహితమయియున్నది. ప్రకృతి వాని చెప్పకున్నను (ప్రకృతమైన) చేయునను అనుకీర్తితములు నువర్ణములందలి యుత్వమునకు విష్ణువాను నిబంధే లోపము చేయుట స్పష్టము.

ద్రుతస్వరమున కని చిన్నయ యనలేఁ జింతామణి ప్రత్యేకముగా లోపము చెప్పనిమాట వాస్తవము. కాని చిన్నయ సమగ్రమును

స్పష్టము నైన ప్రమాణాలికి పూర్వ ఆచార్యనగా నట్టిది చిం పర్పడుట
కుంటయు నాస్తవను. 'నులుగు' లయం దుత్వలోప మనుసూరిలక్షణ
మునందలిస్పష్టత 'కపిభల్లక్ష్మః' అను చిం.లక్షణమున లేదు గదా.
అట్లే చిన్నయ ప్రత్యేకించి చెప్పిన ప్లుతస్వరలోపవిషయమును జిం.లో
ఇటనే చెప్పబడిన దని గుర్తించుట యొప్పనే కద.

ప్లుతస్వరము నకు సామాన్యముగా నూరి లోపము చెప్పెను.
అట్లయినను ప్రాణము నుందుస్వరము లుత్వోత్వములు రెండే.
'ఉల్లోపః' అను జింతామణి యుత్తునకు లోపము స్పష్టము చేసినది.
కాఁగా నిఁక మిగిలినది యుత్వము 'కపిభల్లక్ష్మః' అను దానిచే
నిల్లోపము సంగ్రహింపఁబకోనుట కవకాశము లేదనుచున్నను గ్రాంథికము
మునందు నాంతాములలో నుత్వోత్వస్వరములకు లోప సాధార
ణము. అనుస్వరంబు అన్నారం బనుకొని గా అనుచున్నారు అనున్నాట
యనుకొని నుందురు. కల్పించుకొను వంటి గ్రంథములు పుట్టలిఁపరు రైె
యున్నవి. అట్లే ప్రత్యయాంతములను పట్టేరు వారు పట్టి రా
రనుకొని గా వచ్చిరి వారు వచ్చి రాని రని యుందురు. కాఁగా
సుద్భిన్నామ్నను లోపము సాధారణము గాకుండుట ననుసరించు
యుటఁ జిం. ఉల్లోపమును మాత్రమే యుద్దేశించినట్లు నిశ్చయింపఁ
దగును అనఁగా 'ఉల్లోప శ్చ నపుంసకే' యని చెప్పుటచే నిలోపమును
గుర్తించుట తస్మాత్తుగాఁ జెప్ప పనిలేదని స్పష్టము.) అట్లేదో
సుద్భిన్నామ్న లోపించుటయే తప్పు చనియు నంతే గాక యుత్తు
లోపించుటయుఁ గలదని విశదీకరించ నక్కర లేదు గదా.

ఇత్వలోపమును ఉల్లోపమువలె సాధారణముయు కాదు వమ్ము
నది ప్లుత మగునిత్వమునందుమాత్రమే యనుట స్పష్టము. దీని
ననుసరించియుఁ బదాంతమున నా(ంబరుల)లో నల్లోపమును ప్లుత
స్వరలోపమును నూరి వేఱుచేసి చెప్పుట యెంతయు సముచిత

మైయున్నది. చింతామణి (యట్లు చెప్పకుండుటయే కాక) క్రియాణాం నామ్నా మనుచోఁ బ్రథమావిభక్తి మఱియుఁ బ్రథమపురుష బహువచనస్థలములు రెండుమాత్రమే గ్రహింపఁబడు ననుటకంటె నీ ప్లుతప్రకృతికములను గూడఁ జేర్చుకొనుట యుచితమే. ప్లుతము పొల్లనకారమే యగుటచే ప్లుతమునకు నర్తే (ఇత్తును) ఉండదు గాన నుల్లోపసంబంధము నాపుకెఁ బ్రసక్తి లే దనరాదు. చింతామణి ప్లుతస్వరమునకు లోపమును జెప్పలే దనుట నది యే పొల్లునకారమే ప్లుత మనుటకుఁ బ్రబల మైన యాధారముగాఁ జెప్పఁదగు నిట్టి నిర్ణయము లన్యోన్యాశ్రితము లగుచున్నవి గదా. ఇట్టి ప్లుతప్రకృతికములను గ్రహించి ప్లుతస్వరమునకు లోపము సాధించునప్పుడు ప్లుతము పొల్లనకారమే యనుట కిది యాధారము గాదు గదా. అయినను ప్లుతము స్వరసహితమే యనుటకుఁ గాని పొల్లె యనుటకుఁ గాని వేఱాధారములు చెప్పుకొనవలసినదే కాని యిది యాధారము గానేరదు. ప్లుతము న, ని, న్. రూప మగుట స్పష్టము. కాఁగా ప్లుతప్రకృతికములు ప్లుత ముగుచున్నందున ప్లుతోల్లోపమును 'నవిభక్తి' యను దానిచేత సాధించుట కెట్లు నుల్లోప మెట్లు! చేయుదుమే? అనుకరణములవలెనే కాకిపికన్ అనుకరణములను గూడ సాధింపవలసియే యున్నది.

వ్యాఖ్యవారు 'అన్యత్రాపి ప్రయోగములహితానాం' మ్మను లక్షణమునకు 'అవిభక్తులు కాని ప్లుతవాక్యములు కాని ప్రథమామామాత్రలో' వచ్చినప్పుడు ప్లుతలోపమును (బా. సం. సూ. 508) నామాత్రము చేతనే సాధించి. కత్తి యయు, కత్తెల్లి యనువానిని జూపిరట. కాఁగా గవిభక్తులపుత్రముచే సిద్ధించిన ప్లుతమునిత్తు కనులోపము సైతము 'అన్యత్రాపి' యను సూత్రముచే సాధింపఁదగు నన్నమాట. కపిని - కపిన్, కొలిచితిని - కొలిచితిన్. కాని యిట భేద మొక్కటి గలదు.

వెల్వితియ ననుకీతి నితరస్థలములందలియుత్వలోపము కవిప్రయోగముల ననుసరించి గుర్తింపఁదగినదిగా ననఁగా నసుముగాఁ గలదు. కాని ద్రుత మగునివర్ణమునందలియిత్తునకు లోప మవుట యన్నది యల్లరుతయి కవిప్రయోగములంబట్టి యటనే గుర్తింపవలసినట్టిది గాదు. ద్రుతనువర్ణమునం దుత్వలోపమునలె నిద్రుతమునం దిత్వలోపమును సాధారణ మనకతప్పదు.

కొలుతును అను-చో నెట్లని స్వరలోపముచేఁ గొలుతున్ అను రూపము చిం. సాధ్యముగాఁ జెప్పుచోఁ గొలిచితిని అనుచోను స్వరలోపముతోఁ గొలిచితిన్ అను రూపమును సమ్మతింపవలె యనవలెను. అట్టిది ప్రసిద్ధము చయయ్యెను 'నస్యేషాఞ్చ ప్రయోగమహితానా'మ్మను దానిచే సాధించుకొనుట తప్ప మార్గాంతరము గానరాకున్నది. కవిన్, (కొలిచితిన్) అను వానిని వ్యాఖ్యలవారు నిట్లు సాధించిరి.

ద్రుతమునం దుండు స్వరము నుత్వము నిత్వమును. అందుత్తునకుఁ 'గపిభల్లసైః' అనుదానిచేతను నిత్తునకు 'అన్యేషాఞ్చ' యనుదానిచేతను సాధించుకొనఁగాఁ జింతామణియందు ద్రుతస్వరలోపము సిద్ధ మవుచున్నది. రాముఁడును భక్తుఁడను మొదలగుస్థలములను నువర్ణ(క)మునం దుల్లోపము గమనార్హము. సూరి అవసానంబున ద్రుతస్వరంబునకేని ద్రుతంబున కేని లని యొక్కచోఁ జెప్పెఁగాఁ జిం. ద్రుతస్వరలోపమును బైకృతిగాను ద్రుతలోపమును 'వాక్యాన్తగతపదానాఞ్చ'యనియు వేర్వేఱుచోట్లఁ జేకొన్న దని గుర్తింపఁదగును.

ద్రుత మని పేర్కొనకున్నను వ్యాఖ్యలవారును చేయుదు నుపండితుఁడను అని చిం. నువర్ణమును విధించినచోట్లఁ 'గపిభల్లసైః' అను దానిచే నుల్లోపము సాధించుచునేయుండిరి. అట్లే నన్నను, నాచేతను ఇత్యాదులందు నాగమముగాఁ జేరిన ద్రుతమున నుల్లోపము చేయుట కవరోధము లేదు. కవిని, కొలిచితిని అనుచోఁ జిం. నివర్ణమును గూడ

స్పష్టము చేసినది. కొలిచితిని అనుచో వ్యాఖ్యాతలు ఇల్లోపమును సాధిం
చిన తీరు సముచితము గాదు. కావున కదిసి అనుచోటవలెనె కొలిచి
తిని అనుచోఁగూడ ‘నన్యేషాఞ్చ’ యనుదానిచేతనే యిల్లోపము
చేయఁదగు. ఉం. నిష్కర్షమును స్పష్టముగాఁ జెప్పినచోట్ల నెల్లె నిల్లో
పము సాధింపఁబడునప్పు డదేతీరుగా (శ్రీని హారికి మొదలగుగ్రంథము
లందును (నిర్ణయము ద్రుతముగాఁ జేసియుండఁ) జేయవచ్చును గదా.
చేసితిని, చేయుదును అనుక్రియాపదముల నినులు ద్రుతము లనక తప్పదు.
(ద్రుతములుగా వచ్చు వర్ణములు కళలు గావచ్చునుగదా.)
కాఁగా నినుద్రుతములు స్పష్టముగాఁ జెప్పఁబడినచోట్ల ననుసరించి
యితరస్థలములందలి [illegible] ద్రుతమునకు నుత్వేత్వాలోపము చేయఁదగు.
అనగా వైనచోట్ల నిట్టి (ద్రుత) స్వరమునకు లోపము చేసికొనవలెనే
ఉం. ద్రుతస్వరమునకు లోపము చెప్పలేదు గాని ద్రుతమునకుఁ బోలె
నకారమే ద్రుతమనుట సిద్ధము. పొల్లకారము ద్రుత మనుట
కిదే ప్రథానాధారము [illegible] గాదు ద్రుతము-ను (ని,న్)
వర్ణమనుట యొప్పును.



అనుబంధము - 2

సమాసము - ప్రాణిమాత్రశ్రుతి :

దీనిని 'క్వచిన్నవే త్సమాసేఽపి ప్రాణిమాత్రస్య సంశ్రుతిః'- అను వి.వి. వచనము విధించుచున్నది. దీనివలన వ్యాఖ్యాతలు "ప్రాణి మాత్రస్య' యనుశబ్దప్రాధాన్యమున నట్టిప్రాణి యనఁగా ప్రుతము ప్రాగ్వాచ్య వత్తియుండుసంశ్లేషము నందునే కాని సరళాదేశాది ప్రుతసంధికార్యము లెవ్వియుఁ గలుగ వనునర్థము లభించుచున్నది. (వ్యా. సం. స. 296,429) గిరివ్రజ మన్పురంబు అనుచో నయ్యది ప్రుతమై యున్నను మాఁదిపదములను సరళములు చేయ దనిరి. (దానికిఁ గారణము సంశ్లేషము.) కానీ వీరే వ్యా సం.స. పుట137,769 లో గిరివ్రజ మన్పురం బని తమ స్వత్వమును జూపియు సరళాదేశము చేయ రైరి. (వ్యా. సం. స. పుట 251 లోని వీరివివరణము ననుసరించి సరళాదేశము కావలసినదే యున్నది. స్వత్వసంశ్లేషములకు భేదము లేమియే వీరిమతమున నిట్టి తడఁబాటేర్పడిన దనవచ్చు.) అదే విధముగా కిన్కిన యనుచో నట్లు ప్రుతత్వము నంగీకరించియు లోపము చేయకున్నను ప్రయోజన మేమి? కిన్కవ వంటియుప రూపములు సాధింపఁబూనుట తప్ప. గిరివ్రజ మన్పురం బనునిట్టివి మాత్రమే 'క్వచిత్తను'కారికకు లక్ష్యములును గన్గోయిత్యాదులు 'నో రన్యస్యాపి' యనుదానికి లక్ష్యములు నని తాత్పర్యమా?

ఇంకను వ్యాఖ్యలవారు కిన్గోయి యనుకితి నాఁబలుఁడను పదను మాయులను సత్వలోపపరముగనె దీనిని భావించుటంగూర్చి పరిస్తా వించి సమాసమందలివివిధవర్ణవికారములనలె సీయ ల్లోపము చెప్ప నక్కరలేకున్నను ప్రుతస్య సర్వత్ర యని రావలసినలోపము (గిరివ్రజ

మన్వంతరంబు) వారించుకొనుటకై యీకారికను సామాసికప్రకృతిలోపా భావపరముగా గ్రహించుకొనుట యావశ్యకము కదా. (వ్యా. సం. స. 10) - చి నిఁ బలుకఁ జెరొక్కనిఁ. లోపమును వారించుకొనవలసినది అను వింశకములందు మాత్రమే యగునా! 'కర్ణో యి' యను వో నక్కుణి లేదా! (కన్నెవ యుః కానలయును గాపున నక్కణి లేదేమో.) ఇట్లు నన్నయబలుఁ డుత్వలోపమును మాత్రమే యుద్దేశించుట గమనింపవచ్చు. కవిభల్లటుఁడు సూత్రము నొద్ద నహోబలుఁడు 'కర్ణౌ చ పక్షే కర్ణౌ చ.' అని చూపిన పిదప 'సమాసే తు కర్ణోయిత్యాదిరూప మిష్ట'మని చెప్పి యీకారికను జూపెను. 'ఏషు ప్రథమైకవచనమాత్రే' యన్నది ప్రథమైకవచనములందలి యుత్వలోపమును జెప్పుచుండ సమాసమున వచ్చి దానిని సాధించుటకయి యీకారిక యిటఁ బ్రస్తావింపఁబడె నని చెప్పఁదగును.

కవిభల్లటసూత్రవివరణములో నప్పకవి "భల్లటకవిరచితభక్త్యలో సూత్రింపఁబడిన దైనట్లు నిలుమనపుడు, ప్రథమైకవచనము లొప్పి కెఁదుపోలును సమాసవములు గూర్చ్య సముచ్చయమునను... వరుసంఖ్యలు పికవ్వంచునన ళాందమున లోపముల్ (147-5) అనెను. ప్రథమైకవచనసంముగ వచ్చుట సూత్రమునందు స్పష్టముగాఁ జెప్పఁబడియే యున్నది. (కలువ్వాని, గో గోష్ఠి, కర్ణౌచ యనుకీతిగా మాల్వకత యం దప్పుడే యుదాహరించెఁ గాని యనహో. స్పష్టముగాఁ జెప్పలేదు. అప్పకవి యుత్వస్ఫూర్తి యిటఁ గలదు) సమాసములనుగూడ నిటనే సంగ్రహించినయప్పకవి చన్దవ-చనుగవ, కాన్తేయుఁలు కొలుమెత్తుపులు వాగ్గంటి కలికి వాలుగంటి (118) అనుకీతి నుదాహరించెను. వీనిని దృష్టియం దిడుకొనుటవలననే సూత్రమునందు స్పష్టము కాని యీయంశమునకై సమాసమునం దుత్వలోపమునకై కారిక యప్ప

కవీయానుగుణముగఁ బ్రారంభింపఁబడిన దేమో యనుట కవకాశము గలదు. కన్దోయి, చన్దోయి యనుచో నకారముపై నుత్వలోపమే యుదాహరించెను గదా యని కారికయందలి ప్రాణిమాత్రశ్రుతి నకార మాత్రవిషయక మని తలంపరాదు. అంతకు ముందు వి ల్బ్వాని, గోర్మ్రపి యనుకీతిగా నితరవ్యంజనములపైని స్వరలోపమును జూపె నిట నిత్యాదిరూప మనుటలో నకారాదు లగుపూర్వోదాహృతముల వంటిస్థలము లెల్ల గ్రాహ్యములె యై యున్నవి. అనఁగా వాఁగింటి కార్ప్రేతు, అనుకీతిని సైత మిది నీకారికచే సాధ్యముల యగు నని యభిప్రాయ మన్నమాట. ప్రాణిమాత్రస్య యను సామాన్యముగాఁ జెప్పుటయు గమనార్హము. మాత్రశబ్దము స్వరలోపసాధకము.

అయినను నీకారిక (చెప్పవలసిన యవసరము గాని)చే సమాసములందుఁ బ్రత్యేకముగా సాధింపవలసిన యవసరము గానరాదు. అహోబలుఁడు దీనికిముందు 'నలడాదే రన్త్యస్య' యనుసూత్రము నొద్ద ఆదిశబ్దేన కార్ప్రేతు ఇత్యాది గ్రాహ్య మిత్యుక్తం సరస్వత్యా, తత్ర యద్యపి చిలుక ఇత్యాదివ న్నైకపదత్వమ్. తథాపి జంతు విశేషనామత్వేన రూఢత్వా త్సమాసత్వా చ్చైకపదత్వమ్ గ్రాహ్యమ్ (తాడు, పాడు, ఇత్యాది ష్వన్త్యనకారస్య వ్యావృత్త్యర్థ మన్త్యగ్రహణ మితి సరస్వతీ' (క.శ. 277) యని చెప్పెను. ఈయభిప్రాయము నహోబలుఁ డామోదించెను గావున నన్త్యగ్రహణముచేఁ బదాంతము నందలియుత్వమున కీనలడాదిసూత్రముచే లోపము రాదు. కావున ముందుగనె కాఁబు-కాన్. అని యైన దంటకు వీలు లేదు. కార్ప్రేతు అనుచో సమాస మగుటచే నేకపద మవును గావున నందలియుత్వము నకు 'నలడాదే' యను సూత్రముచేతనే యుత్వలోప మగు నని యెంచు నప్పుడు 'కన్దోయి' యనుచో మాత్ర మట్లుల కాదు. కనుదోయి యనునిదియు సమాసమే కావున నేకపదమె. కాఁగా బదమధ్యమున

నుత్వ మగుటఁ గనులోనియుకారము లోపింపఁ గవిదోయి యగునే కదా. ఇట్లే నెదోయి, వాల్గంటి మున్నగునవి సైతము. కాఁగా నహోబలపతివ్యాఖ్యానముతీరుంబట్టి 'ప్రాతిపదికమాత్రస్య' యనుదానిచేఁ గాక 'నలడాదేరన్తరుతశ్చ' యనుదానిచేతనే యివి సిద్ధించును గావున నీవిధాన మేల? అట బాలసరస్వతిప్రభావమునకు లోనైన యహోబలుఁ డిట నప్పకవీయవివరణము ననుసరించి యిట్లు వ్రాసి యుండెనన వచ్చును.

'నలడాదేరన్తరుతశ్చ', 'కవిభల్లటశ్చ' అనుసూత్రముల కప్పకవి చేసిన వివరణమునుబట్టి యిట్లు గ్రహింపనగు. నలడాదిసూత్రము పదమధ్యమునం దుత్వలోపమును జెప్పుచుండఁగాఁ గవిభల్లటసూత్రము పదాంతమునం దుత్వలోపమును జెప్పుచున్నది. సూరి యభిప్రాయమునే ప్రమాణీకరించి తగువివరణముతో అచ్చికంబులం బదమధ్యంబుల ననియుఁ బదాంతంబు లయి యసంయుక్తంబు లయిన— అనియుఁ జెప్పె నని గ్రహింపవచ్చును. కనుదోయి, కనుఁగవ, వాలుఁగంటి మున్నగుసిద్ధములందుఁ గన్నులోనియుత్వము సమస్తములను బూర్వపదాంతిమమే యగుటచేఁ బదాంతమునందుఁ జెప్పిన శాస్త్రముచే లోపము చేయుట యొప్పును. అప్పకవివివరణము సూత్రాభిప్రాయమును స్పష్టము చేయునది గాఁగా నాయంశము విశేషముగా నిట్లు సూత్రింపవలెనా? అయిన నీకారికకుఁ బ్రయోజనము స్పష్టతయే యనవచ్చును. ఈసమాసములందును బూర్వపదాంతిమోత్వమునకుఁ గవిభల్లటసూత్రముచేతనే యుత్వలోపము సాధించుకొనఁదగు నని సారాంశము. కాఁగా నప్పులనా నన్న ట్లుత్వలోపమునకై యిది చెప్పనక్కఱలేదు. (అప్పకవీయానుగుణముగా నహోబలుఁడు చెప్పియుండవచ్చుఁ గాన నిందు విశేషప్రయోజనము నూహింప నవకాశమును లేదు.) కాని యీయహోబలపతివివరణము

వలన నొక్కటి గుర్తింపవచ్చు. కను - దోయి యనుచోఁ 'గ్లపిచ్ఛవే' త్యనుకారికచే నుత్వలోప మయినది. వక్షులవారివలెనె యహోబలుండును స్వరలోపాంతరము శబ్దగతనకారము ప్లుత మగు నని సామాన్యముగనె భావించె నంతేను. అపుడు కన్ - దోయి యనుచో నకారము ప్లుతము కాదా? దీనికి లోప మేల రాదు? ఆలోప మెట్లు వారింపఁబడినది? యను నంశములను బరికింపక కనుదోయి ఉత్వలోపముచేఁ గన్దోయి, యని యగు నని చెప్పుచున్నాఁడు. ఇనఁగా నిందలి నకారము నెడ ప్లుతత్వమును ప్రస్తావింపమి నయ్యది ప్లుతముగా నెంచలేదనవలె. లేదా ప్లుతలోపమునుగూర్చి చెప్ప మఱచినాఁడనవలె. తాను, నేను, ఏని అనువానికి భిన్నార్థములయం దాతఁడు ప్లుతత్వము వ్యాఖ్యానింపకపోవుటం బట్టియు నిచోట్ల నకారము లోపముఁగూర్చి ప్రస్తావింపకపోవుటం బట్టియు నీనకారము ప్లుతముగా నాతఁడు తలంపలేదనుట యుచితముగా నుండును. కాఁగా నాతఁడు ప్రస్తుతకారికను సామాసికప్లుతలోపమును వారించుదానిగా వ్యాఖ్యానించియుండలే దని గుర్తింపఁదగు.

వక్షులవారట్లు వ్యాఖ్యానించి పిదప గొన్నికొన్ని లక్ష్యములను జూపిరి. 'కన్దోయి' యనునది యిట లక్ష్యము గాదు. లక్ష్యము లేయున్నఁ గన్ + కవ యనునవి కావలసియుండును. అట్టియిబ్బంది యేలని కాఁబోలును, 'నో వ్యస్య నాప్యపి' యను కారికకుఁ గూడ లక్ష్యములుగాఁ జూపిరి. అన్ + పురం బను కిది మాత్ర మాకారికకే యేల లక్ష్యములు గావు? కన్దోయి యన్నచో నీట్లుత్వలోపము చేయుదురో అను- అన్పురం బన్నచోట నట్లే యుత్వలోపము చేయవచ్చును.

కాని యిట వీరు "మతికిఁ బ్రాణిమాత్రపి ధానసామర్థ్యమున నులోప మెట్లును సిద్ధించును" అనుట సంగతముగా లేదు. అహోబలుఁ డుత్వలోపముపరముగనె వ్యాఖ్యానించెఁ గావున నట నిట్టిసమర్థన

మక్కర లేదు. గిరివ్రజ మన్ పురం బనుకీర్తితములఁ క్షస్థముల యెడ నన్న నెట్లు గుదురును. ప్రాణిమాత్రశ్రుతి ధాతు సామర్థ్యముచే నుల్లోపము చేయయవలె. ఉల్లోపము చేసినఁ గాని ద్రుతత్వము లేదే. ముందు ద్రుతత్వమును సాధించి సామాసిక ద్రుతిలోపాభావపరముగా వ్యాఖ్యానింపవలెనా? లేక ద్రుతిలోపాభావమును జెప్పుచున్నది గావున ద్రుతత్వమును సాధింపఁబడి యుండునకై స్వరలోప మగు నని వ్యాఖ్యానింతము. 'కన్గవ' అను కీర్తిస్థలములు ప్రస్తుత కాలికను లక్ష్యములు గావు గదా. ప్రాణిమాత్రశ్రుతి విధాన ములు లేవు. ఉత్వలోప మెట్లయినది? అట్లే అన్వాయములతో నుత్వలోపము చేసికొనఁదగును గదా.

స్వరలోపానంతరము మేదయే మైన నకారము ద్రుతము గాక తప్ప దని నిశ్చయము చేసికొనియుండిరి కావున అన్ పురం బన్నప్పటి నకారము ద్రుతము కాక తప్పదు. అయినను 'ద్రుతస్య సర్వత్ర' యనుసూత్రముచే రావలసిన ద్రుతము 'కిన్ దోయి' యన్నచో డే రాలేదు? అటులే అన్ పురం బన్నచోటను రా దన్న సిద్ధాంతము సామాసిక ద్రుతిలోపాభావ విధాన పరముగా వ్యాఖ్యానించుకొనవలసిన యవసరమే లేదు.

కిన్-దోయి యనుకీర్తిస్థలమందు ద్రుతలోపముతో నేర్పడ వలసిన 'కిదోయి' యనుకీర్తి రూపములను వీరు 'నక్షణ్ణాః ప్రథమా ద్విస్వా స్సన్న లోపశ్చ నిత్యశః' యనుదానిచేతనే సాధించిరి. (వ్యా. సం. స. 320) కావున నుడితో లియుచు మీఁదిది గావున నా ద్రుతము లోపింపలేదని గ్రహింపవలెను. కాని యదే విధముగా గిరివ్రజ మన్ పురం బనుకీర్తిస్థలములో మాత్రము మేల ద్రుతలోపము వాటింపఁబడదు. గిరివ్రజ మన్ పురం బనుచోట్ల గిరివ్రజ మన్-అనునది యొక్కటే మేకపదము కాదు గదా. గిరివ్రజము-అన్ అన్నపుడు 'అన్' అనునది నుడి. అందు ద్రుతము తో టిప్రాప్యమై నే యున్నది. 'సత్య

లోపశ్చ నేష్యతే' యనుదానిచేత వారింపఁబడదా? ఇటులే (జడి) కోన్‌హోర్న్‌లు (తోఁచినట్టివాఁడు) చన్ద్రలోప మున్నగుచోట్లను. కాఁగా 'అన్‌ప్రత్యయ'బహువ్రీహిస్థలములయందు నావయవికనకారము యయినను నాప్రకృతమునకు లోపాభావమును 'నస్య లోపశ్చ' యన్నది సాధించుచునే యున్నది. అట్లు సాధింపఁబడిన దేదియు వజ్ఝలవారు చూపలేరు. ఇట్లిచ్చట ప్రకృతిలోపాభావము నస్య లోపశ్చ యనుదాని చేతనే సిద్ధించుచుండఁగా 'ప్రాణిమాత్రస్య' యని యిటుల విధింపఁబడిన దనుట సరి కాదు కదా.

ఇంక మాత్రపదసామర్థ్యము ననుసరించి మీఁదిపదములకు సరళములు లేకుంటను జెప్పి పూర్వాచ్చు నత్తియుంట యనుసంశ్లేషము మాత్రమే యగు ననిరి. (వ్యా. సం. స.) అటులు సరళములు గాకుంట యేని 'ప్రాణిమాత్రస్య' యనుదానిచేత సిద్ధించుప్రయోజన మనవచ్చునా?

వీరే పంబడి, కన్గవ మున్నగుచోట్ల సరళాదేశాదికము నచ్చుటకును నీయథర్వణకారిక (నోరన్యస్యాపి) లోని బహుళశబ్దమే సాధకమని గ్రహింపవలె (297) ననిరి కదా. దీనింబట్టి 'నో రన్యస్యాపి' యన్నది సమస్తస్థలములయందును వర్తించు ననుట వారు నంగీకరించినట్లయినది. కాఁగా అన్ ప్రత్యయబహువ్రీహిసమాసమునను నాకారిక ప్రవర్తింపఁగలదు. అట్టియెడల నా కారికయందలిబహుళపదముచేతనే యిట మీఁది పదములకు సరళములు రాకుంటను సంగ్రహింపనగును గదా. అంతకంటెను స్పష్టముగాఁ బ్రాణిమాత్రస్య యనుకారిక యేయర్థమును జెప్పుచున్నదా?

'అన్యస్యాపి నో సర్వం స్యా' త్తనఁగా బిందుసంశ్లేషస్వత్వలోపము లనునవి బహుళముగా నవు ననఁగా నిటఁ బరుష పరికత్వమున శిష్టత్వం చ క్వచి త్తని సంశ్లేషము రాఁగా సరళాదేశము లేదని వీరే

యొకచోఁ జెప్పిరి. (297) అట్టియెడల వీరిసంశ్లేషస్వరూపము ననుసరించి ద్రుతము పూర్వాచ్చు నత్తియుండుటయుఁ దత్కారణమున మీఁదిపరుషములు సరళములు గాకుంటయుఁ జెప్పఁబడినది. కావున 'నో రస్యస్యాపి' యను దానియందలిబహుళశబ్దము ననుసరించియే వారిసంశ్లేషము ('శ్లిష్టత్వం చ క్వచి' త్తనువానిచే నవు ననుట సరి కాదు.) రాఁగా సరళాదేశము వారిమతము కాఁగా మాత్రశబ్దస్వారస్యము గా నిట నాయది సాధింపవలసినయవసరము లేదు గదా.

మాత్రశబ్దస్వారస్యముచే సంశ్లేషము మాత్రను యగు నన్న వీరు గిరిప్రజ మున్నగురంబు (103) అని స్వత్వము చూపుటయు నట్టి స్వత్వస్థితిలో మీఁదిపరుషములకు వారిమతము ననుసరించి సముచితముగా సరళములు గావలసియుండఁగాఁ గాకుంటయు సమర్థింపఁదగినవిగా లేవు. ఈనకారము మీఁదిపరుషములతోఁ గూడిన (నది వీరిమతమున స్వత్వ మగును. అప్పుడు పైపరుషములు సరళములు గావలె. అందుకే వీరట్లు కూడ దని ప్రత్యేకముగాఁ జెప్పిరి.) సరళాదేశము తప్ప ననువజ్ఝలవారికి ద్రుతాంతము నిచ్చోటి 'మాత్ర' శబ్ద మేమియుఁ జేయఁజాలదు. అందుకే వీరు సంశ్లేష మనుదానిని [illegible] బ్రస్తావింపఁ బడనిదానిని దెచ్చి సమన్వయించి దీని ప్రయోగింపవచ్చును. 'అన్నిష్టసంశ్లేష' యనుచోఁ బైని తనంతటనుగాఁ గలుగు మైనస్వత్వరూపమునకుఁ జూపుదునే 'ప్రకృతిస్వత్వరూపసంశ్లేషము' అని వ్యవహరించుటయే శేషము.

ఇట్టిమాత్రశబ్దస్వారస్యముచే సంశ్లేషము మాత్రమే కావలసియున్నది. కాని వి.వ.'లో సమాసే చ ద్రుతస్య నో బిన్దు ర్విద్యతే' యను సమాసమున బిందువును జెప్పఁబడినది. ఇట్టిసంశ్లేషమున కది యుపవాదమా? ఇట్లు సమాసమున లోపబిందుసంశ్లేషము లుండఁగాఁ 'ప్రాణిమాత్రస్య' యన నేల? క్వచిత్త్వముచే నిట్టికొన్ని సమాసము

లందు సంశ్లేషము మాత్రమే యుండు ననియు నటఁ గొన్ని సమాసము లందు బిందువుమాత్రమే యుండు ననియుఁ జెప్పిన వైరుధ్యము పోవు నని నమ్ము. అట్టియెడలఁ గండోయి, కన్దోయి (కన్దోయి) యని రెండుకేసులయందు బిందుసంశ్లేషములు రెండును గలవే. 'క్వచిద్భవేత్సమాసేఽపి' యనుచో వీరు కన్ శబ్దము చూపకుంట గమనార్హము.)

ఇట్లు మాత్రశబ్దముచే సంశ్లేషమె యగు ననియు మీఁది పరుషములు సరళములు గానేర ననియుఁ జెప్పినవట్టులవారే యిట్లు వ్రాసిరి. 'క్వచిద్భవేత్ ననుటచేత కువలయంబునన్-వారు కువలయంబుఁ వారు మున్నగు నలుక్సమాసములలోని ద్రుతము లోపించుటయు 'తలఁబ్రాలు - తలంబ్రాలు' మున్నగు నలుక్సమాసములలోని ద్రుతము లోపింపక నిల్చుటయు సంభవించు నని యూహింపనగుది. (వ్యా.సం.స. 329) ఇది వింత. 'ద్రుతస్య సర్వత్ర లుక్సమాసేషు' అనుసూత్రము సమాసమున ద్రుతలోపము సామాన్యముగ విధించుచున్నది. కావున నలుక్సమాసములందు నద్దానిచే ద్రుతలోప మగుట యిష్టమే. కువలయంబునన్-వారు అనుచోఁ గ్వచి త్ననుసీకారికచే లోపము చేయ నేల? ద్రుతస్య-యనుసూత్రము లోపము నియతముగాఁ జెప్పె మంటఁగా లోపము లేకుండుట కొన్నిచోట్లఁ గల దనఁగాఁ బెక్కెడల లోపించు ననునర్థ మీకారికచే సిద్ధము గాక పోదు. కాని ద్రుతస్య యనుదాని చేతనే లోపఫలములు సంగ్రహించుకొనుట యుచితము గదా.

తలఁబ్రాలనుచో ద్రుతలోపాభావము నీకారికచే సంగ్రహింపఁ జూచుట యసంగత మనకతీఅను. పై రింతకుముందు మాత్రశబ్దమునకుఁ జెప్పిన స్వారస్యమున కిది విరుద్ధము' అన్ పురం బను రీతిగా మాత్రశబ్దస్వారస్యము ననుసరించి తలఁబ్రాలని యుండుటయే సక్రమము గదా. ఈకారికచే ద్రుతము లోపింపకుండఁగా 'అపరాన్తే సమాసే చ శబ్దే నో బిన్దు రిష్యతే' యనుచోఁ బ్రాపూనఁ తలఁబ్రాలు

ప్రభృతులలో లోపింపని ద్రుతము శ్రావ్యపూర్ణానుస్వారబిందువుగా మారును. ఆ కారికలోని బిందుశబ్దము సరళాదేశమునకు నుపలక్షణ (వ్యా. సం. సూ. 328) మనిరి.

నిజమున కీ ద్రుతకార్యములు దానఁ బెల్ల గ్రహింపఁబడ వలయుటచే నీకారికకు లక్ష్య మనరాదు. కానీ చిగురుంగైదువు ప్రాఁగెంపు మొ॥ చోట్లవలెఁ బ్రత్యేకముగా విహితము కాదు గావున విధానసామర్థ్యము నాశ్రయింప వీలు లేమి, (నుడితో లియమ్ము మీఁదిది గామి నస్య లోపశ్చ సేత్స్యతే యన్నదియు నాశ్రయింప వీలు లేమినిబట్టి) ద్రుతలోపాభావమును వారించుటకు వారి కిది యాశ్రయణీయ మైనది. కాని యిట్టియెడలఁ గ్వచిత్తనుకారిక నాశ్రయింప నేల? బిందువిధానము (సరళాదేశమున కుపలక్షణమును) వలన ద్రుతము లోపించుట లేదని స్పష్టమగుచున్నదే గదా. బిందువిధానము ననుసరించి ద్రుతము లోపింప బిందు వగుట 'అపరాన్నే' యను కారికచేతనే సిద్ధించుచుండఁగాఁ గ్వచిత్తనుకారిక నాశ్రయింప నేల? అసలు క్వచిత్తనుకారిక చెప్పఁబడలే దనుకొందము. అప్పుడు తలంబ్రాలనుకొనిన స్థలములలో లోపము రాక తప్పదా? అయిన బిందువిధాన మేమగును?

కాఁగా అన్ప్వరంబు కువలయంబునవారు తలంబ్రాలను తి వాసిలో వేసికొనుటకై నను 'క్వచిత్త్వవే' త్తనుకారిక లేకున్న నష్టము లేదు. కాఁగా నది యన్యాయ్యము చెప్పుచున్న దని తలంపనిచో నేదో నష్టము వాటిల్లు నని వజ్ఝలవారు ప్రతిపాదింపఁబూనుట సరి కాదు.

మొత్తముపైఁ దలఁబ్రాలాదుల ప్రసక్తి లేదు. అన్పుఱం బనుచో సరళాదేశాదివారణమునకై యీ కారిక యక్కఱ లేదు. వారు ప్రధానముగాఁ జూపిన ప్రయోజనము సామాసికద్రుతలోపాభావము. అవయవికము కాని నకారమునకు నిట్టివిధానము ప్రసక్తి

లేదు. బింద్వాదివిధానములచే నట ద్రుతలోపాభావము సిద్ధమే. అనయవిక మగునకారమునకు నన్న 'నస్యలోపశ్చ' యున్నది. దానికి లక్ష్యము గానున్నది లేదు. 'నో రన్యస్యాపి' అన్నదే యిట లోపాభావమును సాధింపఁ గల దన్నను వైరుధ్యము లేకపోలేదు. వజ్ఝలవారివివరణానుసారముగా క్వచిద్భవేత్తనుకారిక ప్రయోజనహీనమే యనఁదగును.

అహోబలుఁ డన్న 'నస్యాలోపశ్చ నేష్యతే' యనుపాఠమును వ్యాఖ్యానించినవాఁడు కాను. దానింబట్టి 'వైకృతే ద్రుతకదాపి చ' అనునదే యహోబలపతిపాఠ మని యూహించుట సంగతమే యగుచున్నది. అయిన నావయుపికనకారమునకు లోపాభావ మెట్లాతని మతాన సిద్ధ మగును. అన్న నహోబలుఁ డీనకారము ద్రుత మని భావించి నట్లే కానరాదు. శబ్దగత మైనయీనకారమునకు ద్రుతత్వము నంగీకరించుటయే సరి కా దని స్పష్ట మగుచున్నది. కావున 'నస్య లోపశ్చ' యనుపాఠము లేమివలనను నెట్టియనర్థమును గలుగ దనవచ్చు.

కానీ వి. వి. 'సరళే పరుషే చైవ' యని సరళపరకత్వమునను నుమాగమము చెప్పె. సామాసికద్రుతలోపము (నుమాగమ) విధాన సామర్థ్యముచే వారింపఁబడినను కెను-జడ కెను-ధూళి అనురీతిస్థలములలో ద్రుతలోపము సరళస్థిరపరకతచే మఱలఁ బ్రాప్త మగుచున్నది. విధానసామర్థ్యముచే సామాసికలోపాభావము సాధింపఁబడినను సరళ (స్థిర) పరకలలో నగునట్టిలోప మట్లు వారింపఁబడదు. తలుకుగజ్జెలు అనురీతిరూపము లుండనవునే కదా. కాఁగా కెను-జడ లనురీతిస్థలముల ద్రుతలోపవారణ మెట్లు? నస్య లోపశ్చ నేష్యతే యన్నది యసలైనపాఠమే యని నిర్ణయింప నహోబలగ్రంథము సహకరింపకపోవుటంజేసి దీనిని మార్గాంతరమున సాధించికొనవలసియుండును. అందు

కయి 'ఋగ్వా ద్రుతప్రకృతికాత్' అను సూత్రమునందలి వాక్యమునకు వ్యవస్థచేయుచునది. ప్రాంతాది (నూతనత్వాది) కావ్యసందర్భమున సమాసమునకు సంశ్లేషము (నట్టియెడలం దొలిహ్రస్వముమీంది ద్రుతమునకు లోపమును లేదనురీతిగా వ్యవస్థచేసికొన్న విస్తార్థము సిద్ధింపఁగలదు.

సమాసముల సమాసమసంబద్ధములలో విధానసామర్థ్యముచే సామాసికలోపము లేదు. తలఁబ్రాల్వాదుల విశేషశాస్త్రవిధానసామర్థ్యముచే ద్రుతలోపాభావము సిద్ధము. శబ్దగతనకారము ద్రుతముగా నంగీకరింపరాదు (తాను నేను ఏని అనువానికిఁ గునురమి) సామాసిక ద్రుతలోపమావయవికనకారమునకు ద్రుతము కామిఁ బ్రాప్తింపదు. కావున నావయవికనకారమునకును సామాసికద్రుతలోపాభావమును క్వచిత్తను కారికచే సాధింప నక్కఱ లేదు. ఆవయవికనకారము ద్రుతమన్నవృద్ధులవారిమతమునను నీయది యనవసర మగుట గుర్తించి యున్నారము.

కాఁగా నప్పకవిమము ననుసరించి యహోబలుపగ్రంథమునఁ గానవచ్చుచున్న 'క్వచిద్భవేత్' అనుకారికార్థ మధర్వణోక్తిగా సంగ్రహింపఁబడ్డయప్పకవివచనమే యనఁదగునేమో. కానున్నను దానికిని ద్రుతత్వమునకు సంబంధమే లేదు. వాల్గంటి మున్నగువితరములకు నియ్యది యుద్దిష్టము. కవిభల్లటసూత్రముచేతనే యీయాహోజ్లలోపమును సిద్ధింపఁజేయుచున్నను. ఈసూత్రమునకే యప్పకవి చెప్పినవివరణమువలెనే తదనుసృత మగునీకారికయంతయు కవిభల్లటసూత్రాభిప్రాయవివరణాత్మకమే కాని విశేషము గాదని గ్రహింపఁదగును.

అనుబంధము - 3

విశేషార్థకప్రత్యయాలు :

చింతామణికి టీక సుకృతివివేకము విశేషముగాఁ జెప్పినవానిలో సముచ్చయార్థకవిశేషముల నిచ్చుప్రత్యయములఁగూర్చి చెప్పిన వాక్యము లివ్వి. "యువర్ణక స్స్యాద్వ్యస్తాత్తు నువర్ణక ఉత్తో భవేత్ - ద్యోతకార్థసమర్థస్య చాన్యత్రాపి క్వచిద్భవేత్ - యుమాను స్స్వైవ నియతా వయుతా వచి సంయుతౌ.'

దీనింగూర్చి వ్యాఖ్యాతలు 'యువర్ణకః స్యాద్వ్యస్తాత్తు - అనుపపాఠ మహోబలుఁ డంగీకరించె (వ్యా. సం. స. 310) అని యిది యపపాఠముగా నిర్ణయించిరి. కాని దీనికిఁ గొంచెము ముందే కవిజనాంజన కర్తను విమర్శించుచుఁ 'కవిశిరోభూషణమే కదా అథర్వణకారికలకు మూల' (302) అని పేర్కొనుచు నహోబలునివలెఁ గవిజనాంజనకర్త సాకల్యముగాఁ టీక వ్రాయకపోవుటనుబట్టి యాతని కింకొక యథర్వణ గ్రంథము దొరకియున్నదని శంకింపఁజను ననియు నందు లేనికారణ నాతఁడు వ్యాఖ్యానించుటల్లనియుఁ బ్రశ్నించిరి. వీ రాథర్వణము నకుఁ టీక సాకల్యముగనే వ్రాసియున్నను వీరివ్యాఖ్యానమునుబట్టి వీరికిని నథర్వణగ్రంథము ప్రత్యేకముగా నొకటి దొరకలేదని తెలియవచ్చును. అట్టియెడల మూల మైనకవిశిరోభూషణమునం దున్నయీకారికాభాగము నపపాఠముగా వీరెట్లు నిర్ణయించిరి? ఆధారమును జూపియున్న బాగుండెడిది. పోనీ ప్రయోగానేకసాధక మగుటచే నిది యథర్వణహృదయము మని తాము మంచిదని యెంచిన పాఠముతోఁ గారికను జూపిన నింకొకవిధముగా నుండెడిది. వారు పై కారికాప్రథమాంత్యవాక్యములను "ఉవర్ణక శ్చాద్వ్యస్తాత్తు నువర్ణక

ఉతో భవేత్-ఉనా సుప్త్యేవ నియతా వయుతా వపి సంయుతే” యని యిచ్చిరి. మన కాధారములు దొరకకపోవుటచే నహోబలుఁడిచ్చిన కారికా మూలము గావున గ్రహించినచో నిందు 'యు' ప్రత్యయము 'ఉ' ప్రత్యయముగా మాఱినట్లు ప్రధానముగా గుర్తింపవచ్చును. దీనివలన భాష కేదేని ప్రయోజన మున్నదా? అన్నచో నేదియుఁ గానరాదు. వ్యంజనరూప మైన ద్రుతముతోఁ బ్రయోగప్రసిద్ధ మైనను స్వరూపమును సాధించుకొనుటకొఱకే వ్యాఖ్యలవారికీపాఠ ముపయుక్త మైన దనవచ్చును అందుకే సున్యేన (ప్రథమావిభక్తియందే యని యహోబలుఁడు ఎంచుచుండఁగా సుప్యేవ యని సుబంతములపైఁ (తిఙంతములపైఁ గూడ నను) నని వీరు పేర్కొనిరి. కాఁగా నాకున్ + ఉన్ - నాకునున్ మొ॥ రూపాలు (ప్రకృతప్రకృతికముగానుండి (నన్నను స్వరూపము) సిద్ధించుట ప్రయోజన మన్నమాట.

ఇటఁ బ్రత్యయస్వరూపము మాఱినది కాని ప్రత్యయత్వము మాత్రము వీరికారికలో మాఱలేదు. 'ఉవర్ణకః' అనుటచే 'ఉ' ప్రత్యయము గావున 'సంధి ర్నిత్యం ప్రత్యయాంచ' యను కారికచే నిత్యసంధి జరుగవలయును. కాఁగా నాకున్ - ఉన్ అనునపుడు 'నాకున్' అనియే కావలయును. అట్లే అన్న - ఉన్ అనఁగ 'అన్నన్' అని కావలెను. ఇట్టి యెలోకో వ్యాఖ్యానకీయందేమి యిట స్పృశింప లేదు. అట్టియనువదాను గానుండునట గాఁబోలును కారికయందు వర్ణకశబ్దము ప్రయోగింపఁబడఁగా దానిని వివరించుటలో వర్ణకశబ్దార్థమును విడచి శబ్దములుగాఁ బేర్కొనిరి. మూలాభిప్రాయమున భేదము కల్పింపఁబడిన దని వారు సమర్థించినారో యుందురు. అందుచేతనే యనులను శబ్దము లనుట నిట్లు సమర్థించిరి. నాకును అనుదాని యందలి నుఅను దానిలో 'ఉ' శబ్దము మిగులుచున్నది (ఈనియమము నుచ్చారణములోఁ దోపఁజున్నది.) ఇచట 'ను' అనుదానికిఁ బ్రాణిమతినో

చెల్లును గాని స్వరప్రధానయతి చెల్లదు. 'ఉ' అనుశబ్దమునకు యతి వేయరా దని విశదపఱచుటకయి 'ఉన్' అనునవ్యయశబ్దమును (ఉన్ అను ద్రుతాంతశబ్దమే యున్నక మనుదానిచే విధింపఁబడుచున్న ట్లిటఁ జెప్పుచున్నను స్పష్టతకుఁ గాఁబోలు వీరు ఉనులపై నన్యే ద్రుత ప్రకృతయ యని ద్రుత మాగమము చేసిరి) 'ఉ' వర్ణక మని వ్యవహరించెను. (309) ('ఉ' వర్ణముతోడి సామ్యమున నుశబ్దమును గూడ వర్ణక మనె ననుకోనవలయును.) ఉనులు శబ్దములే. ప్రత్యయము లని పేర్కొన్నను ప్రత్యయములుగా గ్రహింపరాదు. అట్టియెడల శబ్ద మనక వర్ణక మన నేల? అనఁగా నది యే దైనను ప్రత్యయముగాఁ జెప్పినచోఁ బూర్వశబ్దముతో నఖండమై (పూర్వశబ్దాంతివ్యంజనముతో) ప్రాణియతి నందు నన్నమాట. ఇది యథార్థము కా దని స్థలాంతరమునందలి వజ్ఝలవారి వివరణము ననుసరించియే గ్రహింపనచ్చును.

చతుర్థీసప్తమీవిభక్తిప్రత్యయముల కుదాహరణ మిచ్చుచు 'అనఘు నామాను శకుని నాకై కడంగి'-ప్రజాపతులం బచింత్యాత్మకుం దైవయత్ని'- (వ్యా. సం. స. 452) అనునవి చూపిరి. సందర్భమును బట్టి 'కై' ప్రత్యయ మైనను పైని వజ్ఝలవా రన్నదాని ననుసరించి ప్రాణియతి చెల్లవలసియున్నను స్వరయతియే చెల్లినది. (ఇచట 'వేఱొకటిగా' సమన్వయించు నవకాశ మున్నప్పటికి లేదా యట్లే సమన్వయింపవలసియున్నప్పటికి వజ్ఝలవారి కిట నాయుద్దేశము లే దనియు నింకఁ బ్రత్యయ మనియే నిశ్చయ మనియు స్పష్టము.) ఇంక పయిరెండవ ప్రయోగమందు నయితము స్వరయతియే గదా యున్నది. కాఁగా శబ్దమే యైనను (ప్రత్యయేతరమా!) ప్రత్యయముగాఁ బేర్కొనుటవలన స్వరప్రధానయతి కాక ప్రాణియతి చెల్లు ననుట విరుద్ధ మని నిశ్చయింపఁదగును. కాఁగా నిందుకయి ప్రత్యయ మన

నక్కర లేదు గాన ప్రత్యయమన్నను శబ్దమె (ప్రత్యయేతరమే?- లేకున్న నిత్యసంధి రావలసియుండుఁ గదా.) యని యర్థము చేసికొనవలె ననుటయుఁ గుదురదు.

పోనీ శబ్దమె గదా యని (ప్రత్యయ మనక?) శబ్దమన్నఁ బ్రాణియతి గాక స్వరప్రధానయతియే చెల్లవలసియుండునా? వ్యాఖ్యాతలవారె స్థలాంతరమున 'ఉపాయంబు లొండు దక్కె నెఱుఁగుచున్నవారు'- (ఇచట స్వరయతిచే సమానపదము గా దని శంకింపరా (వ్యా.సం.ప. 1358) దనిరి. సమానపదము గా దనుకొనరా దనుకేతిప్రకరణము నవసరమేమి? ఈలక్ష్యము సూరిసూత్రముల కొద్దఁ బ్రసక్తము. ఇట నున్న యనునది భవచ్ఛత్రర్థమునందుఁ బ్రత్యయముగనే సూరి విధించెను. కాని ఉన్నానుబంధమును నున్నప్రత్యయము లేది పర మైనఁ జావర్ణకి మగుటను జెప్పవో నాకేంటిని సంగ్రహించుటకై 'ఉన్నశబ్దంబు పరం బగునపుడు చువర్ణకం బగు' ననెను. నెఱుఁగుచున్నా వా రనుపయుక్తలమున నన్నచువర్ణకి మైనది. 'ఇలఁ బ్రత్యయమును శబ్ద మనియే వ్యవహరించెనే. ప్రత్యయ మన్నాఁడు గాఁబట్టి ప్రాణియతి వేయవలెనా? శబ్ద మనియు నన్నాఁడు గావున స్వరయతి వేయవలెనా?

కారికయందలి వర్ణకశబ్దమునకుఁ బ్రత్యయ మని గాక శబ్ద మని యర్థము చేయుటలో సాధింపఁబడిన ప్రయోజన మేమియు లే దనక తప్పదు. అయినను నీయతిప్రసంగ మంతయు వ్యాఖ్యావారిదే. శబ్దశాస్త్రమునఁ బత్యేక్ష యతి నుద్దేశించి యట్లు చెప్పె ననుట విశ్వసనీయమును గాదు. అసలు యతి నుద్దేశించి ప్రత్యయ మనెనే కాని నిజమున కది శబ్దమే యన్న నీశబ్దము ప్రత్యయము కాదా? అయినఁ బ్రత్యయ మని చెప్పుట శబ్దశాస్త్రమునకు విరుద్ధము గాదా? ప్రత్యయ మన్న శబ్దశాస్త్రానుగుణముగా సంధ్యాదు లగు నాయా కార్యములు

వర్తింపవలెఁ గాని నియతి ప్రస్తావన మేమి? కాఁగాఁ ప్రాణిపతి చెల్లుట యను ప్రయోజనము నుద్దేశించి శబ్దశాస్త్రము ప్రత్యయములుగాఁ జెప్పినవనుట సమంజసము గాదు.

అసలు దీనియందలి ప్రత్యయత్వమును వ్యాఖ్యలవారు పట్టించుకొన్నట్లు గానరాదు. 'మిక్కిలియున్' అనుచోఁ బ్రత్యయ మున్నదని యహోబలపతి యెట్లు భ్రమించెనో తెలియకున్నది.(వ్యా.సం.స.208) యని యొకచో నహోబలుని భ్రమనుగూర్చి వివరించిరి. 'యువర్ణకః' అన్నది, వి.వి. 'ప్రత్యయ ఇహావర్ణకః' యున్నది. చిం. ఇట్టిచో మిక్కిలియున్ అన్నప్పటి 'యు' వర్ణమును బ్రత్యయ మనుట భ్రమ యగునా! భ్రమ యిం కెవరిది? కాకున్న నియమములు ప్రత్యయము లని వ్యాఖ్యలవా రెంచ లే దనవలసియుండు.

కాఁగా వర్ణకమును శబ్ద మని వివరించుట యట్లుండఁగాఁ ప్రత్యయ భిన్న మని భాషించుట యసమంజస మనకతీఱదు. 'ఉ' వర్ణకమువిషయమున వీరుచూపిన యుక్తిప్రయోజనము సరి గాదు. ఇంక నువర్ణకమువిషయమున నాకీతివివరణమునకు నవకాశము లేమి స్పష్టము గాన నువర్ణకమును శబ్ద మనుటలో వ్యాఖ్యలవారిమతమును సనే ప్రత్యేకప్రయోజనము లేదు.

అందుకే యునులను బ్రత్యయము లనియే వివరింపవలసియున్నదని నిర్ణయింపకతప్పదు. అప్పుడు పైరీతి నాకున్-ఉన్ అనురీతిగనుల నిత్యసంధి తప్పదు.

ఇంక (నుడంతములపై వచ్చు) ప్రత్యయము యువర్ణకమా? ఉవర్ణకమా? అహోబలుఁడు యువర్ణకపాఠమును జూపఁగా వీరే 'ఉ' వర్ణపాఠమును జూపిరి. అహోబలపతిచూపిన 'యు' వర్ణపాఠములోని యనౌచిత్యమునుగూర్చి వీరు 'సంహితలో వచ్చు యకారముతోఁ గూర్చి యువర్ణక మని చెప్పుట యొకయసంగతి' (వ్యా. సం. స. 210)

యనిరి. కారికలకు మూలము కవిశి. కాఁగా సహోబలపాఠమే వి.వి. కర్త యుద్దేశించిన వచనతె. అట్టి మొదల నియమాంగత్వదోషము వి.వి. కర్తకే చెల్లు. ఈదోషమును వారించుటకుఁ గాఁబోలు వీరు 'ఉ' వర్ణ మనిరి.

సంహితలో నగు యకారముతోఁ గూర్చి చెప్పె ననియు నది సరిగా ననియు వ్యాఖ్యలవారియభిప్రాయము. 'యువర్ణకః' అనుటలో నున్న యకారము సంహితలో నైనదే యని నిర్ణయించుట కాధార మేమి? 'యు' అన్నది మొత్తమేల ప్రత్యయము గాదు. ఉవర్ణకః అన్నను ఉవర్ణమే కాఁగా 'యువర్ణక' యనుపాఠములో నయితేము ప్రత్యయము ఉవర్ణమే (యకారము సంహితలో నైన దనఁగాఁ బ్రత్యయము ఉవర్ణమే యగును గదా యువర్ణక పాఠమునను) యగుట వింతయే యనక తప్పదు.

అసలు యువర్ణములోనియకారము సంహితలో నైన దనుట యొప్పునా? అనఁగా 'ను స్తుతి వా బహువ్రువవన్తి ప్రాణాతః పుంవ్ ప్రాణ' మ్మనువానిచే నైనయశ్రుతి యున్నమాట. యశ్రుతి రావలయు నన్న నిచ్చ కచ్చ పరమై యుండవలయును. అనఁగా నట సంధి గాకుండవలయును. రాముఁడు ఉతిఁడు నుతితిగా సంధి యైన సందర్భముల నెచ్చ ట్చునకుఁ బర మగుట లేమి యశ్రుతి రాదు గదా. ఇట సంధి లేదా? సీత - ఉన్ అని యుండఁగా 'సంధి ర్నిత్యం ప్రత్యయాంచ స్త థా ర్ద్యాదిగతస్య చ' యనునీవి.వి. కర్తృవచనముచేతనే సంధి నిత్యముగాఁ గావలసియున్నదే కదా. అట్లు సంధి రాఁ జేయుచు అనుకీతి నవ్రుమంఁడగా యశ్రుతి కవకాశ మేది? ఇట్లెల్లగావున సంధి నిత్యమే కానిట నెచ్చటను యశ్రుతి కవకాశమే లేమి నాయకారముతోఁ గలిపి విధించుట యెట్లు సంభవించును?

ప్రత్యయ మగుటచే నిత్యసంధివలన (సీతున్ అనురీతి రూపము లేర్పడవలసియుండఁగా) యఁశ్రుతి కవకాశము లేకపోవుచుండఁగా తద్దానిని సాధించునుద్దేశముతో నట్లు చెప్పె నన్న నది సంగతమే యగును. అనఁగా యఁశ్రుతి యకారముతోడి ప్రత్యయనిర్దేశము వలన సంధి వారితమై (యఁశ్రుతితో) సీతయు ననురీతి నిష్టరూపసిద్ధి యగుట ప్రయోజనమే కదా. కాని యసలు యువర్ణకమునందలి యకారము యఁశ్రుతిసంబంధి యనుటయే నిరాధారము. కావునఁ బైరీతి ప్రయోజనము నూహింప శక్యము లేదు. సంధి ప్రాప్తించుచుండ వారించి యఁశ్రుతి సాధించుట నుద్దేశించిన యెడల ఉ వర్ణకమని యచ్చుగాఁ జెప్పినపుడే సంధిప్రసక్తి గల్గును గావున యకారాదిగా 'యు' అనున దేల్లఁ బ్రత్యయముగానే విధించుట యెంతయు లాఘవము గదా. అసలు యఁశ్రుతియకారముతోనే నిర్దేశించె నన్నను బైరీతి ప్రయోజన మొకవేళ లేకున్నను (ఉండును గాని లేదని యెంచినను) నట్టినిర్దేశ మసంగత మనుటొప్పదు. తద్ధర్మప్రకాశమే స్యాతాం ముదిర్ణ్ణా చ నాన్తకౌ యనులక్షణమున 'ఇన్నే ప్రమత్తప్రకృతయః' యని యవుప్రమతముతోఁ గూర్చిరే ప్రత్యయములను నిర్దేశించినట్లు వజ్ఝలవారు సంగీకరించిరి కదా.

చారిత్రికముగాఁ జూచినచో 'ఉ' వర్ణమే యయియుండవచ్చుఁ గాక. కాని శబ్దశాస్త్రమున కట్టిచరిత్ర ననుసరించి తీరవలసినయవసరము లేదు స్పష్టమే. సంధిప్రసక్తి లేకుండ యువర్ణముగాఁ జెప్పుట శబ్దశాస్త్రోచితము. కాఁగా సీతున్ శ్రుత్ అనురీతియుపరూపములు గల్గకుండ సీతయున్ శ్రీయున్ అనురీతి నిష్టరూపములు సాధించుచు 'యువర్ణక' యనుపాఠము సమంజసమై యున్నది.

వజ్ఝలవారు కల్పించినపాఠము ననుసరించి యీప్రత్యయ మచ్చు. దీని నిట్లు చేయుటలో వారు సాధించికొనిన ప్రయోజన ము

వ్యంజనవికారమునుండి నన్నయాదికవిప్రయుక్త మగు ద్రుతనుస్వరూపమును సాధించుట యని గ్రహింపవచ్చును. అయ్యేను ప్రభాకర తేజుఁడు అనుకృతిస్థలముల అయ్యేన్ - ఉన్ - అయ్యేనున్ అనుకృతి నుస్వరూపము ప్రయుక్తమైన దని వజ్ఝలవారి సిద్ధాంతము. వారతి సాధారణముగా 'సీత - ఉన్' యనుకృతి రాఁగాఁ సీతయున్ అనియు నాకున్ - ఉన్ (ద్రుతము పైయచ్చుతోఁ గలసి) నాకునున్ అనియు నగు నని వివరింతురు. ఇవి ప్రత్యయములైయుండ 'సంధి నిత్య' మ్మని రాసిన నిత్యసంధి యే మైనది? యనుకృతి యెట్లు వచ్చినది? నాకున్ - ఉన్ అనుచో నట్లు సంధి రాఁగాఁ బిదప నాకున్ అనియే కదా కావలయును. అనఁగా ఉన్ ప్రత్యయము చేయకముం దెట్టిరూపమున్నదో చేసినపిదపను నట్లె యవుచున్నది. ఇంక అయ్యేన్ - ఉన్ అనుచో అయ్యున్ అని యై యనుదిష్టారముతో (లేదా యుక్తసహితముగనో) అపరూపములే యేర్పడును. కాని కవిప్రయుక్త మగు నుస్వరూపము సాధింపఁబడదు. యువర్ణక మున్న నాకున్యున్, నాకుయున్ అనుకృతి నపరూపము లగు. అప్పుడును నుస్వరూపము సాధ్యము గాదు. అందుకే 'ఉ' వర్ణక మనిరి. అసలే?. వారమున 'సుస్వైవ' యనియే యున్నది గావున బైకేతి నపరూపములప్రసక్తి లేదు. (వజ్ఝలవారు ఉ వర్ణకము గదా యని సుస్వైవ యనుపారము చూపిరి.) ఉ వర్ణక పక్షమునను ద్రుత నుస్వరూపము సాధ్యము గాదే యని స్పష్టమే. వా రుద్దేశించిన (ఏకైక?) ప్రయోజనము సిద్ధింపలేదు. దీనివలన అయ్యేను అనుకృతికవిప్రయోగము లసాధ్యము లగుచుఁ బొల్లనకారమే ద్రుత మను వజ్ఝలవారిసిద్ధాంతము సరి కా దనియు ద్రుతము 'ను' (నిన్) స్వరూపమే యనియు స్పష్టము చేయుచున్నవి.

వజ్ఝలవారు వర్ణకమును శబ్దముగా వివరించితిమి గదా యని సంధిని గూర్చి యాలోచింపలేదేమో. లేకున్న 'సచోఽచి' సూత్ర

చిల్లోపో బహుళం స్యా త్ప్రయోగతః' యను కారికయం దలి బహుళపద ముచే సంధి లేదని చెప్పియుండెడివారే. ఒకవేళ సంధి నట్లు నాదించు కొన నీ యున్నను ప్రత్యయము 'ఉ' వర్ణమన నక్కఱలేదు. ఎట్లైనను సంధి లేనపుడు ప్రత్యయ మచ్చుగాఁ జెప్పి సంధి లేదనుకొనుట కంటె యువర్ణమే ప్రత్యయ మనుట లాఘవము గదా. ఇంకను ప్రధానమైన యంశము వి.వి. కారికలకు మూలమైనకవిశి.లో యువర్ణ పాఠమే యుండుటయే గ్రహింపదగె నన్నది. వజ్ఝలవారు చూపిన పాఠముకంటె గ్రహింపదగినట్టి యువర్ణకపాఠమె శబ్దశాస్త్రోచిత ముగాఁ బ్రయోజనవంతమై యున్న దనుట గమనార్హ మంటిని. కాఁగా 'యువర్ణకః' అన్నదే గ్రాహ్యము.

'యువర్ణక స్స్యాదాద్యన్తాత్తు' అను నవో. పాఠము ననుసరించి (స్యాత్-ఇ-అ-అన్తాత్) ఇకారాకారాంతములపైనే యువర్ణకము సిద్ధించుచున్నది. వజ్ఝలవారు 'ఉవర్ణక స్స్యాద్యన్తాత్తు' అను పాఠము చూపిరి. ఇట అ-ఆది-అన్తాత్ అని యకారాద్యంతములపై నెల్ల (అనుడంతములపై) ఉవర్ణము సిద్ధించి వడనేయును చేయుటను అనురీతి రూపములును సిద్ధించును.

కాని యహోబలుఁడు స్వటీకయందు 'ఘనుతాం యువర్ణాంతత్వ మేవ త దుపరి నువర్ణక ఇతి విశేషః' (కవిశి. 326) అనెను. దీనినిబట్టి యుడంతములు కాని వాని కెల్ల 'ను' వర్ణక మగు నన్నమాట. కాని వజ్ఝలవారివాక్యముల నుద్ధరించుచో 'ఘనుతాం (అసితాం ?) యువర్ణాన్తత్వ మేవ - యని (వ్యా. సం. వ. 310) చూపిరి. అది ప్రస్తుత కారికాపాఠమున కనుగుణమే. కాని సులభలభ్యము లగుచున్నకవిశి. ప్రతులలో 'అనుతాం' మ్మని యున్నది. అదియే త దుద్దిష్టము నగు నేమో. ఇట నాతఁడు "తేన కలాసంజ్ఞకానాం సర్వేషాం విశేషార్థే విహితేన నువర్ణకేన ద్రుతప్రకృతికత్వం సిద్ధమ్. అనుతాం"మ్మను

టను బరిశీలింప ఉపంతములు ముందు ప్రస్తావించుటచేతఁ బిదప నను దంతములనే పేర్కొనె ననుట యొప్పుచుండును. అయినను నిట్టిఁ గూడ నహో. అదిదంతభిన్నములను జూపలేదు.

ఇది యిట్లుండఁ గారికలను కవిశి.నుండియే గ్రహించె ననఁదగి యున్నకవిజనాంజనమునందు "యస్త్రాత్తు" అనుపాఠమే వివరింపఁ బడినది. దీని ననుసరించి 'ఇ-అస్త్రాత్' అని యికారాంతములపై నే యువర్ణము సాధ్యమగుచున్నది. అహో. ఈకారికకు ముందు హరియు గిరియు ననుకొతి నిదంతములనే చూపినను బిదపఁ దద్దయు ననుకొత నదం తములను గూడ నుదాహరించెను. ఈభాగము నహో. ? సరించి యుండలేదు. కాఁగా నాతఁ డిచ్చినలక్ష్యముల ననుసరించి యికారా కారాంతముల కగు నని చెప్పఁదగియున్నది. కావునఁ గవిశి. లందుఁ గన్పించు 'యూస్త్రాత్తు' అనుపాఠమే తదుద్దిష్టమని నిర్ణయింపవచ్చును. అ జ్జి జ్జంతంబులపై య జ్జగు నన్నయును దప్పియును ననుక్రియ'- నను ఆంధ్రభాషాభూషణలక్షణముతో 'యూస్త్రాత్తు' అనుపాఠము పోలిక గల్గియున్నది. అయ్యది 'యు'వర్ణమునే పేర్కొనుట నయితము గమనార్హము.

కాఁగా యూస్త్రాత్తు అనుపాఠమే తత్కర్త యుద్దేశించినట్లు నిర్ణయింపఁగా నకారేకారాంతములపయి మాత్రమె యువర్ణకము సిద్ధించుచున్నది. అనుతాం యున్వర్ణకః అని యహో. సలాంతావముగఁ జెప్పినను దానికిఁ గారికయం దాధారము లేకపోక తప్పదు. నదినెను ననుకొతిరూపము లింగుణము ననుసరించి యుదాహరణములే అయి నను కవిశి. పాఠ మంగీకరింపకతప్పనిస్థితి స్పష్టమే.

ఇంక ఉతస్తు నువర్ణకః భవేత్తనుదాని ననుసరించి నువర్ణక ముదంతములపయి మాత్రమే యగు ననుటలో నకారేకారములపైఁ జెప్పినయువర్ణకము తదితరస్థలముల నుదంతేతరములపైని గూడ నగుట

గల దని యొప్పుకొనుట యొకమార్గము. 'యాస్త్రా' త్రనుచోటి ఇ-అఅను నవి ఉచ్ఛిన్నము (ఉత్తు తర్వాత పరిస్తుతము గాన) త్తైనయచ్చుల కుపలక్షక మని గ్రహించుటయు నొప్పును. 'ఖావికిరియాను యస్య స్యా దేత్వ మేవ' యనియు 'దోలాభూషోస్త్రీయాణి వి నైత్వం నాస్తి మధ్యయే' యనియుఁ జెప్పినను చనియెడునాఁడి త్యాదులం దది కలదే కద. తృతీయాంతల బహుత్వమున లవర్ణము న జం మహాత్వం లింగములకుమాత్రమే చెప్పి యూరుకొనలేదా? లక్షణములు కొన్ని యసమగ్రము లగుట యాలక్షణగ్రంథములందు వింత గాదు. కాన నేవంతాదులపై 'యు' చెప్పకపోవుట బాధకాంశము గా దనవచ్చు. అకా రేకారాంతములవలె నేకంతాదిశబ్దములు ప్రచురములు గానిమాట నిజ మయ్యును వానిపయిం గూడఁ జెప్పిన బాగుండెడి దనఁదగును. పయికీతి (నుపలక్షణమార్గము ననుసరించియైన) తుశబ్దముచే నైన ఏదినేను ననుకీతివానిని సాధించికొనుట దోషము గా దని తోఁచు చున్నది.

